ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha Digital

Published from Srikakulam ,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

18-9-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 228 పేజీలు: 16 వెల: 6.50

**అమెరికాకు తగ్గుతున్న భారత్ ఎగుమతులు**

**టిక్‌టాక్‌పై నిషేధం పొడిగించిన ట్రంప్**

5లో




బుధవారం విశాఖలో జరిగిన జిఎస్టీ అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కేంద్రమంత్రి నిర్మల సీతారామన్

## జిఎస్టీ సంస్కరణలతో కొత్త అధ్యాయం

### వికసిత్ భారత్‌కు అవి పునాదులు
### ప్రజలలో పెరగనున్న కొనుగోలు శక్తి
### కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్

**మధురవాడ, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** దేశంలో అన్ని వర్గాల ప్రజల పై ప్రభావం చూపేది జి.ఎస్.టి మాత్రమేనని, అందుకే ప్రజలందరికీ భారం తగ్గించేలా, అందరికి ఆమోదయోగ్యమైన సంస్కరణలను చేపట్టడం జరిగిందని కేంద్ర ఆర్థికశాఖామంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ సంస్కరణలు ప్రధాని ఆశయసాధనకు తోడ్పాటును అందిస్తామని, వికసిత్ భారత్‌కు పునాదులు వేస్తామని తెలిపారు. మధురవాడలో వి.కన్వెన్షన్స్ నందు జరిగిన జి.ఎస్.టి అవగాహనా సదస్సులో >>2

# ప్రజారోగ్యమే లక్ష్యం

### ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం 4వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారింది
### 2047కు నం-1కు ఎదుగుతుంది
### మంచి ఆరోగ్యం కోసం ఉప్పు, చక్కెర, నూనె వాడకం తగ్గించండి
### అక్టోబర్ 2 దాకా రాష్ట్రమంతా హెల్త్‌క్యాంపులు: సిఎం చంద్రబాబు




బుధవారం విశాఖలో జరిగిన స్వస్త్ నారీసశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు జ్ఞాపికను అందచేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రులు పయ్యావుల కేశవ్, సత్యకుమార్ తదితరులు

**విశాఖ, సెప్టెంబరు 17, ప్రభాత వార్త:** ఆరోగ్యం విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారీసశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ప్రధాని మోదీ ప్రసంగాన్ని లైవ్‌లో వీక్షి ంచారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యం పై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు. మోదీ పుట్టినరోజు సందర్భంగా ఆయన సుదీర్ఘకాలం ప్రధానిగా ఉండి మంచి పాలన అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్లలో మనదేశం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. 2038 నాటికి ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి నెంబర్ వన్ గా తయారవుతుంది. వికసిత్ భారత్ కల సాకారంతో పేదరిక నిర్మూలన మనం చూడబోతున్నాం. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది. అలాగే దేశానికి సమర్థవంతమైన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ పనిచేస్తున్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా రాష్ట్రం బాగుంటుంది. మంచి ఆరోగ్యం కోసం చక్కెర, ఉప్పు, నూనె వాడకాలను తగ్గించాలని కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి మహిళ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఈరోజు నుంచి అక్టోబర్ 2 తేదీ వరకూ 15 రోజుల పాటు వైద్య పరీక్షలు నిర్వహిస్తాం. రాష్ట్రమంతటా >>2

## గుర్తులతోపాటు అభ్యర్థుల కలర్ ఫోటోలు, ఇవిఎం బ్యాలట్లలో మార్పులు : ఇసి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ఈవీఎంలపై కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఈవీఎం బ్యాలెట్ పత్రాల రూపకల్పనలో కీలక మార్పులు చేసింది. ఈవీఎంలపై గుర్తులతోపాటు అభ్యర్థుల కలర్ ఫోటోలను ముద్రించనుంది. ఈ మేరకు ఈవీఎం బ్యాలెట్ పత్రాలను రూపకల్పన, ముద్రణకు సంబంధించిన మార్గదర్శకాలను సవరించింది. ఎన్నికల నిర్వహణ నియమాలు, 1961లోని నియమం 49బి ప్రకారం, వాటిని మరింత చదవగలిగేలా, ఓటర్లకు అనుకూలంగా మార్చినట్లు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారంనాడొక ప్రకటనలో తెలిపింది. త్వరలో జరుగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి అమలు చేయనున్నట్లు వెల్లడించింది. ఈసీ కథనం ప్రకారం, కొత్త బ్యాలెట్ పత్రాలలో గుర్తులతోపాటు అభ్యర్థుల కలర్ ఫొటోలు ఉంటాయి. ఈవీఎంలపై కేటాయించిన స్థలంలో అభ్యర్థుల ఫొటోలు చాలాస్పష్టంగా కనిపించేలా ముద్రించనున్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో గత ఆరుమాసాల్లో 28 అంశాల్లో మార్పులు తీసుకొచ్చామని, అందులో ఇదొకటిని ఈసీ వివరించింది. అలాగే అభ్యర్థుల క్రమ సంఖ్యలు, నోటా ఎంపికను మరింత ప్రముఖంగా ప్రదర్శించాలని కూడా కమిషన్ నిర్ణయించింది. స్పష్టత కోసం ఫాంట్ సైజు 30 బోల్డ్‌లో ఉంటుంది. ఏకరూపతను కొనసాగించడానికి అభ్యర్థుల పేర్లు, నోటా ఒకే ఫాంట్ రకం, పరిమాణంలో కనిపిస్తాయి. అదనంగా, బ్యాలెట్ పత్రాలను 70జీఎస్ఎం కాగితంపై ముద్రిస్తారు. అసెంబ్లీ ఎన్నికలకోసం పేర్కొన్న ఆర్‌జీబీ విలువలతో కూడిన గులాబీరంగు కాగితంఉపయోగించనున్నట్లు ఈసీ పేర్కొంది.

## రాష్ట్రంలో నిలిచిన ఆరోగ్యశ్రీ సేవలు

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆరోగ్యశ్రీ సేవలుప్రైవేట్ ఆస్పత్రుల్లో బుధవారం ఉదయం నుంచి నిలిచిపోయాయి. ప్రభుత్వం నెలకు వంద కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చింది. అయినా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ పట్టువీడం లేదు. నెలకు కనీసం రూ.500 కోట్లు విడుదల చేయాలని అసోసియేషన్ పట్టుబడుతున్నట్లు సమాచారం. దీనిపై ప్రభుత్వ విజ్ఞప్తి చేసినప్పటికి నెట్‌వర్క్ ఆస్పత్రులు స్పందించలేదని సమాచారం. ఈ క్రమంలో ఏపీలో ఆరోగ్యశ్రీ పథకం కింద ఓపీడీ సేవల నిలిపివేత కొనసాగుతోందని నెట్‌వర్క్ ఆస్పత్రులు వెల్లడించాయి. తమతో ప్రభుత్వం చర్చలు జరిపేంత వరకు ఆరోగ్యశ్రీ సేవలు పునరుద్ధరించబోమని నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ తేల్చి చెప్పింది. అసోసియేషన్ తెలిపిన వివరాల మేరకు సీఎంఎఫ్ఎస్‌లో పెండింగ్‌లో ఉన్న రూ.674 కోట్లు కలిపి మొత్తం రూ.3,800కోట్ల బకాయిలు ఉన్నాయి. అయితే, త్వరలో బకాయిలు చెల్లిస్తామని ఆరోగ్యశ్రీట్రస్ట్ సీఈవో హామీ ఇచ్చారు. సీఎం సమక్షంలోనే సమావేశం జరగాలని నెట్‌వర్క్ ఆస్పత్రుల అసోసియేషన్ పట్టుబడుతుంది. మరోపక్క ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతపై ఏపీ ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. నెట్‌వర్కు యాజమాన్యాలతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. దీంతో గురువారానికి సేవలు పునరుద్ధరించబడతాయంటున్నారు. ప్రస్తుతం అత్యవసరవైద్యసేవలను ఆస్పత్రులు కొనసాగిస్తున్నట్లు సమాచారం.

## పాఠశాలల్లో ఇక నైతిక విద్యాబోధన

### అన్ని తరగతులకు వేర్వేరు పాఠ్యాంశాలతో పుస్తకాలు
### ప్రభుత్వం కీలక నిర్ణయం

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యతో పాటు నైతిక విలువలు ఉంటేనే విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదుగుతారనే వ్యక్తిత్వ వికాస నిపుణుల అభిప్రాయం. ఇందుకు అనుగుణంగా పాఠశాల స్థాయి నుంచే వారి మోరల్ ఎడ్యుకేషన్(విలువలతో కూడిన విద్య అందించాలనే ఆలోచన ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందుకు తగినట్లుగా పిల్లలకు విలువలతో కూడిన పుస్తకాలను పాఠ్యంశాలతో పాటు అందిస్తోంది. ప్రస్తుతం పిల్లలపై సామాజిక మాధ్యమాల ప్రభావం పడుతోంది. వాటి కారణంగా వారి ప్రవర్తనలో మార్పు వచ్చే అవకాశం ఉంది. అందుకే పాఠశాల స్థాయిలోనే నైతిక విలువల పెంచేందుకు విలువల విద్య పుస్తకాలను ప్రభుత్వం సరఫరా చేసింది. ఉమ్మడి కుటుంబాలు తగ్గిపోయాయి. అమ్మమ్మ, నాన్నమ్మ, తాతయ్య పిల్లలకు నీతి, నిజాయతీ, సేవ, విలువల గురించి కథల రూపంలో చెప్పేవారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి అన్ని చోట్లా లేదు. ఉద్యోగ, వ్యాపారాలు, అవసరాల రీత్యా వివిధ ప్రాంతాల్లోతల్లిదండ్రులు, పిల్లలు మాత్రమే ఉంటున్నారు. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేయడం, పని ఒత్తిడి ఇతర కారణాల వల్ల పిల్లలకు సమయం కేటాయించలేక పోతున్నారు. ఫలితంగా వారు సోషల్ మీడియా, టీవీలకే పరిమితమవుతున్నారు. నైతిక విలువలు తగ్గిపోతున్నాయి. కోపం, ఆందోళన, అశాంతి నెలకొంటోంది. అందుకే పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు నైతిక విలువలు నేర్పించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నైతిక విలువలు) చాగంటి కోటేశ్వరరావు సూచనలతో రాష్ట్ర విద్య, పరిశోధన శిక్షణ మండలి విలువల విద్య పుస్తకాలు రూపొందించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న >>2

## 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' చేతల్లో చూపుతున్నాం

### గత 15 నెలల్లో రాష్ట్రానికి రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాం
### రాష్ట్రంలో సుస్థిరమైన ప్రభుత్వం
### త్వరలో విశాఖకు అతిపెద్ద డేటా సెంటర్
### లండన్‌లో జరిగిన బిజినెస్‌ఫోరం రోడ్‌షోలో మంత్రి లోకేష్




లండన్‌లో టెక్ మహీంద్ర యూరప్ బిజినెస్ హెడ్ హర్షుల్ అస్నానీ సంధానకర్తగా జరిగిన సదస్సులో మంత్రి నారా లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను మాటల్లో కాకుండా చేతల్లో చూపుతున్నామని ఏపీ మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ పునరుద్ఘాటించారు. గత 15నెలల్లో రాష్ట్రానికి 10లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగినట్లు వివరించారు. విజనరీ లీడర్ చంద్రబాబు గారి సమర్థ నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. నవంబర్ 14, 15తేదీల్లో విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పార్టనర్ షిప్ సమ్మిట్ 2025కు గ్లోబల్ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికేందుకు లండన్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరక్టర్స్, పాల్‌మాల్ కన్వెన్షన్ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యుకె బిజినెస్ ఫోరం నిర్వహించిన రోడ్ షోలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. అనుసరణగా టెక్ మహీంద్ర యూరప్ బిజినెస్ హెడ్ హర్షల్ అస్నానీ సంధానకర్తగా వ్యవహరించి సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి సాధించడానికి మూడు ప్రధాన కారణాలు ఉన్నాయి. అందులో మొదటిది లీడర్ షిప్ ట్రాక్ రికార్డ్. మాకు సుస్థిరమైన నాయకత్వం ఉంది. మా ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరమే లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ఆయన అద్భుతంగా అభివృద్ధి చేశారు. ఇప్పుడు కొత్త రాష్ట్రాన్ని కూడా అదేవిధంగా అభివృద్ధిచేస్తున్నారు. 2వది స్పీడ్ ఆఫ్ డూయింగ్ కు మేం ప్రాధాన్యత నిస్తున్నాం. ప్రాజెక్టు ఆరునెలలు ఆలస్యమైతే మొత్తం >>2




## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

### మధ్యాహ్నం కేబినెట్ భేటీ

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** నేటి నుంచి అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. గురువారం ఉదయం 9 గంటలకు శాసనసభ సమావేశాలు, ఉదయం 10 గంటలకు శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో సీఎస్, డీజీపీతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశాల సందర్భంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లపై ఈ భేటీలో చర్చ జరిగింది. రేపటి ఉభయసభలు ప్రశ్నోత్తరాలతో ప్రారంభమవుతాయి. అనంతరం శాసనసభ వ్యవహారాల సలహా కమిటీ సమావేశం జరుగుతుంది. శాసనసభ సమావేశాల నిర్వహణపై తుది >>2

## మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు

### ఇబ్రహీంపట్టణంలో ఉద్రిక్తత

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** బూడిద మాఫియాకు వ్యతిరేకంగా బుధవారం ఆందోళన చేపట్టిన వైసిపి నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌ని పోలీసులు అరెస్టు చేయడంతో ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తత నెలకొంది. బూడిద డంపు వద్దకు వెళ్లడానికి అనుమతి ఇవ్వాలని వైసిపి డిమాండ్ చేసింది. అయితే పోలీసులు 144 సెక్షన్‌ను విధించారు. నలుగురికి మాత్రమే అనుమతినిచ్చారు. ఈ నేపథ్యంలో ఈరోజు మూలపాడులో బూడిద డంపుకు వెళ్లకుండా జోగి రమేష్ ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బూడిద రవాణా ద్వారా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ అక్రమార్జన చేశారని జోగి రమేష్ ఆరోపిస్తున్నారు. అయితే జోగి రమేష్ వ్యాఖ్యలను వసంత కృష్ణ ప్రసాద్ తీవ్రంగా ఖండించారు. దీంతో మూలపాడులో ఉద్రిక్తత ఏర్పడింది. ఈరోజు బూడిద డంపుకు వెళ్లడానికి వైసిపి సన్నద్ధమవ్వగా పోలీసులకు వైసీపీ శ్రేణులకు మధ్య వాగ్వివాదం నెలకొంది. ఇబ్రహీంపట్నంలో ఉద్రిక్తతల నడుమ మాజీమంత్రి జోగి రమేష్, వారి >>2

## మద్యం దుకాణాల్లో 100% డిజిటల్ చెల్లింపులు

### ఎర్రచందనానికి విలువపెంచి మనమే అమ్ముదాం: అధికారులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం దుకాణాల్లో 100 శాతం డిజిటల్ చెల్లింపులు అమలు చేసేందుకు ఏపీ ప్రభుత్వం సన్నద్ధమవుతుంది. సచివాలయంలో రెండు రోజుల పాటు జరిగిన కలెక్టర్ల సదస్సులో ఎక్సైజ్ శాఖకు సీఎం చంద్రబాబు ఆ దిశలో ఆదేశాలు జారీ చేసారు. బెల్ట్ దుకాణాలు పెరగడానికి ఇదోక కారణంగా సీఎం చంద్రబాబు అభిప్రాయం అభిప్రాయపడ్డారు. ఒక రకంగా ఇలా చేయకపోవడం వల్ల మనమే అవకాశం ఇచ్చి మళ్లీ నిఘా పెట్టి లేని పోని సమస్యలు తెచ్చుకుంటున్నామని సీఎం వ్యాఖ్యానించారు. ఇకపై పూర్తిగా డిజిటల్ చెల్లింపులు చేపట్టిన దుకాణాలకు తదుపరి కేటాయింపుల్లోనూ ప్రాధాన్యం ఇద్దామని చంద్రబాబు కలెక్టర్ల సదస్సులో అధికారులకు సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో పెరుగుదల రాబడిలోనూ కనిపించాలి. ఇకపై జిల్లా కలెక్టర్లు ఈ అంశాన్ని పరిశీలించి తదుపరి సమావేశానికి ఫలితాలు సాధించాలని సీఎం అన్నారు. ఎర్రచందనం నుంచి తగిన ఆదాయం పొందలేకపోయాం. మంచి బొమ్మలు తయారు చేసేవారిని తీసుకు వచ్చి తిరుపతి ఎర్రచందనం డిపోలోనే తయారు చేయిద్దాం. దీనివల్ల అధికంగా ఆదాయం వచ్చే ఆస్కారం ఉంది. ఎర్రచందనం రూ.లక్ష కోట్ల ఆస్తి. సరిగా ఉపయోగించుకోవాలి. ఎర్రచందనంపై ఎంతో ఆశ పెట్టుకున్నా నిరాశపరిచారు. ఎర్రచందనానికి విలువ పెంచి మనమే అమ్ముదాం, ఆదాయం పెంచుకుందాం, పరిశీలించండని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఆదాయార్జన శాఖలపై సమీక్షించిన సందర్భంగా అనేక అంశాలు ప్రస్తావనకు వచ్చాయని సీఎం వెల్లడించారు. ఇదే సందర్భంలో బార్లఏర్పాటుకు సంబంధించి ఏమిటి ఇబ్బందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. దుకాణాల కన్నా బార్లకు సరఫరా చేసే మద్యం ధర 16శాతం ఎక్కువనీ, ఇది సమస్యగా ఉందని ముఖ్య కార్యదర్శి మీనా వివరించారు. పర్మిట్ రూమ్‌లకు అనుమతి ఇచ్చి ఆ తర్వాత బార్ల ఏర్పాటుకు ముందుకు రావడంతో సమస్య ఏర్పడిందని ఒకరిద్దరు అధికారులు అభిప్రాయపడ్డారు. కారణాలు అన్వేషించి తన వద్దకు రావాలని, పరిష్కారాలు వెదుకుదామని సీఎం చంద్రబాబు వివరించారు. జీఎస్టీ కొత్త శ్లాబులు ఈ నెల 22 నుంచి అమల్లోకి వస్తున్నాయి. ఎంఆర్‌పీలో అది ప్రతిబింబిస్తోందో లేదో పరిశీలించాలని సీఎం కోరారు. జీఎస్టీ తగ్గింపు, ప్రజలకు ప్రయోజనాలు, ఇతర అంశాలపై నెల రోజుల పాటు ప్రచారం చేపడదామనీ, యోగా విషయంలో ఎలా చేశామో అలాగే చేద్దామనీ బీమాపై జీఎస్టీ తగ్గించినందున ప్రభుత్వం కడుతున్న బీమా విషయంలోనూ ఆ ఫలితాలు పొందేందుకు ఉన్న అవకాశాలను అన్వేషించండి అని >>2




## ఇసుక టిప్పర్‌ను ఢీకొన్న కారు

### సంగం వద్ద ఘోర ప్రమాదం
### ఏడుగురు దుర్మరణం
### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి ఆనం

**సంగం (నెల్లూరు), సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా సంగం మండలం ముంబాయి హైవే రోడ్డుపైన పెరమన సమీపంలో ఇసుక టిప్పర్ కారును ఢీకున్న సంఘటనలో 7 మంది అక్కడిక్కడే దుర్మరణం చెందారు. మృతి చెందిన వారిలో చిన్న పాప కూడా ఉందని పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్‌పి అజితా వేజెండ్లా పరిశీలించారు. పోలీసుల కథనం మేరకు నెల్లూరు గుర్రల మడుగు సంఘంకి చెందిన వారు ఆత్మకూరులో ఉన్న తమ బంధువులను పరామర్శించేందుకు కారులో వెళుతుండగా పెరమనవద్ద ఆత్మకూరు వైపు నుండి వస్తున్న ఇసుక లారీ అతి వేగంగా వచ్చి కారును ఢీకొట్టింది. కారును ఢీకొట్టి 2 వందల మీటర్లు వెనుకకు నెట్టి వేసింది. కారు టిప్పర్ కింద ఇరుకొని పోయింది. పోలీసులు కనీసం మృతదేహాలను తీసేందుకు కూడా లేకుండా పోయింది. సంగం సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్ జెసిబి తీసుకొని వచ్చి టిప్పర్‌లో ఇరుకొని పోయి వున్న కారును తీశారు. అందులో వున్న మృతదేహాలు రక్తపు ముద్దగా మారిపోయాయి. సంఘటనా స్థలాన్ని ఆత్మకూరు ఆర్‌డిఒ పావనీ పరిశీలించారు. మృతులు తాళ్లూరు శ్రీనివాసులు (40), తాళ్లూరు రాధ, (38)' శేషం సారమ్మ (40), చల్లగుండ్ల శ్రీనివాసులు, చల్లగొండ్ల లక్ష్మీ (40), శేషం వెంగయ్య (38), వీరంతా బంధువులేకారు డ్రైవర్ కత్తి బ్రహ్మయ్య (24) నెల్లూరు కరెంటు ఆఫీస్ సెంటర్ కాగా పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టంకి పంపించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రమాదంపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిగ్భ్రాంతి >>2

18-09pg2exHMNWJQE.qxd:18-09pg2exHMNWJQE.qxd 1/1/02 6:37 AM Page 1



# ప్రజారోగ్యమే లక్ష్యం

>> 13,944 హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నాం. తల్లిబిడ్డా ఆరోగ్య రక్షణ కోసం కార్డులు జారీ, గర్భిణీ స్త్రీల సంరక్షణతో పాటు పిల్లలకు టీకాలు వేయడంపై దృష్టి పెట్టాం. రక్తహీనత, పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తాం. హైబీపీ, షుగర్, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, టీబీ తదితర అన్నిరకాల వైద్య పరీక్షలు ఈ కార్యక్రమంలో ఉచితంగా చేస్తాం. గైనకాలజీ, ఈఎన్‌టీ, నేత్ర, డెర్మటాలజీ, సైకియాట్రీ, డెంటల్ సర్జన్, పీడియాట్రిషన్ డాక్టర్లు ఈ శిబిరాల్లో వైద్య సేవలు అందిస్తారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది ఆరోగ్యరంగానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.19,264 కోట్ల వ్యయం చేస్తోందని తెలిపారు. దీనిపై మాట్లాడుతూ "ఇంట్లో ఎవరికి ఆరోగ్యం బాగో లేకపోయినా ఆ కుటుంబమంతా ఇబ్బంది పడుతుంది. నేటి కాలంలో వైద్య ఖర్చుల కంటే ఆస్పత్రి ఖర్చులే ఎక్కువయ్యాయి. అందుకే ప్రతి కుటుంబానికి యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ తీసుకువచ్చాం. రాష్ట్రంలో అందరికీ రూ.2.5 లక్షల వరకూ ఉచితంగా ఆరోగ్య భీమా కల్పిస్తున్నాం. పేదలకు రూ.25 లక్షల వరకూ వైద్య చికిత్సలకు అయ్యే ఖర్చును ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు భరిస్తుంది. ఈ రోజు నుంచి వచ్చే నెల 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసంగా పాటిస్తున్నాం. ప్రత్యేక థీమ్‌తో ఆరోగ్య పద్ధతులను పాటించేలా చూస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరి ఆరోగ్య రికార్డులను డిజిటల్‌గా రూపొందించేందుకు టాటా, గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రాజెక్ట్ సంజీవని చేపట్టాం. విశాఖలోని మెడ్ టెక్‌జోన్ ద్వారా వైద్య పరికరాలు ఉత్పత్తి అవుతున్నాయి. ఇవి ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి అవుతున్నాయి అని సీఎం అన్నారు.

**మహిళాభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం**

మహిళలకు ఓ వైపు సంక్షేమం అందిస్తూనే మరోవైపు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇంట్లో ఎందరు పిల్లుంటే వారందరికీ తల్లికి వందనం ఇచ్చాం. దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. స్త్రీశక్తి కింద మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాం. డ్వాక్రా,మెప్మా సంఘాలతో మహిళల ఆర్థిక స్థితిగతులు మార్చాం. డ్వాక్రా మహిళల పొదుపు రూ. 20 వేల కోట్ల పైనే ఉంది. డ్వాక్రా రుణాలు కట్టని వారు 2 పర్సంట్ మాత్రమే ఉన్నారంటే వారి ఆర్థిక క్రమశిక్షణ ఎలా ఉందో అర్థంచేసుకోవచ్చు. లక్షమంది మహిళలను లక్షాధికారులను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మొదటిసారిగా ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు ఇవ్వగా ప్రధాని మోదీ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ వాసులది మంచి మనసు. హుద్ హుద్ విపత్తు సమ యంలో వారు చూపిన చొరవ, సేవను నేను మర్చిపోలేను. విశాఖ బెస్ట్ సిటీ అని నేను ఎక్కడికి వెళ్లినా చెబుతాను. దేశంలోనే మహిళలకు సురక్షిత ప్రాంతం విశాఖ. ఇక్కడకు త్వరలో గూగుల్‌వస్తోంది. భవిష్యత్‌లో దేశంలోనే గొప్ప నగరంగా విశాఖ తయారుచేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు.

# జిఎస్టీ సంస్కరణలతో కొత్త అధ్యాయం

>> మంత్రి పాల్గొన్నారు. తొలుత పలు వాణిజ్య సంస్థల ప్రతినిధుల సందేహాలకు, ప్రశ్నలకు ఆమె సమాధానాలు ఇచ్చారు. అనంతరం జి.ఎస్.టి పై గత స్లాబ్ లు ప్రస్తుత స్లాబ్ లు, ఏయే వస్తువులపై ఎంతెంత పన్ను తగ్గించారు, పన్నునుండి పూర్తిగా మినహాయింపు పొందిన వస్తువులు తదితర అంశాలపై సమగ్రంగా పవర్ పాయింట్ పై వివరించారు. గతం లో 5,12,18,28 శాతంగా ఉండే పన్నులు ప్రస్తుతం 5, 18 శాతం మాత్రమే అమలులోకి వస్తున్నాయని తెలిపారు. ఈ నెల 22 నుండి కొత్త జి.ఎస్.టి అమలులోకి వస్తుందని, 12 శాతం జి.ఎస్.టి ఉండే వస్తువులు 99 శాతం వరకు 5 శాతం జి.ఎస్.టి లోకి వెళ్లాయని, అలాగే 28 శాతం ఉన్న వస్తువులు 90 శాతం వరకు 18 శాతం పన్ను లోకి వెళ్లాయని, దీని వలన పేద, మధ్య తరగతి వారి ఖర్చు తగ్గి, వారి కొనుగోలు శక్తి పెరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ప్రధానంగా వైద్య, ఆరోగ్యానికి సంబంధిన ఎక్విప్మెంట్, మందులపై ఎటువంటి జి.ఎస్.టి లేదని తెలిపారు. రైతులకు సంబంధించిన పరికరాలు, ఎం.ఎస్.ఎం.ఈ తదితర రంగాలపై జి.ఎస్.టి ని తగ్గించడం జరిగిందన్నారు. ప్రజలు చెల్లించే పన్నులను సక్రమంగా ఖర్చు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉండాలని, జి.ఎస్.టి నుండి దేశానికి వచ్చే ఆదాయాన్ని తిరిగి ప్రజలకే అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపంలో అందించడం జరుగుతోందన్నారు. జాతీయ రహదారుల, ఎయిర్పోర్ట్ లు, పోర్ట్ లు, తదితర మౌలిక వసతుల కల్పనకు ఈ పన్నులు ఉపయోగ పడతాయన్నారు. వినియోగదారులు, వాణిజ్యవేత్తలు, తయారీదారు, ఎగుమతి దారులు, ప్రభుత్వం కూడా లబ్ధి పొందడమే సంస్కరణల ప్రధాన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జి.ఎస్.టి సంస్క రణలు అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయం కాదని, అంతకు ముందు కౌన్సిల్ సమావేశంలో అన్ని రాష్ట్రాల సమక్షంలో మేధో మధనం చేసి, ప్రజలకోసం, దేశం కోసం తీసుకున్న గొప్ప నిర్ణయమని అన్నారు. కోవిడ్ కాలంలో కూడా ఆర్థిక సంక్షోభం తలెత్తకుండా దేశాన్ని నడిపిన ప్రధాని మోడీ ఐ.సి.యు లో నున్న మన రాష్ట్రానికి ఆక్సిజన్ అందించారని పేర్కొన్నారు.

రాష్ట్ర వైద్య శాఖామంత్రి వై.సత్యకుమార్ మాట్లాడుతూ క్లిష్ట పరిస్థితుల్లో ఆర్థిక శాఖను పటిష్ఠగా నిర్వహించిన మంత్రి నిర్మలా సీతారామన్ సంస్కరణలు పేదలకు మేలు చేసేవిగానే ఉంటాయని అన్నారు. ప్రపంచంలో నే అత్యధిక జిడిపి నమోదైన దేశంగా భారత్‌ను నిలిపారని, అతి తక్కువ కాలం లోనే మోడీ నిర్మాణాత్మక చర్యల వలన ప్రపంచంలో 11వ స్థానం లో నున్న భారత్ ప్రస్తుతం 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని తెలిపారు. త్వరలోనే 1వ స్థానం లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎం.ఎల్.ఏ మరియు ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్,విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పరశురామ్, జి.ఎస్.టి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్, బి.ఎన్.ఐ, టెక్సెల్స్, పాప్సి, హోటల్స్, స్టిల్, క్రెడాయ్, టాక్స్ పేయర్స్ తదితర వాణిజ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చేతల్లో చూపుతున్నాం

>> బిజినెస్ ప్లాన్ దెబ్బతింటుంది. భారతదేశంలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ను ఆర్సెలర్ మిట్టల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటుచేయబోతోంది. గత ఏడాది జూన్ లో వారితో చర్చలు జరిపినపుడు, వారు మూడు ప్రత్యేక అభ్యర్థనలు చేయగా, కేవలం 12గంటల్లోనే పరిష్కరించాం. నవంబర్ లో ఆర్సెలర్ స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు ప్రారంభం కాబోతున్నాయి. దేశంలో అతిపెద్ద డాటా సెంటర్ త్వరలో విశాఖపట్నానికి రాబోతోంది. టిసిఎస్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలను రాష్ట్రానికి రప్పించేందుకే మేం ఎకరా 99 పైసలకే భూములు ఇచ్చాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను మాటల్లో కాకుండా చేతల్లో చూపిస్తున్నాం. 3వది మావద్ద ఉత్సాహవంతంగా పనిచేసే కొత్తతరం యువనాయకత్వం ఉంది. మొత్తం శాసనసభలో 50శాతం తొలిసారి గెలిచినవారు. మంత్రివర్గంలోని 25మందిలో 17మంది కొత్తవారే. వారందరికీ స్టార్టప్ మైండ్ సెట్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఒక స్టార్టప్ స్టేట్. మేమంతా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయలన్న తపన, పట్టుదలతో పనిచేస్తున్నాం. విజనరీ లీడర్ చంద్రబాబు గారి నాయకత్వాన గత 15నెలల్లో రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగాం. ఎంఒయులతో సరిపెట్టకుండా ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం. రాబోయే అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిం చాలన్నది మా లక్ష్యం. ఇటువంటి సాహసోపేతమైన హామీని దేశంలో మేం మాత్రమే ఇచ్చాం. దక్షిణ ఆసియాలో తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రాబోతోంది. ప్రధాని మోడీ క్వాంటమ్ మిషన్ ను ముందుండి నడిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. దీనిద్వారా అమరావతిలో అద్భుతమైన ఎకో సిస్టమ్ ఏర్పాటు కాబోతోంది. విశాఖలో డాటా సిటీ నిర్మాణం వల్ల అక్కడ కేబుల్స్ ల్యాండ్ అవుతాయి. ముంబాయి కన్నా రెట్టింపు సామర్థంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్స్ విశాఖకు రాబోతున్నాయి. రాబోయే మూడేళ్లలో అవి పూర్తవుతాయి. ఇది ఆరంభం మాత్రమే. ఇంకా ఎన్నో ప్రతిష్టాత్మక సంస్థలతో చర్చలు జరుపుతున్నాం. క్వాంటమ్ వ్యాలీ, డాటా సిటీలతో ఎపి దేశంలోనే ప్రత్యేక స్థానాన్ని సాధించబోతోంది. క్వాంటమ్ వ్యాలీ, డాటా సిటీలతో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారబోతున్నాయి. ఐటి విప్లవం వల్ల భారతదేశం లబ్ధి పొందింది. ఇప్పుడు ఎఐ సాంకేతికత శరవేగంగా అభివృద్ధి చెందుతోంది. ఎఐ ద్వారా వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు మేం స్కిల్ అప్ గ్రేడేషన్ కు ప్రాధాన్యత నిస్తున్నాం. కళాశాలలు, యూనివర్సిటీల్లో ఎఐ పాఠ్యాంశాలను ప్రవేశపెడుతున్నాం. రాబోయే రోజుల్లో ఎఐ గేమ్ చేంజర్ కాబోతోంది. వివిధ పరిశ్రమలకు అవసరమైన వర్క్ ఫోర్స్ ను సిద్ధం చేసేందుకు రాష్ట్రప్రభుత్వం తరపున స్కిల్ ఇంటర్వెన్షన్ ను అమలు చేస్తున్నాం. యువతలో నైపుణ్యాలను పెంపొందించి, ఉద్యోగావకాశాలు కల్పించేందుకు అక్టోబర్ లో నైపుణ్యం పోర్టల్ ను ప్రారంభించబోతున్నాం.

విజన్ - 2047 లక్ష్యంలో ప్రధానమైన 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరుకోవడానికి ప్రతిఏటా సగటున 15శాతం వృద్ధి రేటు సాధించాల్సి ఉంది. ఇందుకు అనుగుణంగా మేం ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాం. ఆంధ్రప్రదేశ్ లో 5వేల ఎకరాల్లో మేం స్పేస్ సిటీని నిర్మించబోతున్నాం. భారత్ లో స్పేస్ ఎక్స్ కు సమానమైన స్కైరూట్ అనే సంస్థకు 300 ఎకరాలు కేటాయించాం. భూమి ధరకు సంబంధించి ఆ సంస్థ విజ్ఞాపనను పరిశీలించి, కేబినెట్ లో చర్చించి కేవలం వారంరోజుల్లో ఆ సంస్థకు భూకేటాయింపులు పూర్తిచేశాం. యుఎస్ అదనపు సుంకాల నేపథ్యంలో సవాళ్లను అవకాశాలుగా మలుచుకుని ముందుకు సాగుతాం. యుకె, రష్యా, యూరప్ లలో కొత్త మార్కెట్లను వెదుక్కుంటాం. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే పెట్టుబడి దారులకు సహకరించేందుకు మేం వందరోజుల ప్రణాళికను అమలు చేస్తున్నాం. అయిదుగురు ప్రఖ్యాత పారిశ్రామికవేత్తలతో సలహామండలిని ఏర్పాటు చేశాం. పరిశ్రమలస్థాపనలో ప్రతిబంధకంగా ఉన్న కొన్ని నిబంధనలను సవరిస్తున్నాం. ఎపిలో కార్మిక సంస్కరణలు, ల్యాండ్ కన్వర్షన్, నాలా టాక్స్ వంటివి సవరించాలని కేంద్రమంత్రి అశ్వనీ వైష్టవ్ సూచించగా, కేవలం 45రోజుల్లో ఆ సవరణలు పూర్తిచేశామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

ఈ రోడ్ షోలో యుకె డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, టెక్ మహీంద్రా యూరప్ విభాగం ప్రెసిడెంట్ హర్షుల్ అస్నానీ, ఐసిఐసిఐ బ్యాంకు యుకె విభాగం సిఇఓ రాఘవ్ సింఘాల్, ఎపిఐఐసి వైస్ చైర్మన్ ఎండి అభిషిక్త్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.ప్రస్తుతం లండన్‌లో ఉన్న లోకేష్, రేపటికి ఇండియాకు తిరిగిరానున్నారు.


ప్రధాని మోడీ బర్త్‌డే సందర్భంగా న్యూఢిల్లీలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

>> నిర్ణయం బీఏసీ సమావేశంలో తీసుకోనున్నారు. కాగా సీఎం చంద్రబాబు అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం సచివాలయంలో మంత్రి మండలి సమావేశం జరుగుతుంది.ఈ సమావేశంలో అసెంబ్లీ చర్చించే అంశాలు,ప్రవేశపెట్టే బిల్లులు, ఇతర విషయాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటారు.త

# పాఠశాలల్లో ఇక నైతిక విద్యాబోధన

>> 6-10 తరగతుల విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచి ‘విలువల విద్య పుస్తకాలను అందించనున్నారు. విద్యారంగ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సూచనలతో రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్‌టీ) ఈ పాఠ్య పుస్తకాలను రూపొందించింది. ఆరో తరగతికి తోరణాలు, ఏడో తరగతికి మనోవికాసం, ఎనిమిది, తొమ్మిది తరగతులకసూక్తి సుధ, పదో తరగతికి అమృతధార పేరుతో ఈ పుస్తకాలను తీసుకువచ్చారు. ఇవి దాదాపు 39 పేజీల వరకు ఉన్నాయి. పుస్తకాల్లో క్యూఆర్ కోడ్ పెట్టారు. ఆయా పాఠ్యాంశాల వీడియోలు కావాలనుకునేవారు వాటిని స్కాన్ చేయవచ్చు. ఆయా జిల్లాల విద్యా శాఖ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకున్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వాటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని ఎన్టీఆర్ జిల్లా, డీఈవో, సుబ్బారావు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో దాదాపు 2500 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. సుమారు రెండు లక్షల యాభై వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆరు నుంచి పది విద్యార్థులకు ఒక్కో పుస్తకం ఇవ్వనున్నారు. ఇప్పటికే వాటిని పాఠశాలలకు సరఫరా చేశారు.

# 100% డిజిటల్ చెల్లింపులు

>> చంద్రబాబు అన్నారు. జీఎస్టీ వల్ల ప్రజలకు ప్రతి ఏటా నేరుగా రూ.8,000 కోట్ల మేర ప్రయోజనం దక్కుతుందని వాణిజ్య పన్నులశాఖ కమిషనర్ బాబు చెప్పారు.

జీఎస్టీ లైసెన్సుల రిజిస్ట్రేషన్లను సులభతరం చేశారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్ 3 రోజుల్లో పూర్తి చేస్తున్నందున మిగిలిన శాఖలూ అలాంటి అవకాశాలు పరిశీలించాలి అని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏలూరు జిల్లాలో గనుల నుంచి ఆదాయం ఎందుకు బాగా తగ్గిందో చూడాలి. గనులు అన్ని చోట్లా ఒకే తరహాలో ఉండవు. జిల్లాలను 3 గ్రూపులుగా విభజించి పరిశీలించాలి. ఉచిత ఇసుక వల్ల రూ.1,000 కోట్లు ప్రతి ఏటా కోల్పోతున్నా ప్రజలకు సంతృప్తి స్థాయి తక్కువగా ఉంది. అవసరమైన మార్పులు చేయాలి.

**నేరాలను పూర్తి స్థాయిలో అదుపు చేయాలి:** ఏపీలో ఏడాది వ్యవధిలో 33 శాతం మేర నేరాల్ని తగ్గించాలని, అదే సమయంలో ప్రజల్లో సంతృప్తి శాతం పెరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఆదేశాలపై ఏపీ డీజీపీ కార్యాలయం ప్రత్యేక సమాచార పత్రాన్ని విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నివేదికలు, రికార్డుల్లో ఏపీలో నేరాలు తగ్గాయనే విషయం ప్రస్ఫుటంగా కనిపించాలన్నారు. శిక్షల శాతం పెంపుపై దృష్టి సారించడంతో పాటు నేరం జరిగిన గంటలోగా ఘటనా స్థలానికి చేరుకుని ఫోరెన్సిక్ ఆధారాలన్నీ సేకరించాలని సూచించారు. ఇకపై జిల్లాలవారీగా ఏయే నేరాలు జరుగుతున్నాయి? శిక్షల శాతం ఎంత మెరుగుపడిందనే దానిపై సమీక్షిస్తానని తెలిపారు. విజయవాడ, ఏలూరుల్లో అమలు చేసిన సాంకేతిక పోలీసింగ్ కార్యక్రమాలను మిగతా జిల్లాల్లో ఎందుకు చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. నిర్దేశిత కాలవ్యవధి పెట్టుకుని రాష్ట్రమంతటా వాటిని అమలు చేయాలని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ కమిషనరేట్ పరిధిలో అమలు చేస్తున్న ‘సురక్ష 360 డిగ్రీ కార్యక్రమం’లో ప్రజల్ని భాగస్వాములను చేయాలని వారు కూడా స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకొచ్చేలా చూడాలని చెప్పారు. ఏయే జిల్లాల్లో ఏ తరహా నేరాలు జరుగుతున్నాయో సవివరంగా విశ్లేషణలు తయారు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

# మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్టు

>> అనుచరులను వైసిపి నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి విజయవాడ వైపు తరలించారు.

**డంపింగ్ యార్డ్ టెండర్లలో అక్రమాలు:జోగి రమేష్:** మైలవరం నియోజకవర్గం ఇబ్రహీంపట్నంలోని ఫ్లయాష్ (బూడిద) డంపింగ్ యార్డ్ టెండర్లలో అక్రమాలు జరిగాయని మాజీ మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. ఈ డంపింగ్ యార్డు వల్ల పరిసర ప్రాంతాలు మొత్తం కాలుష్యం అవుతాయని అన్నారు.నేడు ఆయన ఆ బూడిద డంపింగ్ యార్డు సందర్శనకు వెళ్తుండగా పోలీసులు అరెస్ట్ చేసిన పోలీసు స్టేషన్‌కి తరలించారు. మధ్యాహ్నం భవానీ పురం పోలీస్ స్టేషన్ నుంచి ఆయన విడుదల అయ్యారు. ఈ సందర్భంగా జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ.. వీటీపీఎస్‌లో ఫ్లయాష్ టెండర్లు రద్దు చేయాలని, అక్రమంగా బూడిద నిల్వ చేసి హైదరాబాద్‌కి తరలించే ప్రక్రియను నిలిపివేయాలని మాజీ మంత్రి జోగి రమేష్ డిమాండ్ చేశారు. ఈ బూడిద డంపింగ్ యార్డు వల్ల ఇబ్రహీంపట్నం పరిసరాల్లోని గ్రామాల్లో నీరు, గాలి కాలుష్యం బారిన పడే అవకాశం ఉంది. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు పూర్తిగా దెబ్బ తింటాయి. కాలుష్యం నుంచి సురక్షితంగా ఉండాలంటే చెట్లను పెంచాలి. తక్షణమే అక్రమ డంపింగ్ ను స్వాధీనం చేసుకోకపోతే మా పోరాటం కొనసాగిస్తాం అని ఆయన హెచ్చరించారు. లోకల్ లారీ ఓనర్స్ ను ఆదుకునే విధంగా టెండర్లు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. అలాగే, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పై కఠినచర్యలు తీసుకోవాలని అధికారులకు చెబితే మమ్మల్ని అరెస్ట్ చేస్తున్నారని జోగి రమేష్ మండిపడ్డారు.

# దరఖాస్తుల సమయంలో ఐచ్ఛికాన్ని అడగటం సరికాదు

## డీఎస్సీపై సింగిల్ జడ్జికి హైకోర్టు ధర్మాసనం సూచన

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** డీఎస్సీ దరఖాస్తు దాఖలు సమయంలోనే అభ్యర్థుల నుంచి పోస్టుల ప్రాధాన్యం(ప్రిఫరెన్స్) ఐచ్ఛికాన్ని కోరడం సరికాదని హైకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్‌జీటీ),స్కూల్ అసిస్టెంట్(ఎస్‌ఏ) పోస్టుల భర్తీ విషయంలో మెరిట్ లిస్ట్ తయారీ అనంతరం అభ్యర్థుల నుంచి ఐచ్ఛికాలు కోరి ఉండాల్సిందని పేర్కొంది. ప్రస్తుతం ఈ వ్యవహారం సింగిల్ జడ్జి వద్ద పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ఇరుపక్షదల వాదనలూ విని 4 వారాల్లో ఈ అంశాన్ని తేల్చాలని పేర్కొంది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్,జస్టిస్ హరిహరనాథ్ శర్మతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

## మోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఏపీ సిఎం చంద్రబాబు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సరైన సమయంలో సరైన నాయకుడు దొరకడం మన అదృష్టమన్నారు. నిబద్ధత,ధృఢ సంకల్పంతో దేశాన్ని నడిపిస్తున్నారని చంద్రబాబు కొనియాడారు. ‘సబ్ కా సాథ్,సబ్ కా వికాస్’ ఆయన చేపట్టిన సాహసోపేతమైన సంస్కరణ అని పేర్కొన్నారు. ప్రజలు,దేశ శ్రేయస్సు పట్ల మోడీకి ఉన్న నిబద్ధత ఎంతో మంది జీవితాలను ప్రభావితం చేసిందన్నారు. ఆరోగ్యం,అపరిమిత శక్తితో దేశానికి మరింత సేవ చేయాలని కోరుకుంటున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు.

# సోషల్ మీడియాలో కించపరిచే పోస్టులపై మంత్రి వర్గ ఉప సంఘం ఏర్పాటు

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:**సోషల్ మీడియాలో పనికివచ్చే సమాచారం ఉన్నా కొందరిని టార్గెట్ చేస్తూ వ్యక్తిగతంగా దూషిస్తూ పోస్టులు పెట్టడం, వాటిని వైరల్ చేయడంతో చాలా మంది ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి. ఇక,మహిళలు అని కూడా చూడకుండా అసభ్యపదజాలంతో పెట్టే కొన్నిపోస్టులు, వాటితో పాటు వారి కుటుంబాలను కూడా తీవ్రంగా కలిచివేస్తున్నాయి. ఇక,కొన్ని వీడియోలు పెట్టి వైరల్ చేయడంతో అది నిజమా? అబద్ధమా? అని తెలుసుకోవడానికి తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి. దీనిపై సీరియస్‌గా దృష్టిపెట్టింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోషల్ మీడియాలో మహిళలను కించపర్చే పోస్టలపై ప్రభుత్వం మంత్రి వర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది..దీనిపై ఒకటి,రెండు రోజుల్లో అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయమంది...సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు,మహిళలను కించపర్చే ప్రచారాలపై మంత్రి వర్గ ఉపసంఘం అధ్యయనం చేయనుంది .,శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం ఈ బిల్లు ప్రవేశపెట్టనుంది.

# నెత్తురోడిన ఛత్తీస్‌గఢ్

## ఇన్‌ఫార్మర్ల నెపంతో ఇద్దరు పౌరులను హతమార్చిన మావోయిస్టులు

## ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు నక్సల్స్ హతం

**రాయ్‌పూర్, సెప్టెంబరు 17:** ఆయుధాలు వదిలేస్తాం శాంతి చర్చలకు సిద్ధం, ఓ నెల రోజుల పాటు యాంటీ- మావోయిస్టుల ఆపరేషన్ నిలిపివేయాలని కోరుతూ మావోయిస్టులు ప్రకటించిన 24 గంటల్లోనే నక్సల్స్ దుశ్చర్యకు పాల్పడారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, దంతేవాడ జిల్లాల్లో ఇద్దరు పౌరులను పోలీస్ ఇన్‌ఫార్మర్ల నెపంతో హతమార్చారు. ఈ రెండు ఘటనలు మంగళవారం అర్ధరాత్రి జరిగినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. అటు బీజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా బుధవారం మధ్యాహ్నం 3గం.ల సమయంలో మావోయిస్టులు ఎదురుపడగా, కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందినట్లు బీజాపూర్ పోలీసులు తెలిపారు. ఘటనా స్థలం నుంచి ఒక 303 రైఫిల్, ఒక బ్యారెల్ గ్రనేడ్ లాంచర్(బీజీఎల్), పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వివరించారు.


సిఎస్ విజయానంద్‌తో చర్చిస్తున్న జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు సయాని విజయ భారతి

# సిఎస్‌ను కలిసిన జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు

## పోలవరం నిర్వాసితుల సమస్యలపై సమీక్ష

విజయవాడ, సెప్టెంబర్ 17,ప్రభాతవార్తప్రతినిధి:జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు సయాని విజయ భారతి బుధవారం సీఎస్ కె.విజయానంద్ ను విజయవాడ సీఎస్ క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పోలవరం నిర్వాసితుల సమస్యలతో పాటు గుండ్లకమ్మ ప్రాజెక్టు తదితర అంశాలపై సీఎస్ తో సమీక్షించారు. పోలవరం ప్రాజెక్టు లో భూములు కోల్పోయిన నిర్వాసితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు చేపట్టిన చర్యలు చేపట్టిందని సీఎస్ వివరించారు.భవిష్యత్తులో వారి కోసం తీసుకునే చర్యలు తదితర అంశాలపై ఒక రోడ్ మ్యాప్ తయారు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని, ఇదే విషయాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ కు కూడా అందించాలని సీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ డిప్యూటీ రిజిస్ట్రార్ ( న్యాయ విభాగం) ఇంద్రజిత్ కుమార్, నీటి పారుదల శాఖ ప్రభుత్వ సలహాదారు వెంకటేశ్వర రావు, పోలవరం ప్రాజెక్ట్ పరిపాలన అధికారి అభిషేక్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. స్మరణ్ రాజ్,నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

18-09-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
ద్వాదశి రా.11.27,
పుష్యమి ఉ.6.32
వర్జ్యం : రా.7.38-9.16
దు.ఉ.10.01-10.50, 2)మ.2.53-మ.3.42
శుభసమయం: ఉ.6.30-7.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** రాబోయే కాలములో చెల్లించవలసిన ధనమును గూర్చి, ఇప్పుడే ఘర్షణ పడవద్దు.

**వృషభం:** ఆర్థిక విషయములలో నిజముగా సహాయపడే వారెవరో మీరు గ్రహించగలుగుతారు.

**మిథునం:**మీలోని వ్యక్తిగత ప్రతిభ, మంచి తనమును కార్యాలయములోని ఉన్నతాధి కారుల గుర్తింపునకు నోచుకుంటాయి.

**కర్కాటకం :** దూర ప్రాంతాలలోని ఆత్మీయుల క్షేమ సమాచారం ఆనందం కలిగిస్తుంది.

**సింహం:**మిత్రవర్గంతో కలిసి చర్చలు సాగిస్తారు. చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేసారు.

**కన్య :** మాటల చాతుర్యంతో ఎంతటి వారినైనా ఆకట్టుకుంటారు. ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి.

**తుల :** సన్నిహితుల సహాయంతో ముందుకు సాగుతారు. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**వృశ్చికం:** మీ తొందరపాటు మాటల వల్ల మిత్రులతో శతృత్వం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** ముఖ్యులతో పరిచయాలు ఏర్పడతాయి. కొత్తపెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మకరం:** ప్రయాణాలు లాభిస్తాయి. సంతానం వలన మానసిక శాంతి గోచరిస్తోంది.

**కుంభం:**వివిధ సమాచార సాధనములను వినియోగించు కొని తగిన ప్రయోజనాలను విజయాలను సాధిస్తారు.

**మీనం :** ఉద్యోగ, ఉన్నతావకాశములు లభిస్తాయి. రాజకీయ అధికార ప్రాప్తి సూచనలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మిథున్ రెడ్డిని కస్టడీకి అప్పగించాలంటూ ఎసిబి కోర్టులో సిట్ పిటిషన్

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఏ4 నిందితుడు ఎంపీ మిథున్ రెడ్డిని కస్టడీకి అప్పగించాలంటూ బుధవారం కోర్టులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారించేందుకు ఎంపీ మిథున్ రెడ్డిని తమకు ఐదు రోజులపాటు అప్పగించాలంటూ సిట్ పిటిషన్ దాఖలు చేసింది. అయితే మద్యం కుంభకోణంలో అరెస్టయిన ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు.మరోవైపు ఇదే కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, గోవిందప్ప బాలాజీలకు ఇప్పటికే షరతులతో కూడిన బెయిల్ మంజూరు అయ్యింది. ఇక ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి మాత్రం ఇంకా బెయిల్ రాలేదు.

# పవన్ హీరోగా నటించిన ఓజీ సినిమా టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతి

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఓజీ సినిమా టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతిస్తూ ఏపీ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కుమార్ విశ్వజిత్ మెమో జారీ చేశారు. ఓజీ సినిమా ఈనెల 25న రిలీజ్ కానున్నది,ఈ క్రమంలో ఓజీ సినిమా బెనిఫిట్ షో ను 25వ తేదీ అర్ధరాత్రి ఒంటి గంటకు రూ.1000 టికెట్ రేట్‌తో ప్రదర్శించుకునేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సింగిల్ స్క్రీన్ థియేటర్లలో టికెట్ రేట్ రూ. 125 గాను, అలాగే మల్టీప్లెక్స్‌లలో రూ.150 గాను నిర్ధారించారు. ఈనెల 25వ తేదీ నుంచి అక్టోబర్ 4వ తేదీ వరకు ఈ టికెట్ రేట్లు అమల్లో ఉంటాయని వెల్లడించింది.


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎ ఎస్ పి

# ఇసుక టిప్పర్‌ను ఢీకొన్న కారు

>> వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి విషయం తెలుసుకొని మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సంగం మండలం పెరమన సమీపంలో అనేక సార్లు ప్రమాదాలు జరిగి అమాయకులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈప్రాంతంలో హైవే అధికారులు ఏదో ఒక హెచ్చరికలు,జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

18-09Pg3exHMNWJQEP.qxd:18-09Pg3exHMNWJQEP.qxd 1/1/02 6:23 AM Page 1





## హ్యాపీ బర్త్‌డే మోడీజీ మీ నాయకత్వంలో దేశం అగ్రగామిగా ఉండాలి

### - ప్రధానికి తెలిపిన డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాధారణ స్థితి నుంచి దేశాన్ని నడిపించే నాయకుడిగా ఎదిగిన మోడీ...క్రమశిక్షణ, కట్టుబాటుతో దేశానికి మార్గదర్శకుడిగా నిలి చారని పేర్కొన్నారు. ఇక,ఆత్మ నిర్బార్ భారత్ పేదల పట్ల కరుణ,అణగారిన వర్గాల పట్ల అంకితభావానికి నిదర్శనం అన్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో ప్రతి భారతీయుడిని దేశ నిర్మాణంలో భాగస్వామి చేస్తున్నారు. విశ్రాంతి లేకుండా రాత్రింబవళ్లు కష్టపడుతూ ప్రజలతో మమేకమై ప్రధాని మోడీ పని చేస్తున్నారని డిప్యూటీ సిఎం పవన్ చెప్పుకొచ్చారు. ఇక,ప్రపంచ వేదికపై భారతదేశం యొక్క ప్రతిష్టను నిలబెట్టాడు ప్రధాని మోడీ దౌత్యం ఆమోఘమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. సంప్రదాయం ఆధునికత చేస్తూ గ్లోబల్ సహకారం సాధిస్తున్నారు... ధైర్యం, నిజాయితీ,ఆధ్యాత్మిక శక్తికి నరేంద్రమోడీ నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. దేశ ఏకత్వం,పురోగతి,అంతర్జాతీయ స్థాయిలో భారత ప్రతిష్ట కోసం మోడీ అలుపెరగని కృషి చేస్తున్నారని కొనియాడారు. పుట్టినరోజు సందర్భంగా ప్రధాని మోడీ ఆరోగ్యం,దీర్ఘాయుష్షు కలగాలని పవన్‌కళ్యాణ్ ప్రార్థించారు పోలీసులు అలా సున్నితంశాలపై దృష్టి సారించాలని ఎక్స్‌వేదికగా మరో ట్వీట్‌లో పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అభిమాన హీరోల పేరిట ఏర్పాటు చేస్తున్న ప్లెక్సీలు కుల ఘర్షణలకు దారితీస్తున్నాయి. వాటిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పోలీసులకు సూచించారు

# దేశాభ్యున్నతికి స్త్రీశక్తి అత్యంత కీలకం

### రాష్ట్రంలో స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్‌ను ప్రారంభించిన గవర్నర్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏ దేశమైనా పరిపూర్ణాభివృద్ధి చెందాలంటే అక్కడ స్త్రీలు ఆరోగ్యవంతులుగా,సాక్షరత కలిగి ఉండాలని గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ అన్నారు.స్త్రీ విద్యావంతురాలైతే ఆ కుటుంబమంతా బాగుపడుతుందన్నారు.,ఆమె ఆరోగ్యంగా ఉంటే మొత్తం వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. దేశాభ్యున్నతికి స్త్రీ శక్తి అత్యంత కీలకమన్నారు.స్త్రీలు మంచి జ్ఞానవంతులు,ఆలోచనాపరులు,వారు బాగుంటే మొత్తం వ్యవస్థ పటిష్టంగా ఉంటుందన్నారు.భారత ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో బుధవారం ప్రారంభించారు.స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ ప్రచార పత్రాన్ని ఆవిష్కరించారు.అనంతరం జాతీయ స్థాయిలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ వికసిత్ భారత్ ప్రయాణంలో మహిళలు, యువత, పేదలు, రైతులు మూల స్తంభాలని, వారి సంక్షేమానికి సంబంధించిన పథకాలను జాతికి అంకితం చేస్తూన్నానన్నారు. మన దేశ పురోగమనానికి పునాది స్త్రీ శక్తీ అని, ఒక తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఇల్లు మొత్తం క్షేమంగా ఉంటుందని, అలాంటి తల్లి అనారోగ్యం పాలైతే కుటుంబ వ్యవస్థ మొత్తం కుప్పకూలుతుందని ప్రధాని మోదీ అన్నారు. అందుకే మహిళలకి ఆరోగ్యం, పై అవగాహన కల్పించి బలమైన కుటుంబాన్ని నిర్మించాలనే ఉద్దేశ్యంతో ఈ స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి దేశంలోని తల్లులకి మరియు సోదరీమణులకు అంకితం చేస్తున్నామన్నారు. అనంతరం ప్రధాని ప్రసంగాన్ని కీలకంగా ప్రస్తావిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం,సంక్షేమం కొరకు మొదలుపెట్టిన ఈ స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని వర్చ్యువల్ విధానంలో మధ్యప్రదేశ్‌లోని ధార్ ప్రధాని ప్రారంభించారని వివరించారు. ఇటువంటి ప్రతిష్టాత్మక ప్రచార కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సెప్టెంబరు 17 నుండి ప్రారంభమయి అక్టోబర్ 2న గాంధీ జయంతి వేడుకలతో ముగియనున్నట్లు వివరించారు. మంచి ఆరోగ్యవంతమైన సమాజం కోసం స్త్రీలకు మంచి పోషకాహారం,విద్యా,వైద్యం అందిద్దామన్నారు. దేశ వ్యాప్తంగా ప్రధాని చేపట్టిన కార్యక్రమాల వల్లన ఏటువంటి వైద్యాన్ని అయినా నియంత్రించే,నివారించే వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఏపీలో తమ ప్రభుత్వం వైద్యరంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.క్యాన్సర్ వంటి వ్యాధులను పూర్తిగా నియంత్రించేందుకు అనేక కీలక చర్యలు చేపట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ వేదిక వద్ద ఏర్పాటు చేసిన మోడల్ హెల్త్‌కేర్ కియోస్కలను సందర్శించి వైద్య నిపుణులు. రోగులతో సంభాషించారు.



## టిటిడిలో దుమారం రేపుతున్న విగ్రహా వివాదం

- మహావిష్ణువు విగ్రహానికి అపచారమంటూ భూమన నిరసన
- శనీశ్వరుని విగ్రహామంటూ బోర్డుసభ్యుల వివరణ

**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతిదేవస్థానాన్ని ఇప్పుడు కొన్నేళ్ళ క్రిందట అలిపిరి వద్ద నిర్లక్ష్యంగా పడేసిన విగ్రహం తాజా వివాదానికి దారితీసింది. అలిపిరి లింకుబస్టాండ్ సమీపంలో రోడ్డుపై ఉన్న శ్రీమహావిష్ణువు విగ్రహం నిర్లక్ష్యంగా పడేశారంటూ టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మంగళవారం అక్కడ పూజలు చేసి, ఆయన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. అయితే అదే సమయంలో టిటిడి బోర్డు సభ్యులు కూడా అదీ శనీశ్వరుని విగ్రహమంటూ, భూమన రాజకీయదిగజారుడు వ్యాఖ్యలకు ఇదో తార్కాణమంటూ ప్రతి స్పందించి వ్యాఖ్యలు చేశారు. ఎప్పుడో రెండు దశాబ్దాల క్రిందట పడేసిన విగ్రహం ఇప్పుడు రాజకీయ వివాదాలకు కారణంగా మారింది. అలిపిరి పాదాలచెంత ఉన్నది మహావిష్ణువు విగ్రహం కాదని, శనీశ్వరుడి విగ్రహమని టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ఆయన అసత్యవ్యాఖ్యలు హిందూ మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని, భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయనేది టిటిడి వైపునుండి వ్యాఖ్యలు. ఈ వివాదంపై టిటిడి డిప్యూటీ ఇఒ గోవిందరాజు ఫిర్యాదుతో అలిపిరి పోలీసులు 338/2025 క్రింద కేసు నమోదు చేశారు. బుధవారం అలిపిరి పోలీసులు భూమన కరుణాకర్‌రెడ్డి ఇంటికి వెళ్ళి నోటీసులు అందజేశారు. అయితే అదీ అసలుమహావిష్ణువు విగ్రహం కాదని,అదీ ఇరవైసంవత్సరాల క్రిందట కన్నాచారి అనే శిల్పి చెక్కిన అసంపూర్తి శనీశ్వరస్వామి విగ్రహమని స్పష్టం చేశారు. ఈ విగ్రహాన్ని తయారుచేయమని చెప్పిన వ్యక్తి తరువాత పట్టించుకోకపోవడంతో ఈ అసంపూర్తి విగ్రహాన్ని అలిపిరి లింక్‌బస్టాండ్ సమీపంలో ఉంచారని, దీనికి టిటిడికి ఎలాంటి సంబంధంలేదని తెలిపారు. టిటిడిని అప్రతిష్టపాలు చేయడానికి భూమన కరుణాకర్‌రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో ఉద్దేశపూర్వకంగా ఇలా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.అయితే తాను టిటిడి ఛైర్మన్‌గా రెండు సార్లు పనిచేశానని, తనపై ఉద్దేశపూర్వకంగానే కేసు పెట్టారని తెలిపారు. గద,శంఖుచక్రాలు ధరించిన విగ్రహం శనీశ్వరుడి విగ్రహం ఎలా అవుతుందని, అదీ మహావిష్ణువు విగ్రహమేనని ఆయన ప్రధాన అరోపణ, అయితే బుధవారం భూమనకు పోలీసులు 41 ఏ నోటీసులు జారీ చేయడం, నేడు(గురువారం) తిరుపతి డిఎస్పీ కార్యాలయానికి రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే తాను కొద్దిరోజులు బిజీగా ఉంటానని పోలీసులకు ఆయన వివరణ ఇచ్చారు. వీలు చూసుకుని రావాలంటూ అలిపిరి పోలీసులు సూచించారు. 23వతేదీ వచ్చే మంగళవారం విచారణకు హాజరువుతానని పోలీసులకు భూమన కరుణాకర్‌రెడ్డి స్పష్టం చేసినట్లు తెలిపారు.

## పరిశుభ్రమైన భారతావనే రైల్వే లక్ష్యం

### స్వచ్ఛోత్సవ్ కార్యక్రమంలో డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా



**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 17,ప్రభాతవార్త** జాతిపిత మహాత్మగాంధీ కలలుగన్న పరిశుభ్రమైన భారతావని సాధించడమే రైల్వే ప్రధాన లక్ష్యమని డిఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛభారత్-స్వచ్ఛ రైలు కార్యక్రమం 11వ వార్షికోత్సవం సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పర్యావరణ పరిరక్షణ గృహ సంరక్ష విభాగం ఆద్వర్యంలో బుధవారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన స్వచ్ఛోత్సవ్ కార్యక్రమంలో స్వచ్ఛ రైలు-స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతాహీసేవ-25 కార్యక్రమం రాయలసీమ జిల్లాలతో పాటు గుంతకల్లు రైల్వే డివిజన్ వ్యాప్తంగా ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా డిఆర్‌ఎం గుప్తా రైల్వే సిబ్బందిచే స్వచ్ఛతాహీసేవ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం స్టేషన్ ప్రాంగణంలో జరిగిన కార్యాక్రమంలో అదనపు డిఆర్‌ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆయా విభాగాల ఉన్నతాధికారులు జితేంద్ర కుమార్,మణికుమార్,సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్, రైల్వే ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ మధుసూదన రావు,స్టేషన్ మేనేజర్ మురారి లాల్ మీనా, ఆయా విభాగాలకు చెందిన సీనియర్ సబార్డినేట్లు, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది, కార్మిక సంఘాల ప్రతినిధులు,రైల్వే ఉన్నత పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17న బుధవారం స్వచ్ఛత అవగాహన, స్వచ్ఛమైన సంభాషణ కార్యక్రమాలను నిర్వహించారు.

## రాజధానికి అసైన్డ్ భూములిచ్చిన రైతులకు ఊరట

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని కోసం అసైన్డ్ భూములిచ్చిన రైతులకు ఏపీ ప్రభుత్వం ఊరట కల్పించింది.గతంలో అసైన్డ్ భూములను ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీయే కు ఇచ్చిన వారికి రిటర్నబుల్ ప్లాట్ లలో అసైన్డ్ అని పేర్కొన్న ప్రభుత్వం.ఈ మేరకు బుధవారం ల్యాండ్ పూలింగ్ చట్టంలో 9.24 లోని కాలం నంబర్ 7, రూల్ నంబర్ 11 (4) క్లాజ్ ను మారుస్తూ జీవో జారీ చేసిన ప్రభుత్వం.ఇందుకు అనుగుణంగా జీవో నంబర్ 187 ను పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ విడుదల చేసారు.గత జీవో.అసైన్డ్ అని ఉండటంతో తమ ప్లాట్ లు అమ్ముడు పోవడం లేదని ప్రభుత్వానికి రైతులు తెలిపారు..అసైన్డ్ రైతులు ఇచ్చిన భూములకు కూడా రిటర్నబుల్ ప్లాట్ల లో అసైన్డ్ అనే పదం తీసివేసి పట్టా భూమి అని పేర్కొనాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు.ఈ అంశంపై సీఎం చంద్రబాబు నిన్న ముగిసిన కలెక్టర్ల రెండు రోజుల సదస్సులో కీలకంగా ప్రస్తావించారు.చట్టంలో మార్పుకు ఆయన అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేసారు.ఈ క్రమంలో ల్యాండ్ పూలింగ్ చట్టంలో అసైన్డ్ అనే పదాన్ని తీసివేస్తూజీవో నంబర్ 187 ను పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ విడుదల చేసారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న ఎంబిబిఎస్ సీట్లు

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రం లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు వైద్య కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానిఆకి ఎంబీబీఎస్ మొదటి విడత ప్రవేశాలు ముగిసాయి.ఈ క్రమంలో .తాజాగా కొన్ని కళాశాలలకు జాతీయ వైద్య కమీషన్ (ఎన్‌ఎంసీ)అనుమతిలిస్తోంది. ఇప్పటికే చిత్తూరు జిల్లాలో అన్నా గౌరి ప్రైవేటు వైద్య కళాశాలలో సీట్లను 150 నుంచి 200కు పెంచామని, ఒంగోలు రిమ్స్ వైద్య కళాశాలలో ప్రస్తుతం ఉన్న 120 సీట్లను 150కి పెంచామని, ఒంగోలు రిమ్స్ వైద్య కళాశాలలో ప్రస్తుతం ఉన్న 120 సీట్లను 150కి పెంచామని ఎన్‌ఎంసీ తాజాగా వెల్లడించింది. రాజమహేంద్రవరం,చినకాని ప్రైవేటు వైద్య కళాశాలల్లో 50 సీట్లకు అనుమతులు వస్తున్నాయని ఆయా కళాశాల వర్గాలు చెబుతున్నాయి.

## పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక కిట్‌లు

### - పంపిణీ చేసిన మంత్రి రవీంద్ర,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హాసీం బేగ్



**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్త** మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికులకు కొబ్బరినూనె,డిటర్జెంట్ సోప్స్, చెప్పులతో ఉన్న కిట్‌లను మంత్రి కొల్లు రవీంద్రతో పాటు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హాసీం బేగ్‌లు తమ చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు.అనంతరం 45వ డివిజన్‌లో జైలు డ్రైన్,10వ డివిజన్‌లో జిల్లా కోర్టు సెంటర్‌లో సాయిబాబా గుడి పక్కన కల్వర్టు పనులను ప్రారంభించారు. 16వ డివిజన్‌లోని దత్తాశ్రమం ఎదురు సందులో మెయిన్ డ్రైన్ కల్వర్టులు,రెండు కొత్త సిసి రోడ్ల పనుల్లోను.విశ్వకర్మ జయంతి కార్యక్రమంలోను,22వ డివిజన్‌లోని ట్రావెలర్స్ బంగ్లావద్ద మున్సిపల్ కార్యాలయానికి ప్రహరీ గోడ నిర్మాణ పనులను ప్రారంభించారు.

## సచివాలయంలో పనిచేసే సెక్షన్ ఆఫీసర్లకు అసిస్టెంట్ సెక్రటరీలుగా ప్రమోషన్లు

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సచివాలయంలో పనిచేసే 50 మంది సెక్షన్ ఆఫీసర్లకు అసిస్టెంట్ సెక్రటరీలుగా ప్రమోషన్లను ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, 2023లో గత ప్రభుత్వం అనాలోచితంగా ఉత్తర్వులు ఇవ్వడం వల్ల రెండు సంవత్సరాల పాటు ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు వచ్చాయని ఏపీ ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. గత ప్రభుత్వ తప్పిదాలను సరిదిద్ది ప్రమోషన్లు పునరుద్ధరించినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయం ద్వారా 50 మంది అధికారులకు ప్రమోషన్ వచ్చింది. త్వరలో మరో 100 - 150 మంది అధికారులకు కూడా ప్రమోషన్లకు మార్గం సుగమం అయింది. మొత్తంగా 50 మంది సెక్షన్ ఆఫీసర్లకు అసిస్టెంట్ సెక్రటరీలుగా ప్రమోషన్లను ఇస్తూ.. మరో 150 మంది అధికారులకు ప్రమోషన్ల మార్గాన్ని క్లియర్ చేస్తూ ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.

## తిరుపతి - చెన్నై సప్తగిరి ఎక్స్‌ప్రెస్ రైలుకు ఎల్‌హెచ్‌బి బోగీలు

**తిరుపతి,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా దక్షిణమధ్యరైల్వేశాఖ ప్రయాణీకులకు మరింత సౌకర్యవంతంగా సేవలందించేందుకు చూస్తోంది. తిరుపతి అంతర్జాతీయ స్థాయి రైల్వేస్టేషన్‌గా అభివృద్ధి విస్తరణ జరుగుతున్న సమయంలో ప్రయాణీలకు సేవలు కూడా ధీటుగా అందించాలనే సదుద్దేశ్యంతో తొలిసారిగా తిరుపతి- చెన్నైసెంట్రల్ మధ్య నడిచే సప్తగిరిఎక్స్‌ప్రెస్ రైలుకు ఎల్‌హెచ్‌బీ బోగీలను అమర్చుతున్నారు .ఈ కోచ్‌లు అందుబాటులోకి రావడం తొలిసారిగా కావడంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు అమర్చిన సప్తగిరి ఎక్స్‌ప్రెస్‌రైలు ఈనెల 20వతేదీ నుండిప్రయాణీకులకు అందుబాటులోకి రానుంది. తిరుపతి యాత్రాస్థలం ప్రాధాన్యత దృష్ట్యా ప్రతిరోజూ తిరుపతి నుండి పుత్తూరు, నగరి, తిరుత్తణి, అరక్కోణం మీదుగా చెన్నైకి ప్రయాణీకులు అనూహ్యంగానే ప్రయాణిస్తున్నారు. రోజుకు సరాసరి తిరుపతి నుండి చెన్నైకి వందల సంఖ్యలో పలు రకాల వ్యాపారాలు, ఇతరత్రా ప్రైవేట్ ఉద్యోగాలు, ఇంజనీరింగ్ కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు ప్రయాణీస్తున్నారు. ఇక చెన్నై నుండి తిరుపతికి వచ్చే ఈ రైల్లో యాత్రికులు కూడా రద్దీగానే ఉంటారు. రోజుకు రెండుసార్లు తిరిగే ఈ రైలును ఇప్పుడు అధునాతనంగా అన్ని హంగులతో బోగీలు మార్పు చేస్తున్నారు. సప్తగిరిఎక్స్‌ప్రెస్ రైలు 16053/16054, 16057/16058 నంబర్లతో ఆధునిక ఎల్‌బిహెచ్ కోచ్‌లతో నడుస్తాయి. ఈ కోచ్‌లకు మారిన తరువాత రైళ్ళ కూర్పులో మార్పులు ఉంటాయి. ఇందులో ఒక ఏసి ఛైర్‌కోచ్, 10 ఛైర్‌కార్‌కోచ్‌లు,4 జనరల్ సెకండ్‌క్లాస్ కోచ్‌లు ఉంటాయి. అదనంగా దివ్యాంగులకు అనుకూలంగా ఒక సెకండ్‌క్లాస్ కోచ్,ఒక లగేజీ కమ్ బ్రేక్ వ్యాన్ కూడా రైల్లో ఉంటుంది. జర్మనీకి చెందిన సంస్థ డిజైన్‌చేసిన బోగీలు. ఐసిఎఫ్‌తో రూపొందించిన బోగీలకంటే ఈ ఎల్‌హెచ్‌బీ బోగీలు మరింత సౌకర్యవంతంగా ఉంటాయి. గరిష్టంగా 160 కిలోమీటర్ల వేగానికి అనుగుణంగా ఈకోచ్‌లు రూపొందించారు.

# తిరుమల సమాచారం

## ఆన్‌లైన్‌లో డిసెంబర్ నెల ఆర్జితసేవా టికెట్లు

### -22న వర్చువల్ సేవా టిక్కెట్లు - అంగప్రదక్షిణ లక్కీడిప్ విధానంలో 23న శ్రీవాణి టిక్కెట్లు

**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి రోజువారీ,వారాంతపు ఆర్జితసేవలకు సంబంధించి డిసెంబర్‌నెలకోటా టిక్కెట్లు గురువారం ఉదయం నుండి టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఇందుకు టిటిడి ఐటి విభాగం అన్ని ఏర్పాట్లుచేసింది.శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాల టిక్కెట్ల దర్శన సమయం సాయంత్రం 4.30గంటలకు నిర్ణయించింది. అంగప్రదక్షిణ టోకెన్లు ఆన్‌లైన్ లక్కీడిప్‌లో జారీచేస్తారు .నేడు 18వతేదీ ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల చేస్తే 20వతేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవచ్చు. ఈ టిక్కెట్లు పొందిన భక్తులు 20వతేదీ నుండి 22వతేదీ మధ్యాహ్నం 12గంటలలోపు సొమ్ముచెల్లించి టిక్కెట్లు మంజూరవుతాయి. 22వ తేదీ ఉదయం 10గంటలకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవల టిక్కెట్లను విడుదల చేయనుంది. 22న ఆన్‌లైన్‌లో వర్చువల్ సేవా టిక్కెట్లను మధ్యాహ్నం 3గంటలకు విడుదలవుతాయి. శ్రీవాణి టిక్కెట్లు 23న ఉదయం 11గంటలకు, వృద్ధులు దివ్యాంగులు దర్శన కోటా ఆగస్ట్ 23న మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తారు. 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటా 24న ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. గదుల కోటాను మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. భక్తులు ఆన్‌లైన్‌లో స్వామివారి దర్శన టిక్కెట్లును "టిటిదేవస్థానమ్స్.ఎపి.జివొవి.ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

## తిరుమలలో భారీ వర్షం

### - ఆలయం పరిసరాలు జలమయం

**తిరుమల,సెప్టెంబర్17ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో బుధవారం వేకువజామున నుండి ఉదయం 8గంటల వరకు తిరుమలలో జోరువాన కురిసింది. వేకువజామున 4గంటలనుండి మోస్తరుగా కురిసిన వాన ఆ తరువాత భారీగా పడింది. ఉదయం తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చిన ప్రముఖులు, భక్తులు గొడుగులక్రింద సేదదీరారు. అంతేగాక వానలోనే స్వామివారిని దర్శించుకున్నారు. జోరువానతో తిరుమలలో వాతావరణం పూర్తిగా మారిపోయింది. చల్లటిగాలులు వీస్తున్నాయి.

## శ్రీవారి సేవలో సినీప్రముఖులు



**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు సినీప్రముఖులు తెలిపారు. బుధవారం ఉదయం నైవేద్యవిరామసమయంలో మాజీమంత్రి ,సినీనటి ఆర్‌కెరోజా, రవళి, జ్యోతి, సినీ దర్శకుడు చందు మొండేటి, కార్మికశాఖామంత్రి వాసంశెట్టి సుభాష్‌లు వేర్వేరుగా ఆలయంలోనికిచేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీవారి దర్శనం బాగా జరిగిందని, తిరుమలలో ఏర్పాట్లు బావున్నాయని తెలిపారు.

## ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్‌కు రూ.5లక్షలు విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 17ప్రభాత వార్తప్రతి నిధి:** టిటిడి ఎస్వీ గోసంరక్షణట్రస్ట్‌కు దాత విరాళ మందించాడు. బెంగుళూరుకు చెందిన నందన పుడ్స్‌ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండి ఎం.రవిచంద్ర దాత తరపునప్రతినిధి ఉమాపతి 5లక్షల రూపాయలు డిడిని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు బుధవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో అంద జేశాడు.

## ప్రతి ఇంటికి ఒక వ్యాపారి ఉండేలా చేయడం ప్రభుత్వ లక్ష్యం :మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయవాడ, సెప్టెంబర్ 17,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రతి ఇంటికి ఒక వ్యాపారి ఉండేలా చేయడం తమ ప్రభుత్వ లక్ష్యమని ఈ దిశగా బిజినెస్ డెవలప్మెంట్ సర్వీస్ ప్రొవైడర్లు కీలక పాత్ర పోషించాలని ఎంఎస్ఎంఈ మంత్రి శ్రీనివాస్ కొండపల్లి తెలిపారు. ఆయన సురంపల్లి ఏఎల్ఈఏపి ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో బుధవారం జరిగిన బిడిఎస్ సర్టిఫికేట్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, ఎంఎస్ఎంఈలు రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అవసరమని చెప్పారు. బిడిఎస్ ప్రొవైడర్లు సాంకేతిక సలహాలు, వ్యాపార సలహాలు, మార్కెట్ లింకేజీలు అందించి పారిశ్రామికవేత్తలకు తోడ్పడాలని సూచించారు. ఈ సందర్భంగా 53 మంది బిడిఎస్ ప్రొవైడర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. అంతేకాకుండా బిజినెస్ డెవలప్మెంట్ సర్వీస్ ప్రొవైడర్స్ ట్రైనింగ్ మాన్యువల్ ను ఆవిష్కరించారు. ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ అమలు సంస్థగా ఏఎల్ఈఏపి తో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఐదుగురు చొప్పున మొత్తం 1,200 మంది బిడిఎస్ ప్రొవైడర్లను ఎంపిక చేయాలని నిర్ణయించారు. కార్యక్రమంలో భాగంగా కుప్పంలో మహిళలకు ప్రత్యేకంగా ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు చేస్తున్న ఏఎల్ఈఏపి ప్రయత్నాన్ని మంత్రి ప్రశంసించారు. అదే విధంగా విజయనగరంలో కూడా ఇలాంటి ఎస్టేట్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ సర్ప్ సీఈఓ వి.కరుణ, ఏఎల్ఈఏపి అధ్యక్షురాలు రమా దేవి కన్నెగంటి, స్కిల్ డెవలప్మెంట్ సెల్ వైస్ ఛైర్‌పర్సన్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్ప్ - ఏఎల్ఈఏపి మధ్య ఒప్పందం కుదిరింది. దీని ద్వారా గ్రామీణ పారిశ్రామిక వేత్తలు, స్వయంసహాయక సంఘాలకు సాంకేతిక జ్ఞానం, శిక్షణ, వ్యాపార సంబంధాలు లభిస్తాయి.



బీడీఎస్ పత్రాలను ప్రయోజనదారులకు అందజేస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

## మద్యం కుంభకోణం కేసులో దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి!

### - అనుబంధ అభియోగపత్రంలో వైకాంగ్రెస్ ఎమ్మెల్యే శివప్రసాద్‌రెడ్డి పేరు!

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో తాజాగా దర్శి వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఏ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. గత ఎన్నికల్లో ఓటర్లకు పంపిణీ చేసేందుకు మద్యం ముడుపుల సొమ్మును ఆయనకు అందచేసినట్లు సిట్ దర్యాప్తులో తేలింది. దీంతో తాజాగా దాఖలు చేసిన రెండో అనుబంధ అభియోగపత్రంలో శివప్రసాద్‌రెడ్డి పేరు ప్రస్తావించింది. గతేడాది మే 13న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ జరగ్గా,కొద్దిరోజుల ముందు అంటే ఏప్రిల్ 21,22 తేదీల్లో చెవిరెడ్డి భాస్కరరెడ్డి,బాలాజీకుమార్ యాదవ్ ప్రకాశం జిల్లా పొదిలిలో ఉన్నట్లు సిట్ అభియోగపత్రంలో పేర్కొంది.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA, Visakhapatnam invites the following tenders on "e" Procurement Platform for 4 No. of works with a total ECV of Rs.608.88 Lakhs with last dates varying from 23-09-2025, 03-10-2025 & 04-10-2025.
For further details logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

వార్త


మీ ప్రతిమాటనూ, చర్యనూ పొగిడేవారి గురించి పట్టించుకోకూడదు. మీ పొరపాట్లను 'హెచ్చరించే వారి గురించి ఆలోచించాలి.

-డబ్ల్యు ఎమర్సన్

# వలసల బెడద !

ప్రపంచంలోని ఎన్నో దేశాల ప్రజలు ఇతర దేశాలకు బ్రతుకు తెరువు కోసం వలస వెళ్తున్నారు. కొన్ని దేశాలు కరవుతో అల్లాడుతుంటే మరికొన్ని దేశాలు యుద్ధ జ్వాలల్లో చిక్కుకునినిలువ నీడ, ఆకలి దప్పులు తీరే దారిలేక శరణార్థులుగా ఇతర ప్రత్యామ్నాయ ప్రాంతాలను ఎంచుకుంటున్నాయి. నిన్నగాక మొన్న బ్రిటన్ ప్రజలు తమ దేశంలోకి వస్తున్న వలసదారుల సంఖ్య పెరిగిపోయిందన్న ఆందోళనతో తమ దేశాన్ని తమకే వదిలేయాలన్న డిమాండ్‌తో వీధుల కెక్కారు. నియంత్రణ లేని వలసలతో బ్రిటన్ వేగంగా పతనమైపోతోందంటూ ప్రపంచ కుబేరుడు ఎలాన్‌మాస్క్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయవాద నేత టామీ రాబిన్సన్ నేతృత్వంలో లక్ష మందికిపైగా నిరసనకారులు యుకె జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు పాలస్తీనా, ఇస్లామిక్ స్టేట్ జెండాలను చించి నిరసన ప్రకటించారు. రాబిన్సన్ బృందాన్ని జాత్యహంకారులుగా చిత్రీకరించి ఒక రకంగా అంతర్యుద్ధాన్నే తలపించారు. ఆఫ్రికా, మధ్య ప్రాచ్య దేశాల నుంచి వలసల ద్వారా వచ్చే శరణార్థుల సంఖ్య పెరిగిపోతోందని, వారిలో నేర స్వభావం ప్రబలుతోందని బ్రిటన్ వాసుల ఆరోపణ. యు.కెలో ప్రస్తుతం 2024 నాటికి 5 లక్షల మందికిపైగా శరణార్థులు ఆశ్రయం పొందుతున్నారు. చట్ట విరుద్ధంగా అంతకు మించే ఉండొచ్చననే అంచనా ఉంది. ఇదిలా ఉండగా గతవారం గాజాలో కాల్పుల విరమణ అంశంపై చర్చించేందుకు దోహా సమావేశంలో హమాస్ నేతలపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. ఇది తన ప్రతిపాదన మేరకు జరిగిన సదస్సు అయినా మరోపక్క ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడడంతో అమెరికా ఆగ్రహం వెలిబుచ్చింది. గాజా విషయం ఎంతో తీవ్రతరమైన విషయం. ఆచితూచి స్పందించాల్సి ఉన్నా ఇజ్రాయెల్ దూకుడుకు కళ్లెం వేయడం అమెరికాకు కూడా సాధ్యమయ్యేటట్లు లేదు. గాజాలో పరిస్థితి అతి భయానకంగా ఉంది. పది లక్షల మంది పాలస్తీనియన్లు తలదాచుకుంటున్న నగరం 'గాజా' కాగా ఇజ్రాయెల్ దళాలు వైమానిక దాడులతో ఆకాశహర్మ్యాలను సైతం కూల్చేస్తోంది. భవన శిథిలాల కింద కనిపించేవన్నీ హృదయ విదారకదృశ్యాలే. గాజా సిటీలో తలదాచుకున్న పాలస్తీనీయులు దక్షిణ ప్రాంతంలోని తీర ప్రాంతంవైపు పరుగులు తీస్తున్నారు. తాజా దాడుల్లో వందకుపైగా జనం మృతి చెందారు. గాజాసిటీలో హమాస్ మిలిటెంట్లు ఉండి ఉంటారన్న అనుమానంతో ఇజ్రాయెల్ దళాలు దాడులకు తెగపడుతున్నాయి. ఇజ్రాయెల్‌కు తొలి లక్ష్యం ఎలా ఎంచుకున్నా ప్రస్తుతానికి, హమాస్ మిలిటెంట్లను ఏరిపారేయడమే అత్యవసరంగా భావిస్తోంది. గాజా సిటీని ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ రక్షణ దళం ఆదేశించింది. ఉన్నట్టుండి కట్టుబట్టలతో ప్రాణాలరచేత పట్టుకుని దాదాపు 3.5 లక్షల మంది ఖాళీ చేసి వెళ్లిపోయారు. సోమవారం నాడు దాదాపు 2 లక్షల మందికిపైగా ఖాళీ చేసేశారు. ఒకే రోజు అంత మంది ఆ ప్రాంతం నుంచి భయానక వాతావరణంలో ఖాళీ చేయడమంటే విధివిలాసం అలాంటిది. ఇలాంటి జాతి విధ్వంస సన్నివేశాలపై ఐక్యరాజ్యసమితి నోరు మెదపలేని పరిస్థితి ఉంది. గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం సృష్టిస్తున్న విషయం ఐక్యరాజ్యసమితికి తెలిసినా సమస్త జాతి జనులకు రక్షణనిచ్చి భరోసా కల్పించాల్సిన సమితి నివ్వెరపోయి చూస్తోంది. కనీసం ఒక విజ్ఞాపన కూడా లేదు. ఇజ్రాయెల్ దాడులు కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాలేదు. యమెన్‌లోని తీర ప్రాంత పట్టణం హోడైడాపై కూడా తీవ్రస్థాయిలో దాడులు చేసింది. కాగా ఇరాన్ మద్దతుతో ఇజ్రాయెల్ దళాలతో తలపడుతున్న హోతీ రెబల్స్ కూడా తమ గగనతల రక్షణ వ్యవస్థను సంరక్షించుకున్నట్లు ప్రకటించాయి. వారం రోజుల క్రితం ఇజ్రాయెల్ దాడులో 31మంది మృతిచెందారు. ఇలా ఒకరిపై ఒకరు లక్ష్యంగా చేసుకుని జరుపుకుంటున్న దాడులను నిలువరించే ప్రక్రియలో జననష్టం గురించి చెప్పుకోవడమే మిగిలింది. అమెరికా ఎన్నివార్నింగ్‌లు ఇచ్చినా, ఆదేశానికి మిత్రదేశంగా వ్యవహరిస్తున్నా ఇజ్రాయెల్ స్పందించకపోవడం ట్రంప్‌కు కోపం తెప్పిస్తుందో లేదో కానీ 'గాజా' విధ్వంసాన్ని చూపిస్తోంది. ఇలా దేశాల మధ్య పెచ్చరిల్లుతున్న ద్వేషవిద్వేషాలను తగ్గించేందుకు ప్రపంచ దేశాలు కృషి అవసరం ఎంతో ఉంది. ఎడాపెడా 'గాజా తగలపడుతోం'దంటూ ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ ఆనందానికి అవధుల్లేవు. హమాస్ ప్రతిపాదించినట్లు కాల్పుల విరమణకు సుతరామూ ఇజ్రాయెల్‌కు ఇష్టం లేదు. అందుకే గాజా రావణకాష్టంలా మానవ హక్కుల ఉల్లంఘన తీవ్రంగా ఉందని గుర్తించినా ఐక్యరాజ్యసమితి ఇజ్రాయెల్‌ను ఏమాత్రం చెప్పుచేతుల్లోకి తీసుకోలేకపోతోంది. తమ దేశానికి వలస వచ్చిన వారిని బయటకు పంపేయాలని కొన్ని దేశస్థులు భావిస్తొంటే ఉన్న ప్రాంతంలో దుష్కృత్యాలు, దురాగతాలను బీషణ హెచ్చరికలను భరించలేక వలసవెళ్లి పోయేందుకు ఆఘమేఘాల మీద పరుగులు పెడుతున్న జనం మరొక వైపు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఉదంతాలు చూస్తూ మౌనముద్ర వేసుకోవడం ఐక్యరాజ్యసమితికి తగని పని! ఇజ్రాయెల్ అమానుష చర్యలకు వ్యతిరేకంగా కలిసికట్టుగా వ్యవహరించేందుకే ఖతార్ రాజధాని దోహాలో అరబ్, ముస్లిం దేశాల నేతల సమావేశం కూడా ఎలాంటి నిర్ణయ మూ తీసుకోలేకపోయింది. ఇజ్రాయెల్ హమాస్‌ల మధ్య యుద్ధాన్ని దౌత్యపర ఒత్తిడిల ద్వారా ముగించేలా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ ఎప్పటికప్పుడు తాత్కాలిక ఉపశమనాలను ఏ దేశమూ కాంక్షించడం లేదు.

మన శక్తియుక్తుల్ని మానవ కళ్యాణానికి వినియోగించాలి. వినాశనానికి కాదు.



షేక్స్పియర్

విజయమే అంతిమ లక్ష్యమూ కాదు. అపజయం మరణమూ కాదు. రెండింటి కంటే ముఖ్యమైంది ధైర్యం.



లావోసు

## ప్రజావాక్కు



### నిధులు కేటాయించాలి

ప్రయివేటు కాలేజీలకు ఫీజు రీయింబర్స్మెంట్ చేయడం సంవత్సరాల తరబడి రాష్ట్రప్రభుత్వం చెల్లించని కారణంగా వెయ్యికిపైగాకాలేజీలు బంద్‌పాటించడం ఒక విధంగా తమ నిరసనను తెలియజేయడం సబబే అనిపిస్తోంది. బకాయిలు వేల కోట్లకు చేరుకుంది. తెలంగాణా రాష్ట్రానికి రాబడికన్నా ఖర్చులుఎక్కువవుతున్నాయి. ఆంధ్రలో కూడా ఇదే పరిస్థితి నెలకొల్పబడింది. ప్రభుత్వం నడపడానికి అనేక ఉచిత అనుచిత పథకాలకే సరిపోవడం లేదు. కాలేజీ యాజమాన్యాలు ప్రభుత్వం చెల్లించవల సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలనుసాకుగా చేసుకుని ఉపాధ్యాయులకు జీతాలను నెలల తరబడి చెల్లించడంలేదు. ప్రతీ సంవత్సరం తప్పనిసరిగా చెల్లించవలసిన బిల్లులకు బడ్జెట్ కేటాయించాలి.

- ఎన్. రామలక్ష్మి సికింద్రాబాద్

### సుప్రీం ఉత్తర్వులు భేష్

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్‌చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైనకేసులో సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. ఆ చట్టాన్ని అమలు చేయకుండా స్టే ఇవ్వాలన్న విజ్ఞప్తిని తిరస్కరిస్తూ, కొన్ని అభ్యంతరకర నిబంధనల్ని కొట్టివేస్తే చాలునన్న అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ ఉత్తర్వులపై అధికార, ప్రతిపక్షాలు హర్షం వ్యక్తం చేయడం, తమతమ అభిప్రాయాల్ని గౌరవించినట్లు భావించడం విశేషం. ఈ మధ్యకాలంలో ఇలా వైరిపక్షాలు రెండూ సంతృప్తి వ్యక్తం చేసిన ఆదేశాలు ఇవే కావొచ్చు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, సక్రమ వినియోగం ఉద్దేశించిన ఈ చట్టం కూడా రాజ్యాంగ పరిధికి లోబడి ఉన్న కారణంగా కొట్టివేయ దగ్గది కాదన్నది కోర్టు ఉద్దేశ్యం.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### వ్యవస్థకే ముప్పయ్యారు..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో కాంట్రాక్ట్ లెక్చరర్ల వ్యవస్థను గతప్రభుత్వం చట్టం చేసి రెగ్యులర్ చేయకుండా గతఎన్నికలలో ఓడిపోయింది. ఆచట్టం పరిధిలో ఈప్రభుత్వమైనా రెగ్యులర్ చేస్తుందేమోనని అర్హులైన వారు ఎదురుచూస్తుంటే, అర్హత లేకుండా అడ్డదా రులలో నియామకమైనవారు రెగ్యులర్‌కు మోకాలడ్డుతూ, ఆనెల రెమ్యూనరేషన్ కోసం అర్రులు చాస్తున్నారు.

- డా.దన్నాన అప్పనాయుడు, చీపురుపల్లి

### పర్యవేక్షణ అవసరం

అన్నిరాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు కూడా జీఎస్టీ ఎగవేతదారులను గుర్తించడానికి ఒక ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టాల్సిన అవసరం ఉంది. దేశవ్యాప్తంగా వ్యాపారులు పన్నుల చెల్లింపులో అక్రమాలకు పాల్పడుతున్నారనేది స్పష్టంగా కనిపిస్తున్న వాస్తవం. జీఎస్టీ 2.0 వంటి నూతన పన్ను విధానాలు కొన్ని ఆదాయ నష్టాన్ని కలిగించవచ్చు, కానీ వ్యాపారులు, వాణిజ్య పన్నులశాఖలోని అవినీతి అధికారులు, అలాగే కొన్నిసార్లు పాలకపక్ష నాయకుల మధ్య ఉన్న లోతైన సంబంధాల కారణంగా పన్నుల ఎగవేత యథేచ్ఛగా కొనసాగుతోంది. ఈ పరిస్థితిలో ప్రభుత్వం నిర్దేశించిన పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోవడం అసాధ్యంగా మారుతోంది. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా, మన దేశంలో వస్తువులవారీగా వాణిజ్య లావాదేవీలన్నింటినీ పర్యవేక్షించడానికి ఒక కేంద్ర వ్యవస్థ లేకపోవడం దురదృష్టకరం. అలాంటి వ్యవస్థ ఉంటే, జీఎస్టీ ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వం కచ్చితంగా అంచనా వేయగలిగేది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### సిమెంటు రోడ్లతో తిప్పలు

నేడు మన దేశంలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పట్టణాలు నుండి పల్లెల వరకు జన సంచారం లేని ఇరుకు సందుల్లో కూడా వేలం వెర్రిగా సిమెంటు రోడ్లు వేస్తూ మార్జిన్లు కూడా వదలకుండా సిమెంటు మయం చేస్తున్నారు. ఇవి తారు రోడ్ల కంటే ఎక్కువకాలం మన్నికగా వుండవచ్చేమోగానీ, వర్షం వచ్చినపుడు నీరు పీల్చుకునే అవకాశం లేక రోడ్లు జలమయమై ఇళ్ళలోకి సైతంనీరుచేరుతుంది. కొన్ని పట్టణాల్లో రోడ్లు జలమయమై ప్రజలెంతో నష్టపోవటమేగాక, కొందరు ప్రాణాలుసైతం కోల్పోయారు. భూమిలో నీరు ఇంకెలా చేయాలి.

-డి. చాంద్ బాషా, కర్నూలు

### లోక్ అదాలత్‌తో సమస్యల పరిష్కారం

ఇటీవల జాతీయస్థాయిలో లోక్ అదాలత్ నిర్వహణ జరిగినది. ఆర్థికస్థితి బాగులేనివారు కూడా కోర్టును ఆశ్రయించడం తప్పని పరిస్థితి ఉంటుంది. దీని ఉద్దేశ్యం పూర్తి ఫలితాన్ని ఇచ్చింది. ఊహించని సంఖ్యలోకేసులు పరిష్కరించుకున్నారు. లోక్ అదాలత్ న్యాయమూర్తులకు వారంతా కృతజ్ఞులు. ఇక జరగబోయే అదాలత్‌కు కాస్తవ్యవధితో బాగా ప్రచారం, సలహాలు, సహకారంతో పెరిగిపోతున్న కేసులకు ఉత్తమ్ విధానం. విషయం తెలిసిన వారు చెప్పడం కూడా మేలే అవుతుంది.

- బొల్లోజు మేఘానాథం, విశాఖపట్నం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అగ్రదేశాలు అమెరికాను నియంత్రిస్తాయా?

**ఆర్థికాభివృద్ధిలో ప్రముఖస్థానంతోపాటు జనాభాలో ప్రథమ స్థానం వహించటంతో ప్రపంచ దేశాలే భారత్ 'గ్రేట్ పవర్' దిశగా పరుగులెత్తుతున్నదని వ్యాఖ్యానించాయి. చైనా పహల్గాం ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో తన పంథా భారత్ పట్ల మార్చుకుంటున్న సంకేతాలు బహిరంగ పర్చ టంతో, చైనా, భారత్‌తో ఉన్న ఘర్షణా విధానాన్ని పక్కన పెట్టి స్నేహపూరిత వాతావరణాన్ని అభిలషిస్తున్నదని తేట తెల్లమయింది. రష్యా, చైనా, అమెరికా దుందుడుకు ప్రవర్తన నేపథ్యంలో నిర్దిష్టమైన విధానాన్ని అమెరికాను నియంత్రించే దిశగా తీసుకోబోతున్న సూచనలు కనపడుతున్నాయి. ఇజ్రా యిల్, ఉక్రెయిన్‌లను పావులుగా అమెరికా వాడుకొని వాణిజ్య పరంగా లాభపడాలని ప్రయత్నిస్తూ రాజకీయం చేస్తున్నది. ప్రస్తుతం అగ్రదేశాలు రంగంలోకి దిగి ఈ ఘర్షణలన్నిటికీ పరిష్కారాలు కనుగొన్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. దేశాల మధ్య ఎప్పుడు ఏం జరుగుతుం దో, ఎవరు ఎవరితో కలిసి ఉంటారో చెప్పటం కష్టం. భారత్, రష్యా, చైనాల మధ్య తాత్కాలికంగా ఏర్పడ్డ కలయిక వల్ల అంతర్జాతీయంగా ఎలాంటి మార్పులు సంభవి స్తాయో భవిష్యత్తు మాత్రమే నిర్ణయించగలదు.**



రావులపాటి సీతారాం రావు

బంగ్లాదేశ్ తర్వాత నేపాల్ దేశం స్వపరిపాలన విషయంలో పిల్లి మొగ్గలు వేయటంతో ప్రధాని మార్పుతప్పనిసరి అయింది. ఆసియా దేశాలను పట్టి పీడిస్తున్న సమస్య అవినీతి. ఏ రకమైన పాలనను ప్రజలు ఆదేశాల్లో ఆశ్రయిస్తున్నారన్నది ముఖ్యం కాదు. ఎలాంటి పాలనను అవలంబించినా నాయకులు అధికారంలో ఉండటం మూణ్నాళ్ల ముచ్చటగానే మారుతున్నది. దానికి కారణాలు పెద్దగా శోధించాల్సిన అవసరం లేదు. ప్రధానంగా చెప్పుకోవాల్సింది మౌలికంగా రాజ్యాంగ విధానంలో సరిచేయలేని తప్పులు ఉండటం వల్లనే. పాకిస్థాన్‌తోసహా ఈ మధ్యకాలంలో భారత్ సరిహద్దు దేశాలలో విచ్చలవిడిగా అవినీతి పెచ్చరిల్లటంపెద్ద సమస్యగా మారింది. అవినీతితోపాటు యువత నిరుద్యోగ సమస్య ఈ దేశాల్లో విలయతాండవం చేస్తున్నది. ఒక దేశం బాగుండాలంటే వ్యవసాయంతోపాటు పరిశ్రమలూ ఉద్యోగాలూ వృద్ధి మార్గంలో ఉంటేనే చిన్నచిన్న సమస్యలే పరిష్కారానికి ఉంటాయి కానీ అధికారంలోని నాయకులను మార్చే పెద్ద సమస్యలు ఉత్పన్నం కావు. అఫ్ఘనిస్థాన్‌ను వెంటాడుతున్నది తాలిబన్ సమస్య. పాకిస్థాన్‌ను అతలాకుతలం చేస్తున్నది వికృత రాజకీయ క్రీడతోపాటు అణిచివేయలేని ఉగ్రవాద సమస్య శ్రీలంక, నేపాల్ దేశాలలో రాజరికాలు పోయి కమ్యూనిస్టుల సారథ్యం దిశగా నాయకత్వం, అదుపులేని పాలనతో బోల్తాపడక తప్పని పరిస్థితి. ఈ దేశాలలో కేవలం అంతర్గత సమస్యలే ప్రభుత్వాల పతనానికి, అస్థిరత్వానికి కారణంగా భావిస్తే పొరబడినట్లే. అగ్ర రాజ్యాలు ముఖ్యంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వీలున్నప్పుడల్లా మాయమాటలతో, ఆర్థిక సహాయంతో అధికారంలో ఉన్న నాయకులనూ, పార్టీలను వశపర్చుకొని కొద్ది కాలంలోనే దాదాపు వలస రాజ్యాలుగా మార్చుకోవటంలో విజయాన్ని సాధిస్తున్నాయి. ప్రజాబలం, విలువలు లేని పార్టీలు కొన్నాళ్ల వరకే అధికారాన్ని హస్తగతం చేసుకోగలవు. పోనీ ఆ కొన్నాళ్లయినా సుపరిపాలనను ప్రజలకు అందించగలిగితే ప్రజలే ప్రభుత్వాలను కాపాడుకోగలవు. బహు నాయకత్వం, బలహీన నాయకత్వం అధికారంలో కొనసాగటం కష్టం. అందుకే ఆర్మీ పాలన తప్పనిసరి అవుతున్నది. ఆర్మీ వల్ల ప్రజాస్వామ్య పాలనకు దాదాపు చోటు లేకుండాపోతున్నది. పాకిస్థాన్ భారతదేశం నుంచి విడిపోయిన తర్వాత ఏనాడూ భారత్‌తో స్నేహం దృఢతరం చేసుకోటానికి ప్రయత్నించలేదు. సాలినా వైరం పగతో మొదలై పగతోనే జీవిస్తుందన్న నానుడి పాకిస్థాన్ విషయంలో నూటికి నూరుపాళ్లు నిజం అయింది. కాశ్మీర్ సమస్యను తెరమీదికి తెచ్చి, చైనాకు జోహుకుం అనే విధాంగా లొంగిపోయి, ప్రజల అభివృద్ధిని పట్టించుకోకుండా భారత్‌తో తలపడటమే తమ ధ్యేయంగా ప్రతి ప్రభుత్వమూ పాకిస్థాన్‌లా వ్యవహరించడంతో ఆర్మీ అధికారాన్ని అప్పుడప్పుడూ ఒప్పచెప్పక తప్పడంలేదు. భారత్ సత్సంబంధాలకోసం ఎంతగా కృషి చేసినా ఫలితం శూన్యం! అక్కడి అధినేతలు వివక్ష చూపినందుకు ఈస్ట్ పాకిస్థాన్, బంగ్లాదేశ్‌గా విడిపోయిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం బెలూచిస్థాన్ కూడా ఆ మార్గంలోనే పయనిస్తుండటం దురదృష్టకరం. పాకిస్థాన్ ఇతర దేశాలతో శత్రుత్వం పెంచుకోవాలని ఎవరూ అభిలషించరు.



అంతేగాదు చైనాతో వాణిజ్యపరంగా, మరో విధంగా దగ్గరకావటం ఎవరూ కాదనరు. కానీ పాలనను గాలికొదిలేసి ప్రజలను అధోగతిపాలు చేసి, అన్ని విధాలా అసమర్థపాలనతో ప్రజల జీవితాలతో ఆడుకోవటం, ఉగ్రవాదాన్ని, తాలిబన్లను ప్రోత్సహించడం వల్లనే ప్రజలు అతలాకుతల పరిస్థితులను ఎదుర్కోక తప్పటంలేదు. పాకిస్థాన్ ప్రజలు సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తున్న భారత దేశంతో, భారత ప్రజలతో స్నేహాన్ని హృదయపూర్వకంగా అభిలషిస్తున్నారని ఆ మధ్యకాలంలో ప్రధాని వాజ్‌పాయ్ ఆ దేశానికి బస్సు ప్రయాణాన్ని పునరుద్ధరించినప్పుడు నిర్ధారణ అయింది. దురదృష్టవశాత్తు వారి పాలకుల ఆలోచనా వైఖరి భిన్నంగా ఉండటంతో రెండు దేశాలూ విభిన్న మార్గాలలో పయనించక తప్పటం లేదు. పహల్గాం ఘటన పాకిస్థాన్‌లోని ప్రజల దృష్టినిమళ్లించడానికి చేసిన విఫల ప్రయత్నంగా భావించక తప్పదు. ఈ సంఘటన ఒక విధంగా భారత్ ఎంత బలమైన దేశంగా మారిందో ప్రపంచదేశాలకు చెప్పటానికి ఉపయోగపడింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆడిన నాటకాలు ప్రపంచ దృష్టిలో పడ్డాయి. ట్రంప్ తన దేశాభివృద్ధి కోసం తగు చర్యలు తలపెట్టడంలో తప్పులేదు కాని టారిఫ్‌ను ఆయుధంగా మల్చి భారత్ లాంటి దేశాలను ఇబ్బంది పెట్టడం ప్రపంచ దేశాలు హర్షించటం లేదు. రష్యా, చైనాలు కూడా అమెరికా ద్వంద్వ ప్రమాణాలనూ, కుటిల వైఖరిని గుర్తించడం వల్లనే టియాన్‌జిన్ సమ్మిట్(ఎస్.సి.ఒ) భారత్‌తోసహా మూడు అగ్రదేశాల కలయికగా తీర్చిదిద్దింది. అమెరికా అత్యుత్సాహానికి ఆ సదస్సు నీళ్లుజల్లింది. పాకిస్థాన్ ఇప్పటికైనా భారత్ నిజాయితీని గుర్తించి తమ దేశాభివృద్ధికి తోడ్పాటును అందుకుంటే రెండు దేశాలూ పురోగతిని బహుళ రీతిలో సాధించగలవు. పొరుగు దేశాలు అయిన శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్థాన్ ఒక తాటిపైకి వచ్చి అంతర్గత సమస్యను పరిష్కరించుకొనే దిశగా పయనించాల్సిన సమయం ఆసన్నమైంది. ఎంత త్వరగా ఈ పరిస్థితిని ఈ దేశాలు గుర్తించగలుగుతే అంత త్వరగా ఆ దేశాల ప్రజలకు మేలు చేసినవారవుతారు. రష్యా, భారత్ లాంటి దేశాలు కూడా అరమరికలు లేకుండా సహాయ సహకారాలు అందించగలవు. చైనా కూడా పరిస్థితులను ఆకళింపు చేసుకొని సమయానుకూలంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఈ మధ్యన కొన్ని విదేశీ పత్రికలు పనిగట్టుకొని భారత్‌కు వ్యతిరేకంగా కథలు అల్లుతున్నాయి. భారత్ ప్రాముఖ్యతను తగ్గించే విధానంలో భాగంగా బహుశా అమెరికా వెనక ఉండి నడిపిస్తుండొచ్చని కొందరివిజ్ఞుల అభిప్రాయం కూడా! 'ఫారిన్ అఫైర్స్' పేరిట వచ్చిన ఒక కథనంలో భారత్ 'గ్రేట్ పవర్'గా తనను తాను ఊహించుకొని చైనా, రష్యాలతో సమంగా ఉండే ప్రయత్నం చేస్తున్నదని విపరీతపోకడలతో వచ్చిన ఒక అర్థంపర్థం లేని కథనం విశ్లేషకులు ముక్కున వేలేసుకొనే విధంగా వెలువడింది. అమెరికా, చైనాలతో భారత్ ఈ 'గ్రేట్ పవర్' రేస్‌లో లేనేలేదన్న అభిప్రాయాన్ని కూడా హైలైట్ చేసింది. 'బిగ్ పవర్'నని భారత్ ఎన్నడూ చెప్పుకోలేదు. ఆర్థికాభివృద్ధిలో ప్రముఖస్థానంతోపాటు జనాభాలో ప్రథమ స్థానం వహించటంతో ప్రపంచ దేశాలే భారత్ 'గ్రేట్ పవర్' దిశగా పరుగులెత్తుతున్నదని వ్యాఖ్యానించాయి. చైనా పహల్గాం ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో తన పంథా భారత్ పట్ల మార్చుకుంటున్న సంకేతాలు బహిరంగ పర్చటంతో, చైనా, భారత్‌తో ఉన్న ఘర్షణా విధానాన్ని పక్కన పెట్టి స్నేహపూరిత వాతావరణాన్ని అభిలషిస్తున్నదని తేట తెల్లమయింది. రష్యా, చైనా, అమెరికా దుందుడుకు ప్రవర్తన నేపథ్యంలో నిర్దిష్టమైన విధానాన్ని అమెరికాను నియంత్రించే దిశగా తీసుకోబోతున్న సూచనలు కనపడుతున్నాయి. ఇజ్రాయిల్, ఉక్రెయిన్‌లను పావులుగా అమెరికా వాడుకొని వాణిజ్య పరంగా లాభపడాలని ప్రయత్నిస్తూ రాజకీయం చేస్తున్నది. ప్రస్తుతం అగ్రదేశాలు రంగంలోకి దిగి ఈ ఘర్షణలన్నిటికీ పరిష్కారాలు కనుగొన్నా ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. దేశాల మధ్య ఎప్పుడు ఏం జరుగుతుందో, ఎవరు ఎవరితో కలిసి ఉంటారో చెప్పటం కష్టం. భారత్, రష్యా, చైనాల మధ్య తాత్కాలికంగా ఏర్పడ్డ కలయిక వల్ల అంతర్జాతీయంగా ఎలాంటి మార్పులు సంభవిస్తాయో భవిష్యత్తు మాత్రమే నిర్ణయించగలదు. ●

# ప్రకృతికి వరం, మానవునికి ఆధారం వెదురు

రామ కిష్టయ్య సంగన భట్ల

ప్రపంచ వెదురు దినోత్సవాన్ని ప్రతిసంవత్సరం సెప్టెంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ రోజును వెదురు ప్రాముఖ్యతను తెలియ జేయడం, దాని వినియోగాన్ని ప్రోత్సహించడం, పర్యావరణ పరిరక్షణలో దాని పాత్రను గుర్తు చేయడం ప్రధాన లక్ష్యంగా ఏర్పాటు చేశారు. 2009లో థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో జరిగిన ఎనిమిదవ ప్రపంచ వెదురు కాంగ్రెస్ సందర్భంగా ప్రపంచ వెదురు సంస్థ దీనిని అధికారికంగా ప్రకటించింది. అప్పటి నుంచి ప్రపంచ దేశాలు, ముఖ్యంగా ఆసియా దేశాలు, ఈ దినోత్సవాన్ని విశేషంగా పాటిస్తున్నాయి. వెదురు ఒక గడ్డి జాతికి చెందినప్పటికీ చెట్లంత ఎత్తుగా పెరిగి మానవ జీవన విధానంలో కీలక పాత్ర పోషిస్తున్నది. దీనిని అద్భుత మొక్క అని, పేదల ఉక్కు అని పిలవడం దాని బహుముఖ వినియోగాల వలన. రోజుకు కొన్ని అడుగుల వరకు పెరిగే వేగవంతమైన పెరుగుదలతో పాటు ఇతర చెట్ల కంటే ఎక్కువ ఆక్సిజన్ విడుదలచేస్తూ వాయు మండలంలో ఉన్న కార్బన్ డయాక్సైడ్‌ను అధికంగా గ్రహించడం ద్వారా పర్యావరణ సమతుల్యతకు విశేష సహాయం చేస్తుంది. భూసారాన్ని కాపాడడం, వరదల ప్రభావాన్ని తగ్గించడం, నేలలో తేమ నిల్వ ఉంచడం వంటి ప్రకృతి సంరక్షణలో కూడా వెదురు ఒక అద్భుతమైన సహజ వనరుగా నిలుస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా వెదురుకు 1200కుపైగా జాతులున్నాయి. వాటిలో సుమారు 136 జాతులు భారతదేశంలోనే లభ్యమవుతున్నాయి. అసోం, త్రిపుర, మణిపూర్, మేఘాలయ, అరుణాచల్ వంటి ఈశాన్య రాష్ట్రాలు వెదురు సమృద్ధిగా పెరిగే ప్రాంతాలుగా గుర్తింపు పొందాయి. నేషనల్ బాంబూ మిషన్ నివేదిక ప్రకారం భారత దేశంలో సుమారు 13.96 మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో వెదురు పెరుగుతోంది. ఈ విస్తీర్ణంలో సగం కన్నా ఎక్కువ భాగం ఈశాన్య రాష్ట్రాల్లోనే ఉంది. భారతదేశ వెదురు ఉత్పత్తి ప్రపంచ ఉత్పత్తిలో దాదాపు 45 శాతం ఉండటం విశేషం. గ్రామీణ




జీవన విధానంలో వెదురు ఒక అవిభాజ్య భాగంగా నిలుస్తూ ఇళ్ల నిర్మాణం, చిన్న వంతెనలు, నీటి కాల్వలు, మేడలు, బావులు, గోడల కట్టడాలు అన్నీ వెదురుతోనే సాధ్యమవుతున్నాయి. లక్షలాది మంది వడ్రంగులు, బుట్టల కార్మికులు, పూలమాలలు చేసే వృత్తిదారులు, పతంగి తయారీదారులు, నూలు వృత్తి నిపుణులు, వాయిద్య కారులు ఉపాధి కోసం వెదురు పైనే ఆధారపడి ఉన్నారు. కాగితం పరిశ్రమలో వెదురు ముడిసరుకుగా ఉపయోగపడుతుండగా, ఆధునిక కాలంలో ఫర్నిచర్, అంతర్గత అలంకరణ వస్తువులు, ఫ్లోరింగ్, బట్టలు, వంట పాత్రలు, టూత్ బ్రష్‌లు, బొమ్మలు, సంగీత వాయిద్య పరికరాలు వంటి ఎన్నో వస్తువులు కూడా వెదురుతోనే తయారవుతున్నాయి. అంతేకాక వెదురు మొగ్గలు ఆసియా దేశాల్లో ఆహారంగా వినియోగించబడుతూ పోషక విలువలతో కూడిన ప్రత్యేకమైన పదార్థంగా గుర్తింపుపొందాయి. వెదురు పర్యావరణ పరిరక్షణలో అపూర్వ సహాయం చేస్తుంది. భూమి తాపాన్ని తగ్గించడం, గాలి నాణ్యతను మెరుగుపరచడం, వాతావరణ మార్పుల దుష్ప్రభావాలను నియంత్రించడం వంటి అనేక విధాలుగా తోడ్పడుతుంది. మూడేళ్లలోనే పూర్తిగా ఎదిగే వెదురు వేగవంతమైన పచ్చదన విస్తరణకు కారణమవుతుంది. ఈ కారణంగానే పర్యావరణ శాస్త్రవేత్తలు వాతావరణ సంక్షోభానికి వెదురును సమర్థవంతమైన పరిష్కారంగా సూచిస్తున్నారు. గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, చిన్నతరహా పరిశ్రమల విస్తరణలోకూడా వెదురు ఒక కీలకవనరుగా మారింది. ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పర్యావరణ సంఘాలు వెదురుతో మరిన్నిపర్యావరణ అనుకూల ఉత్పత్తులు తయారు చేయడానికి, పరిశ్రమలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నాయి. మొత్తం మీద వెదురు మానవ జీవనవిధానం, పర్యావరణ సమతుల్యత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, సుస్థిర అభివృద్ధి అన్నీ కలిపిన జీవనాధారమని చెప్పవచ్చు. యుగాలుగా మానవుడి జీవితంలో భాగమైన ఈ ఆకుపచ్చ బంగారాన్ని సంరక్షించడం, విస్తరించడం మన అందరి బాధ్యత. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 18న జరుపుకునే ప్రపంచ వెదురు దినోత్సవం ఈ బాధ్యతను మనకు గుర్తుచేస్తూ పచ్చదనానికి, భవిష్యత్తు తరాల భద్రతకు మనం కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిస్తోంది. ●

# జిఎస్‌టి మార్పులు ప్రజా ప్రయోజనకరం!

వి.వి.కే.సురేష్

మన దేశ రైతుల వీరోచితమైన, చారిత్రకమైన పోరాటం వల్లనే కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేసింది. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల నుండి, వివిధ సంస్థలు, సంఘాల నుండి వ్యక్తమైన గట్టి అభిప్రాయాలు, అభ్యంతరాలకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం జి.ఎస్.టి కౌన్సిల్ తప్పనిసరి పరిస్థితుల్లో వస్తుసేవల పన్నుల్లో మినహాయింపులు, తగ్గింపులు ఇవ్వక తప్పలేదు. మొత్తం నాలుగు శ్లాబుల్లోని 12 శాతం, 28 శాతం శ్లాబులను రద్దు చేసి, 5,18 శాతం శ్లాబులను కొనసాగించారు. వస్తు సేవల పన్ను (జి.ఎస్.టి) అమలు ఎన్.డి.ఏ ప్రభుత్వ హయాంలో జూలై 1, 2017న ప్రారంభమైంది. చాలా హడావిడిగా, ఎటువంటి సవివరమైన చర్చలు చేయకుండా ఆనాడు జి.ఎస్.టి వ్యవస్థను ప్రకటించారు. ప్రతిపక్ష పార్టీలు తీవ్ర అభ్యంతరం తెలియజేశాయి. 'ఒకే దేశం ఒకే పన్ను' అనే నినాదంతో ప్రభుత్వ పెద్దలు తీవ్ర స్థాయిలో ప్రచారం చేశారు. వివిధ రకాల పన్నుల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఒకే పన్ను వల్ల ప్రజలకు ఉపశమనం కలుగుతుందని నాటి కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ దేశ ప్రజలకు హామీ ఇచ్చారు. కానీ అనుభవంలో మాత్రం పరిస్థితులు పూర్తి భిన్నంగా మారిపోయాయి. పెనుభారంగా పరిణమించిన ఈ పన్నును చివరకు గబ్బర్ సింగ్ పన్నుగా సంభోదించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 2017 నుండి జి.ఎస్.టి కౌన్సిల్ ఎన్నో సార్లు సమావేశమైంది. నాటి నుండి పలుమార్లు జి.ఎస్.టి విధానంలో మార్పులు చేశారు. ప్రజలు ముఖ్యంగా కోట్లాది మంది సామాన్యులునిత్యం ఉపయోగించే వస్తువులపై పన్నుల భారం మోపడం వల్ల ప్రభుత్వ నిర్ణయాలు వారి జీవన ఆర్థిక స్థితిగతులను తీవ్రంగా ప్రభావితం చేశాయి. జి.ఎస్.టి వసూళ్లు ప్రభుత్వానికి ఒక పెద్ద ఆదాయ వనరుగా మారాయి. జిఎస్‌టి లోని రెండు స్లాబ్‌లను రద్దు చేయటం వలన దరిదాపు కేంద్ర ప్రభుత్వానికి నెలకి 48 వేల కోట్ల రూపాయల పన్ను ఆదాయం తగ్గుతుంది. అంటే వినియోగదారుల వద్ద ప్రోగుపడిపోయిన ఆ ఆదాయంతో వినియోగం పెంచాలని ప్రభుత్వ ఉద్దేశంగా కనిపిస్తుంది. అదే సందర్భంలో వివిధ రంగాలపై దుష్ప్రభావం పడింది. సామాన్యులువాడే పాలు, పెరుగు, పాప్‌కార్న్, షాంపూ, టూత్ పేస్ట్, చిన్న పిల్లల వస్తువుల వంటి వాటిని కూడా చివరకు ప్రభుత్వం వదల్లేదు. వైద్య పరికరాలపై ఘోరంగా 18 శాతం పన్ను ఉండేది.




రైతులు ఉపయోగించే ట్రాక్టర్లపై 18 శాతం పన్ను విధించారు. మరోప్రక్క కార్ల అమ్మకాలు పడిపోయాయి. జి.ఎస్.టి భారాల వల్ల వేలాది చిన్నచిన్న పరిశ్రమలు మూత పడ్డాయని, లక్షల మందికి ఉపాధి పోయిందని సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సి.ఎమ్.ఐ.ఇ) తన నివేదికలో పేర్కొంది. కోట్లాది మంది పట్టాదారులు దాచుకున్న బీమా ప్రీమియం సొమ్ముపై 18 శాతం జి.ఎస్.టి విధించడం దేశీయ పొదుపు వ్యవస్థను దెబ్బతీయడమేనని, దీన్ని దృష్టిలో పెట్టుకుని బీమా ప్రీమి యంపై ఈ భారీ పన్ను వసూలును రద్దు చేయాలని బీమా ఉద్యోగులు విస్తృత ప్రచారం నిర్వహించారు. 2017ముందు బీమా ప్రీమియంపై సర్వీస్ టాక్స్ వసూలు చేసేవారు. మొత్తం లోక్ సభ, రాజ్యసభ సభ్యులను కలసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ రంగ ఇన్సూరెన్స్ సంస్థల్లో అతిపెద్ద యూనియన్‌గా ఉన్నటువంటి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పెద్ద ఎత్తున ప్రచార ఉద్యమం సాగించింది. దేశ వ్యాప్తంగా పలు సెమినార్లు, సదస్సులు, ప్రెస్‌మీట్స్ ఆర్గనైజ్ చేసింది. ఉద్యోగులు కలిసిన వారిలో కేంద్ర మంత్రులు నితిన్ గడ్కరీ, ప్రహ్లాద్ జోషీ వంటి ప్రముఖులు కూడా ఉన్నారు. బీమా ప్రీమియంపై జి.ఎస్.టి భారాన్ని మోపడం సమంజసం కాదని, తక్షణమే దీన్ని ఉపసంహరించాలని కోరుతూ 2017 లోనే బీమా ఉద్యోగులు పాలసీదారులను కలసి వారినుండి సేకరించిన మొత్తం 45లక్షల సంతకాలను కేంద్ర ఆర్థిక మంత్రికి పంపించారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్, నీతి ఆయోగ్‌కు ఉత్తరాలు రాసింది. ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉద్యోగుల అసోసియేషన్ ఒక లేఖ వ్రాసి ఆయన కూడా ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. ఇప్పుడు బీమా ప్రీమియంను జి.ఎస్.టి స్లాబ్ 18 శాతం నుండి పూర్తిగా మినహాయించారు. పాలసీదారులకు, మొత్తం బీమా రంగానికి ఈ నిర్ణయం ఉపకరిస్తుంది. ప్రభుత్వ రంగంలోని బీమా సంస్థలను శక్తివంతం చేసేలా ప్రభుత్వ విధానాలు ఉండాలి. ఈ సంస్థల ద్వారా ప్రజల నుండి వసూలయ్యే కోట్లాది రూపాయల ప్రీమియం సొమ్ముదేశీయ పెట్టుబడిగా మారుతోంది. ఫలితంగా దేశ ప్రగతికి మార్గం సుగమం అవుతుంది. మనది సమాఖ్య వ్యవస్థ. రాష్ట్రాలు ఆర్థికంగా బలంగా ఉండాలి. కానీ కేంద్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా రాష్ట్రాల హక్కులను హరిస్తోందని, వాటిపై పెత్తనం చెలాయిస్తోందని తీవ్ర విమర్శలు ఉన్నాయి. జి.ఎస్.టి మార్పుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని సమూలంగా మార్చుకోవాలి. రాష్ట్రాలకు ఎటువంటి పన్ను బకాయిలు పెండింగ్‌లో లేకుండా చూడటమే కాకుండా, వసూలైన పన్నుల్లో న్యాయబద్ధమైన వారి వాటాలను సకాలంలో అందజేయాలి. రాష్ట్రాలను బలోపేతం చేయాలి. అప్పుడే దేశ సుస్థిర ప్రగతి సాధ్యం. ●

18-9Pg5.qxd:18-9Pg5.qxd 1/1/02 6:25 AM Page 1



# అమెరికాకు తగ్గుతున్న భారత్ ఎగుమతులు

## ట్రంప్ విధించిన సుంకాల ప్రభావం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఫలితంగా మన దేశం నుంచి అమెరికాకు ఎగుమతి అవుతున్న వస్తువుల ధరలు అక్కడ భారీగా పెరిగిపోయాయి. దాంతో అమెరికా మార్కెట్‌లో పోటీని తట్టుకోలేని స్థితి నెలకొంది. ఈ విషయాన్ని 'గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనిషియేటివ్ సంస్థ వెల్లడించింది. ఆగస్టు నెలలో అమెరికాకు ఎగుమతులు 16.3 శాతం తగ్గి 6.7 బిలియన్ డాలర్లకు చేరాయి. టారిఫ్‌లు 50 శాతానికి పెరగడంతో ఒక్కసారిగా ఎగుమతుల్లో తగ్గుదల కనిపించింది. గత మూడు నెలల నుంచి ఎగుమతుల్లో వరుసగా తగ్గుదల కనిపిస్తోంది. జూలైలో ఈ తరుగుదల 3.6 శాతంగా నమోదైంది. జూన్‌లో 5.7 శాతానికి తగ్గింది. అమెరికాకు భారత ఎగుమతులు చివరి సారిగా మే నెలలో పెరిగాయి. అప్పుడు 4.8 శాతం వృద్ధి చెంది 8.8 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. అంతకుముందు నెల అంటే ఏప్రిల్‌లో 8.4 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. టారిఫ్‌లలో భారీగా పెరుగుదల ఎగుమతుల్లో తరుగుదలకు కారణమైందని జీటీఆర్ఐ వ్యవస్థాపకులు అజయ్ శ్రీవాస్తవ వెల్లడించారు. గత మూడు నెలల ట్రెండ్‌ను బట్టి చూస్తుంటే సెప్టెంబర్ నెలలో ఎగుమతుల పతనం మరింత తీవ్రంగా ఉండే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. పూర్తిస్థాయిలో టారిఫ్‌ల దెబ్బ తీవ్రత ఈ నెలలోనే తెలుస్తుందని అన్నారు. ఏప్రిల్ 4 వరకు అమెరికా మోస్ట్ ఫేవర్డ్ నేషన్ హోదాలో భారత సరుకులు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎగుమతి అయ్యాయి. ట్రంప్ అన్ని దేశాలకు 10 శాతం పన్నులు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇది కూడా వ్యాపార సంబంధాలపై పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో మే నెలలో కూడా ఎగుమతులు పెరిగాయి. కానీ ఆ తర్వాత నుంచి పలు దేశాలను లక్ష్యంగా చేసుకొని టారిఫ్‌లు విధించడం ప్రతికూల ప్రభావం చూపింది. ముఖ్యంగా ఆగస్టు నుంచి అమల్లోకి వచ్చిన సుంకాలు భారత ఎగుమతులను తీవ్రంగా దెబ్బతీశాయి. ఈ నెలలో తొలుత 25 శాతం ఆ తర్వాత మరో 25 శాతం పన్నులు భారత్‌పై పడ్డాయి. అయితే భారత్ నుంచి ఎగుమతి అయ్యే ఫోన్‌లు, ఔషధాలకు మాత్రం మినహాయింపు లభిస్తోంది. అయినా ఈ స్థాయి తరుగుదల నమోదైందంటే మిగిలిన ఉత్పత్తులు అనుకున్న దానికంటే తీవ్రంగా ప్రభావితం అవుతున్నట్టే లెక్క. లేబర్ ఆధారిత పరిశ్రమలైన దుస్తులు, రత్నాలు, ఆభరణాలు, లెదర్, రొయ్యలు, కార్పెట్‌ల లాంటివి ఒత్తిడికి గురికానున్నాయి. వీటిల్లో 3060 శాతం మధ్య ఎగుమతులు అమెరికాకే వెళ్తాయి. 2026 ఆర్థిక సంవత్సరం మొత్తం ఈ టారిఫ్‌లు కొనసాగితే 3035 బిలియన్ డాలర్ల మేరకు అమెరికాతో వ్యాపారాన్ని భారత్ నష్టపోతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.

# కోర్టు ఆవరణలోనే ఎస్ఐని చితకబాదిన లాయర్లు



**వారణాసి, సెప్టెంబరు 17:** కోర్టు విచారణకు హాజరైన ఒక పోలీస్ అధికారిని న్యాయవాదులు చుట్టుముట్టారు. ఆయనపై పంచులిచ్చి కొట్టారు. ఆ పోలీస్ అధికారితోపాటు ఆయన వెంట ఉన్న కానిస్టేబుల్ కూడా లాయర్ల దాడిలో గాయపడ్డాడు. వారిద్దరూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఈ సంఘటన జరిగింది. బరగావ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన భూ వివాదంలో ఒక న్యాయవాదితో సహా రెండు వర్గాలపై 37 ఏళ్ల ఎస్ఐ మిథిలేష్ ప్రజాపతి చలాన్లు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆ పోలీస్ అధికారి తన పట్ల దురుసుగా ప్రవర్తించడంతో పాటు దాడి చేసినట్లు ఆ లాయర్ ఆరోపించాడు. కోర్టు విచారణ కోసం ఎస్ఐ మిథిలేష్ ప్రజాపతి కానిస్టేబుల్ రాణా ప్రసాద్‌తో కలిసి వారణాసి కోర్టుకు హాజరయ్యారు. అయితే న్యాయవాదిపై దాడి చేసిన ఆయనపై ప్రతీకారం కోసం కొందరు న్యాయవాదులు గుంపుగా వేచి ఉన్నారు. జిల్లా మేజిస్ట్రేట్ పోర్టికో సమీపంలో పోలీస్ అధికారి మిథిలేష్ ప్రజాపతిని చుట్టుముట్టి కొట్టారు. పారిపోతున్న ఆయన వెంటపడి పంచులిచ్చారు. మరోవైపు స్పృహ కోల్పోయిన ఆ ఎస్ఐను ఒక కార్యాలయంలోకి న్యాయవాదులు ఈడ్చుకెళ్లారు. అక్కడ తిరిగి దాడి కొనసాగించారు. కొంతసేపు బంధించారు. కోర్టులోని మిగతా పోలీసులు జోక్యం చేసుకుని ఎస్ఐ మిథిలేష్ ప్రజాపతిని కాపాడి అక్కడి నుంచి తీసుకెళ్లారు. న్యాయవాదుల గుంపు దాడిలో ఎస్ఐ మిథిలేష్ ప్రజాపతితో పాటు ఆయన వెంట ఉన్న కానిస్టేబుల్ రాణా ప్రసాద్ కూడా గాయపడ్డాడు. వారిద్దరిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎస్ఐ మిథిలేష్ ప్రజాపతికి 16 కుట్లు పడటంతోపాటు అంతర్గతంగా గాయాలయ్యాయి. ఆయన ఫిర్యాదుపై పది మంది న్యాయవాదులతో పాటు గుర్తు తెలియని సుమారు 60 మంది లాయర్లపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే పోలీస్ అధికారిపై న్యాయవాదులు గుంపుగా దాడి చేసిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# వృద్ధుడి ఇంట్లో గుట్టలుగుట్టలుగా మారణాయుధాలు

## కేరళలో సంచలనం సృష్టిస్తున్న ఉదంతం



**మలప్పురం,(కేరళ), సెప్టెంబరు 17:** సామాన్య మధ్యతరగతి కుటుంబానికి చెందిన 69 ఏళ్ల వయసున్న వృద్ధుడి ఇంట్లో భారీగా ఆయుధాలు ఉన్నాయన్న పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు.. నిందితుడిని అదుపులోకి తీసుకుని, ఆయుధాలను సీజ్ చేశారు. ఘటనపై కేసు నమోదుచేసి లోతైన దర్యాప్తు చేపట్టారు. కేరళ రాష్ట్రం మలప్పురం జిల్లాకు చెందిన ఉన్నికమద్ అనే 69 ఏళ్ల వృద్ధుడి ఇంట్లో అక్రమంగా ఆయుధాలు నిల్వ ఉంచినట్లు పోలీసులకు రహస్యంగా సమాచారం అందింది. ఈ సమాచారం విశ్వసనీయమైనదని నిర్ధారించుకున్న పోలీసులు వెంటనే ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి అతడి ఇంటిపై మెరుపుదాడి చేశారు. ఇల్లంతా జల్లెడ పట్టారు. కనిపించిన ప్రతీ బ్యాగును, సంచిని, డబ్బాను వెతికారు. ఈక్రమంలోనే పోలీసులే నివ్వెరపోయేలా పెద్ద సంఖ్యలో ఆయుధాలు బయటపడ్డాయి. ఆయుధాలను చూసిన పోలీసులు తాము ఇంత భారీ మొత్తంలో ఆయుధాలు ఒకేసారి ఒక వ్యక్తి ఇంట్లో కనుగొనడం ఇదే మొదటిసారి అని చెప్పారు. అధికారులు వృద్ధుడి నివాసం నుంచి 20 ఎయిర్‌గన్‌లు, మూడు రైఫిల్స్, 200 బుల్లెట్లు, 40 పెల్లెట్ బాక్సులను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఇంట్లో ఆయుధాలను అమర్చిన తీరు చూస్తే అతను ఎంతోకాలం నుంచి వీటిని నిల్వ చేస్తున్నట్లు తెలుస్తోందని పోలీసులు అభిప్రాయ పడ్డారు. ఈ భారీ మొత్తంలో ఆయుధాలను చూసి స్థానికులు కూడా ఆశ్చర్య పోయారు. ఈ ఆయుధాలన్నీ కేవలం వ్యక్తిగత అవసరాల కోసమే కాదని.. వాటి వెనుక ఏదైనా పెద్ద నేర సామ్రాజ్యం ఉండి ఉండవచ్చు అని అనుమానిస్తున్నారు. ఆయుధాలు దొరికిన తర్వాత ఉన్నికమద్‌ను పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. వారితోపాటే జీపులో ఎక్కించుకుని నేరుగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ భారీ మొత్తంలో ఆయుధాలను ఎక్కడి నుంచి సేకరించారు వాటిని విక్రయించేందుకు నిల్వఉంచారా లేక వ్యక్తిగత అవసరాల కోసం దాచారా అనే కోణాల్లో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.

ఈ ఆయుధాలకు ఏమైనా క్రిమినల్ గ్యాంగులకు సంబంధం ఉందా అని కూడా పోలీసులు విచారిస్తున్నారు. అలాగే ఆయుధాలు సేకరించడంలో ఉన్నికమద్‌కు ఎవరైనా సహాయం చేశారా అనే కోణంలో కూడా విచారణ కొనసాగుతోంది. ఒకవేళ ఇవి కేవలం వ్యక్తిగత అవసరాల కోసమే అయితే ఏ ప్రయోజనాల కోసం అతను ఇంత భారీ మొత్తంలో మారణాయుధాలను నిల్వ ఉంచుకున్నాడు అని పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

# కర్ణాటక విజయపుర జిల్లా ఎస్‌బిఐలో భారీ దోపిడి

### 20 కిలోల బంగారు నగలు

### రూ.1.4 కోట్ల నగదు లూటీ

### తుపాకులు, కత్తులతో మాస్కులు ధరించి దోపిడికి పాల్పడ్డ అంతర్రాష్ట్ర ముఠా

**హైదరాబాద్, సెప్టెంబరు 17, ప్రభాతవార్త:** కర్ణాటకలో మరో బ్యాంకును దుండగులు లూటీ చేశారు. రెండు నెలల క్రితం కెనరా బ్యాంకులో జరిగిన దోపిడి ఘటనను మరువక ముందే మంగళవారం సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో విజయపుర జిల్లాలోని చడచన్ పట్టణంలో గల ఎస్‌బిఐలో అంతరాష్ట్ర దోపిడి దొంగల ముఠా మాస్కులు ధరించి తుపాకులు, కత్తులతో సిబ్బందిని తాళ్లతో కట్టివేసి 20 కిలోల బంగారు నగలు, కోటీ 40 ల క్షల రూపాయల నగదును నిమిషాల వ్యవధిలో దోచుకుని పారిపోయారు. ఈ ఘటన కర్నాటక వ్యాప్తంగా సంచలనం రేపింది. వివరాలు ఇలావున్నాయి. విజయపుర జిల్లా చడచన్ పట్టణంలో ఎస్‌బిఐ చాలా కాలంగా ప్రజలకు సేవలందిస్తోంది. స్థానిక వ్యాపా రులతో పాటు రైతులు, వివిధ రంగాలకు చెందిన వేలాది మంది ఖాతాదారులు ఇక్కడ తమ బంగారాన్ని లాకర్లలో నిలువ వుంచారు. చడచన్ ఎస్‌బిఐగా పేరొందిన ఇక్కడి ఎస్‌బిఐ బ్యాంకు లో నిత్యం కోటి రూపాయలకు పైగా లావాదేవీలు జరుగుతుంటాయి. దీనిపై పక్కా సమాచారం అందుకున్న దుండగులు సాయంత్రం ఆరుగంటల సమయంలో బ్యాంకులోకి వచ్చారు. ఆ సమయంలో బ్యాంకు సిబ్బంది బ్యాంకును మూసివేసే పనిలో వుండగా ముందుగా ఒక నేరగాడు తన ఖాతా వివరాలు కావాలనే నెపంతో ఉద్యోగితో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న తరుణంలో మరో ఇద్దరు వచ్చారు. ముగ్గురు మాస్కులు ధరించి వున్నారు. దీని తరువాత ముగ్గురు తమ వద్ద వున్న తుపాకులను, కత్తులతో బ్యాంకు మేనేజర్‌తో పాటు సిబ్బందిని భయపెట్టారు. మర్యాదగా లాకర్లలో వున్న బంగారు నగలు, బ్యాంకులో వున్న నగదును ఇవ్వాలని, లేకుంటే అందరిని చంపేస్తామని బెదిరించారు. అనంతరం అందరిని ఒక గదిలో బంధించి వారి చేతులను వెనక్కు కట్టేశారు. దీని తరువాత బ్యాంకులోని లాకర్లలో గల బంగారు నగలతో పాటు కోటీ 40 లక్షల నగదును దోచుకుని నిమిషాల వ్యవధిలో అక్కడి నుంచి పారిపోయారు.

# భారత్ కాన్సులేట్‌ను సీజ్ చేస్తాం

### ఖలిస్థానీల బెదరింపులు

**ఒట్టావా, సెప్టెంబరు 17:** కెనడాలోని ఖలిస్థానీ ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. వాంకోవర్‌లోని భారత్ కాన్సులేట్‌ను సీజ్ చేస్తామంటూ బెదరింపులకు పాల్పడ్డారు. ఖలిస్థానీ సిఖ్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌ఐ) సంస్థ ఈ బెదరింపులకు దిగింది. వాంకోవర్‌లోని భారత్ కాన్సులేట్‌ను ముట్టడిస్తామని పేర్కొంది. ఈ నెల 18న (గురువారం) దీన్ని స్వాధీనం చేసుకుంటామని, ఆ సమయంలో ఇక్కడికి ఎవరూ రావొద్దంటూ హెచ్చరికలు చేసింది. ఈ సందర్భంగా భారత హైకమిషనర్ దినేశ్ కె. పట్నాయక్‌ను లక్ష్యంగా చేసుకుని ఉన్న పోస్టర్లను కూడా విడుదల చేసింది. దీంతో ఇది కాస్తా తీవ్ర కలకలం రేపింది. 'రెండేళ్ల క్రితం సెప్టెంబరు 18న హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల పాత్ర ఉందని దర్యాప్తులో వెల్లడైన విషయాన్ని నాటి ప్రధాని జస్టిన్ ట్రూడో పార్ల మెంటులో పేర్కొన్నారు. ఇప్పుడు కూడా భారత కాన్సులేట్లు ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకుని నిఘా నెట్‌వర్క్‌ను నడుపుతోంది. మాపై గూఢచర్యం కొనసాగిస్తూనే ఉంది' అని ఆరోపించింది. కెనడా గడ్డపై భారత్ చేస్తున్న నిఘా, బెదరింపుల నేపథ్యంలో కాన్సులేట్‌ను ముట్టడి చేస్తున్నట్లు తెలిపింది. ఈ బెదరింపులపై వాంకోవర్‌లోని భారత్ కాన్సులేట్ ఇప్పటివరకు స్పందించలేదు. ఖలిస్థానీ ఉగ్రవాదులకు తమ దేశం నుంచే నిధులు అందుతున్నాయని ఇటీవల కెనడా ప్రభుత్వం ఒక సంచలన నివేదికను విడుదల చేసిన సంగతి తెలిసిందే. భారత్‌లోని పంజాబ్‌లో స్వతంత్ర దేశస్థాపన కోసం హింసాత్మక మార్గాలకు మద్దతు ఇచ్చే ఖలిస్థానీ ఉగ్రమూకలు కెనడా సహా అనేక దేశాల్లో నిధులు సేకరిస్తున్నట్లు నివేదికలో వెల్లడించింది.




అప్పట్లో ట్రూడో ఆరోపణలతో భారత్–కెనడా సంబంధాలు దెబ్బతిన్నాయి. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించారు. ఈ ఆరోపణలను భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తూ వచ్చింది. ఇరుదేశాలూ పరస్పరం దైత్యవేత్తలను వెనక్కి పంపించాయి. ఇటీవల కెనడాలో జరిగిన ఎన్నికల్లో మార్క్ కార్నీ విజయంతో ఇరుదేశాల మధ్య సంబంధాల పునరుద్ధరణకు కృషి జరిగింది. ఈ క్రమంలోనే ఇరుదేశాలు పరస్పరం దౌత్యవేత్తలను కూడా పునర్నియమించాయి.




# టిక్‌టాక్‌పై నిషేధం పొడిగించిన ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 17:** అమెరికాలో టిక్‌టాక్ యాప్‌పై విధించిన నిషేధం గడువును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పొడిగించారు. ఫెడరల్ నిబంధనలను పట్టించుకోకుండా టిక్‌టాక్‌ను మూసివేసే గడువును ట్రంప్ పొడిగింపు ఉత్తర్వులు ఇవ్వడం ఇది నాలుగోసారి. ఈ మేరకు ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. టిక్‌టాక్‌పై నిషేధం ఎత్తివేసేందుకు చైనాతో ఒక ఫ్రేమ్‌వర్క్ ఒప్పందం కుదిరిందని రెండురోజుల కిందట చెప్పి నిషేధం పొడగించడం గమనార్హం. అమెరికా, చైనా మధ్య టిక్‌టాక్ యాప్ విషయంలో ఒప్పందం కుదిరిందన్నారు. ఈ నిర్ణయం తర్వాత బైట్‌డాన్స్ యాజమాన్యంలోని ఈ యాప్ అమెరికాలో వాడుకలోకి వస్తుందన్నారు. టిక్‌టాక్‌ను కొనుగోలు చేసేందుకు చాలా కంపెనీల గ్రూప్ యూఎస్ వద్ద ఉందన్నారు. ఈ ఒప్పందం రాబోయే 30 నుంచి 45 రోజుల్లో పూర్తవుతుందని భావిస్తున్నారు. ఈ ఒప్పందం చైనా నియంత్రణలో నున్న కాంగ్రెస్ నుంచి ఆమోదం కూడా అవసరమయ్యే అవకాశం ఉంది. నివేదికల ప్రకారం మైక్రోసాఫ్ట్, అమెజాన్, బిలియనీర్ ఫ్రాంక్ మెక్‌కోర్ట్, ఒన్లీఫాన్స్ వ్యవస్థాపకుడు నేతృత్వంలోని కన్సార్టియం బిడ్డర్స్ జాబితాలో ఉన్నాయి. 2024లో బైడెన్ పరిపాలన సమయంలో టిక్‌టాక్ డేటా భద్రతపై ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఈ ఏడాది అధికారంలోకి వచ్చిన ట్రంప్ టిక్‌టాక్ నిషేధానికి సంబంధించిన ఇప్పటి వరకు నాలుగుసార్లు పొడిగించారు. అధ్యక్షుడైన తర్వాత తొలిసారిగా జనవరి 20న ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. టిక్‌టాక్‌ను అమెరికన్ కంపెనీగా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్న సమయంలోనే ఏప్రిల్‌లో రెండోసారి గడువును పొడిగించారు. కానీ, ట్రంప్ టారిఫ్ ప్రకటన తర్వాత చైనా వెనక్కి తగ్గడంతో ఒప్పందం జరుగలేదు. మూడోసారి జూన్‌లో ట్రంప్ గడువును 90 రోజులు పొడిగించారు. నిజానికి టిక్‌టాక్ మాతృసంస్థ బైట్‌డాన్స్. ఇది చైనాకు చెందిన కంపెనీ. ఈ యాప్ యూజర్ల డేటాను చైనా ప్రభుత్వానికి ఇచ్చే అవకాశం ఉంటుందని అమెరికా ఆందోళన వ్యక్తం చేస్తుంది. దాంతో జాతీయ భద్రతకు ముప్పుగా పేర్కొంటున్నది. అయితే, టిక్‌టాక్‌ను అమెరికన్ కంపెనీ అప్పగించాలని బైట్‌డాన్స్‌ను ఆదేశించింది.

# క్రాస్ బోర్డర్ ఉగ్రబాధితులకు రెండునెలల్లోపు పరిహారం చెల్లించాలి

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జమ్ము కాశ్మీర్ హైకోర్టు ఆదేశాలు

**శ్రీనగర్, సెప్టెంబరు 17:** సరిహద్దు కాల్పులు, ఉగ్రవాద బాధితులకు పరిహారం కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను నాలుగేళ్ల తర్వాత జమ్ము కశ్మీర్ హైకోర్టు ముగించింది. రెండు నెలల్లోపు బాధితులకు సహాయ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వానికి ఆదేశించింది. పరిహారాన్ని నిర్దిష్ట సమయంలోగా నిర్ణయించాలని పేర్కొంది. 2021లో ఉరి పౌండేషన్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. సివిలియన్ విక్టిమ్స్ ఆఫ్ టెరరిస్ట్, కమ్యూనల్ అండ్ లెఫ్ట్ వింగ్ ఎక్స్‌ట్రీమిజం వైలెన్స్ అండ్ క్రాస్‌బోర్డర్ ఫైరింగ్ అనే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకం అమలులో జరుగుతన్న జాప్యాన్ని సవాలు చేసింది. ఈ పథకం ఉగ్రవాద బాధితులకు ఆర్థిక సహాయం అందించడానికి తీసుకొచ్చింది. కొన్ని సంవత్సరాలుగా కేంద్రం, కేంద్రపాలిత ప్రభుత్వాన్ని అఫిడవిట్లును సమర్పించాలని కోర్టు ఆదేశించింది. కానీ బాధితులు సాయం కోసం ఎదురుచూస్తునే ఉంటడంతో కేసు నిలిచి పోయింది. సెప్టెంబర్ ప్రారంభంలో పథకం కింద ఇంకా పరిహారం రాని వారు అర్హత ఉన్నా చెల్లింపులు నిరాకరించిన వారిపై పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్ ఇవ్వాలని ప్రత్యేకంగా ఆదేశించింది. ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ అదనపు అడ్వకేట్ జనరల్ మోహ్సిన్ ఖాదిరీ మాట్లాడుతూ, పిటిషన్‌లో పేర్కొన్న 71 కేసులు విచారణలో ఉన్నాయని కోర్టుకు తెలిపారు.



### టీనేజర్ల అకృత్యాలకు తల్లిదండ్రులకు భారీ జరిమానా

# రూ.2.71కోట్లు విధించిన కోర్టు

**షాంఘై, సెప్టెంబరు 17:** పిల్లలు చేసే తప్పిదాలకు తల్లిదండ్రులు భారీ మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుంది. ఇలాంటి ఘటనే చైనాలోని షాంఘైలో చోటుచేసుకుంది. ఇద్దరు టీనేజర్లు ఓ రెస్టారెంట్‌లో చేసిన అకృత్యానికి వారి తల్లిదండ్రులు ఏకంగా 2.2 మిలియన్ యువాన్లు (సుమారు రూ. 2.71కోట్లు) నష్టపరిహారం చెల్లించాలంటూ స్థానిక కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. షాంఘైలోని ప్రముఖ హైదిలావో హాట్‌పాట్ రెస్టారెంట్‌లో ఈ ఏడాది ఫిబ్రవరి 24న ఈ ఘటన జరిగింది. మద్యం మత్తులో ఉన్న 17 ఏళ్ల వూ, టాంగ్ అనే ఇద్దరు మైనర్లు, తాము భోజనం చేస్తున్న ప్రైవేట్ డైనింగ్ రూమ్‌లోని టేబుల్‌పైకి ఎక్కి, అందరూ కలిసి తినే మరిగే సూప్‌లో మూత్ర విసర్జన చేశారు. ఈ ఘట నతో రెస్టారెంట్ యాజమాన్యం తీవ్రంగా నష్టపో యింది. కస్టమర్ల నుంచి ఫిర్యాదులు రాకపోయి నప్పటికీ, ముందుజాగ్రత్త చర్యగా ఘటన జరిగిన రోజు నుంచి మార్చి 8వరకు వచ్చిన సుమారు 4,000మందికి పైగా కస్టమర్లకు పూర్తి డబ్బులు వాపసు ఇవ్వడమే కాకుండా, బిల్లుకు పది రెట్ల నగదును పరిహారంగా చెల్లించింది. రెస్టారెంట్‌లోని పాత్రలన్నింటినీ ధ్వంసం చేసి, కొత్తవి కొనుగోలు చేసింది. ప్రాంగ ణాన్ని పూర్తిగా శుభ్రం చేసి, క్రిమిసంహారకాలతో శుద్ధి చేసింది. ఈ వ్యవహారంపై కోర్టును ఆశ్రయించగా, విచారణ జరిపిన న్యాయస్థానం టీనే జర్ల చర్యలను తీవ్రంగా తప్పుబట్టింది. వారి ప్రవర్తన కంపెనీ ఆస్తి హక్కులను, ప్రతిష్ఠను దెబ్బతీసిందని స్పష్టంచేసింది. పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు తమ బాధ్యతను సరిగ్గా నిర్వర్తించలేదని వ్యాఖ్యానించింది. ఈక్రమంలో కంపెనీకి జరిగిన నష్టానికి, పాత్రల ఖర్చులకు, న్యాయపరమైన ఫీజులకు కలిపి మొత్తం 2.2మిలియన్ యువాన్లు చెల్లించాలని ఆదేశించింది. దీంతో పాటు పత్రికల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలని కూడా తీర్పులో పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా 1,000కి పైగా బ్రాంచులు కలిగిన హైదిలావో రెస్టారెంట్ చైన్, తమ అద్భుతమైన కస్టమర్ సర్వీస్‌కు, కుటుంబ అనుకూల వాతావ రణానికి ప్రసిద్ధిచెందింది. అలాంటి రెస్టారెంట్‌లో ఈఘటన జరగడం స్థానికంగా చర్చనీయాంశమైంది.

# జార్జియాలో భారతీయులకు ఘోర అవమానం

### ప్రధాని, విదేశాంగశాఖలకు సోషల్‌మీడియా పోస్టులు



**తిబ్లిసి, సెప్టెంబరు 17:** జార్జియాలో భారతీయ పర్యాటకులకు తీవ్ర అవమానం ఎదురైంది. సరైన పత్రాలు, ఈవీసాలు ఉన్నప్పటికీ 56 మంది భారతీయుల బృందాన్ని ఆర్మేనియా నుంచి జార్జియాలోకి ప్రవేశించకుండా సరిహద్దు అధికారులు అడ్డుకున్నారని, అమానుషంగా ప్రవర్తించారని ఓ మహిళ ఆరోపించారు. ఈ ఘటనపై భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకో వాలని ఆమె డిమాండ్ చేశారు. ధృవీ పటేల్ అనే మహిళ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో ఈ చేదు అనుభవాన్ని పంచుకున్నారు. ఆర్మేనియా, జార్జియా మధ్య ఉన్న సదఖ్లో సరిహద్దు వద్ద తమ బృందాన్ని ఐదు గంటలకు పైగా గడ్డకట్టే చలిలో నిలబెట్టారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో కనీసం ఆహారం గానీ, టాయిలెట్ సౌకర్యం గానీ కల్పించలేదని తెలిపారు. తమ పాస్‌పోర్టులను రెండు గంటల పాటు స్వాధీనం చేసుకుని, పశువుల్లా ఫుట్‌పాత్‌పై కూర్చోబెట్టారని ఆమె ఆరోపించారు. అంతేకాకుండా, అధికారులు తమను నేరస్థుల్లా వీడియోలు తీశారని, కానీ తామువీడియో తీయకుండా అడ్డుకున్నారని ధృవీ పటేల్ పేర్కొన్నారు. తమ పత్రాలను సరిగా తనిఖీ చేయకుండానే వీసాలు 'సరిగ్గా లేవని' చెప్పి వెనక్కి పంపారని ఆమె తెలిపారు. "జార్జియా భారతీ యుల పట్ల ఇలాగే ప్రవర్తిస్తుంది. ఇది సిగ్గుచేటు, ఆమోదయోగ్యం కాదని ఆమె తన పోస్టులో రాశారు. ఈ విషయంలో భారత ప్రభుత్వం స్పందించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీ, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌లను ట్యాగ్ చేశారు. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చాలా మంది నెటిజన్లు స్పందించారు. గతంలో తమకు కూడా జార్జియాలో ఇలాంటి అనుభవాలే ఎదురయ్యాయని పలువురు కామెంట్లు చేశారు. భారతీయుల పట్ల జార్జియా అధికారుల వివక్ష చాలా కాలంగా కొనసాగుతోందని ఒకరు పేర్కొనగా, ఇది జాతి వివక్షలో భాగమేనని మరికొందరు ఆరోపించారు. ఈ సంఘటనపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.

## సంక్షిప్తంగా..

### చొరబాటుదారుల ఓట్లతో కాంగ్రెస్ గెలవాలని చూస్తోంది: అమిత్‌షా



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు బిజెపి మద్దతిస్తోందని కేంద్ర మంత్రి అమిత్ షా వెల్లడించారు. చొరబాటుదారుల ఓట్లతో గెలవాలని కాంగ్రెస్ చూస్తోందని ఆరోపించారు. ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా ఢిల్లీలోని త్యాగరాజ్ స్టేడియంలో స్థానిక ప్రభుత్వ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. చొరబాటుదారులను కాపాడేందుకే రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇటీవల ఓటర్ అధికార్ యాత్ర నిర్వ హించింది. వారి ఓట్లతో ఎన్నికల్లో గెలవాలని చూస్తోంది. దేశ ఓటర్లను విశ్వసించడం లేదు. హస్తం పార్టీ అసలు స్వరూపాన్ని గుర్తించే సమయం ఆసన్నమైంది. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసం ప్రత్యేక సమగ్ర సవరణకు బిజెపి మద్దతిస్తోంది అని అమిత్ షా పేర్కొన్నారు.

### పెట్రోల్‌లో 20% ఇథనాల్‌పై కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ వివరణ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** 20 శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ సురక్షితం కాదంటూ గత కొంతకాలంగా సామాజిక మాధ్యమాల్లో పెద్దఎత్తున చర్చ జరుగు తున్న విషయం తెలిసిందే. బయో ఇంధనాల వల్ల ఆటోమొబైల్ ఇంజిన్లు దెబ్బతింటాయని పలువురు చేస్తున్న ప్రచారాలను కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్ పురి కొట్టిపారేశారు. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపడం వల్ల వాహనాల మైలేజీ తగ్గుతోందనేది చెత్త వాదన అన్నారు. ఈ 20 ఇంధనం పర్యావరణపరంగా ఉపయోగించడానికి సురక్షితమని పేర్కొన్నారు. అయితే దీర్ఘకాలంలో పాత వాహనాల్లో గ్యాస్కెట్లు, ఇంధన రబ్బరు గొట్టాలు, పైపులను మార్చాల్సి రావచ్చని అది సాధారణమైన విషయమేనని పేర్కొన్నారు. పలువురు ఉద్దేశపూర్వకంగానే ఇథనాల్‌తో సమ స్యలు వచ్చే అవకాశం ఉందని ప్రజల్లో తప్పుడు భయాలను సృష్టిస్తున్నారని హర్దీప్‌సింగ్ పురి పేర్కొన్నారు. అంతర్జాతీయ ఇంధన సంస్థ అంచనాల ప్రకారం భారత్‌లో ఇంధన డిమాండ్ రాబో యే రెండు దశాబ్దాలలో ప్రపంచ దేశాల్లో ఉన్న దానికంటే మూడురెట్లు పెరుగుతుందన్నారు.

### ఉగ్రదాడుల వెనుక మసూద్ హస్తం నిజమే: జైషే



**ఇస్లామాబాద్, సెప్టెంబరు17:** భారత పార్లమెంట్‌పై జరిగిన ఆత్మాహుతి దాడి, 26/11 ముంబయి మారణకాండ వెనుక జైషే అధినేత మసూద్ అజర్ హస్తం ఉందని ఆ సంస్థ టాప్ కమాండర్ అంగీకరించాడు. తాజాగా దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఇటీవల ఆ సంస్థకు చెందిన మసూద్ ఇలియాస్ కశ్మీరి ఓ బహిరంగ సభలో మాట్లాడుతూ 'అమిర్ ఉల్ ముజాహిద్దీన్ మౌలానా మసూద్ అజర్ భారత్ జైలు నుంచి బయటపడి పాకిస్థాన్ వచ్చాక బాలాకోట్‌లో ఆయనకు ఆశ్రయం లభించింది.' అని పేర్కొన్నాడు. పాకిస్థాన్‌లో ఉగ్రవాదులు ఆశ్రయం పొంది భారత్‌పై దాడులు చేస్తున్నా రన టానికి ఈ ప్రకటన బలమైన ఆధారంగా నిలిచింది. ఇలి యాస్ కశ్మీరీ చెప్పిన దాని ప్రకారం మసూద్ అజార్ బాలాకోట్‌ను అడ్డాగా చేసుకొని ఎప్పటినుంచో భారత్‌పై ఉగ్రకుట్రలు పన్నుతున్నట్లు తేలింది.

### పాక్ నకిలీ ఫుట్‌బాల్ జట్టు..వచ్చింది చొరబడేందుకు



**టోక్యో, సెప్టెంబరు 17:** పాకిస్థాన్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎఫ్ఐఏ) ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ జట్టు పేరుతో జపాన్‌లోకి అక్రమంగా ప్రవే శించిన పాక్ పౌరులను ఆ దేశం ఎయిర్‌పోర్టు నుంచే డిపోర్టు చేసింది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం దేశంలో జరుగుతున్న ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొ నడానికి పాక్ నుంచి వచ్చినట్లుగా చెప్పుకుంటూ ఇటీవల 22 మంది వ్యక్తులు జపాన్‌కు వెళ్లారు. పాక్ విదేశాంగ మంత్రిత్వశాఖ జారీ చేసిన నకిలీ నో–అబ్జెక్షన్ సర్టిఫికెట్లు (ఎన్ఓసిలు) కూడా వారి వద్ద ఉండడంతో ఫుట్‌బాల్ నిర్వాహకులకు వారిపై ఎటువంటి అనుమానం రాలేదు. జపాన్‌లోని విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత విచారణ సమయంలో ఇమ్మిగ్రేషన్ అధికారులకు వారిపై అనుమానం రావడంతో దర్యాప్తునకు ఆదేశించారు. తర్వాత వారిని నకిలీ జట్టుగా గుర్తించిన జపాన్ అధికారులు విమానాశ్రయం నుంచే వెనక్కి పంపేశారు. అయితే వీరు పాకిస్థాన్ విమానాశ్రయం అధికారుల నుంచి ఎలా తప్పించుకోగలిగారనే విషయంపై స్పష్టత రావాల్సి ఉందన్నారు.

18-09pg6exHMNWJQE.qxd:18-09pg6exHMNWJQE.qxd 1/1/02 6:35 AM Page 1



# శ్రీకాళహస్తిలో ప్రధాని జన్మదిన వేడుకలు

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ సారధ్యంలో మెగా రక్తదాన శిబిరం



ప్రధాని జన్మదిన సందర్భంగా రక్తదానంచేస్తున్న బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో బారత ప్రధాని నరేంద్రమోదీ 75వ సంవత్సర జన్మదిన వేడుకలు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ పారధ్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి యువకులు,బిజెపి కార్యకర్తలు,విద్యార్థుల నుంచి విశేష స్పందన వచ్చింది.ఈ శిబిరాన్ని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఓ.బాలకృష్ణ పర్య వేక్షించి అభినందించారు. శ్రీకాళహస్తిలో ఇప్పటి వరకు నిర్వహించిన రక్తదాన శిబిరాల్లో ఎప్పుడూ లేని విధంగా బుధవారం కోలా ఆనంద్ తరపున నిర్వహించిన రక్తదాన శిబిరంలో 217 మంది రక్తదానం చేసారు.తిరుపతి జిల్లాలోని బిజెపి నాయకులు కదలి వచ్చారు.ఈ సందర్బంగా తిరుపతి రుయా ఆసుపత్రి ప్రసంశాపత్రాలను అందించారు. శ్రీకాళహస్తిలోని సరస్వతి ఆడిటోరి యంలో ఏర్పాటు చేసిన భారత ప్రధాని నరేంద్రమోదీ జన్మదిన సందర్బంగా 75కిలోల కేక్‌ను కోలా ఆనంద్‌కుమార్ జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు ద్వారా కట్ చేయించి సమావేశానికి హాజరైన వారికి పంచిపెట్టారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో సభాధ్యక్షులు కోలా ఆనంద్‌కుమార్ మాట్లా డుతూ దేశ వ్యాప్తంగా ప్రధాని జన్మదిన వేడుకలను పక్షోత్సావాలుగా నిర్వహించుటకు నిర్ణయించినట్లు వివరించారు. రాష్ట్ర అధ్యక్షులు పివియన్ మాధవ్ పిలుపు మేరకు 15రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహణకు ప్రణాళికలు రూపొందించా మన్నారు. భారత దేశాన్ని ప్రగతి పథంలో 12 సంవత్సరాలుగా నడుపుతున్నారన్నారు. ప్రపంచమే భారత దేశం వైపు దృష్టి మరల్చటానికి నరేంద్రమోదీ పాలన ఎంతో ఆకర్షణీయంగా మారిందన్నారు. ప్రపంచానికి సంబంధించిన ఎన్నో కీలక నిర్ణయాల్లో మోదీ నిర్ణయమే కీలకమైందన్నారు. అందరిని ఆకట్టుకుంటూ పరిపాలన సాగించే సత్తా ఒక్క నరేంద్రమోదీకే దక్కిందన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్దికి ఇతోధిక సహాయ సహకారాలను అందిస్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి అలాగే పోలవరం పూర్తికి ప్రత్యేక నిధులు అందిస్తూ రాష్ట్రాభివృద్దికి సహకరిస్తున్నారన్నారు.రాష్ట్రంలో రోడ్ల అభివృద్ది ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ నిధులు అందిస్తున్నారని కోలా ఆనంద్‌కుమార్ అన్నారు.ఈ సందర్బంగా మొదటి 'రక్తదాతగా కోలా ఆనంద్' అందించారు.

# దసరా ఏర్పాట్లపై మంత్రి సమీక్ష



గవర్నర్‌కు దసరా ఆహ్వానపత్రిక అందించిన నిర్వాహకులు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :** అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో ఈ నెల 22 నుండి ప్రారంభమయ్యే దసరా ఉత్సవాల ఏర్పాట్లపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి బుధవారం సమీక్షించారు. దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరి జవహర్‌లాల్, కమీషనర్ రామచంద్ర మోహన్, ఇఒ వికె శీనా నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఆహ్వాన పత్రికను బుధవారం రాష్ట్ర గవర్నర్ కు దేవదాయ శాఖ కమీషనర్ రామచంద్రమోహన్, ఇఒ శీనానాయక్‌లు అందించారు.

– ప్రముఖులకు ఆహ్వానం:

అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటి స్పీకర్ రఘురామకృష్ణంరాజు,

హోంమంత్రి అనిత, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లకు బుధవారం దసరా ఆహ్వాన పత్రికను అందించారు. దుర్గమ్మ వారి ఆలయంలోజరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1,00,116ల విరాళాన్ని విజయవాడకు చెందిన శ్రీవేంకట యశస్విని పేరిట బుధవారం అందించారు.



రఘురామకృష్ణరాజుకు దసరా ఆహ్వానపత్రిక అందిస్తున్న దృశ్యం, అసెంబ్లీస్పీకర్‌కు ఆహ్వానపత్రిక అందిస్తున్న దృశ్యం

# మీరంతా నాలెడ్జ్ ఉన్నవాళ్లు కదా.. అసెంబ్లీకి రండి : మంత్రి సవిత

**సచివాలయం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త :** మీరంతా ఫుల్లు నాలెడ్జ్ కలిగిన వాళ్లే కదా... సోషల్ మీడియాలో మార్ఫింగ్ ఫోటోలు పోస్టు చేయడం, అబద్ధపు ప్రచారాలు చేయడమేందుకు? అసెంబ్లీకి రండి యూరియా, ఉల్లి, మెడికల్ కాలేజీలు ఏ అంశంపైనైనా చర్చిద్దాం అని జగన్ సహా వైసీపీ నాయకులకు రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత ఎద్దేవ చేస్తూ సవాల్ విసిరారు. తన ఫోటోను మార్ఫింగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మెగా డిఎస్సీలో బిసి స్టడీ సర్కిళ్ల ద్వారా శిక్షణ పొందిన 246మంది బిసి అభ్యర్థులు టీచర్ పోస్టులకు ఎంపిక కావడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని సంక్షేమాన్ని చూసి జగన్ ఓర్వలేక విషం కక్కుతున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ అబద్ధాలంటూ ఫేక్ ప్రచారాలు చేస్తున్నాడన్నారు. తల్లికి వందనం, స్త్రీశక్తి, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తదితరాలు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీ సీఎం నెరవేర్చుతున్నారన్నారు. తనపై వైసీపీ నాయకులు రోజా, ఉషశ్రీ చరణ్ చేసిన విమర్శలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. రోజా, విడదల రజనీ సహా ఎందరో వైసీపీ వలస నాయకులు టిడిపిలోనే రాజకీయ ఏబిసిడీ నేర్చుకున్న వాళ్ళే నన్నారు. టిటిడి లెటర్లు అమ్ముకున్నదెవరో నగరి, కళ్యాణదుర్గంలో ఎవరినడిగినా చెబుతా రన్నారు. చెరువులను మాయం చేసి లేఅవుట్లు వేసుకున్నదెవరో అందరికి తెలుస న్నారు. మెడికల్ కాలేజీలపై నిజం చెబితే భయమెందుకు అని ప్రశ్నించారు. తోటి మహిళ అని చూడకుండా నోటికొచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు. ఐదేళ్లలో మీ నియోజకవర్గాల్లో చేసిన అభివృద్ధి పైనా, 15నెలల కాలంలో పెనుకొండలో తాను చేసిన అభివృద్ధిపైన చర్చకు సిద్దం అని రోజాకు, ఉషశ్రీ చరణ్‌కు మంత్రి సవాల్ చేశారు. తన ఫోటోను మార్ఫింగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన వారిపై సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేసినట్లు మంత్రి సవిత తెలిపారు. మహిళలను కించపరచడం మాను కోవాలని వైసీపీ నాయకులకు,

కార్యకర్తలకు హితవు పలికారు. సీఎం చంద్రబాబు నిర్మించిన సచివాలయంలోనే జగన్ పాలించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత

## విద్యార్థిని పుర్రె ఎముకకు గాయమయ్యేలా కొట్టడంపై విచారం వ్యక్తం చేసిన డిసిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తూరు జిల్లా పుంగనూరులోని భాష్యం స్కూల్ లో ఆరో తరగతి చదువుతున్న విద్యార్థిని సాత్విక నాగశ్రీ తలపై ఉపాధ్యాయుడు కొట్టడం మూలంగా పుర్రె ఎముక చిట్లిందని తెలిసి ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు విచారం వ్యక్తం చేశారు. పుర్రె ఎముక చిట్లడం మూలంగా తీవ్ర సమస్యలు తలెత్తిన విషయం ఉప ముఖ్యమంత్రివర్యులు దృష్టికి వచ్చింది. ఈ ఘటన వివరాలు తెలుకోవాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. తరగతి గదిలో అల్లరి చేస్తుందనే కారణంతో స్కూల్ బ్యాగ్ తో విద్యార్థిని తలపై ఉపాధ్యాయుడు కొట్టారని, ప్రస్తుతం ఆ బాలికకు బెంగళూరులో కుటుంబ సభ్యులు వైద్యం చేయించి ఇంటికి తీసుకువచ్చినట్టు అధికారులు తెలిపారు. ఆరు నెలలపాటు బాలిక ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తూ ఉండాలని వైద్యులు సూచించినట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు వివరించారు. ఈ ఘటన ఎంతో బాధాకరమైనదని, పాఠశాలల్లో విద్యార్థులను పాతకాలం మాదిరి దండించే విధానాన్ని విద్యావేత్తలు, మానసిక శాస్త్రవేత్తలు అంగీకరించడం లేదని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు అభిప్రాయపడ్డారు. స్కూల్లో అయినా, ఇంట్లో అయినా అల్లరి చేయడం లాంటివి చోటు చేసుకొంటే... అదుపు చేసేటప్పుడు కూడా పిల్లల మానసిక ధోరణులను ఉపాధ్యాయులు, తల్లితండ్రులు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## దసరామహోత్సవాలకు ముస్తాబౌతున్న దక్షిణ కైలాసం



**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా మహోత్సవాలకు ముస్తాబౌతుంది.ఈ నెల 22 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు ఓ వైపు దేవస్థానం మరో వైపు ప్రైవేటు వ్యక్తులు వివిధ దేవి దేవాలయాల్లో నిర్వహణకు సిద్దం చేస్తున్నారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో దసరా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి గోడపత్రికలను ఆవిష్కరించారు. ఆర్యవైశ్య సంఘం పట్టణం,బహాదూరుపేటల్లో పాలకమండలి సమావేశాలు నిర్వహించారు.ఈ ఏడాది గతంలోఎన్నడూ లేని విధంగా అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని తీర్మానించారు. దేవస్థానం సారధ్యంలో ఆలయంలో వెలసిన జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఆలయంలోనూ, ఎదురుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేయం ఆనవాయితి. అలాగే బాల జ్ఞానాంబ ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు.ఇక మహిళా భక్తుల భాగస్వామ్యంతో కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో భారీ ఎత్తున నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ అమ్మవారికి పూజలు అభిషేకాలతో పాటు పొంగళ్ళు పెట్టే సంప్రదాయం అమలులో ఉంది. అలాగే ఆలయానికి అనుబంధంగా ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో భారీ ఎత్తున అలంకారాలు, పూజలు నిర్వహిస్తారు. ఇందుకు ఆలయాన్ని శనివారం నుంచే ఏర్పాట్లు చేపట్టారు.కాగా పట్టణ నడిబొడ్డులోని కొత్తపేట శీతలాంబ ఆలయం వద్ద పది రోజుల పాటు రాష్ట్ర స్థాయి కళాకారులను ఆహ్వానించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుంది.ఈ మేరకు ఇక్కడ భారీ ఎత్తున సెట్టింగ్‌లు ఏర్పాటు చేసారు.ఇక పట్టణానికి దక్షిణాన వెలసిన దక్షిణ కాళి మాత ఆలయంలో పూజలతో పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందుకు దక్షిణ కాళి మాత ఆలయం ముస్తాబౌతుంది.పుణ్యక్షేత్రంలో వినాయక చవితి ఉత్సవాలను 12రోజులు నిర్వహిస్తే దసరా మహోత్సవాలను 9 రోజుల పాటు నిర్వహిస్తారు. ఎటు చూసినా చక్కటి చలువ పందిళ్ళతో ముస్తాబు చేసారు.

## రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శిగా తిరుపతి రావు



**కుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యదర్శిగా ద్రవిడ వర్సి టీలో ఆంగ్ల విభా గంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న బి.తిరుపతి రావును నియమిస్తూ ఉన్నత విద్యామండలి ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రొఫెసర్ తిరుపతి రావు 2006నుంచి ఆంగ్లశాఖ మరియు కమ్యూనికేషన్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. అలాగే 1991లో తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ నుంచి పిహెచ్‌డి పొందారు. ఈయన నేతృత్వంలో పలు వర్క్‌షాప్‌లు, సెమినార్లు జరిగాయి. సిఎం చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గం కుప్పంలోని ద్రవిడ వర్సిటీ నుంచి రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శిగా ప్రొఫెసర్ తిరుపతి రావు నియమితులైన నేపథ్యంలో ద్రవిడ వర్సిటీ ముున్ముందు మరింత అభివృద్ధి పథంలో పయనిస్తోందనడంలో సందేహం లేదు.

# ప్రధాని మోడీతో దేశానికి ఒరిగింది ఏమీలేదు

## - మాజీ మంత్రి చింతామోహాన్



**కుప్పం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** 11ఏళ్లుగా దేశ ప్రధాని నరేంద్ర మోడీతో దేశానికి ఒరిగింది ఏమీ లేదని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ పేర్కొన్నారు. బుధవారం చిత్తూరు జిల్లా కుప్పం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో పలు అంశాలపై ఆయన మాట్లాడారు. 75ఏళ్ల పూర్తయ్యాయని ఆద్వానీని పక్కన పెట్టిన వారు ఇప్పుడు ప్రధాని మోడీని ఏం చేస్తారని ప్రశ్నించారు. రష్యా వద్ద రూ30లకు లీటర్ పెట్రోల్, రూ 28ల.కు లీటర్ ముడి చమురు కొనుగోలు చేసి 50వేల కోట్ల లాభం కోటీశ్వరులకు ఇస్తున్నారని విమర్శించారు. దేశంలో వంద కోట్లకు పైబడి అప్పులు ఉన్న ధనవంతులకు ఏకంగా 14.50లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేశారని పేర్కొన్నారు. వీరిలో గుజరాత్‌లో ఎంతమంది, ఎపిలో ఎంత మంది ఉన్నారో తెలపాలని డిమాండ్ చేశారు. యూరియా కొరత పాపం కేంద్రానిదేనన్నారు. రైతులు క్యూలో ఉంటున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇలాంటి స్థితి రాలేదన్నారు. ఆ ంధ్రప్రదేశ్‌లో వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేయడం తగదని పేర్కొన్నారు. సిఎం చంద్రబాబునాయుడు రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణతో దళితుల్ని విభజించరాదన్నారు. యుపి, తమిళనాడులో వర్గీకరణ చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యావిధానం లోపభూయిష్టంగా మారిందని ప్రభుత్వ పాఠశాలలు మూసేస్తున్నారని ఆరోపించారు. సిఎం చంద్రబాబునాయుడు చిత్తూరు జిల్లా అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేష్, మైనార్టీ సెల్ నేత సమీ ఉల్లా పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలు అందడమే మా ఉద్దేశం : ఎమ్మెల్యే సోమిరెడ్డి

**మనుబోలు (నెల్లూరు), సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** పార్టీలకు కతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి పేదవారికి అమలు చేస్తామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.బుధవారం నాడు మనుబోలు మండలం పిడూరు గ్రామంలో టిడిపి నాయకులు తిక్కవరపు శ్రీదర్‌రెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి ఆద్వర్యంలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంబించారు. 20 లక్షలతో పిడూరు నుండి ఎల్ఎన్‌పురం వరకు తారురోడ్డు మంజూరు. పిడూరు యాచవరం మద్యలో 40 లక్షలతో నిర్మించిన బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు పేదలకు పార్టీలతో సంబందం లేకుండా సంక్షేమపథకాలు అమలు చేస్తామని అన్నారు. త్వరలో మనుబోలులో నూతన ప్రభుత్వ వైద్యశాల భవనాన్ని మంత్రుల చే ప్రారంభిస్తామన్నారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, గాలి రామకృష్ణారెడ్డి, వర్దినేని మస్తాన్‌నాయుడు, చేరెడ్డి రామిరెడ్డి,సాని వెంకటరమణయ్య,శివుడు రాజగౌడ్ ,పచ్చిపాల రామిరెడ్డి, రాయపాటి కిరణ్‌కుమార్, లాయర్ కిష్టయ్య, సురేష్‌రెడ్డి, అమీర్‌బాషా, బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా పర్యాటకానికి ప్రచారం, రాష్ట్ర సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పేందుకు నిర్ణయం: ఏపిటిడిసి ఎండి ఆమ్రపాలి

విజయవాడ, సెప్టెంబర్ 17,ప్రభాతవార్తప్రతినిధి: క్రీడల ద్వారా రాష్ట్ర సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఇండియా ఖేలో ఫుట్ బాల్ తో ఏపీ పర్యాటక శాఖ భాగస్వామ్యం కుదుర్చుకుందని, ఇదొక మైలురాయిగా ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో క్షేత్రస్థాయి యువ ప్రతిభను వెలికితీయడం, సాధికారత కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, ఇండియా ఖేలో ఫుట్‌బాల్ (ఐకెపి )తో కలిసి "టైగర్ క్యాపిటల్ ఐకెపి స్కౌట్ ఆన్ వీల్స్" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట పర్యవేక్షణలో 45 రోజులపాటు ఫుట్‌బాల్ రోడ్‌షో జరుగనుంది. విశాఖపట్నం, రాజమండ్రి, సత్తెనపల్లి, విజయవాడ, కర్నూలు, అనంతపురం, తిరుపతి వంటి ఏడు ప్రధాన నగరాలకు చేరుకోనున్న రోడ్ షోలో పదికి పైగా చిన్న పట్టణాల్లో ఫుట్‌బాల్ ట్రయల్స్, క్లినిక్స్, పేరెంట్ వర్క్‌షాప్‌లు, బాలికలకు సాధికారత కల్పించే సెషన్స్‌ను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట మాట్లాడుతూ పర్యాటకం అంటే కేవలం ప్రదేశాలు చూడటమే కాదు, ప్రజల కథలను, వారి సంస్కృతిని గొప్పగా చాటి చెప్పడమన్నారు. స్కౌట్ ఆన్ వీల్స్ కు మద్దతు ఇవ్వడం ద్వారా తాము ఫుట్‌బాల్‌తో పాటు యువ సాధికారతను, ఆత్మగౌరవాన్ని ఆంధ్రప్రదేశ్ నలుమూలలకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు.ఫుట్‌బాల్ ద్వారా ఆంధ్రాను కనుగొనండిఖి అనే నినాదంతో రాష్ట్రానికి ఉన్న పర్యాటక అవకాశాలకు, సంస్కృతికి, యువ శక్తికి కేంద్రంగా నిలుపుదాం" అని పిలుపునిచ్చారు.టైగర్ క్యాపిటల్ వ్యవస్థాపకుడు, ఎండీ, సీఈఓ గౌరవ్ గుప్తా మాట్లాడుతూ,స్కౌట్ ఆన్ వీల్స్ టైటిల్ పార్టనర్‌గా ఉండటం తమకు గర్వకారణం అన్నారు. ఒక ఎన్ బీఎఫ్ సీగా, ఆర్థిక స్వేచ్ఛతో కమ్యూనిటీలకు సాధికారత కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా తమ 27 బ్రాంచ్‌ల వాలంటీర్లు తల్లిదండ్రులు,

క్రీడాకారులతో నేరుగా కలిసి వారికి ఆర్థిక అక్షరాస్యతను, యువతకు అప్రెంటిస్ షిప్‌లను, కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నారని పేర్కొన్నారు. ఇది కేవలం రుణాలు ఇవ్వడం కాదు, కుటుంబాలకు కలలు కనే స్వేచ్ఛను ఇవ్వడం

కూడా అని ఆయన వెల్లడించారుఐకెపి వ్యవస్థాపకుడు ఫణి భూషణ్ మాట్లాడుతూ ఫుట్‌బాల్ భారతదేశంలోని ప్రతి ఇంటికీ చెందాలని తాము నమ్ముతామన్నారు. స్కౌట్ ఆన్ వీల్స్‌ను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకురావడం ద్వారా, ఫుట్‌బాల్ అవకాశాలు కొన్ని రాష్ట్రాలకే పరిమితం కాదని మేము నిరూపిస్తున్నామన్నారు.

# డెంగ్యూ వ్యాధితో చిన్నారి మృతి



చిన్నారి హార్షిత్ (ఫైల్‌ఫోటో)

**గుత్తి, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ వరిధిలోని గుత్తి ఆర్ఎస్ లో నివాస ముంటున్న వెంకటరమణ, మౌనిక దంపతుల కుమారుడు హార్షిత్ (2) బుధవారం డెంగ్యూ వ్యాధితో మృతి చెందాడు. వారం రోజుల క్రితం చిన్నారికి జ్వరం రావడంతో ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స అనంతరం అతడిని కర్నూల్‌కు తరలించగా డెంగ్యూగా నిర్ధారణ అయింది. తదుపరి హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ ఆ చిన్నారి అక్కడే మృతి చెందాడు.

కాగా ఇప్పటిదాకా ముగ్గురు చిన్నారులు ఈ వ్యాధి బారిన పడి మరణించినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని, వైద్య సేవలను అందుబాటులో వుంచాలని ప్రజలు కోరుతున్నారు.

# మాజీ సిఎం జగన్‌కు రాజకీయ భవిష్యత్తు లేదు : హోం మంత్రి అనిత

## విజయవాడలో వైసిపి నుంచి టిడిపిలో చేరిన వారితో హోం మంత్రి



**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు రాజకీయ భవిష్యత్తు లేదని హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు.అయిదేళ్ళ పాటు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన జగన్ ప్రజలు ఎన్నటికి ఆదరించరన్నారు.రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పట్ల ప్రజలు అత్యంత విశ్వసనీయత్తో ఉన్నారు.కేవలం 16 నెలల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి గాడిలో పెట్టిన ఘనత సీఎం చంద్రబాబుదన్నారు. విజయవాడలోని ఓ కన్వెన్షన్ హాల్ లో హోం మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో టీడీపీలో పాయకరావుపేట నియోజకవర్గం యస్ రాయవరం మండలం వైసీపీ శ్రేణులు చేరారు. వారిని కండువాలు కప్పి పార్టీలోకి అనిత ఆహ్వానించారు తెలుగుదేశం పార్టీలో చేరిన మాజీ ఎం.పి.పి, వైస్ ఎం.పి.పి బొలిశెట్టి గోవిందరావు, మాజీ ఎం.పి.పి బొలిశెట్టి సారదాకుమారి, ప్రస్తుతం యస్ రాయవరం ఎం.పి.పి కేశిబోయిన వెంకటలక్ష్మి,వైసిపీ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు. యస్ రాయవరం సర్పంచ్ భూపతి అప్పారావు ఒమ్మవరం సర్పంచ్ పాలవర్తి పాపారావు, కర్రివాణిపాలెం సర్పంచ్ కర్రి వరహాలురావు యస్ రాయవరం మాజీ ఎం.పి.పి కోనా లోవలక్ష్మీ, ఒమ్మవరం బాలం సూరిబాబు యస్ రాయవరం బైపా శ్రీను, సీనియర్ నాయకులు కోంకుపూడి రామకృష్ణ,వెలగా శ్రీనివాసరావు, కందికొండ నాగేశ్వరరావు,శిగిరెడ్డి అప్పారావు, కాసపు అప్పన్న,వైదర్శి సురేష్,వీర్ల ప్రకాష్, మురికుర్తి గంగరాజు,దుబాసి సన్యాసిరావు చేరారు. ఈ సందర్బంగా అనిత మాట్లాడుతూ పార్టీ బలోపేతం ఒకవైపులోకల్ ఎన్నికలు మరోవైపు అందరు దృష్టిలో గత ఎన్నికల్లో 44 వేల మేజార్టితో గెలిచామన్నారు. రానున్న లోకల్ ఎన్నికల్లో ఎన్డియే అభ్యర్థులు గెలవడమే తన లక్ష్యమన్నారు. టీడీపీ పనితీరు నచ్చి, నమ్మి వచ్చిన వారితో కలిసి మరింత కష్టపడదా మన్నారు మరో 20 సంవత్సరాలు పాయకరావు పేట నియోజకవర్గం ఎన్డియే కూటమే గెలవాలి పార్టీలో గౌరవం ఎప్పుడు ఉంటుందన్నారు.

## రంగనాయకస్వామి ఆలయ భూముల ఆరోపణలపై విచారణకు సిద్ధం మాజీ మంత్రి: పేర్ని నాని

**విజయవాడ,సెప్టెంబరు 17,ప్రభాతవార్త ప్రతినిధి:** మచిలీపట్నం లోని రంగనాయకస్వామి ఆలయ భూములు విషయంలో తనపై వస్తున్న ఆరోపణలపై విచారణకు సిద్దంగా ఉన్నా.నేనే తప్పు చేసినట్లు తేలితే జైల్లో పెట్టండి.వేలం రద్దు చేసి భూములు వెనక్కు తీసుకోండి. 2020 నుంచి టిడిపి నేతలు నాపై అవినీతి ఆరోపణలు చేస్తున్నారు. మరి ఎందుకు వాటిని నిరూపించి నన్ను జైల్లో వేయట్లేదు. మీది చేతగాని ప్రభుత్వమా? అని వైకాపా నేత,మాజీ మంత్రి పేర్ని నాని సవాల్ చేశారు. మచిలీపట్నం లోని తన నివాసంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'దేవుడి భూములు అన్యాక్రాంతం కారణంతో అప్పటి దేవాదాయ శాఖ అధికారులు బహిరంగ వేలం పెడితే...అన్ని పార్టీల వారు వేలంలో పాల్గొన్నారు. భూములు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. నేను దేవుడి భూములు కొట్టేశారని ఆరోపిస్తున్న గొర్రెపాటి గోపీచంద్ 2007తన భార్య పేరుతో అదే వేలంలో పాల్గొనలేదా?ఆలయ రికార్డులు తనిఖీ చేసేందుకు సిద్దమా? నా భార్య పేరున 500 గజాలు..ఆమె తండ్రి పేరున 500 గజాలు...గజం రూ.11,500 చట్ట ప్రకారమే కొనుగోలు చేశాం. 2024 ఎన్నికల్లో నా కుమారుడు కిట్టు అఫిడవిట్‌లో వాటి వివరాలు చూపించాం' అని పేర్కొన్నారు.

# కలకలం రేపిన తాటిపర్తి బావిలో మృతదేహాలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో సెప్టెంబర్17** (ప్రభాతవార్త): బావిలో తేలియాడుతూ రెండు మృతదేహాలు లభ్యమైన సంఘటన బుధవారం గొల్లప్రోలు మండలం తాటిపర్తి గ్రామ శివారు పొలాల్లో చోటుచేసుకుంది.రెండు మృతదేహాలు బావిలో లభ్యం కావడం చుట్టూ పక్కల ప్రాంతాల్లో కలకలం రేపింది.ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు.డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ బృందాలను రంగంలోకి దింపారు.కాకినాడ జిల్లా ఏఎస్పీ దేవరాజ్ మనీష్ పాటిల్, పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గొల్లప్రోలు ఎస్సై రామకృష్ణ, సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.ప్రాథమిక అంచనా మేరకు స్థానికుల వివరాల ప్రకారం తాటిపర్తి గ్రామానికి చెందిన తోలాటి సూరిబాబు, రంపం శ్రీను లను మృతులుగా గుర్తించారు.ఈ సంఘటన పై పిఠాపురం సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీల కారణంగా ఇద్దరు వ్యక్తులను నూతిలో పడవేసి హత్య చేసారని,మరొకరి పై హత్యాయత్నం పై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కుంపట్ల సూరిబాబు తెలిపిన వివరాలు ప్రకారం 16 వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో ముద్దాయి రంపం గంగాధర్ తాను అతని బంధువులైన రంపం శ్రీనివాస్, తోరాటి సూరిబాబు అను వ్యక్తులకు ఇవ్వవలసిన బాకీలు నిమిత్తం మాట్లాడాలని పథకం ప్రకారం వారిని ఊరి శివారు బావి వద్దకు తీసుకుని వెళ్లి అక్కడ వారిద్దరిని నూతిలో పడేసి హతమార్చారు.

## మరో 20యేళ్లు పాయకరావుపేట మనదే !స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపించాలి: హోం మంత్రి అనిత

**(నక్కపల్లి ,ప్రభాతవార్త), సెప్టెంబర్ 17:** రానున్న స్థానిక ఎన్నికల్లో పాయకరావుపేట నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో టిడిపి విజయం సాధించాలని, ఆ విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని ,మరో 20 ఏళ్ల పాటు పాయకరావుపేటలో టిడిపి జెండా ఎగరాలని, అందుకు అందరు కష్టపడి పని చేయాలని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. బుధవారంవిజయవాడలోని ఎస్ఎల్‌వీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన వైసీపీ కీలక నేతలు, ప్రజాప్రతినిధులు హోం మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం ఆహ్వానించారు.వైసీపీని వీడి టిడిపిలో చేరాలని ముందుకు వచ్చిన మాజీ ఎం.పి.పి బొలిశెట్టి గోవిందరావు, మాజీ వైస్ ఎం.పి.పి బొలిశెట్టి సారదాకుమారి, ప్రస్తుత యస్. రాయవరం ఎం.పి.పి కేశిబోయిన వెంకటలక్ష్మి, వైసీపీ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు టీడీపీ లతోపాటు యస్. రాయవరం, ఒమ్మవరం, కర్రివాణిపాలెం గ్రామాల సర్పంచులు, పలువురు ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూపార్టీ బలోపేతం ఒకవైపు - రానున్న లోకల్ ఎన్నికలు మరోవైపు అని అన్నారు.గత ఎన్నికల్లో 44 వేల మెజార్టీతో గెలిచాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయం నా లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడాలని చెప్పారు. ఇంకో 20 ఏళ్లు పాయకరావుపేటలో ఎన్డీయే విజయం సాధించాలన్నారు., తెలుగుదేశం పార్టీలో గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని, నియోజకవర్గ అభివృద్ధే ముఖ్యలక్ష్యమని హోం మంత్రి స్పష్టం చేశారు. సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టిడిపిలో చేరిన బొలిశెట్టి గోవిందు మాట్లాడుతూ25 సంవత్సరాలు పని చేసిన పార్టీలో నాకు గౌరవం దక్కలేదని, తెలుగుదేశంలో చేరడం నాకు సంతోషంగా ఉందని బొలిశెట్టి గోవిందరావు అన్నారు.

# ఏసిబి వలలో తహాశీల్దార్, గిర్దావర్, ఆపరేటర్

**తల్లాడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త** 15 కుంటల భూమి రిజిస్ట్రేషన్ కోసం రూ. 10 వేలు డిమాండ్ చేయడంతో ఇష్టం లేని రైతు ఏసిబిను ఆశ్రయించడంతో ముగ్గురిని ఏసిబి డిఎస్‌పి ఆధ్వర్యంలో సిబ్బంది పట్టుకుని కేసు నమోదు చేశారు. ఏసిబి డిఎస్‌పి వై. రమేష్ వివరాల ప్రకారం.. మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతు ఇటీవల ప్రభుత్వం భూ భారతి కార్యక్రమంలో భాగంగా పట్టా కోసం దరఖాస్తు చేయగా పాస్‌బుక్ కోసం రెవెన్యూ అధికారులను సంప్రదించగా రూ. 12 వేలు డిమాండ్ చేయగా అంత ఇవ్వలేనని చెప్పి రూ. 10 వేలకు ఒప్పుకోగా బుధవారం సాయంత్రం రూ. 10 వేలకు రూ. 200 తగ్గించి ఇస్తుండగా తహాశీల్దార్ వి. సురేష్‌కుమార్, గిర్దావర్ భాస్కర్, ధరణి ఆపరేటర్ రాథోడ్‌ను పట్టుకుని రిమాండ్‌కు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం డిమాండ్‌చేస్తే తమను సంప్రదించాలని కోరారు. అయితే రైతు ప్రభుత్వ కార్యాలయాల్లో డబ్బులు డిమాండ్ చేస్తే టోల్ ఫ్రీ 1064కు ఫిర్యాదు చేయాలని కోరారు.

# చుట్టూ ఉన్నవారికి మేలు జరిగేలా..

**తోటివారికి సాయపడాలనేవారు నాన్న. ఆమె తను చేయడమే కాదు.. ఇతరుల్నీ భాగస్వామ్యం చేయాలనుకున్నారు. అమ్మాయిలు తమను తాము రక్షించుకునేలా చూస్తున్నారు. పర్యావరణంపైనా దృష్టిపెడుతున్నారు. 11 ఏళ్లలో ఇంకా ఇలాంటివెన్నో కవితా జనార్దనన్ గూర్చి తెలుసుకుందాం..**



నాన్న తెలుగు వ్యక్తే! కాకపోతే తమిళనాడులోని కోయంబత్తూరు అవినాశీలో స్థిరపడ్డారు. నేను ఎకనామిక్స్ పీజీ పూర్తయ్యా డిజైనర్‌గా మారా. నాన్నెప్పుడూ నలుగురికీ సాయపడాలని చెబుతూ పెంచారు. దీంతో ఆహారం, దుస్తులు, చెప్పులు.. ఇలా తోచినవి పేదలకు ఇస్తుండేదాన్ని. ఎన్‌సిసి



క్యాడెట్‌ని కూడా. ఐఎఎస్ అధికారినై పేదలకు సాయపడాలి అనుకునేదాన్ని. కానీ కుదర్లేదు. వివాహమయ్యాక మావారు జనార్దనన్ కూడా అండగా నిలవడంతో 'ఇని ఒరు విది సెయివోమ్' అనే ట్రస్ట్‌ని ప్రారంభించా. దీని ద్వారా తిరుప్పూర్‌లో 'ఫుడ్ బ్యాంక్' పేరుతో ఫ్రిజ్‌లు, మరికొన్ని జిల్లాల్లో 'అన్బుసువర్' పేరిట గోడలకు కొన్ని అలమరాలూ ఏర్పాటు చేయించా. ఫ్రిజ్‌ల్లో ఆహారం, అలమరాల్లో పేరిట గోడలకు కొన్ని అలమరాలూ ఏర్పాటు చేయించా. ఫ్రిజ్‌ల్లో ఆహారం, అలమరాల్లో వస్త్రాలు, చెప్పులు, ఇంటి ఉపయోగపకర వస్తువులు, పుస్తకాలు ఇలా తమకు పనికి రావనుకున్న వస్తువులు ఉంచేలా చూశా. పేదల ఆకలి నింపేలా, వృథా అరికట్టేలా చేసిన ఏర్పాట్లివి. అవసరమైన వాళ్లు ఉచితంగా తీసుకుని వాటిని తీసుకెళ్లొచ్చు.

**గర్భిణులు, వృద్ధులకు పోషకాహారం...**

క్యాన్సర్ సోకిన చిన్నారులు. నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగుల వైద్యసాయం వంటివీ అందిస్తున్నాం. ఆర్థిక స్తోమత సరిగాలేక చదువు మానేస్తున్న పిల్లలెందర్నో గమనించా. వారికి ఆర్థిక సాయం అందిస్తున్నాం. ముఖ్యంగా తల్లిదండ్రుల్లేని, సింగిల్ పేరెంట్ సంరక్షణలో పెరిగే 300 మంది ఆడపిల్లలను చదివిస్తున్నాం. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న పేద విద్యార్థులకు క్రీడావస్తువులు, టోర్నమెంట్లలలో పాల్గొనేందుకు అవసరనన నిధులు అందిస్తున్నా. నేను సంపాదించే మొత్తాన్నీ సేవకే ఖర్చుపెడుతున్నాను. నా సేవలు నచ్చి కొందరు వాలంటీర్లు అత్యవసర సదుపాయాల్లేని నంబియూర్ అనే గ్రామాన్ని పదేళ్ల క్రితం దత్తకు తీసుకున్నా. అక్కడి ప్రజలకు
వైద్యశిబిరాలు నిర్వహించడం, రోడ్లు వేయించడం, చెత్తకుండీలు, తాగునీటి ఏర్పాటు వంటివెన్నో చేశాం. కొవిడ్‌లో ఆహారం, ఆక్సిజన్ సిలిండర్లు వంటివీ అందించాం. అమ్మాయిలు ముందుకు సాగాలంటే తమని తాము రక్షించుకోవడం తప్పనిసరి. అందుకే బాలికల భద్రత, వారికి సాయపడే చట్టాల గురించి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్నా. మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణనిపిస్తున్నా. పేద మహిళలకు శానిటరీ న్యాప్కిన్లు అందించడం, పర్యావరణ పరిరక్షణ, ట్రాఫిక్ పోలీసులతో కలిసి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటివీ చేస్తున్నా. చుట్టూ ఉన్నవారికి మేలు జరిగేలా చూడాలన్నదే నా ఆశయం. ▫

**ఉత్తర్‌ప్రదేశ్‌లోని బనారస్ రైల్వే ఇంజిన్ ఫ్యాక్టరీ వందల సంఖ్యలో రైలింజన్లు తయారయ్యే ఈ ఫ్యాక్టరీ ఓ మహిళా శక్తి కీలకపాత్ర పోషిస్తోంది. ఇక్కడ తయారయ్యే ఇంజిన్లు విదేశాలకూ ఎగుమతి అవుతున్నాయి.**

# రైల్వే ఇంజిన్ ఫ్యాక్టరీలో మహిళా శక్తి

వారణాసిలోని 'బనారస్ రైల్వే ఇంజిన్ ఫ్యాక్టరీ (బరేకా)'లో 5700 మంది ఉద్యోగులూ, అధికారుల్లో 326 మంది మహిళలు ఉన్నారు. ప్రతిష్మాత్మకమైన ఈ సంస్థలో పురుషులతో సమానంగా శ్రమిసూనత రైల్వే ఇంజిన్లను తయారుచేస్తున్నారు వీళ్లు. ఇక్కడ తయారయ్యే ఎలక్ట్రిక్, డీజిల్ ఇంజిన్లు, ఇతర పరికరాలను భారత్‌లోనే కాదు, విదేశాల్లోనూ ఉపయోగిస్తున్నారు. ఇప్పటివరకూ సుమారు 11వేల ఇంజిన్లు ఇక్కడ తయారయ్యాయి. గత ఆర్థిక సంవత్సరం రికార్డు స్థాయిలో 472 తయారుచేశారు.



ఈ కేంద్రంలో పనిచేసే జూనియర్ ఇంజినర్ (జెఈ)లలో ప్రీతి ఒకరు. ఈమె గత 20 ఏళ్లగా ఇక్కడ పనిచేస్తున్నారు. శ్రామిక శక్తిలో మహిళల బలం క్రమంగా పెరగడాన్ని చూసూనత వచ్చారీమె. మహిళలు సాంకేతిక విభాగంలోకి రావడానికి మొదట్లో ఇష్టపడేవారు కాదు. ప్రారంభంలో ఎవరికైనా ఇది కష్టంగా అనిపిస్తుంది. కానీ పని అభిరుచిగా మారినప్పుడు అది కష్టాన్ని మర్చిపోయే సంతృప్తిని తెచ్చి పెడుతుంది' అని చెబుతారు ప్రీతి. నేను తయారుచేసిన ఇంజిన్‌ను చూశి 'అమ్మా నువ్వు ఇంత పెద్ద రైలు ఇంజిన్లు తయారుచేస్తావా?" అని మా అమ్మాయి సంతోషంగా అడగడం, అత్యంత గర్వకారణమైన క్షణం' అంటారీమె. ప్రస్తుతం కొత్తగా చేరే మహిళలకు శిక్షకురాలిగా, మార్గనిర్దేశకురాలిగా ఉఆన్నరీమె. తన కూతురు ఇంకా పెద్ద లక్ష్యాలను పెట్టుకోవాలని, అబ్బాయిలతో పోటీపడి పనిచేయాలని కోరుకుంటున్నట్లు చెబుతారు ప్రీతి.

.. పది దేశాలకు ఎగుమతి ...

రైళ్లలో ఉపయోగించే వైరవ్లను తయారుచేసే విభాగంలో పనిచేసునతన్నారు పూజ. ఆమె బృందం రోజూ వేల కి.మీ. పొడవైన వైర్లను సిద్ధం చేస్తుంది. ' నా కొడుకు రైల్వే ఇంజిన్‌ను చూసినప్పుడు, రైల్లో ప్రయాణించినప్పుడు.. 'అమ్మా ఈ రైళ్లను తయారుచేసేది నువ్వేనా?' అని అడిగినప్పుడు మొత్తం ప్రపంచాన్ని గెలిచినట్లు అనిపిస్తుంది.' అని చెబుతారు పూజ. టెక్నీషియన్ సౌమ్య, మెటాలిక్ పైపులు అమర్చే గీతాంజలి.. వీళ్లంతా పురుషులతో సమానంగా ఇక్కడ పనిచేయడాన్ని గర్వంగా భావిస్తారు. 'రైల్ ఇంజిన్లు తయారుచేసే పని పురుషులకే అనే అభిప్రాయాన్ని మేం మార్చుతున్నాం' అని చెబుతారు. ఈ కేంద్రం నుంచి ఇప్పటివరకూ 10,822 లోకోమోటివ్‌లు ఉత్పత్తి తయ్యాయి. వాటిలో 2500 ఎలక్ట్రిక్ ఇంజిన్లు ఉన్నాయి. రైల్వేయేతర వినియోగదారుల కోసం 641, ఎగుమతుల కోసం 174 డీజిల్ ఇంజిన్లు తయారయ్యాయి. వాటిలో ఒక డ్యూయల్ ట్రాక్షన్, ఎనిమిది కన్వర్షన్ ఇంజిన్లూ ఉన్నాయి. ఇక్కడ తయారయ్యే ఇంజిన్లు వియత్నాం, సెనెగల్, మయన్మార్, బంగాదేశ్, మలేషియా.. ఇలా 10కిపైగా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 'బనారస్ రైల్వే ఇంజిన్ ఫ్యాక్టరీ ఆధునిక భారత్ నిర్మాణంలో పెరుగుతున్న మహిలల భాగస్వామ్యాన్ని తెలుపుతోంది. ఇది అందరికీ స్ఫూర్తిదాయకం' అని చెబుతారు ఇక్కడి ఉన్నతోద్యోగులు. ▫








ఎర్రగా పండిన గోరింట చేతుల్ని చూసుకుని మురిసిపోని అమ్మాయుండదు. అందుకే పండుగ, వేడుకేదైనా అరచేతులు గోరింట, మెహందీ డిజైన్లతో నిండాల్సిందే. ఇక పెళ్లిలో దీనికోసం 'మెహందీ' పేరుతో ప్రత్యేకంగా వేడుకనీ నిర్వహించుకుంటున్నారు. వధువంటే మోచేతివరకూ ఏ మాత్రం ఖాళీ లేకుండా డిజైన్లు మెరవడమూ రివాజు. ఎంత ఎర్రగా పండితే అంత బాగా భాగస్వామి ప్రేమిస్తాడని నమ్మకం. ఆ ఎరుపుదనం ఆశీస్సులు, సౌభాగ్యాలను మోసుకొస్తుందనీ భావిస్తారు. అందుకే మన సంప్రదాయంలో గోరింటకు అంత ప్రాముఖ్యం. ఓపిగ్గా కూర్చొని మరీ గంటలకొద్దీ డిజైన్లు వేయించుకుంటారు. ఆ చేతులూ అమ్మాయిలకు కొత్త కళని తీసుకొస్తాయి కానీ ఇప్పటి వధువులు ఆ విధానాన్ని కొంచెం తిరగరాస్తున్నారు.

# వధువులకు 'మినిమలిస్టిక్' మెహందీ






సంప్రదాయాన్ని కాదనట్లేదు. కానీ భారీ డిజైన్లకే నో చెబుతున్నారు. నగలు, దుస్తులు, వేడుకల నిర్వహణల్లోనే కాదు మెహందీ విషయంలోనూ 'మినిమలిజా'నికి ఓటేస్తున్నారు. అలా వచ్చిందే ఈ 'మినిమలిస్టిక్ మెహందీ' ట్రెండ్. చేతులంతా తీర్చిదిద్దే డిజైన్లు ఉండవు. చిన్నగా, చూడముచ్చటగా ఉండే వాటికే ప్రాధాన్యమిక్కడ. సన్నని తీగలు, గంటలు, బ్రేస్‌లెట్లు, హాఫ్‌హ్యాండ్ అంటూ బెలెడు డిజైన్లు. వాటిల్లో వాళ్లకు నచ్చిన ప్రత్యేకమైనదాన్ని ఎంచుకుంటున్నారు. తమదైన స్టైల్‌స్టేట్‌మెంట్‌ని సృష్టిస్తున్నారు. భారీతనమే లేదు కానీ.. అందమేం తగ్గట్లేదు. పైగా చిన్న డిజైన్ భలేగుందే అన్న కితాబులూ అందుకుంటున్నారు. కాబట్టే, ముచ్చటపడి మరీ వీటిని పెట్టించుకుంటున్న వధువులు పెరుగుతున్నారు. మీ సంగతేంటి? మీదీ మినిమలిజం బాటేనా? అయితే మిమ్మల్ని ఆకట్టుకునే డిజైనేంటో ఎంచేసుకోండి మరి.
















# ఏ బ్రెడ్ ఆరోగ్యానికి మంచిది..

బ్రెడ్‌ని అల్పాహారంగా తీసుకుంటూ ఉంటాం. చక్కని రుచితో పిల్లలు పెద్దలూ అంతా తినే బ్రెడ్ ఆరోగ్యకరమైన ఆహారంగా తింటూ ఉంటాం. టోస్ట్ చేసి, వెన్న రాసి, శాండ్ విచ్‌లా అయినా, లేదా పాలలో ముంచుకుని తినేందుకుకైనా, బ్రెడ్ ఆమ్లేట్ కైనా చక్కని టేస్ట్ కట్టిపడేస్తుంది. ఆరోగ్యం బాగోనివారికి తప్పకుండా నబ్రెడ్ పెడుతూనే ఉంటాం. అయితే మార్కెట్లో అనేక రకాల బ్రెడ్స్ అందుబాటులోకి వచ్చాయి. విటన్నింటినీ సరైన పద్ధతిలోనే తయారు చేసారా అనేది కాస్త అనుమానమే. వైట్ బ్రెడ్ చాలా ఏళ్లగా మనకు తెలిసిందే.. అయితే బ్రౌన్ బ్రెడ్ ఈ మధ్యకాలం లో కనిపిస్తుంది. ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. గోధుమ రొట్టె పూర్తి గోధుమలతో తయారుచేసేది. వైట్ బ్రెడ్ పోలిస్తే బ్రౌన్ బ్రెడ్



పోషకమైనదిగా, ఫైబర్ అధికంగా ఉండట వల్ల అంతేకాదు విటమిన్ బి6, ఇ, మెగ్నీషియం, పోలిక్ యాసిడ్, జింక్ కాపర్, మాంగనీస్ అధికంగా ఉన్నాయి.

- తెల్ల రొట్టె తయారీకి గోధుమ పిండినే బెంజాయిల్ పెరాక్సైడ్, క్లోరిన్ డయాక్లైడ్, పొటాషియం బ్రోమేట్ వంటి రసాయనాలను ఉపయోగించి బ్లీచ్ చేస్తారు. దీని కారణంగా పిండి తెల్లగా మారి కనిపిస్తుంది.
- వైట్ బ్రెడ్‌లో ఫైబర్, పోషకాలు తక్కువగా ఉంటాయి.కానీ బ్రౌన్ బ్రెడ్ కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది.
- బ్రౌన్ బ్రెడ్ కంటే వైట్ బ్రెడ్‌లో ఎక్కువ కేలరీలు ఉంటాయి.
- వైట్ బ్రెడ్ స్లైస్‌లో 77 కేలరీలు ఉండే, బ్రౌన్ బ్రెడ్ స్లైస్‌లో 75 కేలరీలు ఉన్నాయి.
- వైట్ బ్రెడ్‌తో పోలిస్తే బ్రైన్ బ్రెడ్‌లో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది.
- కేలరీల కంటెంట్ పరంగా, రెండు రకాల బ్రెడ్‌ల మధ్య పెద్దగా తేడా లేదు.
- పోషకాల విషయానికి వస్తే, బ్రౌన్ బ్రెడ్ ఖచ్చితంగా వైట్ కంటే ఎక్కువ పోషకాలను కలిగి ఉంటుంది.

▫

గ్లిజరిన్ రెండు చుక్కలు, నిమ్మరసం అరస్పూన్ ఈ రెంటిమిశ్రమాల్ని పెదవులకురాసి పావుగంట తర్వాత కడుగుకోవాలి. పగుళ్ళుతగ్గుతాయి.

▫

## చెలి చిట్కా

# వ్యథ ఆసక్తితో సర్వశక్తులు వశం !



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

ప్రశ్న : మా అమ్మాయికి ఏ మాత్రం ఏకాగ్రత కుదరడం లేదు. చదివింది ఏదీ గుర్తుండటం లేదు. దీనితో ఆమెలో చిరాకు పెరిగింది. కోపం ప్రదర్శిస్తోంది. కాలేజి మానేసి యే షాపులోనో పనిచేసుకుని బ్రతుకుతానంటోంది. ఆమెకు ఇంటర్‌లో తగినన్ని మార్కులు రానందున బి.టెక్‌లో కోరుకున్న బ్రాంచిలో సీటు రాలేదు. దీనితో కొంత అసంతృప్తి ఉంది. అయితే ఆమె తీసుకున్న బ్రాంచిలో కూడ మంచి అవకాశాలు ఉన్నాయి. ఆ విషయం ఆమెకు చెప్పినప్పటికి శ్రద్ధ చూపడం లేదు. స్కూలులో ఉన్నప్పుడు చాల బాగా చదివేది. ఇంటర్‌లో కొంత వెనకబడింది. అప్పుడు కూడా చదివింది గుర్తుండటం లేదనేది. దీనితో జ్ఞాపకశక్తి వృద్ధికి మందులు వాడాము. యోగ నిపుణుని వద్ద ధ్యానం నేర్పించాము. అయినా ఆశించిన ఫలితం రాలేదు. ఇప్పుడు అవేవీ తనకు అవసరం లేదంటోంది. మధ్య తరగతికి చెందిన మాలాంటి వారికి చదువు, ఉద్యోగం తప్పనిసరి అన్న విషయం గుర్తించలేక పోతోంది. ఆమెలో చదువు పట్ల శ్రద్ధ ఆసక్తి పెంచ డానికి సరైన మార్గం చెప్పండి. అలాగే ఏకాగ్రత, జ్ఞాపక శక్తి పెంపొందించడానికి తగిన సూచనలు చేయగలరు.

**- ఒక సోదరి, కర్నూలు**



జవాబు : అమ్మా మీ అమ్మాయి చదువు, పట్ల విరక్తి చెందినట్టు భావించాలి. సహజంగా మనం చేసే పనుల్లో విఫలమైన సమయంలో విరక్తి విసుగు, అసహనం, వ్యతిరేక భావన కలుగుతుంటాయి. అందని ద్రాక్ష పుల్లన అన్నట్టు ప్రతికూల భావాలు తలెత్తి మనసును కలచివేస్తాయి. మీ అమ్మాయి కూడ విరక్తి భావనతో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ దశలో ఆమెకు కౌన్సెలింగ్ చేసి ఆమెలో చదువు పట్ల ఆసక్తి కలిగించడం మంచి మార్గం. అంటే భగవద్గీతలో శ్రీ కృష్ణుడు, అర్జునునికి ఉపదేశించినట్టు అన్నమాట. ఆసక్తి ఉంటే సర్వశక్తులు వశమౌతాయం టారు. ఆసక్తి కలిగించాలంటే అవసరం గుర్తించేలా చేయాలి. చేసే పనిలో సాఫల్యతకు తగిన మార్గాలు సూచించాలి. ఓటమిని తట్టుకుని విజయం వైపు వెల్లడం నేర్పాలి. లక్ష్యాన్ని నిర్దేశించి సాధించే మార్గం చూపాలి. లక్ష్యం సాధిస్తే కలిగే ప్రయోజనాలను కళ్ళకు కట్టినట్టు చెప్పాలి. కాగా ఆసక్తి ఉంటే ఏకాగ్రత, జ్ఞాపక శక్తి మనవెంట ఉంటాయి. దీనికి లక్ష్యం తోడైతే నిరంతర ప్రేరణ స్వంత మౌతుంది. ముందు సైకాలజిస్టు ద్వారా మీ అమ్మాయి మానసిక స్థితిని తెలుసుకుని సానుకూల మార్పుకు ప్రయత్నం చేయండి. ఆమె చదువుకు అవరోధం కలిగిస్తున్న మానసిక, శారీరక, చదువుకు సంబంధించిన సమస్యలను గుర్తించి సరిదిద్దండి. సమతుల ఆహారం, చక్కని వ్యాయామం, సరైన నిద్ర సత్సంబంధాలు అలవాటుచేయాండి. ▫


# జ్ఞాపకాల్ని రాస్తారా?



ఎప్పుడైనా పాత ఫొటోలను తిరగేస్తారా? ఒక్కోటీ ఎన్నెన్ని మధుర జ్ఞాపకాలను గుర్తుచేస్తుందో అన్నట్టూ దానిలో మనల్ని ఎక్కువ ఆకర్షించేదంటే 'క్యాండిడ్ పిక్'లనే చెబుతాం కదూ. మిగతా ఫొటోలంటే ఆ సందర్భానికి గుర్తుగా తీసుకుంటాం. వాటిలోనూ ఆనందం కనిపించొచ్చు కానీ.. ఎంతైనా తెలిసి దిగేవవి. క్యాండిడ్ పిక్స్ అలా కాదు. ఎదుటి వ్యక్తి క్లిక్‌మనిపిస్తున్నారని తెలియదు. దీంతో అసలైన భావోద్వేగం కనిపిస్తుంది. చూడగానే ఆ క్షణాలన్నీ మెదడులో రీల్‌లా తిరుగుతాయి. ఇవంటే కెమెరాలో బంధించాం కాబట్టి కళముందుంటాయి. కానీ కొన్ని ఆనందక్షణాలు, అనుభూతులు కెమెరా కంటికి చిక్కవు. అయితేనేం మనసులో బలమైన ముద్ర వేస్తాయి. స్నేహితుల్నో, బంధువుల్నో కలిసినప్పుడు చూడండి. ఎన్నెన్ని జ్ఞాపకాలను నెమరు వేసుకుంటామో. అవన్నీ ఆల్బమ్‌లో కనిపించవు. మెదడు పొరల్లో మాత్రం తిష్ఠ వేసుకుని కూర్చుంటాయి. వాటి గురించి మాట్లాడుతోంటే సమయమూ తెలియదు. మనసూ నిండుతుంది. ఆ వేళ.. ఒత్తిడి, ఆందోళన ఎటు పారిపోయాయో కూడా తెలియదు. అందుకే మనసు బాలేనప్పుడు అయినవాళ్లు దగ్గరుంటే బాగుంటుంది అనిపిస్తుంది. కానీ ఈ బిజీ జీవితంలో అన్నిసార్లూ వాల్లని కలవడం సాధ్యమేనా? కెరియర్ పెళ్లి పేరుతో ఎక్కడెక్కడో స్థిరపడతాం. అందుకే వాటిని కాగితం మీద పెట్టండి. వాటన్నింటినీ తలుచుకుంటూ, ఆ క్షణాల్ని తిరిగి అనుభవిస్తూ రాస్తాం కదా! అదే ఆనందాన్ని అనుభూతి చెందుతాం. దాన్ని మాటల్లో చెప్పడం అంత సులువేం కాదు.. దీంతో ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తాం. ఇది సృజనాత్మకతను పెంచే మార్గం కూడా. మనసూ కుదుటపడుతుంది. ముఖ్యంగా వ్యక్తుల విలువ తెలుస్తుంది. మరి రాస్తారా ఆ జ్ఞాపకాలని? వెళ్లొస్తారా మళ్లోసారి ఆ ఆనంద క్షణాల్లోకి. ▫

# పాదుకా విజయం

**ఆధ్యాత్మికం**



సాయిబాబా **సగుణ భక్తిని ప్రోత్సహించే వాడా?** లేదా నిర్గుణ భక్తిని ప్రోత్సహించే వాడా? అనే సందేహం కలుగవచ్చు. ఎవరి భావం ప్రకారం వారిని నడుచుకోనిచ్చే వారని సమాధానం సాయి సాహిత్యం చెబుతుంది. అయితేకాస్త మొగ్గు సగుణ భక్తి వైపు ఉన్నట్లు కనిపి స్తుంది. శ్రీ వసంతరావు పణ్‌శీకర్ సాయి భక్తుడు. ఆయన సాయి శరణానందుకు సాయిబాబా ఆజ్ఞాను సారం 13 వేర్వేరు స్థానాలలో సాయిబాబా పాదుకలను స్థాపించాలని, సాయిబాబా ప్రచారం చేయాలని నా సంకల్పం. ఈ పనికి మీ ఆశీర్వాదం కావాలి అని లేఖ వ్రాశాడు. సాయి శరణానంద ఆయనకు ఉత్సాహం కలిగిస్తూ జాబు వ్రాశాడు. పూనా, ఫణస్ వాడిలలో ఉన్న విఠల్ మందిరాలలో సాయి పాదుకలను స్థాపించి, ఇక అహమ్మదాబాదులోని సాయి శరణానందుకుల సమర్పించాలని ఆయన కోరిక. అయితే వాటిని స్వీకరించేందుకు ఇచ్చలేదు శరణానందకు, ఎందుకంటే తాను సన్యాస ఆశ్రమం స్వీకరించాడుకనుక. అందుకు పణ్‌శీకర్ అంగీకరించలేదు. ఆమరణ నిరాహార దీక్ష సాగించాడు పణ్‌శీకర్. ఆయనకు బాబా యందు గల ప్రేమను సాయి శరణానందుల మనస్సును మర్చింది ఎందుకంటే సన్యాస వ్రతం అంటే ప్రాణుల పట్ల కాయా, వాచా, మనసా ఆహింసను పాటించటమే. ప్రతి వారికి వారి నుండి ఆభయం లభించాలి. బ్రాహ్మణుల నూకలితో చంపటం నిష్కాను ప్రేమను లెక్క చేయక పోవటం సన్యాసి ధర్మం కాదు అనే ప్రేరణను సాయియే కలిగించాడు. పణీశ్కర్ నుండి పాదుకలను స్వీకరించటానికి సిద్ధంగా ఉన్నారన్న వార్త సంతోషం కలిగించినా నిరాహార దీక్షను వీడలేదు. పాదులను స్వీకరించిన తరువాతనే నిరాహారదీక్ష విరమిస్తానని పణ్‌శీకర్ చెప్పాడు. ఒక వాహనంలో సాయి చిత్రాన్ని, పాదుకలను తెచ్చారు. ఆ పాదుకలను సాయి శరణానందుల వారు స్వీకరించారు. ఆనాడు జూన్13, 1954. ఇప్పుడే పణ్‌శీకర్ నిరాహార దీక్షను విరమించాడు. పాదుకా పూజ అపరోక్ష జ్ఞాన ప్రాప్తికి హేతువు. శిరస్సు భాగంలో ఉన్న సహస్ర దళంలో గురు పాదుకలు ఉన్నాయన్నన భావన చేస్తుంటే అపరోక్ష జ్ఞానంకలుగుతుంది. సాయి పాదుకలను స్మరించెదము గాక. పదములె చాలును సాయి, నీ పద ధూళులె పది వేలు.

**- యం.పి.సాయినాథ్**

# వరల్డ్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్..
# ఫైనల్స్‌కు నీరజ్, సచిన్




**న్యూఢిల్లీ:** ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025, జావెలిన్ ఫైనల్‌కు నీరజ్, సచిన్ అర్హత సాధించగా, అనిమేష్ కుజుర్, రోహిత్, యష్ వీర్ ఓటమితో టోర్నీ నుండి నిష్క్రమించారు. ప్రవీణ్ చిత్రవెల్, అబ్దుల్లా అబూబకర్ కూడా ట్రిపుల్ జంప్ ఫైనల్‌కు చేరుకోలేకపోయారు. గ్రూప్ ఎలో అర్హత రౌండ్‌ను ప్రారంభించిన చోప్రా, ప్రత్యక్ష అర్హత మార్కు 84.5 మీటర్లు కాగా, కేవలం ఒకే ఒక్క త్రోతో 84.85 మీటర్ల దూరం నమోదు చేసి ఫైనల్‌కు చేరాడు. 2025 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో చోప్రా కేవలం ఒక త్రోతో ఫైనల్‌కు అర్హత సాధించిన ఐదవ వరుస ప్రపంచ ఈవెంట్‌గా నిలిచాయి. ఇక పోటీలో ఉన్న ఇతర భారతీయ జావెలిన్ త్రోయర్లలో, ఫైనల్‌కు చేరుకున్న ఏకైక వ్యక్తి సచిన్ యాదవ్. అర్హత రౌండ్‌లో సచిన్ వరుసగా 80.16 మీ, 83.67 మీ, మరియు 82.63 మీ.తో మూడు త్రోలు వేశాడు. ఆటోమేటిక్ క్వాలిఫికేషన్ మార్కుకు తక్కువ అయినప్పటికీ, అతని ఉత్తమ ప్రయత్నం 83.67 మీటర్లు, టాప్ 12లో నిలిచి ఫైనల్‌కు అర్హత సాధించడానికి సరిపోయింది. అతను గ్రూప్ ఎ లో ఆరవ స్థానంలో మరియు మొత్తం మీద పదవ స్థానంలో నిలిచాడు. రోహిత్ యాదవ్ 77.81 మీటర్లతో మొత్తం మీద 28వ స్థానంలో, యశ్వీర్ సింగ్ 77.51 మీటర్లతో 30వ స్థానంలో నిలిచాడు





# వరల్డ్ రెజ్లింగ్‌లో వైష్ణవి, ప్రియాపైనే ఆశలు

**న్యూఢిల్లీ:** ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025లో మహిళల జట్టు భారత పతక ఆశలను సజీవంగా ఉంచుతుండగా, పురుషుల ఫ్రీస్టైల్ సుజీత్, విక్కీ తదితర రెజ్లర్లు తమ రిపీచేజ్ బౌట్‌లలో ఓడిపోయి ఖాళీ చేతులతో తిరిగి వచ్చారు. 65 కిలోల మహిళల విభాగంలో వైష్ణవి లాట్వియాకు చెందిన ఎల్మా జైడ్లెరేపై 3-1 తేడాతో విజయంతో తన ప్రచారాన్ని ప్రారంభించింది. ఆ తర్వాత ఆమె క్వార్టర్ ఫైనల్స్‌లో మంగోలియాకు చెందిన ప్రపంచ ఐదవ ర్యాంకర్ ఎంఖ్జిన్ తువ్షింజార్గల్ చేతిలో 2-4 తేడాతో ఓడిపోయింది. తువ్షింజార్గల్ ఫైనల్‌కు చేరుకుంటేనే పాటిల్‌కు రెపిచేజ్‌లోకి ప్రవేశించే అవకాశం ఉండటంతో ఆమె పతకం ఆశలు సజీవంగా ఉంటాయి. ఇక 76 కిలోల విభాగంలో, ప్రియా మాలిక్ 1/8 రౌండ్‌లో ఈక్వెడార్‌కు చెందిన జెనెసిస్ రియాస్కో వాల్డెజ్ చేతిలో 2-4 తేడాతో ఓడిపోయింది. వాల్డెజ్ ఫైనల్‌కు చేరుకుంటేనే మాలిక్‌కు రెపెచేజ్‌లో పోటీ పడే అవకాశం లభిస్తుంది. మహిళల జట్టులోని ఇతర సభ్యులు ముందుగానే నిష్క్రమించారు. కాగా భారత పురుషుల ఫ్రీస్టైల్ రెజ్లర్లు తమకు లభించిన రిపీచేజ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోలేకపోయారు. 65 కిలోల విభాగంలో సుజీత్ కల్కల్ 5-7 తేడాతో అమెరికన్ రియల్ మార్షల్ రే వుడ్స్ చేతిలో ఓడిపోయాడు. 97 కిలోల విభాగంలో విక్కీ, బల్గేరియాకు చెందిన అఖ్మద్ మగమాయేవ్ చేతిలో పతనంలో నిష్క్రమించాడు. ఈ ఓటములతో, భారత పురుషుల ఫ్రీస్టైల్ జట్టు ఎటువంటి పతకాలు లేకుండా ఛాంపియన్‌షిప్‌ను ముగించింది.

## ఆసియా టెన్నిస్ ఛాంపియన్‌షిప్..
## మీనాకు కాంస్యం



**న్యూఢిల్లీ:** ఆసియా సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లలో పతకం గెలుచుకున్న తొలి భారతీయుడిగా జే మీనా నిలిచాడు. గత సంవత్సరం, మీనా ఆద్య తివారీతో కలిసి ప్రపంచ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో భారత దేశానికి తొలి పతకాన్ని గెలుచుకున్నాడు. బుధవారం జరిగిన ఆసియా సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో పతకం గెలుచుకున్న దేశం నుండి తొలి అథ్లెట్‌గా నిలిచి భారత క్రీడా చరిత్రలో తన పేరును లిఖించుకున్నాడు. జే చైనాకుచెందిన లి రన్ చెంగ్‌ను 4-1 తేడాతో ఓడించి సెమీఫైనల్స్‌కు చేరుకుని చారిత్రాత్మక పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. ఆ తర్వాత జరిగిన సెమీఫైనల్లో చైనీస్ తైపీకి చెందిన చెన్ పో యి చేతిలో 1-4 తేడాతో ఓడిపోయి కాంస్య పతకంతో సరిపెట్టుకున్నాడు.

# 416 రన్స్‌తో వెనుకబడిన భారత్




## తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 532 రన్స్

**న్యూఢిల్లీ:** జోష్ ఫిలిప్ అద్భుతమైన సెంచరీతో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 532 పరుగులు చేసింది. భారతదేశం కేవలం ఒక వికెట్ కోల్పోయి 416 పరుగులు వెనుకబడి ఉంది. ఇండియా, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న తొలి అనధికారిక టెస్ట్ రెండో రోజు బుధవారం ఆట ముగిసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 532 పరుగులు చేసి, 6 వికెట్లు మాత్రమే కోల్పోయి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. ఇక భారత్ ఒక వికెట్ నష్టానికి 116 పరుగులు చేసింది. భారత్ తరపున అభిమన్యు ఈశ్వరన్ 44 పరుగులు చేసినా చివరికి లియామ్ స్కాట్ చేతిలో ఔటయ్యాడు. ప్రస్తుతం, ఎన్. జగదీశన్ మరియు సాయి సుదర్శన్ ఇద్దరూ వరుసగా 50 మరియు 20 పరుగులతో క్రీజులో ఉన్నారు. అయితే, టీం ఇండియా ఇంకా 416 పరుగులు వెనుకబడి ఉంది. రెండో రోజు ఆస్ట్రేలియా 5 వికెట్లు కోల్పోయి 337 పరుగులతో ఆలౌటైంది. వారు 25 ఓవర్లలో మరో 195 పరుగులు చేశారు. జోష్ ఫిలిప్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి సెంచరీ సాధించాడు. జగదీసన్ 55 బంతుల్లో తన 50 పరుగులు చేశాడు. హర్ష్ దుబే వేసిన ఒక ఓవర్‌లో 19 పరుగులు చేశాడు. మరో ఎండ్‌లో బార్ట్‌లెట్ అతనికి మద్దతు ఇచ్చాడు. ఆల్ రౌండర్ 24 బంతుల్లో 39 పరుగులు చేశాడు. ఆ ఆల్ రౌండర్ 62 బంతుల్లో ఆరో వికెట్‌కు 118 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నారు. భారతదేశం తరపున ఏకైక పురోగతి హార్ బ్రార్ నుండి వచ్చింది. అతను 81 పరుగుల వద్ద ఉన్న స్కాట్‌ను అవుట్ చేశాడు. భారత జట్టుకు ఈశ్వరన్, జగదీసన్ మంచి ఆరంభాన్ని అందించారు. వారు 88 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని పంచుకున్నారు.

# చైనా మాస్టర్స్ 16వ రౌండ్‌లో
# సాత్విక్, చిరాగ్ జోడీ
## లక్ష్యసేన్, కపిల, తనీషా ఓటమి




**న్యూఢిల్లీ:** చైనా మాస్టర్స్ 2025లో భారత్‌కు మిశ్రమ ఫలితాలు ఎదుర య్యాయి. సాత్విక్ చిరాగ్ జోడీ 16వ రౌండ్‌లోకి ప్రవేశించగా, లక్ష్యసేన్ నిష్క్రమించాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిలతనీషా క్రాస్టో జోడీ కూడా చైనా చేతిలో ఓడిపోయింది. బుధవారం జరిగిన బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ సూపర్ 750 ఈవెంట్ అయిన చైనా మాస్టర్స్‌లో రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్-శెట్టి చిరాగ్ వరుస గేమ్‌ల విజయంతో రౌండ్ ఆఫ్ 16లో తమ స్థానాన్ని బుక్ చేసుకున్నారు. రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేతలు సాత్విక్, చిరాగ్ 42 నిమిషాల్లో మలేషియా ద్వయం జునైది ఆరిఫ్-రాయ్ కింగ్ యాప్‌ను 24-22, 21-13 తేడాతో ఓడించారు. గత వారం జరిగిన హాంకాంగ్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌లో కూడా ఈ రెండు జంటలు తలపడ్డాయి, అక్కడ భారతీయులు మూడు ఆటల్లో గెలిచారు. పురుషుల సింగిల్స్‌లో, హాంకాంగ్ ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచిన లక్ష్య సేన్, మొదటి రౌండ్‌లో అరగంటలో ఫ్రెంచ్‌కు చెందిన టోమా జూనియర్ పోపోవ్ చేతిలో 21-11, 21-10 తేడాతో ఓడిపోయాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల, తనీషా క్రాస్టో జోడీ కూడా 21-19, 21-13 తేడాతో చైనాకు చెందిన ఫెంగ్ యాన్ జెహువాంగ్ డాంగ్ పింగ్ చేతిలో ఓడిపోయింది.

# శాఫ్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్ తొలి విక్టరీ




**న్యూఢిల్లీ:** శాఫ్ అండర్ 17 ఛాంపియన్‌షిప్ 2025 ఫుట్‌బాల్ టోర్నీ ఓపెనర్‌లో భారత్ జట్టు తొలి మ్యాచ్‌లో 6-0 తేడాతో మాల్దీవులను ఓడించింది. శ్రీలంకలోని కొలంబోలో రేస్‌కోర్స్ ఇంటర్నేషనల్ స్టేడియంలో బుధవారం జరిగిన తమ తొలి గ్రూప్ బి మ్యాచ్‌లో భారత జట్టు మాల్దీవులను ఓడించి ఛాంపియన్‌షిప్ 2025 టైటిల్ పోరును ప్రారంభించింది. బ్లూ కోల్ట్స్ మొదటి నుంచే అద్భుత ప్రదర్శన చేశారు. దల్లాల్మువాన్ గాంగ్టే రెండుసార్లు కొట్టాడు. హృషికేశ్ చరణ్ మనవతి, కమ్‌గౌహావో డౌంగెల్, వాంగ్‌ఖైరక్‌పమ్ గున్‌లీబా, అజీమ్ పర్వీజ్ నాజర్ పిచ్ రెండు చివర్లలో పూర్తి ప్రదర్శనతో స్కోర్‌షీట్‌లో చేరారు. దీంతో బిబియానో ఫెర్నాండెజ్ జట్టు అధిక వత్తిడికి గురయ్యారు. ముఖ్యంగా వాంగ్‌ఖైరక్‌పమ్ గున్లీబా ఎడమ వింగ్‌లో చివరి మూడవ భాగం 12వ నిమిషంలో భారత్ ఆధిక్యంలోకి వెళ్లింది. వాంగ్‌ఖైరక్‌పమ్ తన మార్కర్‌ను దాటి దూసుకెళ్లి బంతిని ముందుకు నడిపించాడు. 29వ నిమిషంలో భారత్ తమ ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకుంది. బ్లూ కోల్ట్స్ జట్టు రెండో అర్ధభాగం 49వ నిమిషంలో మరింత పెంచుకుంది. ఆ తర్వాత 58వ నిమిషంలో వాంగ్‌ఖైరక్‌పమ్ అద్భుతమైన ప్రదర్శనతో గోల్‌ను నమోదు చేశాడు. 68వ నిమిషంలో, వేధింపులకు గురైన అవ్వామ్ అబ్దుల్లా రహాన్ అహ్మద్‌ను బాక్స్‌లోనే పడగొట్టాడు. గాంగ్టే తన రెండవ గోల్ సాధించి మ్యాచ్‌ను 5-0తో ముగించాడు. అజ్లాన్ షా కుడివైపు నుండి టీజింగ్ క్రాస్ కొట్టాడు. దానిని ఆజిమ్ పర్వీజ్ నజార్ ఎదుర్కొన్నాడు. దీంతో 86వ నిమిషంలో భారత్ మరో గోల్ చేసి 6-0తో విక్టరీ సాధించింది.

వాణిజ్యం

# ఇండిగో డైరెక్టర్ల బోర్డులోకి నీతిఆయోగ్ మాజీ సిఇఒ




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** చౌకధరల విమానయానసంస్థ ఇండిగో మాజీ నీతి ఆయోగ్ సిఇఒ, జి20 షెర్పా అమితాబ్‌కాంత్‌ను తమ బోర్డులో అదనపు డైరెక్టర్‌గా నియమించుకుంది. నాన్‌ఎగ్జిక్యూటివ్; నాన్ ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా ఆయన సంస్థలో కొనసాగుతారని ఇండిగో తెలిపింది. ఇందుకు సంబంధించి పౌరవిమానయానశాఖ కూడా ఆమోదం తెలిపింది. అంతకుముందే ఎయిర్‌లైన్స్ జులై 3న కాంత్‌నియామకాన్ని ప్రకటించింది. ఇండిగో మాతృసంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ ఒక ప్రకటన విడుదలచేస్తూ తాము విమానయాన మంత్రిత్వశాఖనుంచి ఇతర సంస్థలనుంచి ఆమోదం పొందామని తదనుగుణంగానే కాంత్ నియామకం ఈనెల 15నుంచి అమలులోకి వచ్చిందని తెలిపింది. అలాగే హెచ్‌సిఎల్ టెక్ కూడా అమితాబ్‌కాంత్‌ను తన డైరెక్టర్లబోర్డులో నియమించుకుంది. నాన్ ఎగ్జిక్యూటివ,ఇ ండిపెండెంట్ డైరెక్టర్‌గా ఐదేళ్లకాంపాటు కొనసాగుతారని హెచ్‌సిఎల్‌టెక్‌ప్రకటించింది. కాంత్ నియామకంపై సెబీ కూడా సానుకూలంగానే స్పందించింది. 69 ఏళ్ల అమితాబ్‌కాంత్ జి20 షెర్పాగా ఈ ఏడాది జూన్‌నెలలోనే వైదొలిగారు లింక్డ్‌ఇన్‌లో 45 ఏళ్ల ప్రభుత్వ సర్వీసుల్లో కొనసాగినతర్వాత కొత్త అవకాశాలు, కొత్త అధ్యాయం ప్రారంభించబోతున్నట్లు ఆయన తెలిపారు. 2023లో జి20ని భారత్ నిర్వహించడంలో కాంత్ కీలకపాత్రపోషించారు. అంతకుముందు నీతి ఆయోగ్ సిఇఒగా కూడా పనిచేసి స్ఫూర్తిదాయక జిల్లాల పథకం అటల్ ఇన్నొవేషన్ మిషన్, డిజిటల్ ఇన్‌ఫ్రా, గ్రీన్‌హైడ్రోజెన్ వంటి కీలక కార్యాచరణలను అమలులోకి తెచ్చారు. అంతకుముందు కేంద్ర పారిశ్రామికవిధానాలు, ప్రోత్సాహకాల వ్యవస్థ డిప్‌ను పర్యవేక్షించారు. కాంత్‌చేపట్టిన కార్యాచరణ వల్లనే భారత్‌ప్రపంచ బ్యాంకు ర్యాంకింగ్స్‌లో 79 స్థానాలు ఎగబాకింది.

# డాలర్ వర్సెస్ రూపాయి 87.84

**ముంబయి, సెప్టెంబరు 17:** డాలరుతోరూపాయి మారకం విలువల్లో రూపాయి కొంతమేర పటిష్టం అయింది. 25 పైసలు పెరిగి 87.84 వద్ద నడిచింది. బుధవారం ఇంటర్ బ్యాంకు ఫారిన్ కరెన్సీ మార్కెట్లలో డాలరుతో రూపాయి మారకం విలువలు 87.84గా నడిచాయని తేలింది. దీనితో దేశీయ ఈక్విటీ మార్కెట్లకు అండ లభించింది. విదేశీ ట్రేడర్లు చెలామణీలో వరుసగా నాలుగో రోజు కూడా రూపాయి పటిష్టం కావడం కనిపించింది. అమెరికా ఫెడ్‌రిజర్వు ఫండ్‌రేట్లను కుదిస్తే నగదు మార్కెట్లలోని పెట్టుబడులన్నీ కూడా ఈక్విటీ, బంగారం మార్కెట్లవైపు వెళతాయన్నది తెలిసిందే. వడ్డీరేట్లు తగ్గింపును జీర్ణించుకోరు అందువల్లనే ఈ పెట్టుబడులు దేశీయ ఈక్విటీల్లోకి వస్తాయి.ఫలితంగా రూపాయి మారకం విలువలు గణనీయంగా పెరుగుతాయి. ఫెడ్‌రిజర్వు 25 బేసిస్ పాయింట్లు రేట్ కుదిస్తుందని అంచనాలతో ఉన్నారు. అందువల్లనే ఇన్వెస్టర్లు ఫెడ్‌రిజర్వు ఛైర్మన్ ప్రసంగంపైనే ఫోకస్ పెట్టారు. రూపాయి ప్రారంభంలో 87.84వద్ద కొనసాగి చివరకు 87.71వద్దకు చేరింది. మళ్లీ పెరిగి 87.86వద్దకు చేరింది. దేశీయంగా డాలరుతోరూపాయి చివరకు 87.84వద్దనే ముగిసింది. దీనితో 25 పైసలు ముందురోజుకంటే బలపడిందని ట్రేడర్లు తెలిపారు. ముందురోజు రూపాయి ఏడుపైసలు పెరిగి 88.09పైసలుగా ఉంది. ఇదిలా ఉంటే బ్రెంట్ ముడిచమురు 0.66శాతం దిగువన బ్యారెల్‌కు 68.02వద్ద ముగిసింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో సెన్సెక్స్ 313.02 పాయింట్లుపెరిగి 82,693.71 పాయింట్లవద్దస్థిరపడితే నిఫ్టీ 91.15 పాయింట్లుపెరిగి 25,330.25 పాయింట్లవద్ద స్థిరపడింది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు 308.82కోట్ల మేర ఈక్విటీల్లో కొనుగోళ్లుజరిపారు. దీనికితోడు భారత్ అమెరికాలమధ్య నడుస్తున్న వాణిజ్యసంప్రదింపులు సానుకూలదిశగా కొనసాగుతున్నట్లు బ్రెండన్ లించ్ వెల్లడించడం కూడా మార్కెట్లకు కలిసొచ్చింది.



# నిఫ్టీలో దుమ్మురేపిన పిఎస్‌యు బ్యాంక్ సూచీ
## లాభాల్లో ముగిసిన సెన్సెక్స్ నిఫ్టీ

**ముంబయి,సెప్టెంబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్‌సూచీలు బుధవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. భారత్ అమెరికా వాణిజ్య సంప్రదింపుల్లో సానుకూలత, ఫెడ్‌రిజర్వు రేట్‌కట్ వంటి అంశాలు సెన్సెక్స్ నిఫ్టీలకు కలిసొచ్చాయి. నిఫ్టీ 25,300 స్థాయిలో ట్రేడింగ్ నిలిపివేసింది. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 313.02 పాయింట్లు లాభపడి 82,693.71 పాయింట్లవద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సూచీ 91.15 పాయింట్లు లాభంతో 25,330.25 పాయింట్లవద్ద నిలిచిపోయింది. ఈ రెండు సెషన్లలోను సెన్సెక్స్ 1.11శాతం, నిఫ్టీ 1.04శాతం పెరిగాయి. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ మిడ్‌క్యాప్‌సూచీ 19శాతంపెరిగితే బిఎస్‌ఇ స్మాల్‌క్యాప్‌సూచీ 0.51శాతంపెరిగింది. మార్కెట్లధోరణులు ఆసాంతం సాను కూలంగానే కొనసాగాయి. ఇక విభాగ సూచీల్లో నిఫ్టీ పిఎస్‌యుబ్యాంకు సూచీ 2.61శాతం, నిఫ్టీ ఐటిసూచీ 0.65శాతం, నిఫ్టీ ఆయిల్ గ్యాస్‌సూచీ 0.63 శాతం పెరుగుదల నమోదుచేసాయి. ఇక నిఫ్టీ మెటల్‌సూచీ 0.59శాతం, మిడ్ స్మాల్ హెల్త్‌కేర్‌సూచీ 0.44శాతం, కన్స్యూమర్ డ్యూరబుల్స్ 0.30శాతం నిఫ్టీలో క్షీణించాయి.పదేళ్ల బెంచ్‌మార్క్ ఫెడ్ రిజర్వు బాండ్లు 0.28శాతం తగ్గి 6.472గా ముగిసాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్‌రూపాయి 87.8450 వంతునట్రేడ్ అయిందని సమాచారం. ఎంసిఎక్స్‌లో గోల్డ్‌ఫ్యూచర్స్ అక్టోబరు 3వ తేదీనాటిధరలు 0.71శాతంపెరిగి 1,09,370 రూపాయలుగా కొనసాగింది. ఇక కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు మార్కెట్ 41సెంట్లు తగ్గి బ్యారెల్‌కు 68.06 డాలర్లుగా నడించింది. యూరోపియన్ మార్కెట్లు కూడా పెరిగాయి. యుకె ద్రవ్యోల్బణం గణాంకాలు ఆగస్టునెలకుగాను 3.8శాతంగా ఉన్నాయి. ఆసియా మార్కెట్లు మిశ్రమంగా ఉన్నాయి. వాల్‌స్ట్రీట్ కొంతమేర ఫెడ్‌రిజర్వు రేట్ల కోతల అంచనాలతో దిగజారాయి. జపాన్ ఎగుమతులు కూడా 0.1శాతం తగ్గాయి. ఎస్‌అండ్‌పి 500 సూచీ 0.13శాతందిగువస్థాయిలోనే ముగి సింది. నాస్‌డాక్ కాంపోజిట్ 0.07శాతంగా క్షీణించింది. డౌజోన్స్ పారిశ్రా మిక సగటు 125.55 పాయింట్లు క్షీణించింది.




Urban Company

# ప్రీమియం ధరలకు అర్బన్ కంపెనీ షేర్లు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** యాప్ ఆధారిత బ్యూటీ, గృహసేవలసంస్థ అర్బన్ కంపెనీ బుధవారం ప్రీమియం ధరలకు అమ్ముడుపోయింది. ఇష్యూధరకంటే 62శాతం అధికంగా కొనుగోళ్లు జరిగాయి. అంటే షేరుధర 103గా కొనసాగింది. కంపెనీస్టాక్స్ ట్రేడింగ్161వద్ద ప్రారంభం అయి 56.31శాతం పెరుగుదలను నమోదు చేసింది. ఐపిఒలో ఇష్యూధరకంటే అధికంగా వెళ్లియింది. ఒకదశలో 73.78శాతంపెరిగి 179 రూపాయలకు కూడా వెళ్లింది. కంపెనీచివరకు 167.05వద్ద ట్రేడింగ్‌ముగించింది. ఎన్‌ఎస్‌ఇలో కూడా కంపెనీ షేర్లు 57.52 ప్రీమియంకు 162.25కు వెళ్లాయి. నిఫ్టీలో అర్బన్ కంపెనీ షేర్లు 166.83వద్ద ముగిసాయి. 61.97 శాతం ప్రీమియంకు విక్రయించారు. కంపెనీమార్కెట్ విలువలు 23,986.74కోట్లుగా వెల్లడించింది. ఐపిఒ జారీచేసిన తర్వాత ఇప్పటివరకూ 149.88 లక్షల షేర్లు ట్రేడ్ అయ్యాయి. ఎన్‌ఎస్‌ఇలో అయితే 1960.31 లక్షల షేర్లు కొనుగోళ్లుజరిగాయి. కంపెనీ జారీచేసినైపిఒకు మంచి స్పందన లభించింది. మొత్తం 103.63 రెట్లు బిడ్డింగ్ జరిగింది. 1900 కోట్ల ఐపిఒకు ఇష్యూధర 98 నుంచి 103 రూపాయలుగా నిర్ణయించారు.

# ఎస్‌బ్యాంకులో ఎస్‌బిఐ వాటా అమ్మకం
## రూ.8889కోట్లకు జపాన్ ఎస్‌ఎంబిసి కొనుగోలు




**న్యూఢిల్లీ,సెప్టెంబరు 17:** ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ ఎస్‌బ్యాంకులోని తన వాటాను జపాన్‌కు చెందిన ఎస్‌ఎంబిసికి విక్రయించింది. ప్రతి వాటాకు 21.50 రూపాయలు చొప్పున మొత్తం 8889 కోట్లు ఈషేర్లు విత్‌డ్రాద్వారా రాబడిసాధించింది. మొత్తంఎస్‌బ్యాంకులో ఎస్‌బిఐకి 413.44 కోట్ల ఈక్విటీ వాటాలున్నాయి. జపాన్‌కు చెందిన సుమితోమో మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్ (ఎస్‌ఎంబిసి)కి తన వాటాలను విక్రయించింది. రెండోత్రైమాసికంలో ఈ రాబడులు బ్యాంకు ఇతర ఆదాయవనరులకింద వచ్చినట్లయింది. షేర్ల విత్‌డ్రా తర్వాత ఎస్‌బిఐ ఎస్‌బ్యాంకులో వాటాదారుగా కూడా కొనసాగుతుంది. విత్‌డ్రాచేసిన తర్వాత కూడా 108శాతం వాటాతో ఉంది. 2020 మార్చినెలలో ఎస్‌బిఐ ఎస్‌బ్యాంకులో అతిపెద్ద వాటాదారుగా ఉంది. ఎస్‌బ్యాంకు పునర్ వ్యవస్థీకరణ ప్రక్రియలోభాగంగా బ్యాంకులోని అదనపు షేర్లను ఎఫ్‌పిఒద్వారా 2020 జులైలో కొనుగోలు చేసింది.ఇపుడు ఈ మొత్తంలో కొన్ని షేర్లను ఎస్‌ఎంబిసికి విక్రయించింది. ఇందుకుసంబంధించి ఎస్‌బ్యాంకు వాటాను కొనుగోలుచేసేందుకు ఎస్‌ఎంబిసి రిజర్వుబ్యాంకునుంచికూడా అనుమతి సాధించింది. జపాన్‌లో 14వ అతిపెద్ద ప్రపంచస్థాయి ఆర్థికసేవల బ్యాంకింగ్‌గ్రూప్‌గా ఎస్‌ఎంఎఫ్‌జి ఉంది. రెండు లక్షలకోట్ల డాలర్ల స్థిరాస్థి విలువలతో కొనసాగుతోంది. ఈ ఏడాది మేనెలలో ఎస్‌బ్యాంకు ఎక్ఛేంజిలకు ఈ ఎస్‌ఎంబిసి కొనుగోలు గురించి కూడా తెలియజేసింది. ఈకొనుగోలు 13.19 శాతం వాటా ఎస్‌బిఐనుంచి, 6.81శాతం ఏడుగురు ఇతర ఆటాదారులనుంచి కొనుగోలుచేస్తున్నట్లు వెల్లడించింది. యాక్సిస్ బ్యాంకు, బంధన్ బ్యాంకు, ఫెడరల్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకు, కోటక్ మహీంద్ర బ్యాంకులకు ఇందులో వాటాలున్నాయి. ఈ కొనుగోలుతో ఇతరదేశాల్లోని బ్యాంకుల్లో అతిపెద్ద వాటా చేజిక్కించుకున్నసంస్థగా ఎస్‌ఎంబిసి నిలిచింది. నెలరోజులముందే ఆర్‌బిఐ, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియాలనుంచి అనుమతులు పొందింది.

# ఉద్యోగులతో హుండయి మోటార్స్ ఒప్పందం
## రూ.31వేల వంతున వేతనాల్లో పెరుగుదల




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 17:** ఆటోమొబైల్‌రంగంలోని హుండయి మోటార్స్ ఇండియా ఉద్యోగులతో దీర్ఘకాలిక వేతన ఒప్పందంచేసుకుంది. యునైటెడ్ యూనియన్ ఆఫ్ హుండయి ఎంప్లాయీస్‌తో మూడేళ్ల కాలానికి చెల్లుబాటయ్యేవిధంగా ఈ వేతన ఒప్పందం జరిగింది. ఈ కొత్త వేతనాలు పెరిగి పరిశ్రమలోనే అత్యుత్తమ వేతన ప్యాకేజిగా నిలుస్తుంది కొత్తగా ఉద్యోగులకు 31 వేల రూపాయలు వంతున పెరుగుతుంది. మూడేళ్లకాలం పాటు మొదటి విడత 55శాతం, 25శాతం, 20శాతంగా ఉంటుంది. వేతన పెంపుతోపాటు కార్మిక సంక్షేమానికి కూడా అదనంగా ఖర్చుచేస్తామని ప్రకటించింది. వెల్‌నెస్ కార్యాచరణల్లో పరిశ్రమలోనే బెస్ట్‌ఇన్‌క్లాస్ సేవలు అందచేస్తామని తెలిపింది. 2024 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచే ఈ ఒప్పందం అమలులోకి వస్తుంది. 2027 మార్చి 31వరకూ కొనసాగుతుంది. పరిశ్రమ పీపుల్‌స్ట్రాటజీ హెడ్ యంగమ్యూంగ్‌పార్క్ మాట్లాడుతూ మా ఉద్యోగులే మా విజయానికి కారకులని, ప్రస్తుత ఒప్పందం పరస్పర నమ్మకం, గౌరవంతో నిర్మాణాత్మకచర్చలతోముగిసిందని అన్నారు. 2011లో రిజిస్టరు అయిన యునైటెడ్ యూనియన్ ఆఫ్ హుండయి ఎంప్లాయీస్ మేనేజ్‌మెంట్ గుర్తించిన అధికారిక యూనియన్‌గా నిలిచింది. మొత్తం 1981 మంది ఉద్యోగులు అంటే 90శాతం మంది ఈయూనియన్‌లోనే ఉన్నారు. ఉద్యోగుల హక్కులు, సంక్షేమం, యాజమాన్యంతో సామరస్య పూర్వక సంప్రదింపులు వంటివి కొనసాగిస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం 18, సెప్టెంబర్ 2025


# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం





విశాఖపట్నం, సెప్టెంబర్17, ప్రభాతవార్త

విశాఖ జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొనడానికి బుధవారం ఉదయం విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయానికి 11:16గం.లకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. జిల్లా 10వ పేజీలో

# ఉత్తిత్తి మెడికల్ కాలేజీ




## నర్సీపట్నం అభివృద్ధి అయ్యన్నతోనే సాధ్యం : చింతకాయల విజయ్

విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

అనుమతులులేని ఉత్తిత్తి మెడికల్ కాలేజీని నర్సీపట్నంకు తీసుకొచ్చారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ అన్నారు. మంగళ వారం నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విజయ్ మాట్లాడుతూ, నర్సీపట్నం అభివృద్ధి స్పీకర్ అయ్యన్నపాత్రుడుతోనే సాధ్యమని, "అయ్యన్న అంటే అభివృద్ధి - అభివృద్ధి అంటే అయ్యన్న" అని అన్నారు. వైసిపి నాయకులు మెడికల్ కాలేజీని జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నంకు తీసుకొచ్చారని చెబుతుండటం అబద్ధమని పేర్కొన్నారు. అనకాపల్లిలో మెడికల్ కాలేజ్ శంకుస్థాపన 2021 మే 31న అవంతి శ్రీనివాసరావు, అమర్నాథ్, అనకాపల్లి ఎంపీ సమక్షంలో 10వ పేజీలో

# కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా టిఎస్సార్ జన్మదిన వేడుకలు





## పారిశ్రామికవేత్తలకు ఎల్లవేళలా..

# అందుబాటులో ఏపీ ప్రభుత్వం






**ఏపీలో ఉన్నది బాధ్యతాయుతమైన కూటమి ప్రభుత్వం -వచ్చే నెలలోనే విశాఖకు గూగుల్ డేటా సెంటర్ -2026 ఆగస్టు నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధం -సీఐఐ- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్ సమావేశానికి హాజరైన సీఎం చంద్రబాబు -సీఐఐ నివేదికను విడుదల చేసిన సీఎం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్**

విశాఖపట్నం, సెప్టెంబరు 17, ప్రభాత వార్త

పారిశ్రామిక వేత్తలకు రాష్ట్రప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఎవరూ పోటీ పడలేరని సీఎం అన్నారు. విశాఖలో సీఐఐ- గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ బిజినెస్ సమ్మిట్‌కు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ముఖ్యమంత్రి హాజరయ్యారు. రాష్ట్రంలో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం ఉన్న మానవ వనరులు అందుబాటులో 10వ పేజీలో

# దుర్గమల్లేశ్వరి అమ్మవారి ఆలయ నూతన కమిటీ ఏర్పాటు





# మరో 20 ఏళ్ళు 'పేట' మనదే !

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి సత్తా చూపించాలి: హెూం మంత్రి 'అనిత -టీడీపీలో చేరిన పాయకరావుపేట వైసీపీ కీలక నేతలు..అభినందించిన హెూం మంత్రి అనిత




నక్కపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

రానున్న స్థానిక ఎన్నికల్లో పాయకరావుపేట నియోజకవర్గంలో అన్ని స్థానాల్లో టిడిపి విజయం సాధించాలని, ఆ విధంగా ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని, మరో 20 ఏళ్ల పాటు పాయకరావుపేటలో టిడిపి జెండా ఎగరాలని, అందుకు అందరు కష్టపడి పని చేయాలని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు. బుధవారం విజయవాడలోని ఎస్ఎల్వీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో పాయక రావుపేట నియోజకవర్గానికి చెందిన వైసీపీ కీలక నేతలు, ప్రజాప్రతి నిధులు హెూం మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం ఆహ్వానించారు. వైసీపీని వీడి టిడిపిలో చేరాలని ముందుకు వచ్చిన మాజీ ఎం.పి.పి బొలిశెట్టి గోవిందరావు, మాజీ వైస్ ఎం.పి.పి బొలిశెట్టి సారదాకుమారి, ప్రస్తుత యస్.రాయవరం ఎం.పి.పి కేశిబోయిన వెంకటలక్ష్మి, వైసీపీ జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు టీడీపీలతోపాటు యస్.రాయవరం, ఒమ్మవరం, కర్రివాణిపాలెం గ్రామాల సర్పంచులు, పలువురు ఎంపీటీసీ లు, సీనియర్ నాయకులు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా హెూం మంత్రి అనిత మాట్లాడుతూ పార్టీ బలో పేతం ఒకవైపు - రానున్న లోకల్ ఎన్నికలు మరోవైపు అని అన్నారు. గత ఎన్నికల్లో 44 వేల మెజార్టీతో గెలి చాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయం నా లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరూ కష్ట పడాలని చెప్పారు. ఇంకో 20 ఏళ్లు పాయకరావుపేటలో ఎన్డీయే విజయం సాధించాలన్నారు. తెలుగుదేశం పార్టీలో గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని, నియోజకవర్గ అభివృద్ధే ముఖ్యలక్ష్యమని హెూం మంత్రి స్పష్టం చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టిడిపిలో చేరిన బొలిశెట్టి గోవిందు మాట్లాడుతూమ 25 సంవత్సరాలు పని చేసిన పార్టీలో నాకు గౌరవం దక్కలేదని, తెలుగుదేశంలో చేరడం నాకు సంతోషంగా ఉందని బొలిశెట్టి గోవిందరావు అన్నారు. ప్రధానంగా వెనుకబడిన పాయకరావుపేట నియోజకవర్గంలో ఎస్.రాయవరం మండలాన్ని అత్యుత్తమంగా తయారు చేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరిన సందర్భంగా చేరిన ప్రతి ఒక్కరిని హెూం 10వ పేజీలో

# డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం




# పోర్ట్ అథారిటీలో స్వచ్ఛత పఖ్వాడ




# అభివృద్ధి సంక్షేమాలకు కూటమి ప్రభుత్వం పెట్టింది పేరు



## తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి

విశాఖపట్నం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో కొలువుదీరిన తమ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాలకు పెట్టింది పేరని విశాఖ పట్నం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు పేర్కొన్నారు. నగరంలోని జీవీఎంసీ 20వ వార్డులో 2కోట్ల 55 లక్షల విలువ చేసే పలు అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ప్రజాను రంజకంగా పరిపాలిస్తూ అభివృద్ధి, సంక్షేమాలపై పూర్తి దృష్టి 10వ పేజీలో

# మెగా డీఎస్సీ అభ్యర్థుల ప్రయాణాల ఏర్పాట్లను పరిశీలించిన డీఈవో నాయుడు



## దుర్గమల్లేశ్వరి అమ్మవారి ఆలయ నూతన కమిటీ ఏర్పాటు

విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో గల దుర్గా మల్లేశ్వరి అమ్మవారి ఆలయ నూతన కమిటీ బుధవారం ఏర్పాటు చేశారు. శ్రీ శ్రీ శ్రీ దుర్గమల్లేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, దేవాదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ ఉమాదేవి, ఈవో సాంబశివరావు సమక్షంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు ఈ సందర్భంగా. విజయ్ దుర్గమల్లేశ్వరి అమ్మవారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా జంప నాగేంద్రరాజు తో పాటు పదిమంది కమిటీ సభ్యులకు కండువాలు వేసి బాధ్యతలు అప్పగించారు. అనంతరం ఈవో సాంబశివరావు కమిటీ సభ్యులందరితో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ నర్సీపట్నం శ్రీ శ్రీ శ్రీ దుర్గమల్లేశ్వరి అమ్మవారి ఆలయం ఎంతో మహిమగలదని అన్నారు. నర్సీపట్నం ప్రాంతంలో ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ప్రతి ఆలయమూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పద్మావతి చేతుల మీదుగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా అమ్మవారి ఆలయ ప్రతిష్టను కాపాడుతూ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కానీ గత ప్రభుత్వ కాలంలో నాసిరకం పదార్థాలతో అన్నదానం నిర్వహించడం, గుట్టుగా గుడి హుండీ లెక్కించడం, అమ్మవారి చీరలపై జరిగిన అక్రమాల గురించి ఒక అజ్ఞాత వ్యక్తి లేఖ ద్వారా తెలిపిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అలాంటి తప్పులు మళ్లీ జరగకుండా అన్ని వర్గాల వారిని కలుపుకొని, భక్తి శ్రద్ధలతో సేవ చేసుకునే వారినే కమిటీ సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. నర్సీపట్నంలోని అయ్యప్ప స్వామివారి ఆలయం, బాలవినాయక ఆలయం, నూకాంబిక ఆలయం, మరిడిమాంబ అమ్మవారి ఆలయాలకు పూర్వ వైభవం తీసుకువచ్చామని తెలిపారు. ఇప్పుడు దుర్గమల్లేశ్వరి అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపు బహిరంగంగా జరుగుతోందని చెప్పారు. ప్రతి ఏడాది ఆలయ ఆదాయం-ఖర్చుల వివరాలను కమిటీ సభ్యులు భక్తులకు తెలియజేయాలని సూచించారు.

రాబోయే అమ్మవారి నవరాత్రుల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కమిటీకి ఆదేశించారు. ఆలయ చైర్మన్ నాగేంద్రరాజు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో కమిటీ ద్వారా తనను చైర్మన్‌గా నియమించి బాధ్యతలు అప్పగించిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కి, కౌన్సిలర్ పద్మావతి కి, చింతకాయల విజయ్ కి, చింతకాయల రాజేష్ కి కృతజ్ఞతలు తెలిపారు. గత సంవత్సరం ఉత్సవ కమిటీగా అమ్మవారి దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు, అదే విధంగా ఈ సంవత్సరం కూడా 22వ తేదీ నుండి అమ్మవారి నవరాత్రులను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, నవరాత్రుల్లో ప్రతిరోజూ అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. అదేవిధంగా దాతల సహకారంతో ప్రతి శుక్రవారం కూడా అన్నప్రసాదం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ కన్నయ్య నాయుడు, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, రావణపల్లి రిజర్వాయర్ చైర్మన్ రాజేశ్వరరావు, నూకాంబిక ఆలయ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాసరావు, కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

## మరో 20 ఏళ్ళు 'పేట' మనదే !

9వ పేజీ తరువాయి ..

మంత్రి అనిత, స్థానిక పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్దం ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, వినోద్ రాజు, నల్లల వెంకటరాజు, అల్లు నరసింహమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గుర్రం రామకృష్ణ, మాజీ ఎంపీపీ కందులు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు పార్టీ నాయకులు ఉన్నారు.

## ఉత్తిత్తి మెడికల్ కాలేజీ

9వ పేజీ తరువాయి ..

జరిగిందని, అప్పటి ఎమ్మెల్యే గణేష్ కూడా అక్కడే ఉన్నారని గుర్తు చేశారు. దీనికి సంబంధించిన వీడియోను కూడా సమావేశంలో చూపించారు. అయినా కూడా నర్సీపట్నంలో సుమారు 20 లక్షల రూపాయలు మున్సిపాలిటీ నిధులు ఖర్చు చేసి మరోసారి ఉత్తిత్తి మెడికల్ కాలేజ్ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. "ఉత్తిత్తి మెడికల్ కాలేజ్" అని పిలవడానికి కారణం ఆయన వివరించారు. నర్సీపట్నం జిల్లా అవుతుందన్న సమయంలో చేతకాని ఎమ్మెల్యే కారణంగా అనకాపల్లి జిల్లాగా ప్రకటించడంతో ప్రజలను మభ్యపెట్టడం కోసం నర్సీపట్నంలో శంకుస్థాపన చేసి, మాకవరపాలెంలో పనులు ప్రారంభించారని అన్నారు. ఆ పనులకు కాంట్రాక్టర్ 28 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, అప్పటి ప్రభుత్వం 11 కోట్లు 30 లక్షల రూపాయలు చెల్లించిందని, కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక 2025 మార్చిలో 14 కోట్ల రూపాయలు బిల్లులు విడుదల చేసినట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం జీవో లేకుండా స్టేట్ గవర్నమెంట్ అబద్ధపు జీవో చూపిస్తోందని విమర్శించారు.

మెడికల్ కాలేజీపై ఆర్‌టీఐలో వచ్చిన సమాధానంలో నర్సీపట్నం మెడికల్ కాలేజ్ అన్న ప్రస్తావనే లేదని తెలిపారు. స్వయంగా అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా "అనకాపల్లి మెడికల్ కాలేజ్" అని మాత్రమే చెప్పారని గుర్తు చేశారు. ఐదు సంవత్సరాలుగా నేషనల్ మెడికల్ కౌన్సిల్ వారు ఈ కాలేజీపై ఎప్పుడైనా రికార్డులు చూసారా అని ప్రశ్నించారు. పి.పి.పి విధానంలో మెడికల్ కాలేజీలను పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం చూస్తుంటే అడ్డుపడతారా అని దుయ్యబట్టారు. మెడికల్ కాలేజీ నిర్మాణంలో అవినీతి జరిగి ఉంటుందని, దీనిపై సీఐడీ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. తాండవ గేట్లకు 7 లక్షల రూపాయలు ఖర్చు చేయలేని వై సి పి ప్రభుత్వం, మెడికల్ కాలేజీ ఎలా కడతారని ప్రశ్నించారు. అయితే, తాండవ అభివృద్ధికి ఒక్క సంవత్సరంలోనే 8 కోట్లు 9 లక్షల రూపాయలు తీసుకువచ్చి, చివరి పంట పొలం వరకు నీరు అందేలా అయ్యన్న చర్యలు తీసుకున్నారని తెలిపారు. నర్సీపట్నం రోడ్డు వెడల్పుకు ఆర్ అండ్ బీ నుంచి నిధులు తీసుకురాలేక మున్సిపాలిటీ నిధులు ఖర్చు చేశారని, ప్రభుత్వ ఆసుపత్రిలో లిఫ్ట్ పాడయినా బాగు చేయించలేకపోయారని, డీజిల్ లేక జనరేటర్ ఆగిపోవడంతో చీకటిలో డెలివరీలు జరిగిన సందర్భాలను గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెలలోనే పింఛనుదారులకు పెంచిన పింఛన్ 4,000 రూపాయలతో పాటు అదనంగా 3,000 రూపాయలు కలిపి 7000 రూపాయలు అందజేసిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. వైసిపి ప్రభుత్వం సమయంలో స్పీకర్ అయ్యన్న గొంతు నొక్కడం కోసం అధికారులు ఇంటిని కూల్చడానికి ప్రయత్నించారని, హైదరాబాదులో ఉన్న తన ఇంటికి వెళ్లి కూతురిని కూడా ఇబ్బంది పెట్టారని అన్నారు. కేవలం 18 నెలల్లోనే నర్సీపట్నం నియోజకవర్గానికి సుమారు 311 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఘనత అయ్యన్న కే దక్కుతుందని, ఆ వివరాలన్నింటినీ ఒక వెబ్‌సైట్‌లో పెట్టామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో ఏమి సాధించిందని ప్రశ్నించారు.

నర్సీపట్నం మున్సిపాలిటీకి అయ్యన్న గారు 22 కోట్లు తీసుకువచ్చారని, కానీ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో కేవలం 5 లక్షల 20 వేల రూపాయలే తీసుకువచ్చిందని అన్నారు. 311 కోట్ల రూపాయల అభివృద్ధి పనులన్నీ డాక్యుమెంట్లతో సహా వెబ్‌సైట్‌లో ఉంచామని, దానిపై చర్చించగలరా అని సవాలు విసిరారు. రానున్న రోజుల్లో ట్యాంక్ బండ్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. నర్సీపట్నానికి డిగ్రీ కాలేజీ, అవంతి ఇంజనీరింగ్ కాలేజీ, ఐటీఐ కాలేజీలను తీసుకువచ్చింది అయ్యన్న చెప్పారు. టిట్కో ఇళ్లు ఫ్రీగా ఇస్తామని, రుణాలు కట్టనవసరం లేదని చెప్పి, చివరికి ఇళ్లు కూడా పూర్తిచేయలేకపోయారని విమర్శించారు. 18న ర్యాలీకి పోలీసులు అనుమతులు అడుగుతున్నారని, కానీ "ఉత్తిత్తి మెడికల్ కాలేజ్" కోసం ర్యాలీ ఎందుకు? అని ప్రశ్నించారు. అదే రోజున అసెంబ్లీ ప్రారంభం అవుతుంటే, అసెంబ్లీకి వెళ్లకుండా ర్యాలీ చేయడం ఎందుకని అన్నారు. మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్ పై వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసిందని గుర్తు చేశారు. ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, కానీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు డీఎస్సీ ద్వారా వేల ఉద్యోగాలు ఇచ్చారని చెప్పారు. వైసిపి ప్రభుత్వం మాత్రం ఉపాధ్యాయులపై కక్షతో వారిని వైన్ షాపుల దగ్గర కాపలా పెట్టడం, బాత్రూమ్ ఫోటోలు తీయించడం లాంటి అవమానకర చర్యలు చేపట్టిందని అన్నారు. "నర్సీపట్నం అభివృద్ధి అయ్యన్నతోనే సాధ్యం" అని స్పష్టం చేసిన విజయ్, "అబద్ధపు మెడికల్ కాలేజీని నిజమైన మెడికల్ కాలేజ్‌గా చేసే సత్తా అయ్యన్నకే ఉంది" అని పేర్కొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

9వ పేజీ తరువాయి ..

ఇన్చార్జి మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి, ప్రభుత్వ విప్‌లు గణబాబు, వేపాడ చిరంజీవి రావు, శాసనసభ్యులు, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, పంచకర్ల రమేష్ బాబు, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వియమ్ఆర్డిఏ కమిషనర్ కె. విశ్వనాథన్, జీసీసీ ఎండి కల్పనా కుమారి, ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వి తేజ్, డి సి సి బి చైర్మన్ కోన తాతారావు, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఎన్టీఆర్ వైద్య సేవ సీతంరాజు సుధాకర్, ఏపీ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ చైర్మన్ గండి బాబ్జి వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.

## మెగా డీఎస్సీ అభ్యర్థుల ప్రయాణాల..

నక్కపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విజయవాడలో నిర్వహించే మెగా డీఎస్సీ రాష్ట్రస్థాయి సంబరాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న డీఎస్సీ ఎంపికైన అభ్యర్థుల విశ్రాంతికి సంబంధించిన ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారి అప్పారావు నాయుడు బుధవారం పరిశీలిం చారు. అనకాపల్లి జిల్లా నుంచి విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం జిల్లా నుంచి వస్తున్న 1200 అభ్యర్థులు కొంత సమయం నక్కపల్లి వద్ద సేద తీర్చనున్నారు. వారికి స్థానిక గురుస్ పాఠశాల నందు ఏర్పాటు చేశారు .అందుకు అవసరమైన వాహన పార్కింగ్ తదితరు వాహనాల పార్కింగ్ ప్రదేశాలను ఆయన సుధాలేఔట్ నందు నేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి అధికారుల ఆదేశాల మేరకు విజయవాడలో జరిగే కార్యక్రమానికి 30 బస్సుల్లో బయలుదేరి వెళ్తున్నారని, అందుకు సంబంధించి మధ్యాహ్నకాల సమయంలో నక్కపల్లి వద్ద భోజనానికి ఆగనున్నారని చెప్పారు. ప్రతి బస్సులో నలుగురు సెక్యూరిటీ ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమం జయప్రదానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాట్లును క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఆయనతోపాటు ఉన్న ఎంఈఓ లు నరేష్, దొరలతో ఏర్పాట్లపై మాట్లాడారు డీఈఓ కార్యాలయ నిర్వాహకులు వెంకటేశ్వరరావు, కేజీబీవీ ప్రిన్సిపాల్ సలీమా, సిఆర్పి అప్పారావు తదితరులు ఉన్నారు.

## పోర్ట్ ఆధారిటీలో స్వచ్ఛత పఖ్వాడ

విశాఖపట్నం, సెప్టెంబర్ 18, ప్రభాతవార్త

స్వచ్ఛత పఖ్వాడ ఆవార్డ్స్‌లో దేశంలో నంబర్ 1 పోర్ట్‌గా నిలిచిన విశాఖపట్నం పోర్ట్ అథారిటీ అని పోర్ట్ కార్యదర్శి టి.వేణుగోపాల్ ఈ వివరాలను మీడియాకు తెలిపారు. బుధవారం స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా కేంద్ర నౌక జల రవాణా మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఈసంవత్సరం స్వచ్ఛోత్సవ్ అనే థీమ్‌తో సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2, 2025, వరకు స్వచ్ఛత పఖ్వాడ 2025 ను ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం సంభమూర్తి ఆడిటోరియం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ బిల్డింగ్‌లో జరిగింది. దుర్గేష్ కుమార్ దుబే, ఉపాధ్యక్షుడు విపిఏ, అన్ని విభాగాధిపతులు ఉద్యోగులతో కలిసి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఏఓబి పరిసరాలలో ప్రత్యేక స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అన్ని భాగాల సిబ్బంది పాల్గొన్నారు. స్వచ్ఛతపై అవగాహన కల్పించడం వర్యర్థాల సరైన నిర్వహణ పరిశుభ్రమైన పని వాతావరణంపై దృష్టి సారిస్తూ ఉద్యోగులు వాటాదారులు స్ధానిక ప్రజలలో పరిశుభ్రత అలవాట్లను పెంపొందిం చేందుకు వివిధ కార్యక్రమాలు చేపడు తున్నారు. ఏఓబి బర్తులు ఇతర పని ప్రదేశాలలో అధికారులూ సిబ్బందీ చురుకుగా పాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించి చిన్ననాటి నుంచి పరిశుభ్రత అలవాట్లను అలవరచేలా ప్రోత్స హిస్తున్నారు. స్వచ్ఛత పఖ్వాడలో భాగంగా సిబ్బంది ప్రజా పరిష్కారాలు పెన్షన్స్ మంత్రిత్వ శాఖ ప్రారంభిం చిన పెండెన్సీ లేఖల నివారణ కార్యక్రమంలో కూడా విపిఏ కట్టుదిట్టంగా చర్యలు తీసుకుంటోంది ఇందులో ఎంపీలు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధుల నుంచి వచ్చిన లేఖల పరిష్కారం అంతర మంత్రిత్వ శాఖ రిఫరెన్స్‌లు పార్లమెంటరీ హామీలు ఆర్‌టిఐ అభ్యర్ధనలు, అపీల్స్, పాత రికార్డుల తొలగింపు కార్యాలయ స్థలాన్ని సమర్ధవంతంగా వినియోగించడం స్క్రాప్ డిస్పోజల్ తదితర అంశాలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తోంది.

## డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులు సీఎం చంద్రబాబునాయుడు...

విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

నర్సీపట్నం డీఎస్సీలో నూతన ఉపాధ్యాయులుగా నియామక జాబితాలో ఎంపికైన ఉపాధ్యాయులు బుధవారం టీడీపీ జాతీయ అధ్యక్షుడు , ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా చింతకాయల విజయ్‌తో కలిసి నారా చంద్రబాబునాయుడు నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ నియామక జాబితాలో ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు ఎన్నికలలోకి వచ్చిన 157రోజులులోనే 16,347డీఎస్సీ పోస్టులను విద్యాశాఖ మంత్రి లోకేష్ పూర్తి చేశారని పేర్కొన్నారు. అందులో 49శాతం మహిళలకు కేటాంచారని అన్నారు. ఈ మెగా డీఎస్సీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా ఉండటానికి అనేక శక్తులు సుమారు 140 కేసులు వేసి అడ్డుకోవాలని చూసినా వాటన్నింటినీ అధిగమించి పూర్తి చేసిన ఘనత లోకేష్ కే దక్కుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో ఒక్క ఉద్యోగం కూడా తీసుకురాలేదని విమర్శించారు. నమ్మకమైన నాయకత్వంతోనే యువతకు భరోసా కలుగుతుందని ఇచ్చిన మాట ప్రకారం 20లక్షల ఉద్యోగాలను పూర్తి చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. మన ప్రాంతానికి స్టీల్ ప్లాంట్ గూగుల్ డేటా సెంటర్ తీసుకురావడంలో లోకేష్ సత్తా చూపించారని ప్రశంసించారు. నర్సీపట్నం ప్రాంతం అభివృద్ధికి స్పీకర్ అయ్యన్నపాత్రుడు కృషి ఎంతో ఉందన్నారు. సంవత్సరం ఆరు నెలల కాలంలోనే నియోజకవర్గానికి 31కోట్లు, మున్సిపాలిటీకి 22కోట్లు తీసుకురావడంలో ఆయన పాత్ర విశేషమని కొనియాడారు. ఈకార్యక్రమంలో నూతన ఉపాధ్యాయులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమాలకు కూటమి..

9వ పేజీ తరువాయి ..

పెట్టిందన్నారు. తూర్పు నియోజక వర్గంలో కాలువలు, రహదారులు తదితర మౌలిక సదుపాయాలు మెరుగు పరచడానికి కూటమి నాయకుల సహకారంతో నిరంతరం కృషి చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ టీడీపీ ఉపాధ్యక్షుడు బైరెడ్డి పోతన్న రెడ్డి, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కంభాపు శివారెడ్డి, తూర్పు నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ మురళి మోహన రాజు, బీజేపీ నాయకుడు అనిల్ కుమార్, జనసేన నాయకులు పండా శ్రీను, నీలాపు రమణ, వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మ కర్తల మండలి ఛైర్మన్ బైరెడ్డి గోవింద రెడ్డి, టీడీపీ నాయకులు చిన్నపిల్లి రామారెడ్డి, గొరుసు అప్పల రెడ్డి, 17వ వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు కాళ్ళ శంకర్, చితపాన రాజ్య లక్ష్మి, నీలాపు చంద్ర లేఖ, మద్ది శ్రీనివాసరెడ్డి, పి.వాసు, పి.శ్రీను, కాకి శివారెడ్డి, చల్లా గోపి, గొర్లె దేముడు బాబు, చిన్నపిల్లి నరేంద్ర, రామారావు, జీవీఎంసీ అధికారులు, పాల్గొన్నారు.

## పారిశ్రామికవేత్తలకు ఎల్లవేళలా..

9వ పేజీ తరువాయి ..

ఉన్నాయని సీఎం అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న డబుల్ ఇంజన్ సర్కార్ డబుల్ డిజిట్ గ్రోత్ సాధిస్తుందని అన్నారు. సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని మోదీ ఉన్నారని.. దేశానికి ఆయన పెద్ద ఆస్తి అని సీఎం వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ నేతృత్వంలో భారత్ బలమైన ఆర్ధిక వ్యవస్థగా ఉందని అన్నారు. 2028 నాటికే మూడో అతిపెద్ద ఆర్ధిక వ్యవస్థగా ఎదుగుతుందని స్పష్టం చేశారు. ఏపీ కూడా 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా విజన్ రూపొందించామని సీఎం స్పష్టం చేశారు.వన్ ఫ్యామిలీ-వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదంతో కుటుంబంలో ఒకరిని పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దటంతో పాటు.. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను, ఆలోచనలను ప్రోత్సహిస్తామని అన్నారు. విభజన తర్వాత వారసత్వంగా వచ్చిన ఇబ్బందులను అధిగమించామని అన్నారు. 2019-24 మధ్య రాజకీయ పరిస్థితులు, పాలనా కారణాల వల్ల ఏపీ చాలా అవకాశాలను కోల్పోయిందని సీఎం వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఏపీలో ఒక రెస్పాన్సిబుల్ ప్రభుత్వం అధికారంలో ఉందని ముఖ్యమంత్రి అన్నారు.

### వచ్చే ఆగస్టుకు భోగాపురం ఎయిర్ పోర్టు సిద్ధం

ఏపీలో ఉన్న సుదీర్ఘ తీరప్రాంతంతో పాటు పోర్టు ఆధారిత పరిశ్రమల ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తామని ముఖ్యమంత్రి పారిశ్రామిక వేత్తలను ఉద్దేశించి అన్నారు. దీని కోసం ఏపీలో లాజిస్టిక్స్ రంగంపై దృష్టి పెట్టామని పోర్టులు, ఎయిర్ పోర్టులు, రహదారులు, రైల్వేలను సమన్వయం చేస్తూ రవాణా వ్యయాన్ని తగ్గిస్తామని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. వచ్చే ఏడాది ఆగస్టు నుంచి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని తెలిపిన సీఎం.. విశాఖ, విజయవాడ, తిరుపతి, రాజమండ్రి, కడపతో పాటు ఓర్వకల్లు, పుట్టపర్తి లాంటి చోట్ల విమానాశ్రయాలు రాష్ట్రాన్ని ఇతర ప్రాంతాలతో అనుసంధానిస్తున్నాయని స్పష్టం చేశారు. త్వరలో అమరావతి లోనూ అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మించాలని నిర్ణయించినట్టు తెలిపారు. హైదరాబాద్-అమరావతి-చెన్నైలను అనుసంధానిస్తూ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు కూడా వస్తుందన్నారు. అమరావతి నగరాన్ని గ్రీన్ ఫీల్డ్ నగరంగా నిర్మిస్తున్నామని.. విజయవాడ-గుంటూరులను అనుసంధానిస్తున్నట్టు తెలిపారు. వచ్చే నెలలో విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అవుతుందని అన్నారు. టెక్నాలజీ పరంగా దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను తయారు చేస్తున్నట్టు వివరించారు. అలాగే డేటా లేక్ ద్వారా ప్రభుత్వ శాఖల సమాచారాన్ని అనుసంధానం చేస్తున్నామని స్పష్టం చేశారు. వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌర సేవలను అందిస్తున్నామని వివరించారు. సేవల నాణ్యత కోసం ప్రైవేటు కంపెనీల తరహాలోనే ఈ సేవలకు రేటింగ్ కూడా కోరుతున్నామని అన్నారు. అలాగే జీఎస్టీ స్లాబ్‌లను తగ్గిస్తూ కేంద్రం తీసుకువచ్చిన సంస్కరణలు ఓ గేమ్ చేంజర్ గా మారనున్నాయని వివరించారు.

## 8వ వేతన సంఘ కమిటీని ఏర్పాటు చేయాలి

### కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు ఐఎన్ సీ మజ్దూర్ సంఘ్ వినతి

విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:

8వ వేతన సంఘ కమిటీని ఏర్పాటు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఐఎన్ సీ మజ్దూర్ సంఘ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం విశాఖ విచ్చేసిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు ఆ సంఘం నేతలు వినతి పత్రం అందజేశారు. బీఎంఎస్, బీపీఎంఎస్ అనుబంధ ఐఎన్ సీ సంఘం గౌరవాధ్యక్షులు పైలా దేముడు నాయుడు, ప్రధాన కార్యదర్శి ఎస్.రాజేష్, కోశాధికారి పి.సురేష్ తదితరులు మంత్రిని కలిసి పలు సమస్యల్ని విన్నవించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఉద్యోగులు, పెన్షనర్ల తరపున తాము ఈ లేఖ అందజేశామన్నారు. పదేళ్లకోమారు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, ఇతర ప్రయోజనాల్ని సమీక్షించేందుకే వేతన సంఘ కమిటీని ఏర్పాటు చేయమని కోరుతున్నామన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా ఉద్యోగుల జీతభత్యాలుండేలా చూడాలన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీం వల్ల ఉద్యోగులకు మరింత భద్రత ఉంటుందని లేఖలో స్పష్టం చేశామన్నారు. 2004లో ప్రవేశపెట్టిన ఎన్ పీ ఎస్ వల్ల ఉద్యోగుల భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొందన్నారు. ఈ రెండు కీలక డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు.



## కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా..

విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

హైదరాబాదులోని గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్(జీపీఎల్) కార్పొరేట్ కార్యాలయంలో కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ మాజీ సభ్యులు టి.సుబ్బరామిరెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరిగాయి. జీపీఎల్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ఎ హకీమ్, టిఎస్సార్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ జన్మదిన వేడుకల్లో టిఎస్సార్ తనయుడు సందీప్‌రెడ్డి, కోడలు సరితమ్మతో పాటు కార్పొరేట్ కార్యాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



విశాఖపట్నం సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

వాస్తు శిల్పి విశ్వకర్మ జయంతి వేడుకలు జీవీఎంసీలో ఘనంగా నిర్వహించడం జరిగిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. బుధవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో విశ్వకర్మ జయంతి వేడుకలను జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ, వ్యయ పరిశీలకులు సి.వాసు దేవరెడ్డిలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్లు ఇరువురు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జీవీఎంసీలోని వాస్తుశిల్పి విశ్వకర్మ జయంతి వేడుకలను నిర్వహించామని తెలిపారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17న విశ్వకర్మ పూజ హిందువులు ఘనంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. బ్రహ్మకుమారుడే విశ్వకర్మ అని, ఆయన ప్రపంచ సృష్టికర్తగా కీర్తింపబడ్డాడని పేర్కొన్నారు. శ్రీకృష్ణుడు పరిపాలించిన ద్వారకా నగరాన్ని, పాండవుల కోసం ఇంద్రప్రస్థ రాజభవనంతో పాటు దేవతలకు అనేక అద్భుతమైన ఆయుధాలను తయారు చేశారని, ఆయనను దివ్య వడ్రంగి అని కూడా పిలుస్తారని అదనపు కమిషనర్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జైపూర్ కార్పొరేషన్‌ను సందర్శించిన జీవీఎంసీ మేయర్ బృందం



విశాఖపట్నం సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కార్పొరేటర్ల బృందం అధ్యయన యాత్రలో భాగంగా బుధవారం జైపూర్ కార్పొరేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్ల బృందం జైపూర్ (రెడ్ సిటీ) ని సందర్శించి జైపూర్ అభివృద్ధి కార్యక్రమాలు వారసత్వ సంరక్షణ , ఘన - ద్రవ వ్యర్థాల నిర్వహణ ,ప్రజాహిత పాలన వంటి అంశాలపై అధ్యయనం చేశారని అలాగే స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ యొక్క ప్రణాళికలు పురాతన వారసత్వ భవనాల సంరక్షణ, సుస్థిర పట్టణ అభివృద్ధి మొదలైనవి అమలవు తున్న నూతన పద్ధతులను మేయర్ కార్పొరేటర్ల బంధం పరిశీలించారని జీవీఎంసీ కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా జైపూర్ నగర నిగమ్ మేయర్ సోనమ్ గుర్జార్, ఇంజనీర్ ఓమన్ కార్గ్ జీవీఎంసీ మేయర్ కార్పొరేటర్ల బృందానికి సాదర స్వాగతం పలికి జైపూర్ నగర అభివృద్ధితో పాటు సాధించిన ప్రగతిని వివరించి, విశాఖపట్నం జీవీఎంసీ సాధిస్తున్న స్వచ్ఛ సర్వేక్షన్‌లో ర్యాంకులు అన్ని నగరాలకు ఆదర్శంగా ఉంటున్నాయని, విశాఖ నగరం చాలా సుందరీకరణతో అందరినీ ఆకర్షించుకుంటుందని కొనియాడుతూ జ్ఞాపికను జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావుకు జైపూర్ నగర్ నిగమ్ మేయర్ అందించారు. అనంతరం నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి అధికారులు జైపూర్ మేయర్, అధికారులకు విశాఖ నగర అభివృద్ధి, చేపడుతున్న ప్రాజెక్టులు, పారిశుధ్య నిర్వహణ, రెవెన్యూ, ప్రజా పాలన తదితర అంశాలను వివరించి జివిఎంసి తరపున జ్ఞాపికను బహుకరించారు.

## వ్యక్తిగత సంరక్షణ మీషోతో పొందండి

విశాఖపట్నం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మీషో మాల్ ప్లేయర్లు డాబర్ రెకిట్‌లతో భాగస్వామ్యాలను ప్రకటించింది, వారి విశ్వసనీయ వ్యక్తిగత సంరక్షణ బ్రాండ్‌లను భారతదేశం అంతటా వినియోగదారులకు చేరుస్తుంది. ఈ అనుబంధంతో, గృహ పేర్లు ఇప్పుడు మీషో యొక్క విలువ వినియోగదారులకు, ముఖ్యంగా టైర్-2ం నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. ఈ సహకారం నాణ్యమైన ఉత్పత్తులను సరసమైనదిగా గృహాలకు అందుబాటులో ఉంచాలనే భాగస్వామ్య నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.

## మానవత్వం చాటుకున్న విశాఖపట్నంకి చెందిన దంపతులు

### దొరికిన లక్ష రూపాయలు నగదు బాధితులకు అందజేసిన దంపతులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



రింతాడ గ్రామానికి చెందిన పిండి కృష్ణ,రవణమ్మ దంపతులు నర్సీపట్నం పనిమీద వచ్చి తిరుగు ప్రయాణంలో ఈరోజు సాయంత్రం 6 గంటలకు వారి వద్ద ఉన్న లక్ష రూపాయల నగదును నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ నందు జారవిడుచు కున్నారు మరికొద్ది సేపటి తర్వాత తమ డబ్బులు పోయాయని గమనించి ఆర్టీసీ కాంప్లెక్స్ నందు బాధపడుతుంటే విశాఖపట్నం కి చెందిన బోయదాపు జగదీష్,భారతి దంపతులు నర్సీపట్నం చుట్టాలింటికి చుట్టపు చూపుగా వచ్చిన ఆ దంపతులు ఆ డబ్బులు తమకు దొరికాయంటూ తిరిగి అందజేశారు వంద రూపాయలు దొరికితేనే మాకు దొరకలేదంటూ మాట్లాడే ఈరోజుల్లో అంత సొమ్మును తిరిగి అందజేసి నందుకు అందరూ ఆ దంపతులను అభి నందించారు.

## ఏయూ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా క్రికెట్ పోటీలు

### నిర్వహణలో అనుబంధ కళాశాలలు భాగస్వాములు కావాలి -క్రీడా మైదానాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలి -ఏయూ వ్యాయామ విద్యావిభాగం స్పోర్ట్స్ బోర్డు సమావేశం నిర్వహణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త



ఆంధ్రవిశ్వవిద్యాలయం వార్షిక స్పోర్ట్స్ బోర్డు సమావేశంలో ఏయూ వరిపాలనా విభాగం ఎగ్జికూటివ్ సమావేశ మందిరంలో బుధవారం జరిగింది. ఈనమావేశానికి స్పోర్ట్స్ బోర్డు చైర్మన్, ఏయూ విసి ఆచార్య జి.పి రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గత ఏడాది పతకాలు సాధించిన ఏయూ క్రీడాకారుల ప్రతిభను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు నిర్వహించే విధంగా సింథటిక్ క్రీడా మైథానం, వుట్బాల్, హాకీ, అథ్లెటిక్స్ స్టేడియం నిర్మించే విధంగా ప్రతిపాధనలు తయారు చేసి ఇవ్వాలని ఏయూ డైరెక్టర్ ఆఫ్ పీజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్.విజయమోహన్ కు తెలిపారు. ఇతర యూనివర్సిటి క్రీడలకు వెళ్లే క్రీడాకారుల డి.ఎ పెంపు విషయంలో ఆలోచన చేస్తామన్నాడు. శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని యూనివర్సిటీలో అనుబంధ కళాశాలల విద్యాలకు క్రికెట్, కబడ్డీ, ఖోఖోక్రీడలు నిర్వహించనున్నామని తెలిపారు. అలాగే అనుబంధ కళాశాల ఎ.ఎం.ఎ.ఎల్ కళాశాలలో ఇంటర్ కాలిజియట్ క్రీడా పోటీలు నిర్వహించే అంశంపై చర్చించి ఆమోదం తెలిపారు. ప్రతి కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్లు ను నియామకం చేసే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. కళాశాలలకు క్రీడా మైదానాలు కూడా ఉండాలన్నారు. ఏయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య ఎన్. విజయమోహన్ గత ఏడాది ఏయూ క్రీడాకారులు సాధించిన పతకాలు గురించి వివరించారు. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటి వెయిట్ లిఫ్టింగ్లో ఎన్. పల్లవి గోల్డ్ మెడల్, బి.ఝాన్సీ బ్రాంజ్ మెడల్ సాదించారని, కిక్ బాక్సింగ్ లో బి. నితిన్ బ్రాంట్ మెడల్ ఆల్ ఇండియా యూనివర్సిటిలో సాదించారన్నారు. అలాగే బ్యాడ్మింటెన్ లో టెన్నిస్ పోటీల్లో కూడా క్రీడాకారులు ప్రతిభ సాదించారన్నారు. ఈ ఏడాది పురుషులు, మహిళలు విభాగంలో 94 క్రీడాంశాల్లో యూనివర్శిటీ పోటీలకు పంపుతున్నట్లు తెలిపారు.

## ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన చెక్కు అందజేత



మాధవధార, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

జీవీఎంసీ 50వ వార్డు మాధవధారలో నివాసం ఉంటున్న హనుమంతు సత్యం అనే వ్యక్తి ఇటీవల మరణించారు. అయితే అతను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన పథకం కింద 436 రూపాయలు చెల్లించి ఉన్నారు. ఈ విషయంపై అతని భార్య హనుమంతు కళ్యాణి ఇటీవల మాధవధారలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అర్థిక అక్షరాస్యత కేంద్రం గోపాలపట్నం వారికి తెలియపరిచారు. వెంటనే వారు అతని యొక్క బ్యాంక్ స్టేట్మెంట్ ద్వారా పిఎం పాలెం యూనియన్ బ్యాంకులో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజనలో చేరినట్లు గుర్తించి మంగళవారం ఆమెకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు మేనేజర్ ఎస్.శ్రీనివాస్ రావు చేతుల మీదుగారెండు లక్షల రూపాయల బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బీమాను తన భర్త చేయించడం వల్ల ఈరోజు బీమా అందుకోవడం జరిగిందని వారికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్.ఎస్.టీ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు,ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్, కౌన్సిలర్లు ఎ.వేదవతి, జి.కళ్యాణి,బి.వెంకటలక్ష్మి కు కృతజ్ఞతలు తెలిపారు.

## చరిత్రలో నరేంద్ర మోడీ ప్రభావంతమైన నాయకులలో ఒకరు..

### అఖిల గాంధ్ర తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ప్రధాని పుట్టినరోజు వేడుకలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ప్రపంచంలో ప్రతిభావంత మైన నాయకులలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ఒకరని అఖిల గాంధ్ర తెలికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాజీ డిప్యూటీ మేయర్ డాక్టర్ దాడి సత్యనారాయణ తెలిపారు. అఖిల గాంధ్ర తెలికుల సంక్షేమ సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా ఆధ్వర్యంలో నగరంలో జగదాంబ వద్ద ఉన్న కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీమేయర్ డాక్టర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ సాధారణ వ్యక్తిగా ప్రయాణం మొదలుపెట్టిన ఆయన దేశ అత్యున్నత పదవిని చేపట్టి ఎన్నో రికార్డులు సృష్టించారని అన్నారు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ (సెప్టెంబర్ 17)న తన 75వ జన్మదినాన్ని జరుపు కుంటున్నారని ఈ సంద ర్భంగా బీజేపీ పాలిత రాష్ట్రాలు ఆయన అభి మానులు వివిధ కార్యక్రమాలతో ఈ రోజును సెలబ్రేట్ చేసుకుంటున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఎన్నేటి తాతారావు, ప్రధాన కార్యదర్శి చిత్రడా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి రాట మహోత్సవం



గాజువాక,సెప్టెంబర్ 16 ప్రభాతవార్త

శరన్నవరాత్రి వేడుకలను గాజువాక 72వ వార్డు, పాత కర్నవానిపాలెం గ్రామంలో మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం స్థానిక రామాలయం ఎదురుగా ఉన్న సామాజిక భవనం వద్ద ఉత్సవ రాట మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనసేన నేత కరణం కనకారావు, వరలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఈ నెల 22 నుండి అక్టోబర్ 4వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. గ్రామ మహిళలంతా కమిటీగా ఏర్పడి తొలిసారిగా ఇక్కడ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 11 రోజులూ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు, కుంకుమ పూజలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రతినిధులు సిరసపల్లి అప్పారావు, కరణంరెడ్డి నరసింగరావు, జ్యోతి దంపతులు, వరలక్ష్మి, శంకరమ్మ, బాబూరావు, కరణం సురేష్, శ్రీనివాస్, కరణంరెడ్డి సురేష్, ప్రభుదేవ్ తదితరులు పాల్గొన్నారు.


## విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విశ్వకర్మ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా వివిధ బీసీ సంఘాల నాయకులు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గొని వేడుకకు వైభవం చేకూర్చారు. జిల్లా రెవెన్యూ అధికారి భవానీ శంకర్, విశ్వకర్మ జిల్లా అధ్యక్షులు శివకోటి శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షులు పి. శివప్రసాద్, మహిళా విభాగం అధ్యక్షులు సీతామహాలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంకర్రావు తదితరులు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, విశ్వకర్మ మహర్షి భారతీయ సాంకేతిక విద్యకు, వాస్తుశాస్త్రానికి, శిల్పకళకు మార్గదర్శకుడని కొనియాడారు. ఆయన ఆవిష్కరించిన నిర్మాణ సూత్రాలు, వాస్తు విధానాలు నేటికీ ఆధునిక ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ రంగాలలో ప్రేరణగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

### విశ్వకర్మ మహర్షి జీవిత విశేషాలు

విశ్వకర్మ మహర్షి హిందూ పురాణాలలో దివ్య శిల్పి, దేవాలయ నిర్మాణకర్తగా ప్రసిద్ధి చెందారు. దేవతల మహాలయాలు, ఇంద్రప్రస్థ నగరం, ద్వారకా, పుష్పక విమానం వంటి అద్భుత నిర్మాణాలను సృష్టించిన మహానుభావుడిగా ఆయన ఖ్యాతి పొందారు. బ్రహ్మచే సృష్టించబడిన ఈ విశ్వశిల్పి సకల శిల్ప కళల ఆది గురువుగా పూజించబడుతారు. వేదకాలం నుంచే ఆయన నిర్మాణ శాస్త్రం, లోహ శిల్పం, ఆభరణాల తయారీ, యంత్రాంగ రూపకల్పన వంటి అనేక రంగాలకు పునాది వేశారని వక్తలు వివరించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల ప్రతినిధులు విశ్వకర్మ మహర్షి వారసత్వాన్ని కాపాడుకుంటూ యువతకు సాంకేతిక విద్య, నైపుణ్య అభివృద్ధి అవసరాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.



### తుంగలం గ్రామ అభివృద్ధి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో

## ఘనంగా దుర్గాదేవి రాట మహోత్సవం



గాజువాక,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త

జీవీఎంసీ 69వ వార్డ్ తుంగలం గ్రామంలో శ్రీ దుర్గాదేవి ఆలయం వద్ద దుర్గాదేవి శరన్న నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా బుధవారం పందిరాట మహోత్సవం తుంగలం గ్రామ అభివృద్ధి యువజన సేవా సంఘం అధ్యక్షులు కొల్లి అప్పరెడ్డి దంపతులిచే ప్రత్యేక పూజలు నిర్వహించి, పందిలాట వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సంఘ ప్రతినిధులు కాపు తుంగలం గ్రామ అభివృద్ధి సంఘం పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైభవంగా రామాలయంలో పునర్వసు హోమం

సింహాచలం, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త



శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి సింహగిరి పైన గంగధార సమీపంలోని ఉప ఆలయంలో శ్రీ రామాల యంలో, శ్రీరాముని జన్మ నక్షత్ర మైన పునర్వసు నక్షత్రాన్ని పురస్కరిం చుకొని, బుధవారం పునర్వసు హోమం అత్యంత శోభాయ మానంగా నిర్వహిం చారు. హోమం సందర్భంగా శ్రీరామ షడక్షరి పారాయణం, సంక్షిప్త రామాయణ పారా యణం ఘనంగా నిర్వహిం చారు. ఈ ఉత్సవ కార్యక్రమం లో ఆలయ ఉద్యోగులు, భక్తులు, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొని శ్రీరాముని దివ్య గుణగణా లను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు విశేష ఆధ్యాత్మిక అనుభూతి పొందారు.

## దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు రాట పూజ కార్యక్రమం

### పాల్గొన్న జనసేన సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్

విశాఖపట్నం, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజకవర్గం 29వ వార్డ్ ఊటగెడ్డ యూత్, గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు ఊటగెడ్డ ప్రాంతంలో యూత్ ఆధ్వర్యం లో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా రాటపూజ కార్యక్రమాని కి ముఖ్యఅతిథిగా జనసేన సీనియర్ నాయకులు మన్యాలు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి ఆటంకం కలగకుండా జరగాలని అమ్మవారి కరుణా కటాక్షములు ఈ ప్రాంత ప్రజలపై మరియు జనులందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ పెద్దలు కోన బాబురావు, సీర ఎర్రజీ, అక్కిరెడ్డి రామకృష్ణ, మొలబాని శ్రీను, బొట్ట రాము, అక్కిరెడ్డి పైడిరాజు, కొల్లి గోపి, కొండ్రు సతీష్, ఈశ్వర్, రామకృష్ణ పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర విజన్ 2047 నూతన కార్యాలయ భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు

మాధవధార, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజక వర్గం 51వ మాధవదార ఉడా లేఔట్ స్వర్ణాంధ్ర విజన్ 2047 నూతన కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ, జోనల్ కమిషనర్ రాముతో కలిసి బుధవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్ర పి4 కార్యక్రమం ప్రజలందరికీ మేలు కలిగించే విధంగా అమలవుతుందన్నారు. పేదవారికి సహాయం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బంగారు కుటుంబాలను దత్తతు తీసుకువాడానికి ముందుకు రావాలన్నారు. జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, స్వర్ణాంధ్ర పీపుల్ అసోసియేషన్ స్టాఫ్, బీజేపీ-జనసేన-టిడిపి వార్డ్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు సనపల వరప్రసాద్, రామక్రిష్ణ సనపల సనపల కీర్తి, లోహిత్ రావు, పద్మజ, రామక్రిష్ణ బంగార్రాజు, జాన్, తాతినేని శ్రీనివాస్ రావు, కెవి రమణ పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్‌కు జనసేన నేతలు అభినందనలు



గాజువాక,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త

ఏపీఐఐసీ డైరెక్టర్‌గా నూతనంగా ఎన్నికైన గాజువాక టిడిపి సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్‌ను నియోజకవర్గం జనసేన నాయకులు అభినందనలు తెలిపారు. బుధవారం గాజువాక తెదేపా కార్యాలయంలో ఆయనను కలిసి శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షిస్తూ అభినందనలు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గంధం వెంకటరావు, గడసాల అప్పారావు పాల్గొన్నారు.

## మహిళా కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి రాట మహోత్సవం



గాజువాక,సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

శరన్నవరాత్రి వేడుకలను గాజువాక 72 వ వార్డు,పాత కర్నవానిపాలెం గ్రామంలో మహిళా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం స్థానిక రామాలయం ఎదురుగా ఉన్న సామాజిక భవనం వద్ద ఉత్సవ రాట మహోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనసేన నేత కరణం కనకారావు,వరలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. ఈ నెల 22 నుండి అక్టోబర్ 4వ తేదీ వరకు ఉత్సవాలు జరుగు తాయని తెలిపారు. గ్రామ మహిళలంతా కమిటీగా ఏర్పడి తొలిసారిగా ఇక్కడ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.11 రోజులూ ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు, కుంకుమ పూజలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. గ్రామ ప్రతినిధులు సిరసపల్లి అప్పారావు, కరణంరెడ్డి నరసింగరావు, జ్యోతి దంపతులు, వరలక్ష్మి, శంకరమ్మ, బాబూరావు, కరణం సురేష్, శ్రీనివాస్, కరణంరెడ్డి సురేష్, ప్రభుదేవ్ పాల్గొన్నారు.

## పంచరాత్రి మహాయజ్ఞ మహోత్సవాలలో పాల్గొన్న సౌత్ ఎమ్మెల్యే శ్రీనివాస్



విశాఖపట్నం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

కురుపాం మార్కెట్ వద్ద 35వ వార్డు కురుపాం మార్కెట్ వద్ద శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ పంచరాత్రి యహాయజ్ఞ మహోత్సవాలలో సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈకార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచపు తొలి వాస్తు శిల్పిగా సృష్టికర్తగా పేరుగాంచిన విరాట్ పూజించడం ద్వారా ప్రజలు విశ్వకర్మ జయంతి జరుపుకుంటారని తెలిపారు. బిజెపి నాయకులు నిర్వాహకులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ జనసేన పార్టీ మహిళా నేత కొల్లి సింహాచలం భర్త ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో ఏర్పాటు చేసిన సెరిమనీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ పాల్గొని వెంకటరమణ చిత్రపటానికి నివాళులర్పించారు.

## గందవరం, అనంతవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



పద్మనాభం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త

మండలంలో గందవరం, అనంతవరం గ్రామాలలో బుధ వారం మండల వ్యవసాయ అధికా రులు రైతులతో పొలం పిలుస్తోంది కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికా రి చలం వరిపంట పొలాలలో పర్యటించి పంటకు ఆకుముడత, పొడ తెగుళ్ళు సోకినట్లు గుర్తించారని చెప్పారు. అయితే ఆకుముడత తెగుళులకి క్లోరిఫైరిఫాస్, పొడ తెగుళుకి హెక్సా కోనజల్ పురుగు మందులను పిచికారి చేయాలని ఆయన రైతులకు సూచించారు. రైతులు పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో సేవా పక్షోత్సవాలు



గాజువాక,సెప్టెంబర్ 16,ప్రభాతవార్త

దేశ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నియోజకవర్గ బీజేపీ,కేఎన్నార్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు నిర్వహణలో సేవా పక్షోత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. బుధవారం పాత గాజువాక కూడలిలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని నగర డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రాజు కూటమి టిడిపి ఇంచార్జి ప్రసాదుల శ్రీనివాస్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం ప్రధాని మోదీ సేవలు, పనితీరును ప్రసంసిస్తు న్నాయని తెలిపారు. కూటమి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోంది అని అన్నారు. మోదీ ఆశయాలకు అనుగుణంగా గాజువాకలో కేఎన్నార్ సామాజిక సేవలో ముందుంటున్నారని పేర్కొన్నారు. మెడికవర్,ఎం కె డెంటల్ కేర్, స్ఫూర్తి హెల్త్ ఎడ్యుకేషన్ సొసైటీ సిబ్బంది డాక్టర్ తులసీ, డాక్టర్ మోనిక డాక్టర్ రవికుమార్ రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసేన నేతలు గంధం వెంకటరావు,గడసాల అప్పారావు,భాజపా నేతలు కృష్ణంరాజు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ



పద్మనాభం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న గోస్తనీ పాఠశాలలో బుధవారం ప్రధాని మోదీ జన్మదినం సందర్భం గా బిజెపి వైద్య విభాగం, గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురు దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు, ఉపకరణాలను దివ్యాంగుల సంక్షేమ శాఖ ఎడిఎ కె.కవిత, బిజెపి నాయకులు అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వయో వందన పథకంను వినియోగించు కోవాలన్నారు. తొంబై శాతం దివ్యాంగులగా గుర్తించిన వారికి, మంచాన్న పట్టిన వారికి ప్రభుత్వాలు అందజేస్తున్న పించను పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షురాలు తమటపు నాగమణి, ఇనచార్జి రూపాకుల రవికుమార్, నాయకులు మహేష, సోమేశ్వరరావు, వెంకటరావు,మరగడ గౌరిరెడ్డి పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యంగా ఉంటేనే శక్తివంతమైన సమాజం ఏర్పాటు

పద్మనాభం, సెప్టెంబరు 17, ప్రభాతవార్త

నారీశక్తిగా పిలువబడే మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే శక్తివంతమైన సమాజం ఏర్పడుతుందని ఎంపీపీ కె.రాంబాబు అన్నారు. రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి లీలాప్రసాదు బుధ వారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన సశక్తి నారీ కుటుంబ అభియాన్ కార్యక్రమంను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళల కోసం వచ్చేనెల రెండు వరకు గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారిణి జానవేణి మాట్లాడుతూ ప్రతి మహిళ పోషక విలువలగల ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. బరువు తక్కువగా ఉన్న అనంతవరం,గెద్దపేట అంగనవాడీ కేంద్రాల నుండి కె.ప్రీతి, కె.వేదాన్సిలను దత్తత తీసుకున్న ఆమె ప్రకటించారు. అనంతరం తొంబై మంది ఫైలేరియా రోగులకు రాంబాబు టబ్బులను అందజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగరాజు, కోనరమణ, రమేష్, మహిళలు పాల్గొన్నారు



Main tab page 1 1_Main tab page 1 1.qxd 9/17/2025 11:12 PM Page 1






# కార్వాన్ పార్క్‌లకు ఐదు స్థలాలు ఖరారు



- హోమ్ స్టే పోస్టర్ ఆవిష్కరణ: జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్‌కుమార్

**పాడేరు,సెప్టెంబర్17, ప్రభాతవార్త**

ఏజెన్సీలో కార్వాన్ పార్క్‌లు ఏర్పాటుకు ఐదు స్థలాలు గుర్తించామని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. పాడేరు డివిజన్ లో మూడు, రంపచోడవరం డివిజన్ లో రెండు స్థలాలు గుర్తించడం జరిగిందన్నారు. బుధవారం ఐదు మండలాల తాహశీల్దారులు, ఎంపిడిఓలు, పర్యాటక శాఖ ప్రాజెక్ట్ అధికారులు, పంచాతి రాజ్ అధికారులతో పర్యాటక అభివృద్ధిలో భాగంగా గిరిజన ప్రాంతాలలో కార్వాన్ టూరిజం ఏర్పాట్లపై కలెక్టరేట్ సమావేశ మందిరం లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో కార్వాన్ టూరిజం ఏర్పాట్లుపై కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎపిటిడిసి ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. గుర్తించిన స్థలాల్లో సమస్యలు ఏమైనా ఉంటే త్వరితగతి పరిష్కారం చేయాలనీ ఆయా మండలాల తాహశీల్దారులను ఆదేశించారు. ప్రైవేటు స్థలాలు గుర్తించిన వాటికి బదులుగా ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని సూచించారు. సెప్టెంబర్ 27 వరల్డ్ టూరిజం డే నాడు పి యం నరేంద్ర మోదీ హోమ్ స్టే పోస్టర్ ఆవిష్కరణ చేస్తారని పేర్కొన్నారు. జిల్లా మొత్తం 147 హోమ్ స్టే ఆమోదం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ట్రైబల్ టూరిజం కౌన్సిల్ ఏర్పాటు, గిరిజన అభివృద్ధి ఫండ్ సమకూర్చడంపై అధికారులకు పలు సూచనలు చేసారు. హోమ్ స్టే నిర్వహాకులకు ఆతిథ్యం పై శిక్షణ అందిస్తామన్నారు. ప్రతి మండలం నుంచి కమ్యూనికేషన్ నైపుణ్యం కలిగిన వెల్ఫేర్ అసిస్టెంట్‌ని గుర్తించి వారికి శిక్షణ అందించాలన్నారు. హోం స్టేలకు మరియు కార్వాన్ టూరిజం కు జిల్లా సామర్థ్య పెంపుదల బృందం ఏర్పాటు చేయాలనీ సూచించారు. ఈ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, రంపచోడవరం చింతూరు శుభం నక్వాల్, సీనియర్ ప్రాజెక్ట్ కన్సల్టెంట్ నిషిత గొఎల్, ఆర్కిటెక్ట్ కన్సల్టెంట్ ఎన్ కలేస్వర్, డిపిఓ కె.పి చంద్ర శేఖర్, డియల్పిఓ పి.ఎస్ కుమార్, 5 మండలాల ఎంపిడి ఓలు, తాహశీల్దారులు తదితరులు ఉన్నారు.

## మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి



**హుకుంపేట, సెప్టెంబర్ 17,(ప్రభాతవార్త)**

స్వస్థ్ నారిశక్తి పరివార్ అభియాన్ (మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు )తో మహిళా లు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి టి .విశ్వేశ్వర నాయుడు కోరారు. మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారిశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా లు ఆరోగ్యం కోసం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంలో మహిళలు ఆరోగ్య వంతులుగా చేయాలని ఉద్దేశంతో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఈ కార్యక్రమంలో మహిళలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం సెప్టెంబరు 17వతేదీనుండిఅక్టోబర్ రెండో తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున ప్రజలందరూ క్షయ పట్ల అప్రమత్తతతో వ్యవహరించి క్షయ రహిత సమాజాన్ని నిర్మించేందుకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి బి కమలాకర్ బట్టు, పీహెచ్ వైద్యాధికారి సిహెచ్ వి శ్రీలక్ష్మి , జిల్లావైద్యశాఖ కార్యాలయ వైద్యాధికారి అఖిల్ వెంకటేశ్వర్లు, ఎం, ఓ ,డి ,టి, సి సూర్యనారాయణమ్మ యు విన్ జిల్లా కోఆర్డినేటర్ ప్రసన్న దత్, ఆరోగ్య విస్తరణ అధికారి గుల్లెలి,సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లో పోషణ పక్వాడ కార్యక్రమం



**గుడెం కొత్త వీధి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

గూడెం కొత్తవీధి మండలం, వంచుల పంచాయతీ, వీరవరం అంగన్వాడి సెంటర్ నందు పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అంగన్వాడి సెంటర్లలో అందించే పోషక ఆహారాలను మరియు వాటి విలువలను వివరించారు. ముఖ్యంగా బాలింతలు, ప్రీస్కూల్ పిల్లలు, గర్భిణీ స్త్రీలు ప్రభుత్వం అందించే పాలు, గుడ్లు, బాలామృతం వంటి పోషకవిలువలు కలిగిన ఆహారం ప్రతి రోజు తీసుకోవాలని అన్నారు.ముఖ్యంగా బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీ లు ప్రోత్సహించరాదని, వాటివల్ల కలిగే అనర్థాలను వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనపల కాసులమ్మ, అంగన్వాడి సూపర్వైజర్ ఎస్.వి.మాలతీదేవి, మహిళా పోలీస్ హేమ సౌజన్య, ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు వండలం చంటిబాబు, బాలింతలు పాల్గొన్నారు.

## గోమంగి మండలం ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కి వినతి



**పాడేరు,సెప్టెంబర్17, ప్రభాతవార్త**

గోమంగి మండలం ఏర్పాటు ఏర్పాటుచేసి మారుమూల ప్రాంతం అభివృద్ధి చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాంగి పాండురంగ స్వామి ఆధ్వర్యంలో కలెక్టర్ దినేష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాంగి పాండురంగ స్వామి, సాధన సమితి అధ్యక్షులు సల్లంగి ఉమామహేశ్వరరావు, పెదబయలు జెడ్పీటీసీ కూడా బొంజు బాబు మాట్లాడుతూ గోమంగిని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని, దశాబ్దాల కాలంగా ఉద్యమాలు నడిచిందని, గోమంగి మండలం ఏర్పడితే 17 పంచాయతీల విద్య,వైద్యం, రోడ్డు విద్యుత్, మారుమూల గ్రామ ఆదివాసులకు వారి వారి సమస్యలు పరిష్కరించటంలో సులభం అవుతుందని, మండల కేంద్రానికి వెళ్లాలంటే, సుమారు 50 నుంచి 70 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసిన పరిస్థితి వస్తుందని, మండల కేంద్రానికి వెళ్లిన కూడా అధికారులతో పనులు జరగకపోతే మళ్లీ ఒక రోజు ఉండిపో వలసిన పరిస్థితి వస్తుందని, అదే గోమంగిని మండలం గా ఏర్పాటు, చేస్తే చుట్టుపక్కల పంచాయతీ ప్రజలకు, 5 నుండి 10 కిలోమీటర్లు దగ్గరవుతుందని ఏ పనులు చేసుకోవాలన్నా సులభంగా ఉంటుందని, అందుకే మండలం ఏర్పాటుచేసి మారుమూల ప్రాంతాల అభివృద్ధి, కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెదబయలు కొమ్మా అనంత పద్మనాభం, ప్రధాన కార్యదర్శి కొమ్మ పృథ్వీరాజ్, కూడ రాధాకృష్ణ, జంపరంగి తిరుపతిరావు, పోయిబా సతీష్, గంపరాయి రవి వర్మ, జే నాగేష్ కుమార్, టీ నీలకంఠం, కే శంకర్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషన్ మహా కార్యక్రమం



**ఎటపాక: సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కే.యన్.పురం అంగన్వాడీ కేంద్రం లో బుధవారం పోషన్ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పోషన్ మహా అనేది పోషకాహార లోపాలను తగ్గించడం, పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు కౌమారదశలో ఉన్న బాలికల పోషకాహారాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్న కార్యక్రమే పోషన్ మహా కార్యక్రమం అని అన్నారు.సమగ్ర పోషకాహార మద్దతును అందిస్తుంది. పోషణ్ అభియాన్ పోషణ్ మాహ అనేది భారతదేశంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ మాసంలో జరిగే ఒక కార్యక్రమం అన్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు బాలింతలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కిండ్ర గ్రామంలో వైద్య శిబిరం.. 300 మందికి వైద్యసేవలు



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**

కిండ్ర గ్రామ గంగాలమ్మ గుడి వద్ద బుధవారం గోకవరం ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారిచే మెగా వై ద్య శిభిరాన్ని నిర్వహించారు. గత మూడు నెలలుగా లబ్బర్తి, లాగరాయి, కిండ్ర గ్రామాల్లో ప్రజలు జ్వరాలు, కాళ్ళ వాపులతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఆదిత్య హాస్పటల్ డా. జార్జ్ ముల్లర్, డా. శివ మోహన్ లు 300 మందికి వైద్య పరీక్షలను చేసారు. ఎంపిపి గోము వెంకటలక్ష్మి రోగులకు మందులను పంపిణీ చేశారు. హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ డి.సంతోష్ బాబు ఆధ్వర్యంలో అవసరమైన మందులు, టానిక్ లు, ఈసీజీలు నిర్వహించారు. ఒకరిద్దరిని వారి యొక్క వైద్యం కోసం పేషెంట్లు ఇష్ట ప్రకారం గోకవరం హాస్పిటల్ వస్తే అక్కడ కూడా వైద్యసేవలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచులు బూసరి సత్యనారాయణ, మిరియాల గణలక్ష్మీ, పీసా కమిటీ గంపా నాగరాజు, స్థానికులు పాల్గొన్నారు.

## స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం



**పాడేరు,సెప్టెంబర్17, ప్రభాతవార్త**

స్వస్థ నారి స శక్తి పరివార్ అభియాన్ సుభారంభం కార్యక్రమం ఈరోజు మేజర్ పంచాయతీ సచివాలయం 1 గుడివాడ అంగన్వాడి సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోటగుల్లి సుబ్బారావు ప్రారంభించారు. ఈసందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ భారతదేశం అంతా నరేంద్ర మోడీ ప్రారంభిస్తూ అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల్ని ఉద్దేశిస్తూ ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉంటే ఆ ఇల్లు బాగుంటుంది ఆ గ్రామం బాగుంటుంది దేశం అంతా ఒక వెలుగు ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షులు శాంతకుమారి, పాంగి రాజారావు, కృష్ణారావు, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది ఆశా వర్కర్లు మరియు గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 19న పాడేరు పట్టణంలో విద్యుత్ సరఫరా అంతరాయం

**పాడేరు,సెప్టెంబర్17, ప్రభాతవార్త**

ఈ నెల 19 వ తేదీ (శుక్రవారం) ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు పాడేరు డివిజన్ కేంద్రం పాడేరు హెడ్ క్వార్టర్ పరిధిలో పాడుబడిన పాతవృక్షాలు తొలగించుట కొరకు ఆటంకంగా నిలిచిన విద్యుత్ తీగలను సవరించుటకు గాను మోదమాంబ కాలనీ, పాత బస్టాండ్ ఏరియా, యూనియన్ బ్యాంకు ఏరియా అండ్ ఫారెస్ట్ క్వార్టర్స్ ఏరియా లలో విద్యుత్ సరఫరా కు అంతరాయం ఉంటుందని పాడేరు ఏఇ పి.వేణుగోపాల్ పేర్కొన్నారు.

## గణేష్ నిమజ్జోత్సవంలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం

**పాడేర్, సెప్టెంబర్17, ప్రభాతవార్త**



పాడేరు మండలం చింతల వీధి పంచాయతీ చింతలి వీధిలో గణేష్ నిమజ్జోత్సవంలో ప్రాణాలు కోల్పోయిన వారికి రాష్ట్ర గణేష్ ఉత్సవ కమిటీ ఆంధ్రప్రదేశ్ వారి తరఫున ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ చేతులు మీదుగా కొర్ర సీతారం, గుంట కొండబాబు, వంతల దాలిమ్మ లకు ఒక్కొక్కరికి రూ 50 వేల రూపాయలు చొప్పున ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శ్రీపూజ అందజేశారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ ఈ సంఘటన ప్రభుత్వం దృష్టి కి తీసుకుని వెళతామన్నారు ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందించే విధంగా ప్రయత్నం చేస్తామని పీ ఓ శ్రీపూజ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో విశాఖపట్నం జిల్లా ఉత్సవ్ కమిటీ అధ్యక్షుడు నరేంద్రనాథ్ చౌదరి, అల్లూరి జిల్లా కార్యదర్శకులు రామయ్య, అల్లూరి జిల్లా సహాయ కార్యదర్శకులు అప్పారావు, అల్లూరి జిల్లా సంపర్క ప్రముఖులు బాబురావు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు : జేసిఅభిషేక్ గౌడ

**పాడేరు,సెప్టెంబర్17, ప్రభాతవార్త**



ప్రపంచంలో తొలి వాస్తు శిల్పి, సృష్టికర్త విశ్వకర్మ అని జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విశ్వకర్మ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్ పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విశ్వకర్మ పూజ ప్రాముఖ్యతను వివరించారు. విశ్వ కర్మ జయంతి, విశ్వకర్మ పూజను తయారీ దారులు, ఇంజనీర్లు, జరుపుకుంటారన్నారనీ మరియు కార్మికులు, పరిశ్రమలలో పనిముట్లకు విశ్వకర్మ జయంతి రోజున ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారునీ బి సి జిల్లా వెల్ఫేర్ అధికారి వివరించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.పద్మాలత, బి సి వెల్ఫేర్ అధికారి ఆర్. కృష్ణారావు, . విశ్వసంఘం ప్రెసిడెంట్ కొమ్ముజి వెంకటరమణ, అరకు పార్లమెంట్ బి.సి. సెల్ ఉపాధ్యక్షులు ఎల్ నాగభూషణం, వేమూరి సత్తిబాబు, కె లతాకుమారి, కేజియా రాణి వివిధ శాఖల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## ప్రధాన మంత్రి బీమా చెక్కును బాధితులకు అందజేసిన కలెక్టర్


**పాడేరు,సెప్టెంబర్17, ప్రభాతవార్త**



సహజ మరణానికి ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన చెక్కును అంద జేసిన జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్. హుకుంపేట మండలం అమరు గ్రామానికి చెందిన పాంగి రాధ, హుకుంపేట మండలం ఓల్డ్ బెడ్డ గ్రామానికి పాంగి సొన్న మరియు హుకుంపేట మండలం సిద్ధిపుట్టు గ్రామానికి చెందిన జేజి గంగరాజు సహజ మరణం పొందిన వారి నామీని కుటుంబ సభ్యులకు బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పియమ్ జెజెవై కేంద్ర ప్రభుత్వం భీమా ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం జనని సురక్షా క్యాంపైన్ జూలై 1 నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు జిల్లా వారీగా 430 గ్రామ పంచాయతీల్లో అవగాహనా సదస్సులు నిర్వహించడం జరుగుతుందని ఎల్ డి యమ్ మూతు నాయుడు అన్నారు. చనిపోయి వారి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మరణించిన వెంటనే యూనియన్ బ్యాంకు వారు సత్వరం స్పందించారని, జిల్లా కలెక్టర్, ఎల్డియమ్, యూనియన్ బ్యాంకు వారి సహ కారంతో భీమా చెక్ అందిందన్నారు. చెక్కు పంపిణిలో హుకుంపేట యూనియన్ బ్యాంకు మేనేజర్ డి నాగేశ్వరరావు ఉన్నారు.

## ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం

**పాడేరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం డివిజనల్ పరిపాలన అధికారి కొమ్ము అప్పలస్వామి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచపు తొలి వాస్తుశిల్పిగా, సృష్టికర్తగా పేరుగాంచిన విశ్వకర్మ ద్వారకానగరి వంటి నగరాలు నిర్మించినట్లుగా పురాణాలు తెలియజేస్తున్నాయని, అటువంటి మహనీయుని స్మరించుకొని పూజించుకోవడం మన అదృష్టమని అయన తెలిపారు.

## సీలేరులో స్వస్థ నారి శశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమం

**చింతపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, గూడెం కొత్త వీధి మండలం సీలేరు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి శశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ ఎస్ కె ఖాదర్ మస్తాన్వలి సీలేరు ప్రభుత్వ హోమియో వైద్యాధికారిణి డాక్టర్ బి సృజనారాయ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన మహిళలు ఉంటే బలమైన కుటుంబం ఉంటుందని అసంక్రమిత వ్యాధులను ముందుగా తెలుసుకొని 153 మంది మహిళలకు ప్రత్యేకించి ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. స్త్రీలకు రక్తపోటు మధుమేహం నోటికి ఆన్సర్ రొమ్ము క్యాన్సర్ గర్భాశయ క్యాన్సర్ క్షయ వ్యాధి నిర్ధారణ వంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని అలాగే పోషణ అభియాన్ గూర్చి సరైన ఆహారం తీసుకోవడం కోసం సూచనలు చేయడం జరిగిందన్నారు. 10 సంవత్సరములు నుండి 19 సంవత్సరాల అమ్మాయిలు ఆరోగ్య పరీక్షలు గర్భిణీ స్త్రీలకు తల్లి మరియు బిడ్డ సేవలు వయోవృద్ధులకు ఆరోగ్య పరీక్షలు మానసిక వైద్య సేవలు మరియు ఆయుష్ సేవలు వంటివి ఈ కార్యక్రమంలో అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 153 మంది మహిళలు సేవలను సద్వినియోగం చేర్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పిల్లా సాంబమూర్తి, సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ ఎన్ . త్రినాథ్ ,సీలేరు సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ సెక్రటరీ లింగేటి లోవ కుమారి, మహిళా పోలీస్ ఎస్ రేవతి తదితర అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కీల్లో సాయిరాం

**పాడేరు,సెప్టెంబర్17, ప్రభాతవార్త**



రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కీల్లో సాయిరాం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారినీ బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు సాయిరాం ను అమ్మవారి ఆలయంలో పాడేరు, రంపచోడవరం తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు కోడా వెంకట సురేష్ కుమార్, పి.చందు మర్యాద పూర్వకంగా కలిసారు. అమ్మవారి సన్నిధిలో తనకు దుశ్శాలువ కప్పి, భద్రాచలం సీతా రాములు జ్ఞాపికను అందజేసి ఘనంగా సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శులుగా కలిసి పనిచేసిన మా ఒకరిలో ఎస్టీ కమిషన్ సభ్యులుగా పదవి వరించినందుకు ఆనందంగా ఉందన్నారు.

## స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం



**ఎటపాక: సెప్టెంబర్ 17 ప్రభాత వార్త**

ఆరోగ్యకరమైన మహిళలు, బలమైన కుటుంబాల కోసం చేపట్టిన కార్యక్రమం స్వస్ట్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ లో కార్యక్రమం లో భాగంగా గౌరీదేవిపేట గ్రామంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు చిన రాము మాట్లాడుతూ గ్రామంలోని మహిళలందరూ ఆరోగ్యంగా ఉండాలని మీకు ఎటువంటి వ్యాధులు రాకుండా మిమ్మల్ని మీరు కాపాడుకుంటూ మీ కుటుంబాన్ని కూడా కాపాడుకోవాలని అన్నారు. ఏదైనా సమస్య వస్తే వెంటనే మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళాలి అని సూచించారు. దానిని పరిష్కరించాలని డిప్యూటీ డి ఎం అండ్ హెచ్‌ఓ ని కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఉలవల శివ కనకరాజు, రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ పి రమేష్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పుల్లయ్య డాక్టర్ దేవినాగ్, డాక్టర్ శ్రీదేవి, ఉప సర్పంచ్ మడకం నరసింహారావు, గ్రామపంచాయతీ సెక్రటరీ ఆర్. శ్రీలక్ష్మి, గ్రామ పెద్దలు బొమ్మగాని శ్రీను, మల్లెల లక్ష్మణరావు సచివాలయ సిబ్బంది,ఆరోగ్య కేంద్రం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## సహకార పరపతి సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

- ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వపాలనలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అభివృద్ధికి నూతన పాలవర్గం కృషి చేయాలని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. బుధవారం రాజవొమ్మంగి జయలక్ష్మి థియేటర్ లో సొసైటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఇండస్ట్రీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన కాళ్ళకూరి సుందరం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే శిరీషాదేవిని గజమాలతో పార్టీ శ్రేణులంతా సన్మానించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం స్వార్థం లే కుండా కష్టపడి పని చేసినవారికి గుర్తింపు ఉంటుందని అన్నారు. రైతులకు రుణాలు ఇవ్వడంతో బాటు వసూలు కూడా చేసి గత ప్రభుత్వానికి నేటి పాలను తేడా కన్పించాలన్నారు. సొసైటీల ద్వారా ఎరువులు, విత్తనాలు, పంట కొనుగోలు కూడా చేపట్టేలా చర్యలు తీసుకుంటే రైతులకు ఉపయోగంగా ఉంటుందన్నారు. నూతనంగా ఎన్నికైన సొసైటీ అధ్యక్షులు ముప్పన డింబకేశవ్, డైరెక్టర్ లు విశంశెట్టి చిట్టమ్మ, మద్దెసు గంగరాజు లను ఎమ్మెల్యే ప్రత్యేకంగా శాలువాలతో సన్మానించారు. సొసైటీ అధ్యక్షులుగా నిర్వహించే బాధ్యతలను మాజీ సొసైటీ అధ్యక్షులు డి. శివరామచంద్రరాజు, జి. తాతారావు సభలో వివరించారు. శివరామచంద్రరాజు దంపతులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ఏ.యం. సి డైరెక్టర్ లోతా లక్ష్మణరావు, రాష్ట్ర ఇండస్ట్రీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, సీనియర్ నాయకులు దంతులూరి శివరామచంద్రరాజు, ముప్పన సావిత్ర, సర్పంచ్ జి. రమణి, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, తీగల ప్రభ, సుభానీ, ఏ. యం. సి డైరెక్టర్లు జి. మాణిక్యం, కేసిరెడ్డి శివ, నాయకులు కరక వెంకటరమణ, బీజేపీ మండల అధ్యక్షులు తాము సూరిబాబు, మాజీ ఎంపీపీ రెడ్డి రమణ, చెక్కా లోవరాజు, పెంటపాటి అనంత మోహన్, చిన్నరావు, కాళ్లకూరి సుందరం, బారంగి అనుదీప్, ముప్పన మోహన్, జనసేన పార్టీ ప్రతినిధి కొచ్చా లోకేష్ కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



## మూడు గ్రామాల్లో జిల్లా మలేరియా అధికారిణి తనిఖీలు



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 17, ప్రభాత వార్త**

లాగరాయి పి. హెచ్. సి పరిధిలో గల కిండ్ర, లాగరాయి, లబ్బర్తి గ్రామాలను జిల్లా మలేరియా అధికారి తులసి తనిఖీలను చేయడం జరిగింది. గ్రామాలలో ఉన్న మలేరియా, చికెన్ గున్యా కేసులు పరిశీలించారు. ఇంటింటికి వెళ్లి దోమతెరలు ఉపయోగించు పద్ధతులను ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది. వర్షాలు పడుతున్న కారణంగా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని అన్నారు. ఈకార్యక్రమంలో డా. శరత్ చంద్ర, ఏ.ఎం.ఓ శ్రీనివాసరాజు, ఎ.ఏం.ఓ భాస్కరరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, ఎంటీఎస్ సోమరాజురెడ్డి, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం, ఆశలు పాల్గొన్నారు.

## చెరుకుంపాలెంలో స్వస్త నారీ.. స్వశక్ పరివార్ కార్యక్రమం



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**

చెరుకుంపాలెం గ్రామంలో బుధవారం స్వస్త నారీ స్వశక్ పరివార్ కార్యక్రమం జడ్డంగి పి. హెచ్. సి డా. నాగార్జున ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా యం. ఎల్. హెచ్. పి. లు రమ్య, సరస్వతిలు మహిళలకు వచ్చే నోటి, రొమ్ము, గర్భాశయ కేన్సర్ లపై అవగాహన కల్పించారు. చిన్నారులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని డా. నాగార్జున అన్నారు. సుగర్, బి. పి. పరీక్షలను ఎప్పటికప్పుడు చేయించుకోవాలని అన్నారు. ప్రతీ నెలా తొమ్మిదో తేదీన ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహించే వైద్య పరీక్షలను గర్భిణీలు తప్పకుండా చేయించుకోవాలని డా. నాగార్జున అన్నారు. ఈకార్యక్రమంలో డా. నాగార్జున, యంపి. హెచ్. ఇ. ఓ గొడుగు నాగవాసు, హెచ్. వి లు నీలాద్రి లక్ష్మి, బి. వి. రమణ, యం. ఎల్. హెచ్. పి. లు మురళీ, రమ్య, సరస్వతి, కుమారి, భవాని, హెల్త్ అసిస్టెంట్స్ సింగిరెడ్డి పద్దరాజు, కంచెం శ్యామ్యూల్, ఏ. ఎన్. యం. లు, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు

## రెండు త్రాగునీటి చేతిపంపు ఏర్పాటు



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**

తంటికొండ పంచాయితీ సింగంపల్లి గ్రామ జాతీయ రహదారి ప్రక్కనే ఉన్న గాంధీ నగర్ అంగన్వాడీ కేంద్ర సమీపంలో ఒకటి, అవూరి వెంకట్రావు ఇంటి వద్ద మరొక త్రాగునీటి చేతిపంపు కోసం మంగళవారం డ్రిల్లింగ్ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని తంటికొండ పంచాయితీ సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి తెలిపారు. ఈ బోర్ల వలన సమీపంలో 35 గృహాలు వారికి నీటిసమస్య తీరుతుందని, అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు, గర్భవతులు, బాలింత లకు చాలా ఉపయోగకరమని పీసా కమిటీ సభ్యులు దేశగిరి శివ, విళ్ళా గోపాలరెడ్డి అన్నారు. జాతీయ రహదారి ప్రక్కనే బోరు వలన ప్రయాణికుల దాహార్తికి దోహద పడుతుందని వార్డు సభ్యులు డి. సూరిబాబు వెల్లడించారు. బోరుకు హెడ్ కూడా తొందరగా బిగించడానికి కృషి చేస్తామని పంచాయితీ కార్యదర్శి కె. బాలురెడ్డి తెలిపారు.

## ఆశ్రమోన్నత పాఠశాలను ఏటిడబ్ల్యూఓ తనిఖీలు



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**

రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ బాలురు ఆశ్రమోన్నత పాఠశాలను బుధవారం గిరిజన సంక్షేమ సహాయాధికారి కృష్ణమోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదోతరగతి విద్యార్థులకు బోధన చేసి పఠనాశక్తిని పరిశీలించారు. రికార్ధులను తనిఖీ చేసారు. దసరా సెలవుల్లో కూడా ఇంటి వద్ద చదవడానికి సమయం కేటాయించాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో కృష్ణ మోహన్, ఇన్ ఛార్జి హెచ్. యం. జంపా రాంబాబు, వజ్రపు చిన్నబ్బాయి, శేఖర్ బాబు, కృష్ణ, పి. రమణ, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కోపూరి రాజబాబు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 9/17/2025 11:12 PM Page 1






# జనవాని కార్యక్రమానికి వినతుల వెల్లువ..

**- జనవానిలో సమస్యలు పరిష్కారం అవ్వడంతో పెరుగుతున్న ఆదరణ...**

**ఎలమంచిలి, సెప్టెంబర్ 17 ,ప్రభాతవార్త**

నియోజకవర్గ లోగల నాలుగు మండలాల సంబంధించిన ప్రజల సమస్యలను పరిష్కరించడానికి వేదికగా జనవాని కార్యక్రమాన్ని ఎలమంచిలి జిల్లా పరిషత్ ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రతి బుధవారం ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం జనవాని కార్యక్రమానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం పలు సమస్యలపై వచ్చిన ప్రజల వద్ద నుండి అర్జీలను సేకరించి అక్కడికక్కడే పరిష్కారం అయ్యే వాటికి




అధికారులతో చర్చించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారు. నియోజకవర్గంలోనే రాంబిల్లి మునగపాక అచ్యుతాపురం ఎలమంచిలి సంబంధిత అధికారులు అంతా పాల్గొన్నారు. అధికంగా మున్సిపాలిటీ నుండి అర్జీలు రావడంతో కమిషనర్ ప్రసాద్ రాజు తో మాట్లాడిన సుందర విజయకుమార్ వెంటనే పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉత్తరాంధ్ర సమన్వయకర్త సుందరపు వెంకట సతీష్ కుమార్, జనసేన పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు బొడ్డపు శ్రీనివాసరావు, ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, కర్రి ఝాన్సీ, గంధం శివ, కూటమ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుర్తింపు కార్డులు పంపిణీ.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఎన్ నరసాపురం గ్రామంలో ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులకు సర్పంచ్ నాగరత్నం ఆధ్వర్యంలో భర్త పల్లా చిన్నబ్బాయి చేతుల మీదుగా బుధవారం విద్యార్థులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ప్రతి ఒక్కరు చదువుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రతిరోజు పంపించాలని, ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వాళ్ళు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. ఆయనతోపాటు ప్రధానోపాధ్యాయులు ఎస్ ఏ ఎన్ ఎన్ రాజు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు.. సీఐ రేవతమ్మ

**గొలుగొండ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలను అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం ఏఎల్ పురం హైస్కూల్లో నిర్వహిస్తున్నట్లు నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ అన్నారు. ఈ మేరకు అల్లూరి సీతారామరాజు గడ్డగా పిలవబడే ప్రాంతమైన ఏ ఎల్ పురం హైస్కూల్లో ఈ రాష్ట్రస్థాయి పోటీలకు ఏర్పాటులను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. అక్టోబర్ 4,5,6 తేదీలలో సాఫ్ట్ బాల్ పోటీలు నిర్వహిస్తామని అన్నారు. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ 13 జిల్లాల నుండి బాల, బాలికలు 26 టీములుగా పాల్గొంటారన్నారు. మూడు రోజులు పాటు జరిగే ఈ పోటీలకు అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిజిపి ముఖ్య అతిథిగా హాజరవుతారని, పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఆటలు పోటీలను విజయవంతం చేయాలని పాఠశాల సిబ్బందిని కోరారు. పోటీల్లో పాల్గొనే ఆటగాళ్లకు వసతి సౌకర్యాలపై, పాఠశాలలో ఆటస్థలం ఆధునీకరణ పై పాఠశాల హెచ్ఎం కృష్ణ ప్రసాద్, కె. వి రమణ, నాతవరం ఎస్ ఐ తారకేశ్వరరావు, గొలుగొండ ఎస్ ఐ రామారావు, స్కూల్ కమిటీ చైర్మన్ లగుడు రాజు, లోచల రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు జి నారాయణరావు, జి మాధవి లతో సమీక్షించారు. గ్రౌండ్ ను పరిశీలించి డ్రోన్ ద్వారా చిత్రీకరించి వివరాలను సేకరించారు. కార్యక్రమంలో హై స్కూల్,స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బల్క్ పార్క్ రద్దు చేయాలి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్కు రద్దు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీ లో తీర్మానం చెయ్యాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాధం డిమాండ్ చేశారు. నక్కపల్లి మండలం లో రాజయ్యపేట లో బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చెయ్యాలని మాత్యకారులు చేస్తున్న పోరాటం నాల్గవ రోజు కు చేరుకుంది ఈ సందర్భంగా ఆయన శిబిరం వద్దకు చేరుకొని వారి ఆందోళనకు మద్దతు పలికారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం. అప్పలరాజు, జిల్లా కమిటీ సభ్యులు ఎం సత్యనారాయణ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం. రాజేష్, జడ్పీటీసీ గోసల కాసులమ్మ,టీడీపీ నాయకులు పీక్కి సత్తియ్య వైసీపీ మండల అధ్యక్షులు శీరం నర్సిమూర్తి, ఏరిపిల్లి నగేష్, మైలపల్లి మహేష్, కోడా కాశీ, గోసల కాశీ, చేపల సోమేష్, పీక్కి తాతిలు, పేర్ల నల్ల తదితరులు పాల్గొన్నారు.

## నేడు అప్పి కొండమ్మ పండగ

**గొలుగొండ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



పాతకృష్ణాదేవి పేట గ్రామంలో నేడు గురువారం గ్రామస్తుల ఆధ్వర్యంలో అప్పి కొండమ్మ అమ్మవారి పండుగ నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ పందిరి సత్యం నాయుడు తెలిపారు. గ్రామ దేవత పండగ కావడంతో భారీ ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామస్తులంతా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఈ పండగ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.

## కుటుంబాన్ని ఆదుకున్న రోటరీ క్లబ్ సభ్యులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



తండ్రిని కోల్పోయి, అంగవైకల్యంతో బాధపడుతూ కుటుంబ పోషణకు ఇబ్బంది పడుతున్న కె.అజిత్ కుమార్ అనే దివ్యాంగుని కుటుంబానికి కాకినాడ జిల్లా తుని రోటరీ సభ్యులు ,విశ్రాంతి అధికారి సురేష్ కుమార్ సంపూర్ణ సహకారంతో తుని రోటరీ క్లబ్ ఆ కుటుంబానికి అండగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భాగంగా సురేష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా నక్కపల్లి మండలం దేవవరం గ్రామంలో శెట్టిబలిజ పేటలో నివాసం ఉంటున్న ఆ కుటుంబానికి సుమారు 45,000 విలువ చేసే ఐరన్ బడ్డీ, కుట్టుమిషన్ అందజేశారు .ఈ కార్యక్రమంలో తుని రోటరీ క్లబ్ అధ్యక్షులు టి .నాగిరెడ్డి, కార్యదర్శి డి.ప్రసన్నకుమార్, ట్రెజరర్ పి కృష్ణబాబు,డా. సురేష్ కుమార్, జి సాయి చంద్రశేఖర్, కే.ఎన్.ఎల్.ఎస్. వర్మ, సిహెచ్.మంగరాజు, కె. కిషోర్ రెడ్డి, ఎన్.వీర్రాజు, కె. ఈశ్వర్ గణేష్, డా. పి. ప్రసాద్, ఎం.వివేకానంద్, జి. బుచ్చిరాజు, రవిరాజు, ఇతర రోటరీ సభ్యులు, గ్రామ పెద్దలు మార్కెట్ కమిటీ చైర్మన్ డి. సత్యనారాయణ, గణపతి పాల్గొన్నారు .

## సొసైటీలకు సహకరించండి: చైర్మన్ "కొప్పిశెట్టి బుజ్జి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఏపీఐఐసీ భూసేకరణలో భాగంగా రెండో సారి చేసే భూ సేకరణ గ్రామాలైన సిహెచ్ ఎల్ పురం, పెద్దతీనార్ల,చిన్నతీనార్ల, ఉప్మాక, జానకయ్యపేట, రాజయ్యపేట, చందనాడ బుచ్చిరాజుపేట గ్రామాలలో జరపవలసిన పరిస్థితుల్లో ముందుగా గ్రామాలకు సంబంధించి సుమారు 1000 మంది రైతులు ఖాతాల వివరాలను సొసైటీలో పరిశీలించి న్యాయం చేయాలని పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి యువరాజుకు వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ కలిసి వారికి కూడా వినతి పత్రం అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, సభ్యులు కోసూరి శ్రీను, కార్యదర్శి శ్రీనివాస్ సిబ్బంది ఖాన్ అందజేశారు.

## ఎ ఎల్ పురం లో విశ్వకర్మ జయంతి వేడుక

**గొలుగొండ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



ఏ ఎల్ పురం లో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ వడ్రంగి సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలను సంఘ సభ్యులంతా నిర్వహించారు. ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ కౌసల్య యోజన పథకం కింద ప్రతి విశ్వబ్రాహ్మణులకు పనిముట్లు అందజేసిన నరేంద్ర మోడీకి కుటమి ప్రభుత్వానికి విశ్వబ్రాహ్మణులు ధన్యవాదాలు తెలియజేశారు. వారసత్వంతో కూడిన నైపుణ్యం, ప్రతిభ,ఉన్నా భగవంతుని ఆశీస్సులు అందరికీ కలగాలన్నారు. కార్యక్రమంలో బర్నికల వరప్రసాద్, తామర పల్లి శివ, గొల్తి తాతాజీ, శ్రీశైలపు శివప్రసాద్, బర్నేకల మణికంఠ, కట్టుమల్ల శ్రీనివాసు,సంఘం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి లక్ష పూజ

**అగనంపూడి ప్రభాత వార్త**



అగనంపూడి శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏకాదశి సందర్భంగా లక్ష తులసి పూజా. అలాగే పవిత్రాలు విసర్జన అలాగే అర్చక స్వాముల వారికి సన్మాన కార్యక్రమాలు అనంతరం ప్రసాద విస్తరణ మొదల కార్యక్రమంలో జరుగును రేపు ఉదయం అనగా లక్ష్మివారం పంచామృత అభిషేకం స్వామివారి అలంకరణ మహోత్సవం కార్యక్రమంలో జరుగును ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఈ కే చారి గారు దంపతులు మరియు ఆలయ కమిటీ వారు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనిరి.

## రైలు ప్రమాదంలో హేమన్ రాజ్ మృతి

**నక్కపల్లి, ప్రభాత వార్త, సెప్టెంబర్ 17:**



ఇంజినీరింగ్ విద్యార్థి హేమన్ రాజ్ రైలు ప్రమాదంలో మృతి చెందిన ఘటనపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పాయకరావుపేట మండలంలోని వెంకటనగర గ్రామానికి చెందిన హేమన్ రాజ్, తెలుగుదేశం పార్టీకి వీరాభిమాని కాగా, ప్రమాదవశాత్తు రైలుయాత్రలో జారిపడి మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన తీవ్రంగా కలిచివేసిందని మంత్రి అన్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆమె అన్నారు. హేమన్ రాజ్ కుటుంబానికి ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి తక్షణమే అన్ని విధాలుగా అండగా నిలబడతామని హోం మంత్రి తెలిపారు.

## మోసగించిన వ్యక్తి అరెస్ట్.!

**నక్కపల్లి ,ప్రభాతవార్త**



ఎస్ రాయవరం మండలంలో ఒక మైనర్ బాలికపై ప్రేమ పేరుతో మోసం చేసి అత్యాచారం చేసిన ఎస్. రాయవరం మండలం ఎస్. రాయవరం గ్రామానికి చెందిన సింగన శ్రీను అను వ్యక్తిని బుధవారం నర్సీపట్నం డిఎస్పి పోతు రెడ్డి శ్రీనివాసరావు అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు దర్యాప్తు అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ తో పాటు నక్కపల్లి సిఐ ఎల్. రామకృష్ణ, ఎస్. రాయవరం, ఎస్సై విభీషణ రావు ఉన్నారు.

## పరిశ్రమల అభివృద్ధి పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్

**మాకవరపాలెం సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలం రాచపల్లి రెవిన్యూ పరిధిలో పరిశ్రమలు ఏర్పాటుకు భూములు పరిశీలించినట్లు రాష్ట్ర వాణిజ్య పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం మండలంలోని రాచపల్లి రెవిన్యూ పరిధిలో ఏపీఐఐసీ భూములు 737 సర్వేనెంబర్ లోని బంజర భూములను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలిసి పరిశీలించారు. ఏపీఐఐసీ పరిధిలోని 294 ఎకరాలు, 737 సర్వేనెంబర్ లో గుర్తించిన 400 ఎకరాలు అధికారులు సర్వే అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలిసిన విలేకరులతో రాష్ట్ర పరిశ్రమల కార్యదర్శి యువరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన భూములను పరిశీలించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా మాకవరపాలెం మండలంలోని ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన భూములు పరిశీలించి నివేదిక అందజేయడం జరుగుతుందన్నారు. స్థానిక నాయకులు, ప్రజలు సహకరించడంతో పరిశ్రమలకు ఏర్పాటుకు ఈ ప్రాంతం అనుకూలంగా ఉన్నట్లు యువరాజ్ తెలిపారు. కార్యక్రమంలో నర్సీపట్నం ఆర్డీవో వి.వి.రమణ, నర్సీపట్నం మాకవరపాలెం తాసిల్దార్లు రామారావు, వెంకటరమణ, మండల టిడిపి అధ్యక్షులు ఆర్ వై పాత్రుడు, టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు, జోగిపాత్రుడు, రుత్తల నందకిషోర్, జమిందార్, రెవిన్యూ సిబ్బంది సర్వే అధికారులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ సేవలు ఆదర్శనీయం జాయింట్ కలెక్టర్ జాహ్నవి

**అనకాపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



విరాట్ విశ్వకర్మ వెనుకబడిన తరగతుల సంక్షేమానికి చేసిన సేవలు ఆదర్శనీయ మని జాయింట్ కలెక్టర్ ఎమ్.జాహ్నవి అన్నారు. బుధవారం ఉదయం కలక్టరేట్ సమావేశ మందిరంలో విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జాయింట్ కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సృష్టికి ముందే విరాట్ విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను ఆయన సృష్టించారని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్ఓ వై.సత్యనారాయణ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి కె.శ్రీదేవి, ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ సభ్యులు, కలక్టరేట్ పరిపాలనాధికారి విజయ్ కుమార్, సూపరింటెండెంట్లు, పలువురు కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు

**నక్కపల్లి ప్రభాతవార్త**



ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలలో భాగంగా కార్యకర్తలు, నాయకులు, స్థానికులు కేక్ కట్ చేసి స్వీట్లు మంచి సంబరాలు చేసుకు న్నారు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మండలంలోని రమణయ్యపేట పేట గ్రామంలో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. బుధవారం రమణయ్యపేటపేట గ్రామంలో ఆ గ్రామ బిజెపి నాయకులు కర్రి వాసు ఆధ్వర్యంలో బిజెపి మండల నాయకులు, జిల్లా నాయకులు ,గ్రామ పెద్దలు తులసి స్థానిక అమ్మవారి ఆలయంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రి శ్రీనివాస, అప్పారావు , బిజెపి జిల్లా నాయకులు కోసూరు శ్రీనివాసరావు, దాడిశెట్టి ఈశ్వరరావు, దార్ల శ్రీనివాసరావు , బాలం శివకృష్ణ, వీర్ల దుర్గారావు, సోమన్న దొర, బంగారి శివ, గరగా సాయి , నాగేశ్వరరావు. వీరబాబు యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా బాబురావు

**ఎలమంచిలి సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



ఎలమంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్లె బాబురావు బుధవారం మార్కెట్ కమిటీ డైరెక్టర్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఏకాదశి పర్వదిన సందర్భంగా తాను బాధ్యతలు తీసుకుంటున్నానని త్వరలో పూర్తిస్థాయిలో కార్యచరణ తెలియజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బాబురావుకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు..

## జనసేనలోకి భారీగా చేరికలు..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



నియోజకవర్గ అచ్యుతాపురం ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే నివాసం వద్ద హరిపాలెం వైఎస్సార్సీపీ ఎంపీటీసీ శరగడం ప్రసాద్, శరగడం లాయర్ అప్పలనాయుడు తన అనుచరులతో కలిసి 200 మంది జనసేన పార్టీలోకి చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రజల అభిమానం పొంది నాయకులు జనసేనలో చేరడం పార్టీకి మరింత బలం చేకూరుతుందని అన్నారు. జనసేన పార్టీలో చేరిన శరగడం ప్రసాద్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమ లక్ష్యంగా తీసుకుని సేవ చేయడానికి జనసేన పార్టీ సరి అయిన వేదికని భావించి ఆ పార్టీలోనికి చేరానని తనతోపాటు తన అనుచరులకు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరానే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వకర్మ జయంతి చేతివృత్తుల వారికి సన్మానం

**ఎలమంచిలి,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**




విశ్వ గురువు విశ్వకర్మ జయంతి సందర్భముగా సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో గల టిడ్కో కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేతివృత్తు వారైనా వడ్రంగి, తాపీ మేస్త్రి, ఎలక్ట్రిషన్ తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్ మాట్లాడుతూ దేవతలకు ఆయుధాలు, వారు ఉండే ప్రాకరణాలు అన్ని నిర్మాణం ఆది గురువు విశ్వకర్మ చేతుల మీదే జరిగేవి, విష్ణుమూర్తి చేతిలో సుదర్శన చక్రం, బ్రహ్మకు ఘంటాన్ని, దేవతలకు పుష్పక విమానాన్ని, మహాశక్తికి దివ్య రథాన్ని, యమధర్మరాజు చేతిలో ఉండే పాశం, కర్ణుని కవచకుండలాలు తయారు చేసింది విశ్వకర్మ యే. విశ్వకర్మ ఎన్నో పట్టణాలను నాలుగు యుగాలలో నిర్మించారు. కార్యక్రమంలో కన్వీనర్ రాజాన సత్యనారాయణ ,టిడ్కో కాలనీ కార్యనిర్వహణ కమిటీ అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్, కార్యదర్శి హైరామ్,ఇంచార్జులు జగదీష్, శ్రీను, ఎస్ వి రమణ, మూర్తి,శ్రీను,రాము,నవీన్,జిల్లా ప్రచారక్ శ్రీను,సబ్ డివిజన్ ప్రచారక్ అమ్మెరియ్య, సన్మాన కర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలకు పందిరి రాట

**ఎలమంచిలి,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



దసరా నవరాత్రి ఉత్సవాలు దగ్గర పడటంతో దుర్గమ్మ పందిరి రాట వేశారు. పట్టణంలో టిడ్కో కాలనీలో దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ముత్తయిదువులు బుధవారం నాడు పందిరి రాట వేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ కమిటీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, కార్యదర్శి హైరామ్, సలహాదారులు గంగాధర్, ఇన్చార్జిలు జగదీష్, శ్రీను, ఎస్వీ రమణ, శ్రీను, లక్ష్మణ్, నవీన్ మహిళలు పాల్గొన్నారు.

## 21వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డును పంపిణీ చేసిన నమ్మి రమణ

**ఎలమంచిలి ,సెప్టెంబర్ 17 ,ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని 21 వార్డు మంత్రి పాలెం, గొల్లలపాలెం గ్రామాలలో ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. తెలుగు యువత అధ్యక్షులు నమ్మి రమణ, మాజీ ఎంపీటీసీ అనుసూరి కృష్ణ, ఆధ్వర్యంలో ఈ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు బొడ్డపు గణేష్, సుందరపు చిన్న, జనసేన నాయకులు నూకరాజు, కోతుల మాణిక్యం టిడిపి సీనియర్ నాయకులు అనుసూరి సత్తిబాబు, బిజెపి నాయకులు అప్పలరాజు (పండు) సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 21న మెగా రక్తదాన శిబిరం

**ఎలమంచిలి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**



సంకల్పం స్వచ్ఛంద సేవా సంస్థ శ్రీనివాస్ బుజ్జి (బుజ్జి వెజిటబుల్స్) ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం, మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 21 ఆదివారం నిర్వహిస్తున్నట్లు బుజ్జి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ కు ప్రత్యేక ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు పాల్గొనవలసిందిగా రక్తదాన శిబిరంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అదేరోజు మొక్కలు పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన దిన్ బాబు..


**ఎలమంచిలి, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త**



రాంబిల్లి మండలం అప్పారాయుడుపాలెం, దార భోగాపురం, పంచదారల గ్రామాలలో రాంబిల్లి మండల పార్టీ మాజీ అధ్యక్షులు వసంతవాడ దినబాబు ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దిన్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టిందని ఈ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందడంతోపాటు కుటుంబ సభ్యులు వివరాలు, ప్రభుత్వ పథకాలలో గుర్తింపు పత్రాలుగా ఉపయోగపడతాయని, వీటిలో మార్పులు చేర్పులు ఏమైనా చేయదలుచుకుంటే అక్టోబర్ 31వ తేదీ వరకు తమ సచివాలయ పరిధిలో సరి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామారావు, పాల సంఘం అధ్యక్షులు కృష్ణ, రేషన్ డీలర్ నాగేశ్వరరావు, రమణ, రాజు, నూకరాజు, బంగార్రాజు, మహేష్ కూటమి నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

**ఎలమంచిలి,సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**




మండలంలోని ములకలాపల్లి గ్రామం లో గల మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ యూనిట్ బి రామస్వామి ఆధ్వర్యంలో కర్మాగారం నందలి మొక్కలు నాటే కార్యక్రమం, ములకలాపల్లి, మన్యం పాలెం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు పంపిణీ చేశారు. ట్రక్ డ్రైవర్లకు ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గుట్కా, డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో , సీనియర్ డిజిఎం ఎల్ శ్రీనివాసరావు, ఓహెచ్సి ఇన్చార్జ్ బి రాజు, ఫ్యాక్టరీ కన్సల్టెంట్ డాక్టర్ డి సాంబమూర్తి, ఉద్యోగులు, కార్మికులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 9/17/2025 11:39 PM Page 1



## గంజాయి అక్రమ రమాణాపై డ్రోన్ సర్వే



**గొలుగొండ సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

నర్సీపట్నం రూరల్ కృష్ణదేవిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో భీమవరం చెక్ పోస్ట్ పరిసరాల్లో సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో డ్రోన్ సర్వే నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లో పలుమార్గాల ద్వారా గంజాయి అక్రమ రవాణా గుర్తించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. గొలుగొండ ఎస్ఐ రామారావు డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించి వివరాలను సేకరించారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో తిరిగే వాహనాలను కూడా తనిఖీలు నిర్వహించి వివరాలను నమోదు చేశారు. గంజాయి అక్రమ రవాణా పాల్పడిన, ప్రోత్సహించిన వరమైన చర్యలు కఠినంగా ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు. అటువంటి సమాచారం ఏదైనా ఉంటే స్థానికులు సమాచారం ఇవ్వాలని సూచించారు.

## లే అవుట్ ను పరిశీలించిన ముఖ్య కార్యదర్శి "యువరాజ్"



**నక్కపల్లి, ప్రభాతవార్త**

రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి యువరాజ్, కలెక్టర్ విజయ కృష్ణన్ తో కలిసి పెదబోదుగల్లం వద్ద సిద్ధం చేస్తున్న రిహాబిటేషన్ లే అవుట్ ను బుధవారం పరిశీలించారు. ఇక్కడ జరుగుతున్న పనులు ఎంతవరకు వచ్చాయో మ్యాప్లో ఫీల్డ్ విజిట్ చేసి ఆర్డీవో వివి రమణ లను అడిగి పరిశీలించారు పనులు వేగంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు ఆదేశించారు. ఎలక్ట్రిసిటీ, డ్రింకింగ్ వాటర్ ,డ్రమ్స్ రోడ్స్ పనులపై దృష్టి పెట్టాలన్నారు. నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. ముందుగా నిర్వాసితులకు సంబంధించి ఇక్కడ ఇళ్ల స్థలాలు పొందిన గ్రామాలకు చెందిన నాయకులతో మాట్లాడి రావడానికి సిద్ధంగా ఉన్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. అన్ని సదుపాయాలు ఉంటే వచ్చేస్తామని అమలాపురం సర్పంచి, ఉప సర్పంచ్ ,ఇతర నాయకులు వెల్లడించారు. పనులు వేగంగా చేసి అప్పగించాలంటూ గుత్తేదారులకు యువరాజ్ స్పష్టం చేశారు.

## దేవవరంలో శానిటేషన్ పనులను పర్యవేక్షించిన ఎండిఓ" దెందుకూరి"



**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని దేవవరం సచివాలయం పరిధిలో ఉన్న పలు వార్డుల్లో మంగళవారం ఉదయం జరుగుతున్న శానిటేషన్ పనులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త సేకరించే విషయంలో పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై కార్యదర్శులతో మాట్లాడారు. పలు బావుల్లోని ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూసుకోవాలని ,కార్యదర్శి తో పాటు సచివాలయం సిబ్బందికి తెలియచేశారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, కార్యదర్శి , సర్పంచ్ గొర్ల రాఘవ కుమారి లు ఉన్నారు. అనంతరం సచివాలయాన్ని పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. సంతృప్తి వ్యక్తం చేశార

## ఓజోన్ పొరను కాపాడుకుందాం: ప్రిన్సిపల్ విజయభారతి



**చింతపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

ఓజోన్ పొరను కాపాడుకోవడం మానవాళి సమిష్ఠ బాధ్యత అని చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం విజయ భారతి అన్నారు. బుధ వారం అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని కెమిస్ట్రీ మరియు ఫిజిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కెమిస్ట్రీ అధ్యాపకులు ఐ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ భూమండలంపై క్లోరో ఫ్లోర్ కార్బన్ల శాతం పెరిగి ఓజోన్పుర దెబ్బతినడంతో సూర్యుడు నుండి వెలువడే అల్ట్రా వైలెట్ కిరణాలు భూమిని తాకటం వలన భూమండలంపై జీవరాశికి శారీరక రుగ్మతలు కలుగుతాయని ఓజోన్ పొరను సంరక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ అధ్యాపకురాలు డాక్టర్. డి. కె జి య ,ఫిజిక్స్ అధ్యాపకురాలు శ్రావణి మరియు ఇతర అధ్యాపకుల బృందం మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కూల్ గేమ్స్ వుషు సెలక్షన్స్‌లో 9 మంది ఎంపిక



**నర్సీపట్నం,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త**

విశాఖ సంస్కృతి గ్లోబల్ ఇంటర్నేషనల్ స్కూల్లో జరుగుతున్న ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి అండర్ 17 స్కూల్ గేమ్స్ వుషు సెలక్షన్స్ లో నర్సీపట్నంకు చెందిన తొమ్మిది మంది క్రీడాకారులు ఎంపికయ్యారు. అందులో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్ చదువుతున్న విద్యార్థులు 9గోల్డ్ మెడల్స్ సాధించగా నర్సీపట్నం జెడ్పీ హైస్కూల్ విద్యార్థికి ఒక గోల్డ్ మెడల్ సాధించి స్టేట్ స్కూల్ గేమ్స్ వుషుకు అర్హత సాధించారు. వీరిని పీడీ సాయి, ప్రిన్సిపాల్ ఆర్.రాజేశ్వరరావు అభినందించారు. వుషులో ఎన్.లావణ్య(36 కేజీలు), ఎన్.నైసీ(40కేజీలు), ఎం. నిషిత(45 కేజీలు), కుసుమ వర్ధిని(48 కేజీలు), ఎన్.కీర్తి(52 కేజీలు), రెడ్డి చాందిని (56 కేజీలు), కోడూరు నూకగీత(60కేజీలు), లండ ఐశ్వర్య(65 కేజీలు), సకిరెడ్డి హరిణి(70కేజీలు)లు ప్రతిభకనబర్చారు. వీరితో పీటు పీఈటీ మల్లిక కూడా వెళ్లారు. ఎన్ఐఎస్ వుషు కోచ్ వేపాడ ప్రియాంక వీరందరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి టీమ్ని తీసుకువెళ్లారని, అందరూ విజయం సాధించి స్టేట్ స్కూల్ గేమ్స్కు అర్హత సాధించారని శాప్ కోచ్ అబ్బు తెలిపారు. ఇంటర్నేషనల్ వుషు రిఫరీ జి.రమ్య, జిల్లా సెక్రటరీ, సీనియర్ కోచ్ వెంకట్ జిల్లా సెలక్షన్స్ పోటీలు నిర్వహించారన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి సర్వం సన్నద్ధం

**పాయకరావుపేట,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

నేటి నుంచి మండల వ్యాప్తంగా గల గ్రామాలలోని చౌక డిపోల ద్వారా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి సర్వం సిద్ధం చేసినట్లు పౌరసరఫరాల విభాగం డిప్యూటీ తహసిల్దార్ గణపతి రావు తెలిపారు. బుధవారం ఆయన ఇక్కడి తహసిల్దార్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గురువారం ఉదయం ఇక్కడి మండల కార్యాలయంలో తహసిల్దార్ ఎస్ఎ మహేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నేతల సమక్షంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం



**నర్సీపట్నం,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త**

నర్సీపట్నం వేదిక ఫంక్షన్ హాల్లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన జి.గోపీనాథ్ అభినందన సత్కార సభఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన గోపీనాథ్, పివిఎం. నాగజ్యోతిని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు చేతుల మీదుగా ఘన సన్మానం జరిగింది. ఈ వేడుకకు నర్సీపట్నం డివిజన్లోని ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, ఉ పాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై వారిని ఘనంగా అభినందించారు. పిఆర్టీయు జిల్లా మహిళా కార్యదర్శిగా పివిఎం.నాగజ్యోతి, గోపీనాథ్ నిర్వహించే ప్రతి కార్యక్రమంలోనూ తన వంతు సహకారం అందిస్తున్నారు.

## ఏఎంసీ కాలనీని సందర్శించిన జోనల్ కమిషనర్ చక్రవర్తి



**అనకాపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

స్థానిక కాలనీ సమస్యలపై ఎట్టకేలకు జోనల్ కమిషనర్ చక్రవర్తి సందర్శించారు. టీడీపీ నాయకులు బొద్దపు ప్రసాద్, అనకాపల్లి టిడిపి మీడియా కో ఆర్డినేటర్ ఎస్. భానుచందర్, జనసేన నాయకులు మంగా ఈశ్వర్ ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు ఇచ్చిన వినతిపత్రం పై స్పందించి కమిషనర్ కాలనీలో పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కమ్యూనిటీ హాలు నిర్మాణానికి కావలసిన స్థలాన్ని పరిశీలించారు. అలాగే కాలనీ గవర్నమెంట్ అపార్ట్మెంట్ లో సెప్టిక్ టాంకును పూర్తి గా మరమ్మతులు చేపడతామని చెప్పారు. తాగునీటి సమస్యలు, చాపల బజార్ దుర్వాసన సమస్యలపై కాలనీ వాసుల సమస్యలపై త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నామని, వీలైనంత తొందరగా ఇక్కడ సమస్యలను పూర్తి చేస్తామని కాలనీ వాసులకు కమిషనర్ చెప్పారు.

## చింతూరు ఏరియా ఆసుపత్రిలో నారి స్వశక్తి కుటుంబ అభియాన్

**చింతూరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



చింతూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బుధవారం నారీ స్వశక్తి కుటుంబ అభియాన్ కార్యక్రమం డాక్టర్ కోటిరెడ్డి, ముఖ్యఅతిథిగా బిజెపి మండల మాజీ అధ్యక్షులు డి వీఎస్ రమణారెడ్డి( చిట్టిబాబు) ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్నెంట్ డాక్టర్ కోటిరెడ్డి సిబ్బందితో ఆధునిక యుగంలో మహిళలకు వస్తున్న వ్యాధులు వాటి నివారణ గూర్చి, సోదాహరణంగా వివరించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకు రాష్ట్ర ప్రభుత్వం స్వశక్తి అభియాన్ కార్యక్రమం ఈనెల 17వ నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతోందని వివరించారు. ఈ సందర్భంగా ప్రతి మహిళ తన ఆరోగ్యం కాపాడుకుంటామని, ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటామని, ఆరోగ్యమైన జీవనశైలిని అనుసరించేందుకు ఇతరులను కూడా ప్రోత్సహిస్తామని, ఆరోగ్యవంతమైన, శక్తివంతమైన, ఆనందకరమైన కుటుంబాన్ని నిర్మించడంలో తన వంతు కృషి చేస్తామని సిబ్బందిచే నారి స్వశక్తి కుటుంబ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏయంసి చైర్మన్‌గా కిల్లో ఊర్మిళ ప్రమాణ స్వీకారం

**చింతపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా కిల్లో ఊర్మిళ, వైస్ చైర్మన్ గా రొబ్బ యశ్వంత్, డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బుధవారం మార్కెట్ యార్డులో పాడేరు నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి నూతనంగా నియమితులైన చైర్పర్సన్ కిలో ఊర్మిళ, వైస్ చైర్మన్ రొబ్బ హస్వంత్, డైరెక్టర్లు పెదిరెడ్ల బేతాళుడు ,సేవా ఈశ్వరమ్మ ,కినిబెరి వరలక్ష్మి, తోకల గొల్లి దేవి, గుర్రంగి రాజేశ్వరి ,మొట్టడం శరభన్న ,చిందాడ అప్పారావు ,చిటికెల కమల, నంబారి సత్యవతి, కిముడు కృష్ణమూర్తి ,బౌడు ప్రమీల, నాతిరెడ్డి చెన్నకేశవ నాయుడు, బండారు శంభమూర్తి ,పిఎసిఎస్ చైర్పర్సన్ ఇన్చార్జి గేమ్మెలి అబ్బాయి నాయుడు, చౌడపల్లి సర్పంచ్ లలితలతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు పాడేరు ఏపీ ఏసీఎస్ చైర్ పర్సన్ డి వెంకటరమణ మాజీ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ బొర్రా విజయ రాణి టిడిపి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు జనసేన జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం లోతుగడ్డ లగిసపల్లి సర్పంచులు చింతల సునీల్ ,లక్కే పార్వతీ టిడిపి సీనియర్ నాయకుడు రీమల ఆనందరావు సోమేశ్ కొయ్యూరు జికే వీధి చింతపల్లి టిడిపి నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## ఉపాధ్యాయుని నియమించాలంటూ విద్యార్థుల నిరసన

**గూడెం కొత్త వీధి,సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని నేలజర్త పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయుని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులతో కలిసి డిఎల్ఓ రాష్ట్ర అధ్యక్షులు కే.మార్కు రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 12న పాఠశాల తిరిగి ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు రెగ్యులర్ ఉపాధ్యాయులు లేనట్టు తెలిపారు.పాఠశాలలో 106 మంది విద్యార్థులు ఉన్నప్పటికీ ఇంకా ఉపాధ్యాయుల నియామకం జరగకపోవడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్య కేవలం నేలజర్త పాఠశాలకే పరిమితం కాకుండా మండలంలోని అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత కొనసాగుతోందని తెలిపారు.విద్యార్థుల విద్యా హక్కులు కాపాడటానికి తక్షణమే విద్యాశాఖ జోక్యం చేసి రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని ఆయన డిమాండ్ చేస్తున్నాంమని పాఠశాలల్లో పనిచేస్తున్న మాతృభాష వాలంటీర్లకు గౌరవ వేతనాలు చెల్లించాలనీ కోరారు. ఉపాధ్యాయుల నియామకంపై ప్రభుత్వం స్పందించకపోతే, మండల ఎంఈఓ కార్యాలయం,జిల్లా విద్యాశాఖ కార్యాలయం,ఐటీడీఏ కార్యాలయాల వద్ద భారీ స్థాయిలో ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు."విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంటనే ఉపాధ్యాయుల నియామకంపై చర్యలు తీసుకోవాలి" అని మార్కు రాజు ప్రభుత్వాన్ని కోరారు.

## విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి:డిఇఓ

**చింతపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



ఈ ఏడాది విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచేందుకు విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు అన్నారు. బుధవారం చింతపల్లిలోని ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు వెనకబడుతున్నారన్నారు ఇటీవల జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో మూడు నుంచి 10వ తరగతి విద్యార్థులకు బేస్ లైన్ పరీక్షలు నిర్వహించగా ఈ విషయం వెలుగు చూసిందన్నారు. 50 శాతానికి మించి ఫలితాలు రాలేదన్నారు. ఈ కారణంగానే ఈ ఏడాది విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోయారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. విద్యార్థులకు సామర్థ్యాలు మెరుగుపడాలంటే ముందు ఉపాధ్యాయుల బోధన నైపుణ్యం మెరుగుపడాలన్న ఆలోచనతో వారికి అవసరమైన శిక్షణలు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఇప్పటికే పాడేరు లోని శ్రీ కృష్ణాపురం రంపచోడవరం పాఠశాలల్లో శిక్షణలు ఇచ్చామన్నారు .డిఆర్పి లకు ఈ శిక్షణలు ఇస్తున్నామన్నారు వీరు మండలాల వారీగా రెండు దశల్లో అవసరమైన శిక్షణలు ఇస్తారన్నారు.

## బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన నాయకులు

**ముంచంగిపుట్టు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీ, సెల్లుం,నుండి మజ్జిగూడ, వరకు 60,లక్షల వ్యయంతో బీటీ రోడ్డు పనులకు ఎన్ డిఎ కూటమి నాయకులు, వైసీపీ నాయకులు కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, దశాబ్దాల కాలం నుండి రోడ్డు లేక నాలుగు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, కూటమి ప్రభుత్వం చొరవతో ఆ కల నెరవేరిందని,కూటమి ప్రభుత్వం తోనే గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, మండలంలో ఏడాదిలోనే అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం చేసిందని, గిరిజనుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో. తెదేపా మండల పార్టీ అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మా ,జనసేన మండల అధ్యక్షులు రేయ్యాల శ్రావణ్ కుమార్,వైసీపీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు, సర్పంచ్ సిరగం. నర్సింగ రావు, ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ సమావేశంలో అభివృద్ధిపై సమీక్ష

**అరకులోయ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**




అరకులోయ ఎంపీడీవో సమావేశ మందిరంలో బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. మండల పరిషత్ అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం లో జడ్పిటిసి ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఏఎంసీ చైర్మన్, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో అన్ని శాఖలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. అలాగే రవ్వలగూడ, లిట్టిగూడలలో మాజీ సైనికాధికారులకు ఇచ్చిన పట్టాలలో ఉన్న రైతులకు వేరొక చోట భూములు కేటాయించవలసిందిగా కోరిన విషయంపై సమీక్షించారు.అదేవిధంగా బెర్రి బోరార్ పురుగు కారణంగా నష్టపోయిన కాఫీ రైతుల కు ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్న విషయంపై కూడా సమీక్ష జరిగింది.

## సిఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రగడ నాగేశ్వరరావు



**ఎలమంచిలి, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు.

## పాముకాటుతో పాప మృతి



**గూడెం కొత్త వీధి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

గూడెం కొత్త వీధి మండలంలో,పెదవలస పంచాయతీ, బొంతువలస గ్రామంలో ఐదవ తరగతి చదువుతున్న మర్రి కవిత తన ఇంటిలో నిద్రిస్తుండగా తెల్లవారుజాము మూడు గంటల ప్రాంతంలో పాము కాటుకు గురైంది. తీవ్ర అస్వస్థకు గురైన పాపకు తల్లిదండ్రులు, గ్రామస్తులు ప్రాణాలు కాపాడేందుకు ఫీడర్ అంబులెన్స్ కి సమాచారం అందించి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఫీడర్ అంబులెన్స్ మరమ్మతుకు గురికావటంతో,వెంటనే గ్రామస్తులు మరో బైక్ ఏర్పాటు చేసి పెదవలస ఆసుపత్రికి చేరేలోగా పాప మరణించిందని గ్రామస్తులు తెలిపారు. తల్లిదండ్రుల అర్ధనాథాలతో బొంతు వలసలో తీవ్ర విషాద సాయలు నెలకొన్నాయి.

## ఆంధ్రాలో పట్టుకున్న తెలంగాణ మద్యం



**ఎటపాక: సెప్టెంబర్ 17, ప్రభాతవార్త**

మండల పరిధిలోని గుండాల గ్రామం లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అదే గ్రామానికి చెందిన బిక్కసాని.ఏడుకొండలు అనే వ్యక్తి ఇంటి వద్ద తెలంగాణ మద్యం బాటిళ్ల పది దొరికాయి. బెల్ట్ షాప్ నిర్వాహకుడు పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు అని ఎక్సైజ్ ఎస్సై స్వామి పత్రిక ప్రకటన లో తెలిపారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారుల విచారణ



**గూడెం కొత్త వీధి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని రింతాడ పంచాయతీ,రింతాడ గ్రామంలో 1/70 చట్టాన్ని ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై ఉప సర్పంచ్ మడపాల సోమేశ్ కుమార్ అధికారులకు ఫిర్యాదు చేయగా ,రెవెన్యూ సిబ్బంది విచారణ చేపట్టారు. మండల సర్వేయర్,రెవెన్యూ అధికారి (వీఆర్వో) కృష్ణారావు, ఆర్.ఐ.ఓ,సర్వేయర్ విచారణ చేపట్టి గ్రామకంఠం భూములపై ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని ,1/70 చట్టాన్ని ఉల్లంఘించరాదని, లేనిచో తగు చర్యల నిమిత్తం అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని వారు అక్రమ నిర్మాణదారులపై హెచ్చరించారు.ఒకవేళ అక్రమ కట్టడాలు నిర్మించిన, కట్టడాలను వెంటనే కూల్చి వేయటం జరుగుతుందని వివరించారు.రెవెన్యూ మరియు గ్రామ కంఠం భూములను సర్వే చేసి ప్రభుత్వానికి సంబంధించిన బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ,దీనివలన ఎటువంటి అమ్మకాలు, కొనుగోలు జరగకుండా నియంత్రిస్తామని రెవెన్యూ సిబ్బంది తెలిపారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టు రద్దు చేయాలి

### - ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర



**హుకుంపేట, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**

బూర్జ పంచాయితీ మజ్జివలస వద్ద నిర్మించనున్న హైదరాబాద్ ప్రాజెక్టును తక్షణమే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ జేఏసీ జిల్లా చైర్మన్ రామారావు దొర డిమాండ్ చేశారు. బుధవారం ఐడ్రోపవర్ ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసుల భూములు గుంజుకొని నిర్వాసితులను చేసి ప్రాజెక్టు అవసరం లేదని అన్నారు. అరకు వేలి మండలం బస్కి హుకుంపేట మండలం మజ్జివలస వద్ద రెండు అప్పర్ డ్యాములను నిర్మిస్తుందని అలాగే అనంతగిరి మండలం చిట్టెంపాడు వద్ద లోవర్ డ్యామును నిర్మించనున్నారు ఈ ప్రాజెక్టు వలన సుమారు ఏడు పంచాయతీల ఆదివాసులు భూములు కోల్పోతున్నారని తెలిపారు . ఇంత పెద్ద అన్యాయం జరుగుతున్న స్థానిక ఆదివాసి ప్రజా ప్రతినిధులు కనీసం మాట్లాడడం లేదన్నారు స్థానిక ఆదివాసులు ఈ ప్రాజెక్టు తీవ్రంగా ఎదిరిస్తున్న పాలకులు మాత్రం నోరు మెతపడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు కిరసాని కిషోర్, మజ్జి సురేష్, బురిడీ దశరథ్, మాజీ ఎంపిటిసి, సమర్ధి లైకోన్, మజ్జి కృష్ణంరాజు,పాంగి బాబురావు, కిలో మోహన్, రావు సవరబు, సమర్ధి బుజ్జిబాబు శోభరామారావు తదితర గ్రామస్తుల ప్రజలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్



**కొయ్యూరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

బుధవారం మండల కేంద్రమైన రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థ నారి స్వసక్తి పరివార్ అభియాన్ ఖి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్యాధికారి డా. హేమంత్, సిహెచ్ ఓ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ"స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమం లో భాగంగా ఆరోగ్య కరమైన మహిళలు ఉంటే బలమైన కుటుంబం ఉంటుందని తెలుపుతూ, అసంక్రమిత వ్యాధుల ను ముందుగా తెలుసుకొనుటకు 135 మంది మహిళలకు ప్రత్యేకించి ఉచితంగా స్క్రీనింగ్ చేసారు. కార్యక్రమంలో సర్పంచ్ పీటా సింహాచలం, పిహెహెచ్ ఎన్ భాగ్యవతి, హెచ్ వి లక్ష్మీ,భూలోక, ఐసీడీఎస్ బిపిసి సోమశేఖర్, సూపర్వైజర్లు సత్యవతి, కనకమహాలక్ష్మి, రామలక్ష్మి, పీహెచ్ సి హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణ్ మాసోత్సవాలను విజయవంతం చేద్దాం: సిడిపిఓ



**వి.ఆర్.పురం,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త**

సకల శాఖలు, ప్రజా ప్రతినిధులు అందరి సమన్వయంతో పోషణ్ మాసోత్సవాలను విజయవంతం చేద్దామని, కూనవరం ఐసిడిఎస్ సిడిపిఒ వి.మల్లిక పిలుపు నిచ్చారు. బుధవారం వి.ఆర్.పురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఒ మల్లిక సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరుగనున్న 8.వ రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాలను అధికారులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఇందులో భాగంగా నిబద్ధతతో, కార్యక్రమం జయప్రదంలో భాగస్వాములం అవుతామని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపిపి కారం.లక్ష్మి, జడ్.పి.టి.సి వాళ్ళ.రంగారెడ్డి, స్థానిక సర్పంచ్ పూనెం.సరోజిని, ఎంపిటిసి బంధం. విజయలక్ష్మి, ఇతర ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్ సరస్వతి, ఎంపిడిఒ ఇమానియల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా డెయిరీ సహకార సంఘాలకు కంప్యూటర్లు సామాగ్రి



**రాజవొమ్మంగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**

జిల్లాల్లో 15 మహిళా డెయిరీ సహకార సంఘాలకు కంప్యూటర్లు సామాగ్రిని ఇస్తున్నట్లు చింతపల్లి ఏ. డి. చంద్రశేఖర్, వై.రామవరం పశువై ద్యాధికారి డా. వీరేంద్ర తెలిపారు. బుధవారం అమినాబాద్, జడ్డంగి గ్రామాల్లో సంఘాలకు కంప్యూటర్, వెన్న శాతం చూసే మిషన్, జిరాక్స్ మిషన్, పాలు తూకం వేసే మిషన్, యు. పి. ఎస్, ఎప్పటికప్పుడు పాలు వివరాలు ఇవ్వడానికి జిరాక్స్ మిషన్ కలిపి ఒక్కో కేంద్రానికి 1.20 లక్షలు విలువైన సామాన్లు ఇచ్చారు. రాజవొమ్మంగి మండలంలో జడ్డంగి, అమినాబాద్, వట్టిగడ్డ, చెరుకుంపాలెం, కింద్ర, రాజవొమ్మంగి ప్రాంతాల్లో ఈ సామాగ్రిని ఇచ్చామని డా. వీరేంద్ర అన్నారు. ఈకార్యక్రమంలో డా. వీరేంద్ర, అనసూరి లక్ష్మణరావు, సచివాలయ పశు వైద్య సహాయకులు గొంది రమణ, ముర్ల వెంకట్రావు, కృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గంగవరం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జడ్పీ చైర్మన్



**కొయ్యూరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని గంగవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్రమ్మ , పాడేరు మాజీ ఎమ్మెల్యే కె భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీ జి. మాధవి, ఎంపీపీ బడుగు రమేష్, చింతపల్లి ఎంపీపీ అనూషదేవి బుధవారం సందర్శించారు. పాఠశాలకు బోరువెల్, అదనపుతరగతి గదులకు నిధులు మంజూరు చేస్తానని జడ్పీ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హెచ్ఎం జె. మంగమ్మ, పోతురాజు, నారాయణ, ఎస్. కృష్ణ కుమారి,బి. గ్రేస్ మణి పాల్గొన్నారు.

## సి,ఐ, ఆధ్వర్యంలో శ్రమదానం



**హుకుంపేట, సెప్టెంబర్17, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో బుధవారం సీఐ సన్యాసినాయుడు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది రోడ్డులో గుంతలను పూడ్చి శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల రాకపోకలకు మరియు ద్విచక్ర వాహనదారులు వెళ్లేందుకు రోడ్డు గుంతల మయంగా మారడంతో వర్షపు జల్లులు పడితే రోడ్డు నిండా వర్షపు నీరు నుండి ఎక్కడ ఏ గోతులు ఉన్నాయో కనిపించకుండా పోవడం వలన తరచు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సూర్యనారాయణ మరియు గ్రామ సర్పంచ్ పూర్ణిమ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాము కాటు నుండి వృద్ధుడుని కాపాడిన విద్యార్థులకు కిమిడి సత్కారం



గరివిడి సెప్టెంబర్,17 ప్రభాతవార్త

మండలంలోని కోడూరు ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యాభ్యాసం చేస్తున్న గేదెల దేదీప్య, గేదెల చరిష్మాలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు దుశ్శాలువతో సత్కరించి,వారి సాహసానికి, సమయస్ఫూర్తికి అభినందించారు.పాఠశాల హెచ్.ఎం సూర్య నారాయణ, అల్లం కనకేశ్వర రావు, మండల విద్యాశాఖాధికారి పోలుబోతు రామారావు, జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇంచార్జి విసినిగిరి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అలాగే మానవీయ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక,అధ్యక్షుడు బల్లా గోవిందరాజులు విద్యార్థులను దుశ్శాలువతో సత్కరించి, అభినందించారు.

## ఫిజిక్స్ మహిళా విభాగంలో ఐదో ర్యాంకుతో కృష్ణవేణి ఎంపిక



చీపురుపల్లి సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం బెవరపేట గ్రామానికి చెందిన కృష్ణవేణి పాఠశాల విద్యాశాఖ వెల్లడించిన తుది జాబితాలో పిజిక్స్‌లో మహిళా విభాగంలో 75.5 మార్కులతో ఐదో స్థానం సాధించి ఉపాధ్యాయ పోస్టును దక్కించుకుంది. చీపురుపల్లి మండలం ఆకులపేట గ్రామానికి చెందిన కృష్ణవేణికి వివాహం జరిగినప్పటికీ భర్త సహకారంతో పూర్తిస్థాయి శిక్షణ తీసుకొని ఉద్యోగం సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చీపురుపల్లి మండలం బెవరపేటకు చెందిన లూకలాపు శ్రీనివాసరావుతో వివాహం జరిగింది. వివాహం జరిగి ఇద్దరు సంతానం ఉన్నారు. తన భర్త లూకలాపు శ్రీనివాసరావు తన సబ్జెక్టు కాకపోయిన్పటికీ తన కోసం సబ్జెక్టును నేర్చుకొని పాఠాలు చెప్పారని ఆ పాఠాలే తనను పోస్టును దక్కించుకునేలా చేసాయని కృష్ణవేణి తెలిపారు. తన విజయం తన భర్తదేనని వినమ్రంగా చెప్పింది. రాబోయే రోజుల్లో మంచి బోధన చేసి విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు..

## ఆటో కార్మిక కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి.. కార్మిక సంఘాల నాయకులు డిమాండ్..



చీపురుపల్లి సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యం కారణంగా రాష్ట్రంలో వీధిన పడ్డ ఆటో కార్మికుల కుటుంబాలను కూడా ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో కార్మిక సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నాడు చీపురుపల్లి పట్టణంలో రాష్ట్ర సంఘాల పిలుపు మేరకు ఆటో కార్మికులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణంలోని ప్రధాన రహదారు లలో ఆటో కార్మికులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కూటమి ప్రభుత్వం తమను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఫిట్నెస్ సెంటర్ల పేరుతో ఆటో కార్మికులతో ప్రభుత్వం ఆటలాడుతుందని వారు విమర్శించారు. ఆటో కార్మికుల పైన పోలీస్, ఆర్టీవో అధికారుల దాడులను నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు.

## సీయం సహాయ నిధి నుండి చెక్కుల పంపిణీ



చీపురుపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అర్హులైన లబ్ధిదారులకు 10 లక్షల 86 వేల295 రూపాయల విలువ గల చెక్కులను బుధవారం చీపురుపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు లబ్ధిదారులకు అందజేశారు. నియోజకవర్గ పరిధిలోని అర్హులైన 17 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారాధ్యంలో నిర్విరామ కృషి జరుపుతుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిత్యం సహకారం అందచేయుటకు పాలకులు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సదర్భంగా చీపురుపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మహిళా శిశు సంక్షేమం కొరకు ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపర్డెంట్ సుధీర్, ఆసుపత్రి వైద్య సిబ్బంది, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, గవిడి నాగరాజు, దన్నాన రామచంద్రుడు, జనసేన పార్టీ నాయకులు విసనగిరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియాతో కేన్సర్ వస్తుందట..

### మరి మద్యం సేవిస్తే కేన్సర్ రాదా... యూరియా మద్యం అమ్మకాలు నిషేధించండి.. మండల సమావేశంలో సభ్యులు ధ్వజం...



శృంగవరపుకోట,సెప్టెంబర్17, ప్రభాతవార్త

యూరియా వాడకం వలన కేన్సర్ వ్యాధి వస్తుందని స్వయంగా ముఖ్యమంత్రి గారే చెబుతున్నప్పుడు మరి మద్యం సేవించడం వలన కూడా కేన్సర్ వస్తుందని అందువలన మద్యం అమ్మకాలు నిషేధించాలని పలువురు సభ్యులు ప్రశ్నించారు. బుధవారం ఎస్.కోట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సర్వసభ్య సమావేశానికి ముఖ్యంగా పలువురు మండల స్థాయి అధికారులు గైర్హాజరు కావడంతో ఎంపీపీ మండిపడ్డారు.సమావేశానికి అధికారులే రానప్పుడు సమస్యలు ఎలా పరిష్కారమవుతున్నాయని అధికారులు తీరు మార్చుకోవాలని తరువాత సమావేశానికి తప్పకుండా హాజరు కావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, ఎంపీడీవో సతీష్,ఈఓపీఆర్డీ ఐ.లక్ష్మీ,పలువురు అధికారులు సర్పంచ్ ఎంపీటీసీ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు



శృంగవరపుకోట,సెప్టెంబర్17, ప్రభాతవార్త

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు బుధవారం మండలంలోని శివరామరాజుపేటలో బీజేపీ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని రామాలయంలో బీజేపీ పార్టీ అధ్యక్షులు మరిసి శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో భాగంగా ముందుగా ప్రధాని మోదీ పేరున ప్రత్యేక పూజలు జరిపించారు. నాయకులు ఎల్.రామకోటి, డి.సూర్యారావు లు మాట్లాడుతూ ప్రధాని మోదీ హయాంలోనే దేశాభివృద్ధి జరుగుతుందని ఈరోజు ప్రపంచ దేశాలు మోదీ నాయకత్వాన్ని ప్రశంసిస్తున్నారని కొనియాడారు. ఎం.జగన్నాథం, టీడీపీ ఎస్. నాయుడు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా రక్త దాన శిబిరం



గరివిడి సెప్టెంబర్,17 ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని చీపురుపల్లి నియోజకవర్గ బిజెపి కో కన్వీనర్ మన్నెపురి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛంద రక్త దాన శిబిరం విజయవంతం అయ్యింది. రక్త దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. 86 రక్త బ్యాగులను దాతలనుండి వైద్యులు సేకరించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు పాల్గొని రక్త దాతలకు ప్రశంసాపత్రాలు అందించి వారిని అభినందించారు. మాజీ ఎంపిపి పైల బలరాం, బిజెపి నాయ కులు ఎం.శ్రీనివాసరావు, జి.త్రినాథ్, టిడిపి, జనసేన నాయకులు ఎస్.సురేష్, వి.రమణమూర్తి, మహంతి రమణమూర్తి, విసినిగిరి శ్రీనివాసరావు, తుమ్మగుంట సూరినాయుడు,శగ శవలి నాయుడు, మానవీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు బి.గోవింద రాజులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పోషకాహారం ప్రతి ఒక్కరికి అవసరం



భోగాపురం సెప్టెంబర్,17 ప్రభాతవార్త

పోషకాహార విలువలు ఉన్న పదార్థాలను ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని అప్పుడే ఆరోగ్యవంతమైన జీవితం ఉంటుందని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. భోగాపురం మండలంలోని సుందర పేట సిహెచ్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార విలువలు కలిగిన పలు వంట పదార్థాలతో స్టాల్స్‌ను నిర్వహించారు. ప్రతిరోజు తినే ఆహారంలో పోషకాహార విలువలు ఉండే వాటిని ఎంచుకోవాలని, వాటికే కాస్త మెరుగులు దిద్ది కుటుంబం అందరూ అలవాటు చేసుకుంటే ఆరోగ్యవంతులుగా ఎదుగుతామని ఆమె అన్నారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్లు సత్యవేణి, రాజేశ్వరి చిన్నారులకు కేంద్రాలలో పెట్టే పదార్థాలను ఎమ్మెల్యేకి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కోళ్ల



లక్కవరపుకోట, సెప్టెంబర్,17 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు రెండు వారాల పాటు స్వస్థ్ నారి సశక్త్ అభియాన్( ఆరోగ్య వంత మైన మహిళ- శక్తి వంత మైన కుటుంబం) అను సమగ్ర ఆరోగ్య ప్రచార మరియు సేవా కార్యక్రమము నిర్వహించ నున్నారు ఈ కార్యక్రమం ను బుధవారం ఎల్.కోట పిహెచ్‌సి లో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ శిబిరాలకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపడేలా లక్ష్యం తో కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేయడమైనది. ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లా లోని అన్ని గ్రామీణ మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్స్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు వైద్య నిపుణులు ప్రోగ్రాం ఇంచార్జ్ డాక్టర్ అజయ్ పి ఎచ్ సి డాక్టర్ అనిల్ కుమార్ ఇతర వైద్యులు జనసేన నాయకులు ఓ బ్బిన సత్యనారాయణ బిజెపి లీడర్ కిల్లి ఈశ్వర రావు మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లు నాయుడు సర్పంచ్ కేర్పు పార్వతి ఇతర నాయకులు టిడిపి రమేష్ అంగన్వాడీ ఆశ మహిళలు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యానికి పెద్ద పీట : ఎంఎల్ఏ నాగ మాధవి



భోగాపురం సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి భోగాపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో "స్వస్థ నారీ- సశక్త్ కుటుంబ్ అభియాన్" కార్యక్రమాన్ని ఈ రోజు ప్రారంభించారు. మహిళల ఆరోగ్య రక్షణ, బలమైన కుటుంబాల నిర్మాణం లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ శిబిరాలను చేపట్టడం ప్రశంసనీయమని ఆమె పేర్కొన్నారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో విస్తృతంగా ఆరోగ్య శిబిరాలు నిర్వహించబడతాయని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఆరోగ్య సిబ్బంది, వైద్యుల కృషిని అభినందించిన ఆమె, ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా తీసుకోవాలని సూచించారు.

## ప్రజా పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం



మక్కువ సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

మండల స్థాయిలో బాలల సంక్షేమం మరియు సంరక్షణ కమిటీ మరియు బాల్య వివాహ నిషేధ మరియు పర్యవేక్షణ కమిటీలు సమర్ధవంతమైన పనితీరుపై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురు వారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అర్జునరావు తెలిపారు. మండల స్థాయిలో గ్రామపంచాయతీ సర్పంచులకు, ఐసిడిఎస్ పర్యవేక్షకులకు, పంచాయతీ కార్యదర్శులకు, మహిళా సమరక్షణ కార్యదర్శులకు మరియు ఏఎన్ఎం లకు అవగాహన మరియు సామర్థ్య వృద్ధి కార్యక్రమం సమావేశ భవనములో ఉదయం 10.00 గంటలు నుండి 1.00 వరుకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి : యుటిఎఫ్ నేతల డిమాండ్



గజపతినగరం, సెప్టెంబర్ 17,ప్రభాతవార్త

ఉపాధ్యాయులకు బోధనేతర పనులు రద్దుచేసి, బోధనకే పరిమితం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శులు కిషోర్ కుమార్, మురళి మోహన్, సీనియర్ నాయకులు విజయగౌరి డిమాండ్ చేశారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రణభేరి ప్రచార జాతా బృందం బుధవారం మండలంలోని మరుపల్లి మోడల్ స్కూల్‌ను సందర్శించింది. మోడల్ స్కూల్,కేజీబీవీ ఉపాధ్యాయులు నుంచి ఉపాధ్యాయ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాస్ రావు, ప్రధానకార్యదర్శి ఈశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ జె.రమేష్ పట్నాయక్, సీనియర్ నాయకులు డి. రాము జిల్లా కోశాధికారి సిహెచ్. భాస్కరరావు జిల్లా కార్యదర్శి అల్లు శంకరరావు పాల్గొన్నారు.

## ఎరువులపై తప్పుడు ప్రచారం తగదు : ఏఎంసి చైర్మన్ గోపాలరాజు



గజపతినగరం, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

రెండు పర్యాయాలు నియోజకవర్గ శాసనసభ్యులుగా పనిచేసిన బొత్స అప్పల నరసయ్య యూరియా సరఫరాపై తప్పుడు ప్రచారాలు చేయడం తగదని స్థానిక ఏఎంసీ చైర్మన్ పి.వి.వి గోపాలరాజు అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, యూరియా పంపిణీలో కొంత ఇబ్బంది కలిగిన మాట నిజమేనని, దీన్ని అదునుగా భావించి వైకాపా కార్యకర్తలను రెచ్చగొట్టి దాడులు చేయించడం తగునా! అని ప్రశ్నించారు. మాజీ మండల అధ్యక్షురాలు గంట్యాడ శ్రీదేవి మాట్లాడుతూ, రాజకీయాల్లో ఎంతో అనుభవం ఉన్న అప్పల నరసయ్య ఈ విధంగా కార్యకర్తలను రెచ్చగొట్టడం తగదని అన్నారు. ఈ కార్యక్రమంలో దత్తి రాజేరు మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, స్థానిక పిఏసిఎస్ అధ్యక్షులు లెంక బంగారనాయుడు, జి.గోవింద, వైకుంఠం ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది



దత్తిరాజేరు సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉంటారని ప్రాథమిక వైద్యులు డాక్టర్ సతీష్ కుమార్ అన్నారు స్వస్తినారి స్వసక్ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం దత్తిలో నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మరియు ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తారు. ఆయన మాట్లాడుతూ 14 రకాల వైద్య సదుపాయాల గురించి వైద్య సదుపాయాల అందించడం జరుగుతుందన్నారు. సిహెచ్ఓ చిన్ని కృష్ణ పి హెచ్ ఎం హెచ్ వి రమణమ్మ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్య పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి : ఎం.ఎల్.ఎ.నాగ మాధవి



నెల్లిమర్ల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్య వంతులు కావాలని ఎంఎల్ఏ లోకం నాగమాధవి అన్నారు. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన "స్వస్థ నారి సశక్తి పరివార్" పథకాన్ని ఆమె స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగ మాధవి మాట్లాడారు. నగర పంచాయతీ చైర్పర్సన్ బంగారు సరోజిని, జనసేన పార్టీ నాయకులు చనమల్లు వెంకటరమణ, ఎంఎం నాయుడు, జన ప్రసాద్. ఆసుపత్రి సలహా సంఘం కమిటీ సభ్యులు మజ్జి రాంబాబు, దురగాసి శేఖర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.తిరుమలాదేవి, కౌన్సిలర్ జన సంధ్యారాణి, కమిషనర్ టి జై రామ్, జనసేన పార్టీ నాయకులు రవ్వ నాని, అప్పికొండ రవికుమార్, మద్దిల అప్పన్న, మాత మురళీ మోహన్, ఎంపీడీవో కార్యాలయం ఏవో పి.సుదర్శనం, డిప్యూటీ ఎంపీడీవో శంకర్ జగన్నాథం, వెలుగు ఏపిఎం సురేష్, వైద్యులు పాల్గొన్నారు.

## ఘనంగా విరేష్ దేవ్ పుట్టినరోజు వేడుకలు



కురుపాం, సెప్టెంబర్17, ప్రభాతవార్త

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం కురుపాం మండల కేంద్రంలో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కోట దుర్గమ్మ కోవేలలో అర్చన పూజ నిర్వహించారు. అనంతరం టీడీపీ పార్టీ కార్యాలయం నందు కేక్ కట్ చేసి వేడుక చేసుకున్నారు. అనంతరం కురుపాం ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ కార్యక్రమం చేశారు. తరవాత కురుపాం కోటలో కోట సిబ్బందితో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు.


## గణిత రాష్ట్ర రిసోర్స్ పర్సన్లగా బంగారయ్య, సత్యనారాయణ మాస్టార్లు



నెల్లిమర్ల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మెగా డీఎస్సీ 2025 ద్వారా కొత్తగా నియమిం చబడిన ఉపాధ్యాయుల కోసం నిర్వహించే శిక్షణ కార్యక్రమం కోసం రాష్ట్ర స్థాయి రిసోర్స్ పర్సన్‌లుగా జిల్లా నుండి గణితం సబ్జెక్టు కు నెల్లిమర్ల నగర పంచాయతీ జరజాపుపేట ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు శివుకు బంగారయ్య, మండలంలోని సరిపల్లి ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సత్యనారాయణ ఎంపికయ్యారు. వీరికి అమరావతిలో 3 రోజుల పాటు విట్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ఉంటుంది.వీరు ఇద్దరూ రాష్ట్ర రిసోర్స్ పర్సన్‌లుగా ఎంపిక కావడం జిల్లా విద్యా శాఖ, ఉపాధ్యాయ సంఘాలు,విద్యార్థులు,తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి.. యూటీఎఫ్ నేతలు డిమాండ్..



శృంగవరపుకోట,సెప్టెంబర్17, ప్రభాతవార్త

ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలే తప్పా బోధనేతర పనులు అప్పగించవద్దని యూటీఎఫ్ నేతలు డిమాండ్ చేశారు.బుధవారం ఎస్.కోట దేవిబొమ్మ జంక్షన్ వద్ద యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.రమణ అధ్యక్షతన రణబేరి జీపు జాత ముగింపు కార్యక్రమం నిర్వహించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కిషోర్ కుమార్, మురళీ మోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ జీఓ నెంబర్117 కు ముందు రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 40లక్షల మంది వరకు విద్యార్థులు ఉండేవారని ఇప్పుడు జీఓ21 ద్వారా తొమ్మిది రకాలగా పాఠశాలలు ఏర్పాటు చేయడం వలన 29లక్షలకు పడిపోయారన్నారు. అలాగే 12వ పిఆర్సీని అమలు చేయాలని 30కోట్లకు పైగా ఉన్న డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కోశాధికారి మోహన్ రావు,సీనియర్ నాయకులు విజయ్ గౌరీ,రాష్ట్ర కౌన్సిలర్ జి.వెంకటరావు,తిరుపతి నాయుడు,త్రినాథరావు, మహిళ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిరిమాను చెట్టు గుర్తింపు



విజయనగరం, సెప్టెంబరు 17 (ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరం ఇలవేల్పు, ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవానికి కీలకమైన సిరిమాను చెట్టును గుర్తించారు. ఈ ఏడాది సిరిమాను చెట్టు గంట్యాడ మండలం కొండతామరాపల్లి గ్రామంలో సాక్షాత్కరించినట్లు పైడితల్లి సిరిమాను పూజారి బంటు పల్లి వెంకటరావు వెల్లడించారు. గ్రామానికి చెందిన చల్లా అప్పలనాయుడు, నారాయణమూర్తి, రామకృష్ణ కల్లాల్లో సిరిమాను, లోకవరపు సత్యం కల్లంలో ఇరుసుమానును గుర్తించారు. అత్యంత పవిత్రమైనదిగా భావించే ఈ చెట్లకు బుధవారం వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, బొట్టు పెట్టారు. ఆలయ సహాయ కమిషనర్ కె.శిరీష, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## కొత్తపేటలో ఉచిత వైద్య శిబిరం



పాచిపెంట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

కోటికి పెంట పంచాయతీ కొత్తపేట గిరిజన గ్రామంలో జ్వరాలు ఉధృతంగా ఉండడంతో ఆ గ్రామ సర్పంచ్ ఇజ్జాడ అప్పలనాయుడు ఆధ్వర్యంలో వైద్య శిబిరం బుధ వారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామంలో గల పలువు రోగులకు రక్త నమోనాలు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు రోగులకుఉచితంగా సంబంధిత ఏఎన్ఎంలు అందజేశారు. గ్రామంలో జ్వర పీడితులు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో కోటికి పెంట పంచాయతీ ఏఎన్ఎం సబ్ సెంటర్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్ పాల్గొన్నారు.

## అక్టోబర్ 7న ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర వ్యాప్త ధర్నా ప్యాప్టో నాయకులు శ్రీనివాస్



లక్కవరపు కోట, సెప్టెంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వపాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయు లు సమస్యలు పరిష్కారం కోసం అక్టోబర్ 7న రాష్ట్ర వ్యాప్తంగా ప్యాప్టో ఆధ్వర్యంలో ధర్నాలు చేయనున్నామని ఏపిటీఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుమ్మడి శ్రీనివాస రావు తెలిపారు బుధవారం మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల శాఖ అధ్యక్షులు వారి ఇంట్లో సమావేశం జరగడం జరిగింది. నాలుగు డిఏలు పెండింగ్‌తో పాటు చాలా సమస్యలు సుమారు 20 సమస్యల వరకు ఉన్నాయి అని ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని కోరుతూ అక్టోబర్-7 నిర్వహించే ధర్నాన్ని ఉపాధ్యాయులు జయప్రదం చేయాలని కోరుతూ మండల శాఖ తరపున విజ్ఞప్తి చేశారు మండలంలో కూడా స్థానిక సమస్యల్ని కూడాఅధికారులకు విన్నవిస్తాం. అని ఉపాధ్యాయులందరూ రాబోయే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. మండల శాఖ గౌరవఅధ్యక్షులు పసగాడ గంగాధర్ ఎల్ కోట మండల, అధ్యక్షులు పెంటపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పెద్దబజార్‌లో డిపోరైస్ అక్రమరవాణా : టౌన్ ఎస్.ఐ



సాలూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

సాలూరు పట్టణంలో పీడిఎస్ (డిపో) బియ్యం అక్రమంగా దందా చేస్తున్న వ్యాపారులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. బుధవారం టౌన్ ఎస్ఐ అనిల్ కుమార్ తెలియజేసిన వివరాల ప్రకారం పెద్ద బజారులో డిపోరైస్ పెద్ద ఎత్తున క్రయ, విక్రయాలు (రవాణా) జరుగుతుదని సమాచారం మేరకు సిబ్బందితో రైడ్ చేశామని తెలిపారు. ఈ మేరకు గంటా చందు అలాగే మండ కామేశ్వరరావు అనే వ్యాపారాలు వద్ద నుండి 49 బస్తాలలో ఉన్న 981కిలోల డిపోరైస్ స్వాధీ నం చేసుకున్నామన్నారు. వారిపై కేసునమోదు చేసి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్టిట్ వారికి ఆ డిపోరైస్ (బియ్యం) అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ రైడ్‌లో పట్టణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి తీరుపై సర్పంచ్ ఆగ్రహం.. వేపాడ మండల సమావేశం



వేపాడ, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని బానాది గ్రామ పంచాయతీ కార్యదర్శి మూర్తి తనను అవమాన పరచడమే కాకుండా 14నెలలుగా పంచాయతీ సమావేశం నిర్వహించలేదని సర్పంచ్ కర్రి యశోద ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వేపాడ మండల పరిషత్ సమావేశం మందిరంలో ఎంపీపీ దొగ్గసత్యవంతుడు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శాఖల వారీగా సమీక్ష నిర్వహిస్తుండగా బానాది సర్పంచ్ మట్లాడుతూ ప్రజా ధనంతో నిర్మించిన సచివాలయాన్ని అనధికారికంగా ఎందుకు మార్చారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పలువురు ఎంపిటీసీ సభ్యులు, సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్యదర్శిపై చర్యలు తీసుకోకుంటే సభ నుండి వాకౌట్ చేస్తామని స్పష్టం చేశారు. సభ్యుల ఆగ్రహంపై ఎంపిడిఓ సూర్యనారాయణ స్పందిస్తూ కార్యదర్శి తీరుపై ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వడమే కాకుండ పంచాయతీ సమావేశం జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని భరోసా ఇవ్వడంతో సభ్యులు శాంతించారు. అలాగే వ్యవసాయం, ఇంజనీరింగ్, శాఖల పనితీరుపై సమీక్షించారు. పలు గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## పాచిపెంటలో ఘనంగా జరుపుకున్నశ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి



పాచిపెంట సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

శ్రీ విరాట విశ్వకర్మ భగవాన్‌ని జయంతి, యజ్ఞ మహోత్సవంను మండల కేంద్రమైన పాచిపెంట బ్రహ్మంగారి ఆలయం వద్ద బుధవారం పురోహితులు బ్రహ్మశ్రీ ఏ రాంబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమం పాచిపెంట మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. వేదమంత్రాలతో యజ్ఞమును భక్తిశ్రద్ధలతో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకునే తీర్థప్రసాదమును స్వీకరించారు. ఈ కార్యక్రమము బుధవారం నుండి శుక్రవారం వరకు నిర్వహించినట్లు విశ్వ బ్రాహ్మణ సంఘం ప్రతినిధి నిర్వాహకులు కలగర్ల చిన్న మరియు పలువురు తెలిపారు.

## ఆటో బోల్తా ఇద్దరుకి గాయాలు



పాచిపెంట సెప్టెంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోపి కోనవలస గ్రామం సమీపంలో బుధవారం ఉదయం 9 గంటల సుమారుగా సమయం ఆటో డ్రైవర్ అజాగ్రత్తగా ఆటోను నడిపి లారీని వెనుక బంపర్‌కు తగిలించడం వలన ఆటో బోల్తా పడడంతో ఇద్దరు గాయాలు తగిలినట్లు ఎస్సై వెంకట సురేష్ విలేకరులకు తెలిపారు. ఆటో డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వసతి గృహాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి భవిత



నెల్లిమర్ల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త

నెల్లిమర్లలోని సాంఘిక సంక్షేమ బాలురు వసతి గృహాన్ని జిల్లా న్యాయమూర్తి ఏ.భవిత బుధవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహ పరిసరాలను, విద్యార్థుల నివసించే గదులను, వంటసాలను పరిశీలించారు. విద్యార్థులతో సమావేశమై ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆమె సూచించారు. విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని వసతి గృహ సంక్షేమాధికారి చంద్రునాయుడుకు, సిబ్బందికి సూచించారు.తాసిల్దార్ కే శ్రీకాంత్, ఎంపీడీవో కార్యాలయం ఏవో పి సుదర్శనం, వసతి గృహ సంక్షేమ అధికారి చంద్రు నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అచ్చారావు వర్ధంతి



వేపాడ,సెప్టెంబర్,17 ప్రభాతవార్త

ఆదర్శప్రాయుడు,ప్రజా సేవకుడు, ఏపీ దళిత కూలి రైతు సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వర్గీయ తాడి అచ్చారావు అడుగుజాడల్లో యువత నడుస్తూ ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని మండల మాల మహానాడు అధ్యక్షుడు మరియు ఏపీ దళిత కూలి రైతు సంఘం సభ్యులు దేబార్కి కిరణ్ అన్నారు.మండల కేంద్రం వేపాడ అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం అచ్చారావు 5వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం స్వర్గీయ తాడి అచ్చారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## మన డబ్బులు... మన లెక్కలపై అవగాహన



గజపతినగరం, సెప్టెంబర్ 17 (ప్రభాతవార్త

మండలంలోని గంగ చోళ్ళపెంట, కొనిశ గ్రామాలలో బుధవారం స్వయం సహాయక సంఘ సభ్యులకు మన డబ్బులు.... మన లెక్కలపై వెలుగు ఏపీఎం పి.నారాయణ రావు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ, పొదుపు సంఘాలు లలోని మహిళలు చేసినటువంటి పొదుపు, అలాగే వాళ్ల తీసుకున్న అప్పులు తిరిగి చెల్లించే అప్పులు వంటి వివరాలు ఉమెన్ పవర్ యాప్ ద్వారా ప్రతి సభ్యురాలు తెలుసుకోవచ్చన్నారు. ప్రతి సంఘ సభ్యురాలు తమ స్మార్ట్ ఫోన్లో గాని , కుటుంబ సభ్యుల స్మార్ట్ఫోన్లో ఉమెన్ పవర్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. తద్వారా పొదుపు తో పాటు అన్ని రకముల అప్పుల సమాచారం ఈ యాప్ ద్వారా తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే వ్యక్తిగత సమాచారంతోపాటు, సంఘ సమాచారం కూడా తెలుసుకునే అవకాశం ఈ యాప్లో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.సి రామనాయుడు, వివోఏలు, స్వయం సహాయక సంఘసభ్యులు పాల్గొన్నారు.

Tera page-8 (18-9 -25).qxd:Tera page-8 (18-9 -25).qxd 1/1/02 6:26 AM Page 1



# తెర

## బంపరాఫర్లు



మిల్కీ బ్యూటీ తమన్నా ఇప్పుడు బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఓ వైపు సినిమాల్లో హీరోయిన్‌గా నటిస్తూనే, మరోవైపు స్పెషల్ సాంగ్స్‌తో ప్రేక్షకులను మెప్పిస్తూ పాపులారిటీ పెంచుకుంటోంది. ఓ స్టార్ హీరోయిన్ ఐటమ్ సాంగ్స్ చేస్తే కెరీర్‌కు నష్టం కలిగే అవకాశముంటుందని అందరూ అనుకునే రోజులు పోయాయి. ఇప్పుడు తమన్నా చేసే స్పెషల్ సాంగ్స్ ఆమెకు బంపరాఫర్స్‌ను తెస్తున్నాయి. ఇటీవల జైలర్, బోలే చుడియాన్, స్త్రీ 2, రైడ్ 2 వంటి సినిమాల్లో చేసిన పాటలు మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఇప్పుడు తొలిసారి డిజిటల్ స్క్రీన్‌పై కూడా తమన్నా ఓ స్పెషల్ సాంగ్‌తో అలరించబోతోంది. షారూఖ్ ఖాన్ తన కుమారుడు ఆర్యన్ ఖాన్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ రూపొందిస్తున్న బ్యాడ్స్ ఆఫ్ బాలీవుడ్ వెబ్‌సిరీస్‌లో తమన్నా ఓ హాట్ నెంబర్ చేసింది. ఇది సెప్టెంబర్ 18న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. ఒక సినిమా కోసం ఆరు నెలల సమయం వెచ్చించినా 45 కోట్ల రెమ్యూనరేషన్ వస్తే, ఓ స్పెషల్ సాంగ్ కోసం కేవలం కొన్ని రోజుల షూటింగ్‌తో 1 2 కోట్లు అందుకుంటోందట తమన్నా. అందుకే అలాంటి ఆఫర్లను వదులుకోకుండా, అందులోనూ తన గ్లామర్ అందాన్ని బాగా ఉపయోగించుకుంటోంది. ప్రస్తుతం తమన్నా చేతిలో రొమియో, రేంజర్, వివాన్ సినిమాలు ఉన్నాయి. స్పెషల్ సాంగ్స్ చేస్తూనే కథానాయికగా అవకాశాలు అందుకోవడం ఆమెకు ప్లస్ అయింది. సినిమాల్లో నటిస్తూ, స్పెషల్ నంబర్స్‌తో జోరు కొనసాగిస్తున్న మిల్కీ బ్యూటీ కెరీర్‌లో కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తోంది.

## అవకాశాన్ని నిలబెట్టుకోవడానికి


# వంద శాతం ఎఫర్ట్ పెడతా

నాకు అవకాశం ఇవ్వడమే గొప్ప వరం. అవకాశాన్ని నిలబెట్టుకోవడానికి ఎంత దూరమైనా వెళ్తాను అని హీరో తేజ అన్నారు. విజయవాడలో నిర్వహించిన బ్రహ్మాండ్ బ్లాక్ బస్టర్ మిరాయ్ సక్సెస్ సెలబ్రేషన్స్‌లో ఆయన మాట్లాడారు. మీ అందరినీ థియేటర్స్‌కి రమ్మని చెప్పాలంటే ముందు నాకు సాటిస్ఫాక్షన్ ఉండాలి. అందుకోసం వంద శాతం ఎఫర్ట్ నేనెప్పుడూ పెడతాను. ఈ సక్సెస్ నాది మాత్రమే కాదు, మా టీమ్‌లో ప్రతి ఒక్కరిది. ఈ విజయాన్ని నేను ఎంతో బాధ్యతగా ఫీల్ అవుతున్నాను. తర్వాత చేసే సినిమాల్లో కూడా అంతే కృషి చేస్తాను. ఈ సినిమాకి మనోజ్ ఎంతో వెయిటేజ్ యాడ్ చేశారు. శ్రీయ గారు ఈ కథకి అమ్మ పాత్ర పోషించారు. డైరెక్టర్ బాబీ మాట్లాడుతూ మాది గుంటూరు. విజయవాడలో చదువుకున్నాను. ఇంద్ర సినిమా 175 డేస్ విజయవాడలోనే జరిగింది. ఆరోజు వచ్చిన వేలాదిమందిలో నేను ఒక్కడినే. ఆరోజు చిరంజీవి గారితో స్టేజి మీద ఉన్న చిన్న బుడ్డోడు తేజ. ఈ రోజు పాన్ ఇండియా స్టార్‌గా అదరగొడుతున్నాడు. హనుమాన్ లాంటి సక్సెస్ తర్వాత ఒక సినిమాను నమ్ముకుని మూడేళ్ల పాటు డెడికేషన్‌తో వర్క్ చేయడం మామూలు విషయం కాదు. తన డెడికేషన్‌కి ది బెస్ట్ ఎగ్జాంపుల్ మిరాయి అని అన్నారు. రాకింగ్ స్టార్ మంచు మనోజ్ మాట్లాడుతూ... ఎన్నో సంవత్సరాల తర్వాత నా విషయంలో మా అమ్మ కళ్ళల్లో ఆనందం చూశాను. నా ఫ్యామిలీ అంతా కలిసి సినిమా చూస్తుంటే ఆ అనుభూతి జీవితంలో మర్చిపోలేను. ఎన్ని జన్మలెత్తినా ఈ అభిమానం ఉంటే చాలు. కార్తీక్ గారు అందరి ఆకలి తీర్చేశారు అని పేర్కొన్నారు. డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని మాట్లాడుతూ.. శ్రీయ గారు తన డిగ్నిటీతో అంబికా పాత్రకు ప్రాణం పోశారు. తేజ మూడేళ్ల తన జీవితాన్ని ఈ సినిమా కోసం పెట్టాడు అన్నారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్, నటి శ్రియ శరన్, హీరోయిన్ రితిక నాయక్, మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభిరామ్, ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు, మంత్రి కందుల దుర్గేష్, మ్యూజిక్ డైరెక్టర్ గౌర హరి, డైరెక్టర్ సందీప్ రాజ్, రైటర్ మణి బాబు కరణం ప్రసంగించారు.



మిరాయ్ సక్సెస్ సెలబ్రేషన్స్‌లో హీరో తేజ, మనోజ్ , డైరెక్టర్లు డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని, బాబీ, హీరోయిన్ రితిక నాయక్, మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి తదితరులు

## మోడీ బయోపిక్ 'మా వంద్లే



దేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బయోపిక్ ను 'మా వందే టైటిల్‌తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి.ఎం. ఈ చిత్రంలో మోడీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్ప బలం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోడీ జీవితాన్ని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్.సీహెచ్. సమాజం కోసం ఎన్నో ఆకాంక్షలు గల బాలుడి నుంచి దేశ ప్రధానిగా మోడీ ఎదిగిన క్రమాన్ని 'మా వంద్లే సినిమాలో చూపించనున్నారు. బుధవారం మోడీ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా అనౌన్స్ చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత వీర్ రెడ్డి.ఎం. మాట్లాడుతూ ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా ఆయన జీవిత కథా చిత్రం 'మా వంద్లేను మా సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనౌన్స్ చేయడం సంతోషంగా ఉంది. మోడీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని సంఘటనలు, విశేషాలన్నీ ఎంతో సహజంగా ఈ సినిమాలో చూపించబోతున్నాం. పాన్ ఇండియా భాషలతో పాటు ఇంగ్లీష్‌లోనూ నిర్మిస్తున్నాం. ప్రపంచ నాయకుడిగా మోడీ ఎదగడం వెనక ఆయన మాతృమూర్తి హీరాబెన్ ఇచ్చిన ప్రేరణ, తల్లితో మోడీకి గల అనుబంధం ఈ చిత్రంలో భావోద్వేగాలను పంచనుంది. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్ప బలం గొప్పదనే సందేశం ఈ కథలో కీలకాంశంగా ఉండనుంది. మచ్చలేని నాయకుడిగా దేశ సేవకే జీవితాన్ని అంకితం చేస్తున్న ప్రధాని మోడీ జీవిత విశేషాలను 'మా వంద్లే సినిమాటిక్ యూనివర్స్‌లో ప్రేక్షకులందరికీ నచ్చేలా ఆవిష్కరించబోతున్నాం. అన్నారు.

## నా డాలర్ డ్రీమ్స్ గుర్తొచ్చాయి

వెర్సటైల్ యాక్టర్ తిరువీర్, టీనా శ్రావ్య హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న చిత్రం ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో. 7 పి.ఎం.ప్రొడక్షన్స్, పప్పెట్ షో ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై సందీప్ అగరం, అస్మితా రెడ్డి బాసిని ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రాహుల్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్నారు. నవంబర్ 7న సినిమా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ టీజర్‌ను రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ, సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల రిలీజ్ చేశారు.

అనంతరం శేఖర్ కమ్ముల మాట్లాడుతూ తిరువీర్ ప్రామిసింగ్ హీరో. టాలీవుడ్‌లో తనకంటూ సొంతంగా ఓ స్పేస్ క్రియేట్ చేసుకుంటాడు. ఆయనకు ప్రీ వెడ్డింగ్ షో లాంటి మరిన్ని మంచి సినిమాలు చేయాలి. హీరోయిన్ నాచురల్‌గా కనిపించింది. ఇలాంటి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు నిర్మించడానికి ధైర్యం, పాషన్ ఉండాలి. నిర్మాతలను చూస్తుంటే నా డాలర్ డ్రీమ్స్, ఆనంద్ రోజులు గుర్తొచ్చాయి. కంప్లీట్ క్లీన్ ఫిల్మ్ అని తిరువీర్ అన్నాడు. బ్యాక్‌డ్రాప్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది. టీజర్‌ను చూడగానే సినిమా చూడాలని అనిపిస్తుంది. దర్శకుడి మార్కు కనిపిస్తుంది. ప్రీ వెడ్డింగ్ షో సినిమా పెద్ద విజయాన్ని సాధించాలి అని పేర్కొన్నారు. హీరో తిరువీర్ మాట్లాడుతూ ఈ కథ వింటున్నప్పుడు స్టార్టింగ్ నుంచి చివరి వరకు నవ్వుతూనే ఉన్నాను. అప్పుడే ఈ సినిమా చేయాలని ఫిక్సయ్యాను. మార్కెట్ లెక్కల గురించి ఆలోచించకుండా నిర్మాతలు సందీప్, రంజిత్ ధైర్యంగా సినిమా చేయడానికి ముందుకొచ్చారు. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ రిస్క్ చేసి సినిమా చేస్తున్నప్పుడు మంచి కథను సపోర్ట్ చేయడానికి నేను ఏం చేయగలను అనిపించింది. పప్పెట్ షో అనే బ్యానర్ లాంచ్ చేసి రెమ్యూనరేషన్ తీసుకోకుండా సినిమాలో భాగం అయ్యాను. ఈ సినిమా నా నమ్మకాన్ని నిలబెడితే భవిష్యత్తులో ఇలాంటి కొన్ని సినిమాలు చేస్తాను. షూట్ మొత్తం పిక్నిక్‌లా సాగింది అని పేర్కొన్నారు. ప్రొడ్యూసర్ సందీప్ మాట్లాడుతూ డైరెక్టర్ రాహుల్ నాకు ప్రొడ్యూసర్‌గా లైఫ్ ఇచ్చాడు. మేము అనుకున్న బడ్జెట్ కంటే ఐదింతలు పెరిగింది. కథపై నమ్మకంతో ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సినిమా చేశాం. 35 రోజులు అరకులో షూట్ చేశామన్నారు. డైరెక్టర్ రాహుల్ శ్రీనివాస్, హీరోయిన్ టీనా శ్రావ్య, నిర్మాత అశ్విత రెడ్డి, యాక్టర్ రోహన్, యాక్టర్ నరేంద్ర రవి, ఎడిటర్ నరేష్ మాట్లాడారు.



గ్రేట్ వెడ్డింగ్ షో టీజర్ లాంచ్ ఈవెంట్‌లో మాట్లాడుతున్న శేఖర్ కమ్ముల

## పొలిటికల్ మీడియేటర్

హీరో విజయ్ ఆంటోనీ మార్గన్ విజయం తర్వాత మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్ భద్రకాళితో వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కన్టెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్, రాణా దగ్గుబాటి స్పిరిట్ మీడియాతో కలిసి గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు.

భద్రకాళి సెప్టెంబర్ 19న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా హీరో విజయ్ ఆంటోనీ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. భద్రకాళి పొలిటికల్ థ్రిల్లర్. కరెంట్ పాలిటిక్స్ ఇందులో కోర్ ఎలిమెంట్. నేను పొలిటికల్ మీడియేటర్‌గా కనిపిస్తాను. సాధరణంగా రాజకీయాల్ని మనం సినిమాల్లో చాలా డ్రమెటిక్‌గా చూస్తాం. కానీ ఈ సినిమాలో పాలిటిక్స్ చాలా నేచురల్ గా చూపించారు. రాజకీయాల్లో ఒక మీడియేటర్ పాత్ర ఎలా ఉంటుంది? ఒక పెద్ద పెద్ద స్కాం లో తన పాత్ర ఏమిటి? అనేది ఆడియన్స్ కి న్యూ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. ఈ పాలిటిక్స్ ప్రతి ఒక్కరు రిలేట్ చేసుకునేలా వుంటుంది. పొలిటికల్ సినిమాల్లో ఇది ఒక డిఫరెంట్ మూవీ. ఇలాంటి పొలిటికల్ బ్రోకర్ క్యారెక్టర్ ఇప్పటివరకు క్యారెక్టర్ రాలేదు. ఈ ప్రతి ఎలిమెంటు చాలా రియల్‌గా కనిపిస్తుంది. మేకప్ లేకుండా నటించా. నా 25 సినిమాల జర్నీలో ప్రేక్షకులు ఎంతో ప్రేమ అభిమానాన్ని పంచారు. నాకు టాలెంటు ఉందో లేదో తెలియదు కానీ నేను చాలా సిన్సియర్ హార్డ్ వర్క్ చేస్తాను. సినిమా కోసం రాత్రి పగలు కష్టపడతాను. భవిష్యత్తులో కూడా నిజాయితీతో కూడిన సినిమాలని చేయాలని భావిస్తున్నాను అని పేర్కొన్నారు.



భద్రకాళి హీరో విజయ్ ఆంటోనీ

## ఏడు తరాల యుద్ధం

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా బుధవారం ఓ ఇంటెన్స్ ప్రాజెక్ట్ ఒకటి ఆ సినిమా మేకర్స్ అనౌన్స్ చేశారు. మరి ఆ చిత్రమే 'ఏడు తరాల యుద్ధం. ఒక సాలిడ్ పోస్టర్‌తో మేకర్స్ 1948 సమయంలో నిజాం చివరి తరంతో పోరాటం చేసిన తెలంగాణ విప్లవ సమయం సంఘటనల ఆధారంగా అనౌన్స్ చేసిన సినిమానే ఇది. అప్పటి సమయంలో మగవారు, ఆడవారు, రైతులు తమ స్వేచ్ఛ కోసం తమ గౌరవం కోసం చేసిన పోరాటమే ఈ కథ. ఇక ఈ చిత్రాన్ని దర్శకుడు బొమ్మ వేణు గౌడ్ తెరకెక్కిచనుండగా తానే ఎడిటర్ గా మరియు వి ఎఫ్ ఎక్స్ పనులు కూడా చేస్తున్నట్టు కన్ఫర్మ్ చేశారు. ఇక ఈ చిత్రానికి సుభాష్ ఆనంద్ సంగీతం అందిస్తుండగా మేకర్స్ ఈ హిస్టారికల్ చిత్రాన్ని భవిష్యత్ తరాలకి గుర్తుండిపోయే ట్రీట్ ఇచ్చే విధంగా వచ్చే ఏడాదిలో రిలీజ్ చేసేందుకు సిద్ధం చేస్తున్నారు.



## ఓజిలో అర్జున్ దాస్ ఎంట్రీ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ లేటెస్ట్ చిత్రం ఓజి కోసం ప్రేక్షకులు ఎంత ఆసక్తిగా చూస్తున్నారో అందరికీ తెలిసిందే. ఈ సినిమాను దర్శకుడు సుజిత్ పూర్తి యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కించగా ఇందులో పవన్ కళ్యాణ్ వింటేజ్ లుక్స్‌తో బాక్సాఫీస్‌ను తగలబెట్టేందుకు సిద్ధమవుతున్నాడు. ఇక ఈ సినిమాను సెప్టెంబర్ 25న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ చేస్తున్నారు మేకర్స్. ఈ క్రమంలో ఈ చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా తాజాగా ఈ సినిమాలోని మరో పవర్‌ఫుల్ పాత్ర అర్జున్ పోస్టర్‌ను రివీల్ చేశారు. ఈ సినిమాలో అర్జున్ అనే పాత్రలో అర్జున్ దాస్ నటిస్తున్నాడు. పవర్‌ఫుల్ లుక్స్‌తో కిక్ బాక్సింగ్ చేస్తున్న అర్జున్ దాస్ లుక్స్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేస్తోంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హాష్మి విలన్‌గా నటిస్తుండగా అందాల భామ ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

**నిజమా..?ఏ ఐ మాయాజాలమా**

ఈ సినిమా నుంచి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి రెండు క్రేజీ స్టిల్స్ సోషల్ మీడియాలో ఓ రేంజ్‌లో వైరల్ అవుతూ షేక్ చేస్తున్నాయి. గ్లింప్స్‌లో చూపించిన అవుట్ ఫిట్స్‌లో పవన్ లుక్స్ అదిరిపోయాయి. దీనితో ఇవి నిజమేనా లేక ఏ ఐ మాయాజాలమా అని అనుకున్న వారు కూడా లేకపోలేరు.

## కోర్ట్ జంట బ్యాండ్ మేళం



కోర్ట్ చిత్రంలో అందరినీ ఆకట్టుకున్న హర్ష్ రోషన్, శ్రీదేవీ అపల్లా మరోసారి ఓ అందమైన ప్రేమ కథతో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నారు. ఈ క్యూట్ కాంబోని బ్లాక్ బస్టర్ రచయిత కోన వెంకట్ తెరపైకి తీసుకు వస్తున్నారు. ఈ చిత్రాన్ని కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై కావ్య, శ్రావ్య నిర్మిస్తున్నారు. శివరాజు ప్రణవ్ ఈ చిత్రాన్ని సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మ్యాంగో మాస్ మీడియా ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. సంగీతం, ప్రేమ, భావోద్వేగాలు, మనోహరమైన కథతో ఈ మూవీని సతీష్ జవ్వాజీ తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ అధికారికంగా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను టైటిల్ గ్లింప్స్‌తో ప్రకటించారు. ఈ చిత్రానికి బ్యాండ్ మేళం అని టైటిల్ పెట్టారు. ఎవ్రీ బీట్ హ్యాజ్ యాన్ ఎమోషన్ అనేది ఉప శీర్షిక. టైటిల్ గ్లింప్స్‌ను ఫస్ట్ బీట్ అంటూ రిలీజ్ చేశారు. తెలంగాణ యాసలో విజయ్ బుల్గానిన్ స్వరపరిచిన అందమైన ఓ జానపద గీతంతో గ్లింప్స్ ప్రారంభమైంది. ఈ ఫస్ట్ బీట్‌లో యాదగిరి (హర్ష్ రోషన్) తన ప్రేయసి రాజమ్మ (శ్రీదేవి అపల్ల) కోసం ఇంట్లోకి వచ్చి వెతుకుతుంటాడు. తెలంగాణ యాసలో హీరో హీరోయిన్ల మధ్య జరిగే సంభాషణ అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఇక చివర్లో అయితే హార్ట్ టచింగ్ ఎమోషన్, మ్యూజిక్‌తో టైటిల్ గ్లింప్స్ అందరినీ కదిలించేలా ఉంది. ఈ టైటిల్ గ్లింప్స్ చూసిన తరువాత ఓ అందమైన గ్రామీణ ప్రేమ కథను తెరపై చూడబోతోన్నామనే ఫీలింగ్ మాత్రం అందరిలోనూ కలిగింది. ఆస్కార్ అవార్డు గ్రహీత అయిన గీత రచయిత చంద్రబోస్ ఈ చిత్రానికి సాహిత్యం అందిస్తున్నారు. శివ ముప్పరాజు ఎడిటింగ్, స్క్రీన్ ప్లే బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సతీష్ ముత్యాల సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వెర్సటైల్ యాక్టర్ సాయికుమార్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అద్భుతమైన సాంకేతిక బృందం, భారీ తారాగణంతో, మ్యూజికల్, ఎమోషనల్ జర్నీగా అందమైన ప్రేమ కథను త్వరలోనే ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు.

## వణుకు పుట్టించే విలనిజం



విలన్‌గా పేరు తెచ్చుకున్న శాండీ మాస్టర్ కిష్కింధపురితో నటుడిగా తెలుగు ఇండస్ట్రీలో మరో మెట్టు ఎక్కారు. డ్యాన్సర్‌గా ప్రారంభమైన ఆయన ప్రయాణం, ఖిలియోఖిలోని సైకో పాత్రతో మలుపు తిరిగి, ఇప్పుడు విభిన్న పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఫేమస్ డ్యాన్స్ మాస్టర్‌గా పేరు తెచ్చుకున్న శాండీ మాస్టర్ ఇప్పుడు నటుడిగా కూడా మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారు. లియో, లోక: చాప్టర్ 1 వంటి చిత్రాలలో విభిన్నమైన విలన్ పాత్రలతో అందరి దృష్టిని ఆకర్షించిన శాండీ, తాజాగా తెలుగులో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా తెరకెక్కిన కిష్కింధపురి అనే చిత్రంలో ఒక విచిత్రమైన వేషధారణలో నటించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో శాండీ తన ప్రయాణాన్ని, అనుభవాలను ఇలా వివరించారు. నా సినిమాటిక్ జర్నీకి నిజమైన టర్నింగ్ పాయింట్ లియో చిత్రంతో మొదలైంది. ఆ సినిమాలో సైకో విలన్ పాత్ర కోసం దర్శకుడు లోకేష్ కనగరాజ్ నన్ను ఎంపిక చేయడం నాకు చాలా ప్లస్ అయ్యింది. ఆ పాత్ర లేకపోతే ఈ రోజు కిష్కింధపురిలో నటించేందుకు అవకాశం వచుండేది కాదు.. అంటూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రంలో ఆయన విచిత్రమైన లుక్‌లో, చీరకట్టుతో కనిపించడం ప్రేక్షకులను షాక్‌కి గురిచేసిందని చెప్పారు. నా పాత్రను సినిమా రిలీజ్ వరకు సీక్రెట్‌గా ఉంచాం. తెరపై నన్ను ఆ విధంగా చూసి ప్రేక్షకులు ఆశ్చర్యపోయారు అన్నారు శాండీ. వంద, నూటయాభై రూపాయల కోసం గుళ్లలో, పెళ్లిళ్లలో డ్యాన్స్‌లు చేసాను. నా కళ్లను చూసి చిన్నప్పుడు అందరూ ఎగతాళి చేసేవారు. కానీ ఆ కళ్ల వల్లే నాకు ఖిలియోఖిలో సైకో పాత్ర వచ్చింది. ఇప్పుడు అదే కళ్లు నాకు గుర్తింపు తెచ్చాయి.. అని ఎమోషనల్ అయ్యారు. శాండీ గ్లామర్, విలనిజం, డ్యాన్స్ అన్నింటినీ బ్యాలెన్స్ చేస్తూ ముందు లియో తర్వాత వరుసగా సైకో పత్రాలు చేస్తూ వచ్చారు, లోక, కిష్కింధపుర్తి చిత్రాల్లో ఒక కొత్త రకమైన పాత్రలతో ప్రేక్షకులను మెప్పించగలిగినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇప్పటి నుండి డ్యాన్స్‌కి, నటనకి సమంగా సమయం కేటాయించాలనుకుంటున్నా. కథ బాగుంటే ఎలాంటి పాత్రకైనా సిద్ధంగా ఉన్నా.. అన్నారు శాండీ. అనుష్క శెట్టి నటిస్తున్న మలయాళ చిత్రం కథనార్‌లో ప్రతినాయకుడిగా కనిపించనున్న శాండీ, జయసూర్య హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో నీలి అనే దెయ్యం పాత్రలో అనుష్క కనిపించనున్నారు. అలాగే, పా. రంజిత్ నిర్మాణంలో ఓ సినిమా చేస్తూ హీరోగా కనిపించనున్నారు. పవన్ కళ్యాణ్ ఓజీ సినిమాకి కూడా ఆయన పాటకు కొరియోగ్రఫీ అందించారు. ఇలా డ్యాన్స్‌తో పాటు మంచి పాత్రలతో నటుడిగా తన ప్రత్యేకతను నిరూపించుకుంటున్న శాండీ, మరిన్ని విభిన్నమైన సినిమాలతో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నారు.

## కాంతార తరహాలో రచ్చకు రెడీ



రిషబ్ శెట్టి కాంతారతో ఓవర్ నైట్ పాన్ ఇండియా స్టార్‌గా మారిపోయాడు. హోంబలే ఫిల్మ్స్ నిర్మాణంలో చిన్న సినిమాగా వచ్చి భారీ విజయాన్ని అందుకున్న ఈ మూవీ.. అంతరించిపోతున్న భూతకళకు ప్రాణం పోసింది. దీంతో బాక్సాఫీస్ దగ్గర కలెక్షన్ల సునామి సృష్టించింది. అలాంటి కాంతారకు ప్రీక్వెల్ వచ్చేస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఈసారి కథ కాదు... ఓ ఆధ్యాత్మిక యుద్ధం చేయబోతున్నాడు రిషబ్ శెట్టి. మల్టీ లాంగ్వేజ్, మల్టీ కల్చర్, మల్టీ బ్లాస్ట్‌కు సిద్ధమయ్యాడు. పైగా హాలీడేస్‌ను క్యాష్ చేసుకునేందుకు ప్రిపేర్ అవుతున్నాడు. వనంలో మొదలైన కథ ఇప్పుడు మాస్‌గా మారబోతోంది. మూవీ కోసం ప్రేక్షకులు ఈగర్‌గా వెయిట్ చేస్తున్న తరుణంలో మేకర్స్ నయా ప్లాన్‌కు శ్రీకారం చుట్టడం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. అక్టోబర్ 2న బాక్సాఫీస్ వద్ద విధ్వంసం సృష్టించేందుకు రెడీ అయ్యాడు రిషబ్ శెట్టి. ఇప్పటికే బయటకు వచ్చిన ప్రమోషన్ కంటెంట్ సినిమాపై ఓ రేంజ్ లో హైప్‌ను క్రియేట్ చేసింది. రీసెంట్‌గా పంజాబీ సింగర్ దిల్జిత్ దోసాంజ్ ఈ సినిమాలో పవర్ ఫుల్ సాంగ్‌ను పాడనున్నాడు. చూస్తుంటే కాంతార తరహాలో మళ్లీ దుమ్ము రేపేందుకు సిద్ధమవుతున్నట్లు అర్థమవుతోంది. అందుకే గాంధీ జయంతితో పాటు దసరా సెలవులను క్యాష్ చేసుకునేలా ప్లాన్ చేస్తున్నారట. బాక్సాఫీస్ దగ్గర బిగ్గెస్ట్ ఓపెనింగ్స్ రాబట్టేలా మాస్టర్ ప్లాన్ వేస్తున్నారట.

## కాయిన్ చుట్టూ ఇంత జరిగిందా?



వరుస చిత్రాలతో ఆడియెన్స్‌ను ఆకట్టుకునేందుకు ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ నిరంతరం పని చేస్తున్నారు. హీరోగా వరుస చిత్రాలతో బిజీగా ఉన్న ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్‌తో శ్రీకాంత్ రాజారత్నం నిర్మాతగా జైరామ్ చిటికెల తెరకెక్కిస్తున్న చిత్రం కాయిన్. చంద్రహాస్ పుట్టిన రోజు సందర్భంగా ఈ మూవీ గ్లింప్స్, టైటిల్ పోస్టర్‌ను బుధవారం నాడు రిలీజ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన కార్యక్రమంలో.. ..దర్శకుడు సాయి రాజేష్ మాట్లాడుతూ.. .. కాయిన్ సినిమాతో ఇండస్ట్రీలోకి కొత్త టాలెంట్ రావాలని కోరుకుంటున్నాను. ప్రభాకర్ గారితో నాకు చాలా ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. చంద్రహాస్ నాకు చిన్నప్పటి నుంచి తెలుసు. కాయిన్ చుట్టూ ఇంత జరిగిందా? అని కథ చెప్పినప్పుడు షాక్ అయ్యా. ట్రైలర్ వచ్చిన తరువాత చిత్రంపై మరింత అంచనాలు పెరుగుతాయని నమ్మకంగా ఉన్నాను. టీంకు ఆల్ ది బెస్ట్ అని అన్నారు. ..ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ మాట్లాడుతూ.. . యథార్థ సంఘటనల ఆధారంగా మా దర్శకుడు జైరామ్ ఈ కాయిన్ మూవీని తీస్తున్నారు.

పాత ఐదు రూపాయల కాయిన్స్‌ని బ్యాన్ చేయడం, ఆ కాయిన్స్ మెల్ట్ చేయడం, వాటి నేపథ్యంలో క్రైమ్ అనే పాయింట్లతో అద్భుతంగా కథను రాసుకున్నారు. నేను కథ నచ్చితే ఏ జానర్ అన్నది ఆలోచించను. అన్ని రకాల చిత్రాలను చేసేందుకు ప్రయత్నిస్తుంటాను. కథను, సినిమాల్ని పూర్తిగా నేనే ఓకే చేస్తాను. నాన్న అప్పుడప్పుడు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. నన్ను సపోర్ట్ చేసిన వాళ్ల నమ్మకాన్ని నిలబెట్టడానికి, నన్ను ట్రోల్ చేసే వారికి సమాధానం చెప్పేందుకు నేను ఎప్పుడూ కష్ట పడుతూనే ఉంటాన్థు అని అన్నారు.

దర్శకుడు జైరామ్ చిటికెల మాట్లాడుతూ.. ఐదు రూపాయల కాయిన్ ఎందుకు బ్యాన్ అయింది? అనే నేపథ్యంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాను. మున్ముందు ఈ మూవీ గురించి మరిన్ని విషయాలు చెబుతాను అని అన్నారు. ..మ్యూజిక్ డైరెక్టర్ నిమిషి, లైన్ ప్రొడ్యూసర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా రికార్డులపై కన్ను



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం ఎఎ22ఎక్స్ఎ6 పేరుతో రూపొందుతోంది. ఈ సినిమాతో అల్లు అర్జున్, అట్లీ ఇండియన్ సినిమా రికార్డులపై కన్నేశారు. ఇక ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. అయితే, ఇటీవల ముంబై షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నెక్స్ట్ షెడ్యూల్ అక్టోబర్‌లో అబు దాబిలోని లీవా ఎడారిలో కీలక సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. కాగా ఈ చిత్ర ఓటీటీ రైట్స్ కోసం ప్రముఖ దిగ్గజ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ పోటీలో ముందున్నట్లు తెలుస్తోంది. తాజాగా నెట్‌ఫ్లిక్స్ టీమ్ సభ్యులు టాలీవుడ్‌లో అల్లు అర్జున్, అట్లీ, నాని, శ్రద్ధా కపూర్, అల్లు అరవింద్, నాగవంశీతో సమావేశమయ్యారు. వారి చిత్రాల డిజిటల్ రైట్స్ కోసం భారీ మొత్తంలో డీల్ కుదిరించుకున్నట్లు సమాచారం. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ ఇంటర్నేషనల్ స్కేల్ ప్రాజెక్ట్‌కి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నాడు.